ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, జూన్ 10, 2009**

**13 వ శా. స. I స. వాల్యూం -- I నంబరు -- 6**

**సంవత్సరము - 1931, జ్యేష్ఠం - 20**

## WEDNESDAY, THE 10th JUNE, 2009

**13 L.A. I S. VOL-- I No. - 6**

20 - Jyeshtha, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ టి. రామచందర్<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(మొదటి సమావేశము : ఆరవరోజు)
బుధవారము, జూన్ **10, 2009**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ (ముఖ్యమంత్రిగారి జవాబు)
2. సంతాప తీర్మానములు

    **1.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి ఎన్. విమలాదేవి మృతి పట్ల

    **2** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బండ్లమూడి వెంకట శివయ్య మృతి పట్ల

    **3.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జువాది శ్రీరంగనాయకులు మృతి పట్ల

    **4.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జెన్నారెడ్డి జనార్థన్ రెడ్డి మృతి పట్ల

    **5.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వెన్నా నాగేశ్వరరావు మృతి పట్ల

3. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (ముఖ్యమంత్రిగారి జవాబు)

    (కొనసాగింపు)

4. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం (ఆమోదించబడినది)
5. ప్రకటన

    ఆంధ్రప్రదేశ్ శాసనసభకు వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌గా ఎన్నికైన వారి పేర్లు తదితర వివరములు

**6.** **13**వ శాసనసభ మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక


---------

MR. SPEAKER : Discussion on Motion of Thanks on Governor's Address. After this, we will take up condolences. చిరంజీవిగారూ, మీరు మాట్లాడండి.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ (ముఖ్యమంత్రిగారి జవాబు)

శ్రీ కె. చిరంజీవి : (తిరుపతి)అధ్యక్షా, గౌరవనీయులు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న ఈ చర్చలో నేను పాల్గొని, తొలిసారిగా మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు, ఆ అదృష్టం దక్కినందుకు స్పీకర్‌గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అలాగా వారి సామర్థ్యంతో మన ముఖ్యమంత్రిగారు తిరిగి అధికారంలోకి వచ్చినందుకు ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షనాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ప్రస్తుతం సభలో లేరు, వారికి రాజకీయాలలో అపారమైన అనుభవం వుంది . వారి అనుచరులకు, అలాగే నాతోబాటు కొత్తగా ఈ అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎంతోమంది గౌరవ సభ్యులకు నా సంతోషాన్ని, శుభాకాంక్షలను తెలియజేస్తూ, ఈవిధంగా ప్రజాసేవ చేసుకోవడానికి, ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి వాటి పరిష్కార మార్గం దిశగా వెళ్లేందుకు నాకు ఈ అవకాశం దక్కినందుకు అటు ఆ భగవంతునికి, ఇటు రాష్ట్ర ప్రజలకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ అసెంబ్లీ బయట చాలాసార్లు నేను షూటింగ్ చేశాను. ఖాళీ సమయంలో కుర్చీలో కూర్చుని అసెంబ్లీ వైపు చూస్తుండేవాణ్ణి. అసెంబ్లీలో ఎప్పుడు అడుగుపెడదామా అనే కోరికతో కాదు, అసెంబ్లీ ఎదురుగా వున్న ఆ మహాత్ముని విగ్రహాన్ని చూస్తూ, ఆయన బోసినవ్వులు అలా చూస్తూ, ప్రజలకు న్యాయం చేకూర్చి, ప్రజా సమస్యలను తీర్చే అద్భుత దేవాలయంగా ఈ అసెంబ్లీ వుంది, దాని ముందు నిండైన బాపూ విగ్రహం చూస్తుంటే కన్నుల పండువగా వుండేది. ఇన్నేళ్ల తర్వాత అనుకోకుండా ఈ అసెంబ్లీలో కూర్చున్నా . ఇక్కడ కూర్చుని ఎదురుగా మళ్లీ ఆ మహాత్ముని ప్రతిమను చూస్తున్నాను. " సత్యమేవ జయతే " అనే మాటలు చూస్తున్నాను. ఇదంతా కూడా ఆ జాతిపిత మీద మనందరికీ వున్న అపారమైన గౌరవానికి నిదర్శనం . మనకు ఏ సమస్య వచ్చినా ఇక్కడ పెలిగెత్తి చాటలేకపోతే, బయటి ప్రపంచానికి మన వాణిని వినిపించాలని ఏ ధర్నాలు చేసినా, ఏ ఉద్యమాలు చేసినా బయట ఆయన పాదాల చెంత కూర్చొని బయటి ప్రపంచానికి చాటి చెబుతున్నామంటే, గాంధీగారంటే మనందరికీ అంత అపారమైన గౌరవం, అంత విశ్వాసం, భక్తి. ఆ మహానుభావుడు తలపెట్టి పాటించినటువంటి ఆశలు, ఆశయాలను మనమెంతవరకు పాటిస్తున్నామనేదాన్ని పక్కన పెడితే, ఆ మహాత్ముడు చెప్పినటువంటి ఒక మాటను అందరికీ ఈ సందర్భంగా తెలియజేయాలనుకుంటున్నాను. "మన దేశం ఏ రంగంలో ప్రగతి సాధించినా, దాని ఫలితాలు అందరికీ సమానంగా దక్కాలి, అప్పుడే ఆ ప్రగతిని నేను గుర్తిస్తాను " అని అన్నారు. ప్రగతి, అభివృద్ధి ఏమాత్రం

జరగడం లేదని నేను అనను. ఎంతోకొంత జరుగుతోంది, ఆ జరిగిన అభివృద్ధిలో కూడా ఆ ఫలాలు, ఫలితాలు ఎంతమందికి చేరుతున్నాయంటే చాలా తక్కువ మందికి. 18, 20 శాతం మందికి మాత్రమే. ఆ రకంగా ఈ ఫలాలన్నీ కొంతమంది హస్తగతం అవుతున్నాయి . సమాజంలో న్యాయం జరగడం లేదు. సామాజిక న్యాయం ఎంతవరకు జరుగుతోందనే దానిపై నిజంగా మనం ప్రశ్నించుకోవాలి. 60 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా మన పరిస్థితి ఎలా వుందంటే – ఎక్కడ వేసిన గొంగళి అక్కడే – అన్న చందంగా వుంది. అధిక శాతం ప్రజల జీవితాలు చాలా అయోమయంగా వున్నాయి. పేదవార ఇంకా నిరుపేదవాళ్లవుతున్నారు. ధనవంతులు అత్యంత ధనవంతులవుతున్నారు. వారి మధ్య ఆర్థిక అంతరాలు బాగా పెరిగిపోతున్నాయి. ఇవి తగ్గించాలని, మా బతుకుల్లో నాణ్యత రావాలని, అన్ని విధాలుగా మాకు మంచి జరగాలని, వాళ్లు మన మీద అపారమైన నమ్మకంతో మనల్ని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుని ఇక్కడికి పంపించి, మన వంక దీనంగా చూస్తున్న పరిస్థితులు ఈరోజున్నాయి. అయితే మనం ఏమి చేస్తున్నాం, చిత్తశుద్ధితో వారికి ఏదైనా మేలు చేస్తున్నామా? వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తూ, వారికి మెరుగైన జీవితం అందిస్తున్నామా అంటే అది జరగడంలేదనిపిస్తోంది. రాజకీయాలను అటువంటి వారి జీవితాల మెరుగు కోసం గాకుండా చాలామంది, అత్యధికులని అనను, వారి జీవితాలను మెరుగుపరచుకోవడానికే వాడుకుంటున్నారు. అన్ని రకాలుగా రాజకీయాన్ని చాలా అందంగా, అనుకూలంగా మలుచుకుంటున్నారు, వాడుకుంటున్నారు, బీద ప్రజానీకం యొక్క జీవితాలతో ఆడుకుంటున్నారన్నది సత్యం . పరిస్థితి ఇలా వుంటే, గాంధీగారు అన్నటువంటి ప్రగతి పూర్తి స్థాయిలో ఎప్పుడు జరుగుతుంది, కలగానే మిగిలిపోతుందేమో ! మొన్న 8వ తారీఖున గౌరవనీయులు గవర్నర్‌గారి చేత మనం చదివించినటువంటి 30 పేజీల ప్రసంగాన్ని విన్నాను. ఒకసారి కళ్లు మూసుకుని వారు చెబుతున్నటువంటి ప్రోగ్రెస్‌ను వింటుంటే – నిజంగా మన ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా కళకళలాడుతూ, మన ప్రజలందరూ సుభిక్షంగా వున్నట్లు, ఆవిధంగా ఊహించుకుంటుంటే చాలా ఆనందంగా వుంది. రైతుల జీవితాలు ప్రతిరోజూ సంక్రాంతి పండుగ చేసుకుంటున్నట్లుగా కనబడుతోంది, చేతివృత్తుల వారు వారివారి పనులతో బిజీగా వున్నట్లు, అలాగే చేనేత వృత్తివారు, మహిళల జీవితాలు, సామాన్యుల జీవితాలు, బడుగు బలహీన వర్గాల వారి జీవితాలు, చేతినిండా ఉపాధి, ఉద్యోగం వున్న యువత, మధ్యతరగత కుటుంబాలు అమోఘంగా వున్నట్లు, అద్భుతంగా వున్నట్లు అనిపించింది. తీరా కళ్లు తెరచి వాస్తవంలోకి వచ్చి చూస్తే, అది ఒక అందమైన కల . ఎప్పటికైనా తీరుతుందా అనే ఆలోచించే మనందరికీ కూడా ఆశగా ఎదురుచూసే కల .

అధ్యక్షా, నేను గత సంవత్సరం అక్టోబర్ నుంచి ఆరు నెలలపాటు ఆంధ్రప్రదేశ్ అంతా కూడా బాగా తిరిగాను. నేను చదివిన విషయాలు కాదు విన్న విషయాలు కాదు, కళ్లారా చూసిన విషయాలు మాత్రమే చెబుతున్నాను. నిజంగా సమస్యలు లేని ప్రాంతం రాష్ట్రంలో ఎక్కడైనా వుందా? సమస్యలు లేని ఊరుందా? సమస్యలు లేని కుటుంబం వుందా? సమస్యలు లేని ఏ ఒక్క మనిషైనా వున్నాడా? అంటే నిజంగా అది ఎక్కడా కనబడలేదు. ప్రతి ఒక్కరూ సమస్యలతో సతమతమవుతున్నారు. ఎన్నెన్ని సమస్యలంటే – కడుపు నిండా తిండి దొరకని సమస్య, పని దొరకని సమస్య, గూడు సమస్య, విద్యా సమస్య, తాగునీటి సమస్య, వైద్య సమస్య, ఆరోగ్య సమస్య, రోడ్ల సమస్య, మరుగుదొడ్ల సమస్య, మురుగునీటి సమస్య, దోమల సమస్య, రవాణా సౌకర్యం సమస్య, నిరుద్యోగ సమస్య, కార్మిక సమస్య, నిత్యావసర వస్తువుల సమస్య – అసలు ఈ సమస్యలకు పరిష్కారం ఎందుకు లేదు? దీనికి ఆన్సర్ ఎక్కడ వుంది? లోపం ఎక్కడ వుందని నేను అడుగుతున్నాను. మనందరికీ కూడా ఈ సమస్యలన్నింటినీ ఎలా పరిష్కరించాలి ఈ అసెంబ్లీలో అన్నది కూడా ఒక పెద్ద సమస్యే , ఇది వాస్తవం . ఈ సమస్యలన్నింటికీ ఎవరు పరిష్కారం చూపించాలి, ఎవరు దీనికి దారి చూపించాలంటే ఇక్కడ వున్నటువంటి మనమే ఈ సమస్యలకు దారి చూపిస్తామని ప్రజలు మనందరి మీద ఆశలు పెట్టుకున్నారు.

మనమందరమూ ఒప్పుకోవలసిన నిజం ఇది. ఈ సమస్యల వలయంలో చిక్కుకుని జీవితాలు ఎదుగూబొదుగు లేకుండా ఈ అసమానతలు, అంతారలకు బలైపోవడానికి అసలు కారణం, నిజమైన కారణం – ఈ సమాజంలో న్యాయం జరగపోవడమే, సామాజిక న్యాయం జరగకపోవడమే. ఇది గ్రహించి సత్యశోధకుడు మహాత్మా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లాంటి మహానుభావుల స్ఫూర్తితో సామాజిక న్యాయం జరగాలని మేము ఒక పార్టీ పెట్టడం జరిగింది. ఈ సామాజిక న్యాయంలో భాగంగా ముందస్తుగా రాజకీయంగా న్యాయం జరగాలని రాష్ట్రంలో గానీ, భారతదేశ రాజకీయ చరిత్రలో గానీ ఎవ్వరూ ఇవ్వని విధంగా వెనుకబడిన తరగతుల వారికి 100 కు పైబడి సీట్లు ఇచ్చినటువంటి విషయం అందరికీ తెలిసిందే.

ఉ.8.40

అలాగే వీళ్లందరికీ...............

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా,.............

మిస్టర్ స్పీకర్ః నో రన్నింగ్ కామెంటరీ .

శ్రీ కె. చిరంజీవిః అన్నిటికీ ప్రిపేర్ అయి ఉన్నాము. కానివ్వండి. కొత్తగా కాలేజికి వచ్చిన విద్యార్థిని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేస్తారు. వారేమైనా చేయవచ్చు, ఏమైనా మాట్లాడవచ్చు. కొత్తగా కాలేజికి వచ్చినప్పుడు ఏ రకమైన వాతావరణం ఉంటుందో ఏ రకమైన బాధలు పెడతారో అన్ని రకాల బాధలు పెడతారు.

మిస్టర్ స్పీకర్ః గవర్నమెంట్ ర్యాగింగ్ బ్యాన్ చేసింది.

శ్రీ కె.చిరంజీవిః అసెంబ్లీలో ఆ రూల్ పెట్టకూడదు. అది ఉంటేనే ఎంటర్‌టైన్‌మెంట్ లేదంటే అందరూ సీరియస్‌గా ఉంటారు. దానికంటే ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటేనే బాగుంటుంది. ర్యాగింగ్ చేయించుకోవడానికి నేను రెడీగా ఉన్నాను. ఎప్పుడు చేస్తారనే టెన్షన్ కంటే ముందే ర్యాగింగ్ చేయించుకుంటే నాకు టెన్షన్ తగ్గి పోతుంది. ఒక పని అయిపోతుంది.

(ఈ దశలో సభలో నవ్వులు )

ఈరోజు సామాజిక న్యాయం అనే విత్తనం ఒక మొక్కగా మొలిచింది. మేము వేసిన తొలి అడుగు సక్సెస్‌ఫుల్ అయిందని భావిస్తున్నాము. ఇదొక మహావృక్షంగా అవుతుందనడంలో సందేహం లేదు. బిసిలకు ఎక్కువ సీట్లు కేటాయించిన పార్టీ ప్రజారాజ్యం పార్టీ. ఆవిషయమై మాకు గర్వంగా ఉంది. మేము రాష్ట్రం అంతా పర్యటించి ఏ మూలకు వెళ్లినా నాకు త్రాగునీటి సమస్య కనపడింది. గాలి, నీరు అనేవి కనీసఅవసరాలు. మేము వెళ్లిన ప్రతి చోట ఏమి కావాలి మీకు అని అడిగితే మాకు ఏమి వద్దు గుక్కెడు మంచినీరు ఇప్పించడని అంటున్నారు. నీళ్లు లేక కట కటలాడుతున్నారు. ఉత్తరఆంధ్ర వెళ్లినా అదే సమస్య ఉంది. చుట్టూ ఉన్న జలాశయాలు, నదులు, కాలువలు ఉన్న చోట ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా అదే సమస్య. ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూరు అనే గ్రామంలో స్త్రీలు కిలోమీటరు దూరం వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. అది చాలా బాదాకరము. ఇంత ప్రగతి సాధించామని అనుకుంటున్నా ఇటువంటి సంఘటనలు చూస్తే చాలా

హృదయ విదారకంగా ఉంటుంది. నల్గొండ జిల్లాలో త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. నీరు లేక వారి బ్రతుకులు చితికి పోతున్నాయి. మన ప్రభుత్వాలకు , రాజకీయ నాయకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఏ మాత్రం మానవీయ కోణం నుండి ఆలోచించినా ఇన్ని సమస్యలు వచ్చేవి కావు. ఇన్ని సంవత్సరాలు ఎవరో పెట్టిన శాపం లాగ వారి జీవితాలు ఆరిపోతున్నాయి. వారు ఎంతో ఆరోగ్యంగా పుట్టినా, వారు ఆ నీరు త్రాగడం వల్ల ఆ నీటితో పండించిన పంట వల్ల వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి.

(అంతరాయం)

అక్కడున్న ఆడబిడ్డలను చూస్తే ఎవరో పెట్టిన శాపం కాదు మన పాలకులు వారికి విధించిన శాపం లాగా ఉంది. కనీసం మంచినీరు ఇవ్వడానికి రు.150 కోట్లు అవుతుందని నిపుణులు చెబుతుంటే కాదు రు.400 కోట్లు అవుతుందని మనందరం నిర్ణయించామని రికార్డ్సు చెబుతున్నాయి. రు.400 కోట్లు ఎక్కడ నుండి అయినా తెచ్చి చేయించడానికి టైమ్ లేదా? డబ్బు లేదా? దయ లేదా? వారి గురించి ఎందుకు ఆలోచించరు? మహానగరంలో త్రాగునీటి సమస్య లేదని అనుకుంటున్నాము. ఈ మధ్య భోలక్‌పూర్‌లో జరిగిన సంఘటనలో 14మంది చనిపోయారు. ఈ మధ్య నేను గాంధీ హాస్పిటల్‌కు వెళితే ఒక హృదయవిదారక దృశ్యం చూశాను. మనందరికీ బిడ్డలున్నారు. ఒక పసిబిడ్డకు ఐవి ఇవ్వడానికి రక్తనాళం దొరకక డాక్టర్సు గుచ్చి గుచ్చి పెడుతున్నారు. ఆ లేత బిడ్డ సగం కాన్‌షెస్‌లోనే ఉంది. డాక్టర్సు కాలిలో గుచ్చి ఐవి ఇస్తుంటే ఆ బిడ్డకు ఏడ్చే ఓపిక లేక మత్తుగా చూస్తుంటే అక్కడున్న వారికి కళ్లు చెమర్చాయి. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు అందిద్దాము. అన్నీ పక్కన పెట్టి వారికి మంచినీరు అందిద్దాము. అటువంటి హృదయ విదారక దృశ్యాలు అందరూ చూడాలి. వారు ఏమి పాపం చేసుకున్నారు? గొంతు తడారిపోతుందని గుక్కెడు నీళ్లు లేక ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడిందంటే చాలా శోచనీయం .

విద్యా విషయంలో విద్యార్థులు లేరని స్కూల్సు మూసి వేస్తున్నారు. విద్యార్థులు స్కూలుకు రావడం లేదని 20 మందికి స్కూలు ఎందుకని మూసివేస్తున్నారు. విద్యార్థులు స్కూలుకు వచ్చేలా మోటివేట్ చేయాలి. వారికి అవేర్‌నెస్ కల్పించాలి. స్కూల్సు మూసివేస్తే తల్లిదండ్రులు పిల్లలను ఎక్కడికి పంపించాలో తెలియక , కాన్వెంట్స్‌కు పంపించే స్తోమత లేక వారిని బాలకార్మికులుగా మారుస్తున్నారు. ఇంటర్మీడియట్ చదివించాలంటే లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలి. వారు సంపాదించిన దానిని చదువుల కోసం ఖర్చు పెడితే వారేమి తింటారు? ఎలా బ్రతుకుతారు? అందుకని వారిని బాలకార్మికులుగా పెడుతున్నారు.

మన రాష్ట్రంలో 40 శాతం మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. భవిష్యత్తులో దానిని అధిగమించేలా ప్రణాళికలు వేసుకుంటున్నాము. పరిస్థితి ఇలాగే ఉంటే నిరక్షరాస్యత పెరుగుతుంది కాని తగ్గే పరిస్థితి లేదు. చేతి వృత్తుల వారు చితికిపోతున్నారు. చేనేత కార్మికుల బ్రతుకులు అతలాకుతలం అవుతున్నాయి. చేనేత వాళ్ల దగ్గరకు వెళ్లినప్పుడు వారు వివిధ కారణాలతో చనిపోతున్నారని అంటున్నారు. అప్పులు తీర్చలేక, వారు సంపాదించే రు.100లలో పనిచేసే వ్యక్తి తిండికి రు.50లు ఖర్చుఅయితే మిగిలిన రు.50లతో ఆ కుటుంబం ఎలా బ్రతుకుతుంది? అటువంటి వారికి ప్యాకేజ్ ఇవ్వాలని అనుకునే సమయంలో రోశయ్యగారి కమిటీ వేయడం జరిగింది. అది ఎప్పుడు అమలు చేస్తారో జవాబు లేదు. గీత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, మత్స్యకారులు , అనేక చేతి వృత్తుల వారు, కుల వృత్తుల మీద ఆదారపడ్డ వారు ఉన్నారు. వారి జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో

సమస్యలున్నాయి. ప్రజల కనీసవసరాలు తీరడం లేదు. వారికి సరైన జీవితం అందించలేకపోతున్నాము. గవర్నర్‌గారి ప్రసంగంలో కొన్ని అంశాలపై కొన్ని వివరాలు అభిప్రాయాలు చెప్పాలని అనుకుంటున్నాను.

ఉ.8.50

రాష్ట్రంలో అయిదేళ్ల నుండి వ్యవసాయాభివృద్ధి బాగా జరిగిందని అన్నారు. వ్యవసాయ అనబంధ రంగాలలో ఆరు శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటు సాధించామని వివరించారు. రైతుల ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఆదాయాలు పెరిగితే, రైతుల జీవితాలు బాగుంటే గత అయిదేళ్లలో 7500 మంది ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు? గత దశాబ్ధ కాలంలో ఈ రాష్ట్రంలో 12 వేల నుండి 13 వేల మంది రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకున్నారు? గిట్టుబాటు ధర పెంచామని చెప్పారు. పూర్వ కాలం కంటే గిట్టుబాటు ధర 80 శాతం పెంచాము అని అన్నారు. నిజంగా 930 రూపాయలు మద్దతు ధరతో ధాన్యాన్ని కొన్నారా అని అడుగుతున్నాను. నాణ్యత లేదని, తడి ఎక్కువగా ఉందని రైతులను నిరాశకు గురి చేశారు. ధాన్యం తడిచినా ఫరవా లేదు, రంగు మారినా ఫరవాలేదు, రైతులు నిరాశపడొద్దని ముఖ్యమంత్రి గారు అన్నారు. దళారీలు తిరిగి వారి ధాన్యం వారికే అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పును తీర్చలేకపోతున్నారు. రైతులు పండుగ చేసుకుంటున్నారని మీరు చెబుతున్నారు. రైతులు పండుగ చేసుకుంటున్నామని, వాళ్లంతటవాళ్లు చెప్పాలి. ఇక పొలాల్లో ఉండవలసిన రైతులు రోడ్డున పడుతున్నారు. సమయానికి ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు అందడం లేదని వారు వీధిన పడుతున్నారు. ప్రభుత్వం వారికి నాణ్యమైన విత్తనాలను ఇవ్వడం లేదని, స్టాక్ లేదని చెబుతున్నారని రైతులు ప్రైవేట్ సంస్థల నుండి కొంటున్నారు. వాళ్ల మీద రుణ భారం పెరిగిపోతుంది. ఈ రకంగా వారు రోడ్డు మీద పడుతున్నారు. వాళ్ల డిమాండ్స్‌ను చెప్పుకుంటుంటే, వాళ్లను కంట్రోల్ చేయడానికి పోలీసులను మోహరిస్తున్నారు. లాఠీలతో కొట్టిస్తున్నారు. వచ్చే ఖరీఫ్ నుండి వ్యవసాయానికి తొమ్మిది గంటలు కరెంట్ ఇస్తామని చెబుతున్నారు. వాళ్లు ఎక్కువ గంటలు కరెంట్ కావాలని కోరడం లేదు. గతంలో ఇచ్చిన ఏడు గంటలు వాళ్లకు సరిపోతుంది. ఈ ఏడు గంటలూ నాణ్యమైన కరెంట్ ఇస్తే సరిపోతుంది. ఒకే స్పెల్‌లో కరెంట్‌ను ఇవ్వగలుగుతున్నామో లేదో ఆలోచించండి. నాలుగైదు గంటల కరెంట్ ఒకే స్పెల్‌లో ఇచ్చినా ఫరవాలేదు. ఒక అరగంట ఇస్తున్నారు, మడి తడుస్తుంది. తరువాత మళ్లీ ఇస్తున్నారు దాని వల్ల తడిచిన మడే మళ్లీ తడుస్తుంది. అందువల్ల ఇచ్చే కరెంట్ continuous గా ఇస్తే సరిపోతుంది. ఇప్పుడిచ్చే ఏడు గంటల కరెంట్ ఒకే స్పెల్‌లో ఇవ్వడం లేదు ఇంక తొమ్మిది గంటల కరెంట్ ఎక్కడి నుండి తీసుకువస్తారని అడుగుతున్నాను. ప్రొడక్టివిటీని ఎక్కడ నుండి పెంచుతారు? ముందు చూసుకోకుండా ఒక మాట అనేస్తారు. నిజంగా ఇవ్వగలిగితే చాలా సంతోషం.

అధ్యక్షా, జలయజ్ఞం గురించి చెప్పారు. మంచినీటి ప్రాజెక్టులు మనకు ఎంతైనా అవసరం. వీటికి ప్రాధాన్యత ఉండాలి. ఆయా ప్రాంతాలను బట్టి ఎప్పుడు, ఏ విధంగా స్టార్ట్ చెయ్యాలో, దానికి ఎంత నిధులు అవసరమో చూసుకోవాలి. ఒక దానికే నిధులు ఇస్తే మిగతా వాటికి ఇబ్బంది అవుతుందని ఆలోచించాలి. ఒక ప్రణాళికా బద్ధంగా చెయాలి. ఒకేసారి 84 ప్రాజెక్టులంటే దానికి ఎన్ని కోట్ల రూపాయలు అవుతుంది? భవిష్యత్తులో రెండు లక్షల కోట్ల రూపాయలు అవుతుందని అంటున్నారు. ఇంత డబ్బు ఎక్కడ నుండి తీసుకొస్తారు? ఇవి పూర్తి చేయడానికి ఎన్ని సంవత్సరాల సమయం పడుతుంది? మూడు, నాలుగు దశాబ్దాలకైనా పూర్తవుతాయో లేదో తెలియని పరిస్థితి ఉంది. ప్రాధాన్యతను బట్టి నిధులు వెచ్చించాలని కోరుతున్నాను. గత 5 సంవత్సరాలుగా ఎచీవ్ చేసింది 19 శాతం మాత్రమే. సంవత్సరానికి పది వేల కోట్ల

రూపాయలు ఖర్చుపెడితే ఎట్లా? రెండు లక్షల కోట్ల రూపాయల ఎక్కడ నుండి తీసుకొస్తారు? సంవత్సరానికి కోటి ఎకరాలకు నీళ్ల ఇస్తామని చెబుతున్నారు. రెండు లక్షల కోట్ల రూపాయలు ఎక్కడ నుండి తీసుకొస్తారు, ఏ విధంగా ఖర్చుపెడతారు? ఇవి ఎప్పటికి పూర్తవుతాయనేది అగమ్యగోచరంగా ఉంది. టైం బౌండ్ ప్రకారం ఇవన్నీ పూర్తి చేయాలి.

అధ్యక్షా, ఇక గ్యాస్ నిక్షేపాల గురించి మాట్లాడతాను. కే.జి బేసిన్ నుండి మన వాటా మనకు వస్తుంది. అది ఎంతవరకూ ఉపయోగించుకుంటున్నామో తెలియదు. బయట వాళ్లు ఆ గ్యాస్‌ను ఉపయోగించుకుంటున్నారు. గుజరాత్ వారు దీనిని తరలించుకొని వెళ్తుంటే మనం చూస్తూ కూర్చుంటున్నాము. మనం వారిని నిలదీయవచ్చు. దానిని మనం ఉపయోగించుకుంటే మనకు గ్యాస్ తక్కువ ధరకు లభ్యమవుతుంది. ఇవన్నీ చేస్తారనే నమ్మకం నాకు ఉంది. ఎప్పటికైనా చేయాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఇక మెట్రో రైలు ప్రాజెక్టు గురించి మాట్లాడారు. నిపుణులైన శ్రీధరన్ గారు ఏమి చెప్పారో ఒకసారి చూడాలి. మాకు ఆయన మీద నమ్మకం లేదు, ఆయన మీద పరువు నష్టం దావా వేస్తామని అన్నారు. ఇందులో స్కామ్ ఉంది, లొసుగులున్నాయి అనుకుంటే వారిని నిలదీయవచ్చు. ఆయనకు మించిన సలహాదారుడు ఉండడు. ఇప్పటికైనా ఆయన మాటలను పరిగణనలోకి తీసుకోండి. ఆయన సలహాలను తీసుకోండి. వారి ఎక్స్‌పీరియెన్స్ ఏమిటి, వాళ్లు ఎంతవరకూ నిష్ణాతులో చూడాలి. ఢిల్లీలో ఆయన సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశారు. కాబట్టి అలాంటి వారి సలహాలు తీసుకోవాలి. ఎంతవరకూ తీసుకుంటారు, ఎంతవరకూ తీసుకోరు అనేది మీ చేతుల్లోనే ఉంది. మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం ఏ మేరకు నిధులను అందిస్తుంది? రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత?

అధ్యక్షా, అనర్హులకు రేషన్ కార్డులను తీసి వేస్తామని చెపారు. ఎన్నికల ముందు అర్హులు, ఎన్నికల తరువాత వారు అనర్హులా? మనం అధికారంలోకి రాగానే పేదవారి జోలికి వెంటనే వెళ్లడం భావ్యం కాదు. వాళ్లు నిరాశ చెందుతారు. వాళ్లను భయభ్రాంతులకు గురి చెయ్యొద్దని మనవి చేస్తున్నాను. బోగస్ కార్డులు అంతకు ముందు విచ్చలవిడిగా ఇవ్వడం పెద్ద తప్పిదం. గతంలో బోగస్ కార్డులు ఇచ్చామంటే మన యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుంతో అర్థం చేసుకోవచ్చు. అది ఒక తప్పు, ఆ తప్పును నా నోటితో చెప్పించే విధంగా చూడొద్దు.
ఉ.9.00

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, వారు అప్పుడప్పుడు ఇలా కామెంట్స్ చేస్తుంటే నాకు కూడా కొంత రిలీఫ్ దొరుకుతుంది. రెండు, మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, తమకు ఎన్నికల్లో డిస్టింక్షన్ రాలేదని, సిస్టం బాగాలేదని, కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు రాలేదని, అందుకు అధికార యంత్రాంగం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల ఫలితాలపై పూర్తి బాధ్యత అధికారులమీద పెట్టడం కరెక్ట్ కాదు. విజయం లభిస్తే మీ గొప్పతనంగా చెప్పుకుంటూ, వైఫల్యం చెందితే ఇతరులమీద నెట్టడం సబబు కాదని నా భావన. ఇంకొక విషయం కూడా చెప్పాలి. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుజరిగి వాటి ఫలితాలు అందరికీ అందితే, దానిలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పూర్తి స్థాయిలో అమలైతే మంచి ఫలితాలు ఇస్తాయి.

పార్లమెంటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుంచి కాంగ్రెస్ పార్టీ తరపున 33 మంది రికార్డు స్థాయిలో ఎన్నికైనారు. అంత మంది పార్లమెంటు సభ్యులను మన రాష్ట్రంనుంచి అందిస్తే, మన రాష్ట్రానికి కేంద్ర మంత్రివర్గంలో ఎన్ని పదవులు వచ్చాయో మీకందరికీ తెలుసు. అది పూర్తిగా ప్రధాన మంత్రి ఇష్టాఇష్టాలకు సంబంధించిన విషయం. ఆయనకున్న విచక్షణాధికారాన్ని నేను కాదనడంలేదు. మన పొరుగునున్న రాష్ట్రాలు సద్వినియోగం చేసుకుంటూ వారి వారి రాష్ట్రాభివృద్ధికి గణనీయంగా కేంద్రంనుంచి నిధులు కేటాయింపజేసుకుంటున్నారు. కానీ మన రాష్ట్రం సరిగా వినియోగించుకోలేకపోతుందని నా భావన. తమిళనాడు విషయానికి వస్తే గత అయిదు సంవత్సరాలలో రోడ్ల అభివృద్ధికి నలభై వేల కోట్ల రూపాయలు వారు తెచ్చుకోగలిగారు. కానీ మన రాష్ట్రం కేవలం వెయ్యి కోట్ల రూపాయలు మాత్రమే తెచ్చుకోగలిగింది. తొమ్మిదో నంబరు జాతీయ రహదారి రక్తపిపాసిగా తయారై కొన్ని వందలమంది ప్రాణాలను బలిగొన్నది. ఎంతో మంది రోడ్లు ప్రమాదాల్లో చనిపోయినా ఆ రహదారి విస్తరణలో మనం ఏ మాత్రం శ్రద్ధ వహించాం? ఆ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు ప్రయత్నంకోసం మన దగ్గర సమయం లేదా, లేక కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చుకోలేమా? అడ్డంకులేమైనా ఉంటే వాటినన్నింటినీ అధిగమించి మన రాష్ట్రానికి నిధులు రాబట్టుకోవాలి. ఆ రహదారిపై ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే చిన్న చిన్న కారణాలు చెప్పి మనం తప్పించుకోవడం మంచిది కాదు. కారణాలేమైనా చెబితే అది కేవలం ఎస్కేపిజం మాత్రమే అవుతుంది.

మన రాష్ట్రంలో గత పదిహేను సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీలకై రాజ్యాంగబద్ధంగా ఖర్చు చేయాల్సిన సుమారు 13500 కోట్ల రూపాయల నిధులు దారిమళ్లాయి. బడ్జెట్‌లో నిధులు పుష్కలంగా కేటాయిస్తున్నా వారి అభివృద్ధి కోసం అంతంత మాత్రం గానే ఖర్చు చేయడం జరుగుతున్నది. మన రాష్ట్రంలోని ఎస్సీ హాస్టళ్లను చూసినపుడు దయనీయ స్థితిలో ఉండడం గమనించాను. మీడియాలో కూడా చూశాను. నేను అనుకోకుండా ఒకచోట హాస్టల్‌ను సందర్శించాను. ఆ హాస్టల్‌లో మరుగుదొడ్లు లేని పరిస్థితి గమనించాను. అందునా బాలికల హాస్టల్‌లో మరుగుదొడ్లు లేక బాలికల పరిస్థితి దయనీయంగా ఉంది. బాలికలు బహిర్భూమికి వెళ్లాలంటే పొదలచాటుకు వెళ్లాలి. అక్కడ పురుగు, పుట్ర ఉంటే వారి పరిస్థితి ఏమిటి? లేదంటే వారు రాత్రిపూట మాత్రమే బహిర్భూమికి వెళ్లాలి. అభివృద్ధిలో ముందున్నామని చెప్పుకుంటున్న మన రాష్ట్రంలో బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్లు లేక దయనీయంగా పరిస్థితి ఉండడం శోచనీయం. హాస్టళ్లలో కిటికీలకు తలుపులుండవు, పడక సౌకర్యాలు సరిగా లేవు, వారికి కాస్మొటిక్స్ చార్జీలు అందించడంలేదు, తలనూనె అందించడంలేదు. ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు దారి మళ్లించి, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారు. మరుగుదొడ్ల విషయమై అధికారులను ప్రశ్నించగా, వారికి ఓట్లు లేవు గదా సార్, వీరి దగ్గరనుంచి ఓట్లు రావని అంటున్నారు. ఓట్లు ఎక్కడ వేస్తే అభివృద్ధి అక్కడ చేస్తామంటున్నారు. హాస్టళ్లలోని బాల బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారికి మంచి జీవితం ఇవ్వాలి. వారికి అందిస్తున్న భోజనంలో పురుగులు ఉంటున్నాయి. హాస్టళ్లలోని విద్యార్థులకు అధ్వాన్నమైన భోజనం అందిస్తున్నారు. వారికి మంచి భోజనం అందించే అవకాశం లేదా? మన రాష్ట్ర బడ్జెట్ చూస్తే లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఉంది.

గవర్నర్‌గారి ప్రసంగంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు బేషుగ్గా ఉన్నాయని అన్నారు. ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. రాష్ట్రంలో మహిళలకు సరైన భద్రత లేదు. ఇంటినుంచి బయటికి వెళ్లిన ఆడపిల్లలకు రక్షణ లేదు. చైన్ స్నాచింగ్‌లు, యువతులపై యాసిడ్ దాడులు, వేదింపులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి కానీ ఎక్కడా ఆగడంలేదు. నూతన మంత్రివర్గంలో హోంశాఖను మహిళకు కేటాయించారు. మంత్రిగారు తోటి ఆడవారి బాధలను అర్థం చేసుకొని అటువంటి ఆగడాలు ముందు

ముందు జరగకుండా చేస్తారని ఆశిస్తూ, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇక ముందు మహిళప్తై, బాలికలపై దాడులు, వేదింపులు జరగకుండా చూస్తారని ఆశాభావం వ్య క్తం చేస్తున్నాను. హోంశాఖను మహిళకు కేటాయించడం చాలా హర్షించదగ్గ నిర్ణయం . అందుకు ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను.

ఇక మహిళలు ఎదుర్కొంటున్న మరొక ప్రధాన సమస్య బెల్టు షాపులు. బెల్టు షాపుల వలన స్రీలు ఎన్ని బాధలు అనుభవిస్తున్నారో మనకందరకూ తెలుసు. వీటి గురించి సభలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. బెల్టు షాపుల గురించి సభలో ప్రస్తావించగానే ఎడమవైపువారు కుడివైపువారిని, కుడివైపువారు ఎడమవైపువారిని మీరే కదా ప్రారంభించిందని అంటున్నారు. మా హయాంలో ప్రారంభమైనా, వాటిని మూడు, నాలుగు రెట్లు పెంచి పోషించింది వారే అంటున్నారు. బెల్టు షాపులను తొలగించడానికి టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని వాటిని పూర్తిగా నిర్మూలించండి. దశలవారీగా రాష్ట్రంలో ప్రొహిబిషన్ విధించండి. మనమందరం ఈ విషయమ్తై ఆలోచించాలి. బెల్టు షాపుల విషయమ్తై ఒకరిమీద ఒకరు నెపం నెట్టుకోకుండా చిత్తశుద్ధితో వాటిని మూసివేయడానికి కృషిచేయాలి. ఎన్నికల ముందు ఒక సందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో బెల్టు షాపులన్నింటినీ మూసివేయమని చెప్పారు. ముఖ్యమంత్రిగారి ఆదేశాన్ని ఎందుకు అధికారులు పాటించలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇప్పటికి చాలా చోట్ల బెల్టు షాపులున్నాయి. గ్రామాల్లో మంచినీరు దొరకడంలేదు గానీ మద్యం మాత్రం ఏరులై పారుతుందనేది వాస్తవం . మద్యపానం వలన మధ్య తరగతి కుటుంబాలు, దారిద్ర్యరేఖకు దిగువన్ను కుటుంబాలు ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నాయి. వారి ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఇటువంటి పరిస్థితిని త్వరితగతిన అధిగమించాలంటే సభ మొత్తం ఒక్క మాటతో బెల్టు షాపులు నిర్మూలించేలా నిర్ణయం తీసుకొనేందుకు సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. బెల్టు షాపులు నిర్మూలించినచో రాష్ట్రంలోని మహిళల ఆశీర్వాదాలు మనకు లభిస్తాయి కావున ప్రభుత్వం స్పందించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇందుకోసం టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని, నాలుగు రోజులు లేక నాలుగు నెలలు నిర్ణయించి వాటిని మూసివేసేందుకు ప్రయత్నం చేయాలి. జనంలో అనారోగ్యాన్ని పెంచే ఇలాంటి పరిస్థితి ఉంటే ఎన్ని ఆరోగ్యశ్రీలు పెట్టినా ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందని చెప్పలేం .

ఇక విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగం చేస్తున్న యువతీ యువకులు ఆయా దేశాల్లో దాడులకు గురవుతూ బాధలు అనుభవిస్తున్నారు. విదేశాలకు వెళ్లి ప్రమాదాల్లో మరణించినవారు కూడా ఉన్నారు. అలాంటివారి బాగోగులు చూడడానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటుచేస్తారని ఆశించాను. అలా కాకుండా వారికి సంబంధించిన వ్యవహారాలు చూడడానికి మంత్రివర్గంలోని ఒకరికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికైనా దానిని పటిష్టపరచి విదేశాలలోని ఆంధ్రులకు భద్రతాభావం కలగచేసేందుకై ప్రభుత్వం మనసుపెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే నలభై నిమిషాలయింది. ఇంక ముగించండి.

శ్రీ కె.చిరంజీవి : అధ్యక్షా, స్పీకర్‌గారు ముగించమని అంటారు కానీ మీరు సమయం కోరితే ఇస్తారని ఇంతకు ముందే మా మిత్రులు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఉన్న సమస్యలు చెబుతున్నా నాకు టైం సమస్య ఉంది.

టైం సమస్య వుందన్నారు. మరి అది ఎంతవరకు ఉపయోగించుకోవచ్చో నాకు తెలియడం లేదు. అధ్యక్షా, నాది మెయిడెన్ స్పీచ్. నాకేమన్నా కొంచెం సమయమిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మెయిడెన్ స్పీచ్ కాబట్టే ఫైవ్ మినిట్స్‌లో కంక్లూడ్ చేయండి.

డా. కె. చిరంజీవి : 5 నిమిషాలు ఎంతసేపు అధ్యక్షా, 5 నిమిషాలు పదిహేను నిమిషాల్లో ఫినిష్ చేసేస్తాను. కానీ ఏం లేదు అధ్యక్షా, మనకు చాలా చిన్న విషయాలు. సెజ్‌ల విషయంలో కానివ్వండి, భారీ పరిశ్రమలు ఖచ్చితంగా మనకు కావాలి, అలాంటి పరిశ్రమలు రావాలి అని భావిస్తున్నాం. ఈ రోజున ప్రాజెక్టులేమీ మన రాష్ట్రానికి రావడం లేదు. ఒక్క ప్రాజెక్టు కూడా రావడం లేదు, పారిశ్రామికంగా మనం ముందుకువెళ్లడం లేదు. మన పక్క రాష్ట్రాలు చూస్తే ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. తమిళనాడు రాష్ట్రాన్ని చూస్తే, నేను అక్కడుండి వచ్చాను కాబట్టి ఎంతో కొంత మక్కువ వుంటే వుండొచ్చు గాని, ఈ రోజున మన రాష్ట్రానికి వచ్చిన తరువాత వాళ్లను చూస్తే నాకు కన్ను కుట్టినటుగ్గా వుంది. మొత్తం అంతా అక్కడికే వెళ్లిపోతోంది. అన్ని రకాలుగా వాళ్లు అభివృద్ధి చెందుతున్నారు, మరి మనమెందుకు అభివృద్ధి చెందడం లేదు? మనకు అన్ని రకాలుగా వనరులున్నాయి. అందుకని, మనవంతు ప్రయత్నం మనం ఏం చేస్తున్నామనే దానిమీద నేనిప్పుడు ఆలోచిస్తుంటే, సెజ్‌లు అని వాళ్లందరూ సమాధానమిస్తున్నారు. ఈ సెజ్‌లనేవి నిజంగా పరిశ్రమల కోసం ఇవ్వవలసిన అవసరం ఎంతో వుంది. అయితే, ఎంత ఇస్తున్నాము? వాళ్లకెంత భూమి కావాలి? ఎంత కాలంలో వాళ్లు దాన్ని పూర్తి చేస్తారు? ఎంత సమయం కావాలి అనే దాని మీద ఒక నిర్దిష్టమైన అభిప్రాయం లేదు. ఎలాంటి భూములు కావాలి, అ భూములు ఎక్కడి నుండి తీసుకురావాలి, భూమినిచ్చిన వాళ్లకు మనం పూర్తి న్యాయం చేకూర్చి, వాళ్లు సంతృప్తులై ఇస్తున్నారా లేక బలవంతంగా వాళ్లను బెదిరించి తీసుకుంటున్నామా, లేకపోతే ఎట్లా తీసుకుంటున్నారు అనే దానిమీద మనం ఖచ్చితంగా ఒక అధ్యయనం చేసి తద్వారా ఇవ్వాలి గాని, అడిగిందే తడవుగా ఇచ్చేస్తూ పోతుంటే చాలా అన్యాయం. ముఖ్యంగా అలాంటివారికి అనవసరమైనటువంటి... అంటే వాళ్లేం చేస్తున్నారంటే, బయట అనుకునే మాట.. వాళ్లు పెట్టే ఈ సెజ్‌ల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి ఏం జరుగుతుందో తెలియదు గాని, వాళ్లు పెట్టే ఆ సెజ్‌ల్లో ఆ తరువాత రోజుల్లో భూముల ధరలుపెరిగి, అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవచ్చునని, రియల్ ఎస్టేట్ వ్యాపారమే ప్రధానంగానూ, ఆ తరువాతే పారిశ్రామికాభివృద్ధి అన్నట్లుగా వాళ్లందరూ నిర్ణయించుకుంటున్నారు. ఆ విధంగా జరుగుతోంది. ఖచ్చితంగా ఒక అధ్యయనం జరిగి, ఒక ఫ్రేంలో వాళ్లందరికీ మనం ఇవ్వాలే తప్ప, ఇంకొకటి కాదు. ఈ విధంగా ఇచ్చే నేపథ్యంలో వ్యవసాయదారులు గాని, పచ్చటి భూములు గాని, ఇళ్ల స్థలాలుండి కూడా వారు నిర్వాసితులయ్యే విధంగా ఇలాంటివి ఇవ్వకుండా వుండాలని చెబుతూ దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాము.

ఇక అతిముఖ్యమైనది గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణా విషయంలో నిజంగా ఎన్ని కమిటీలు వేశామన్నది కాదు. ఆ కమిటీలో కమిట్‌మెంట్ అనేది ముఖ్యం. అందుకని ఏదైనాసరే ఒక ప్రాబ్లం వుందంటే, దాన్ని పోస్ట్‌పోన్ చేయడమే కాదు, దాన్ని తప్పించుకు వెళ్లడమే కాదు, దాన్ని ఫేస్ చేయాలి, దానికి ధీటుగా వెళ్లాలి. దాన్ని అధిగమించేలాగా ఏదో ఒక నిర్ధారణకు రావాలే తప్ప, ఎటువెళితే ఏమౌతుందో, ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న విధంగా కాకుండా, ఖచ్చితంగా ఒక స్టాండ్ తీసుకోవాలి, అప్పుడే ఒక క్లారిటీ వుంటుంది. మన మీద విశ్వాసం, విశ్వసనీయత పెరుగుతుంది కూడా. ఇవన్నీ చెప్పడంలో నా ఉద్దేశమేమిటంటే, గవర్నర్

గారి ప్రసంగంలో మనం విన్నదంతా కూడా నాణానికి ఒక వైపే, ఇప్పుడు ప్రస్తావించిన విషయాలు నాణానికి మరోవైపు అధ్యక్షా.

సాధారణంగా ఇలాంటి సభల్లో స్ఫూర్తినిచ్చేందుకు, మనం మహానుభావుల ఫోటోలు పెడుతూ వుంటాము. అది టీవీల్లో పార్లమెంటు భవనంలో నేను చూసాను. ఇక్కడ కూడా పెడితే బాగుండును. పెట్టే వుంటారని ఊహించుకుందాం. కానీ ఆ మహానుభావుల ఫోటోలు పెట్టే ముందు, నా యొక్క పర్సనల్ రిక్వెస్ట్.. ఇది పర్మిట్ అవుతుందా, చేస్తారా లేదా అనేది కాదు. ఎవరైతే బాధితులున్నారో అలాంటి బాధితుల ఫోటోలు కూడా ఇక్కడ పెట్టాలి. ఇక్కడ చిన్న బిడ్డల గురించి ఇందాక చెప్పారు. నరం దొరకక వెతుక్కుంటూ నిజంగా సూదులతోటి గుచ్చారో, అలాంటి బిడ్డ దీనావస్థతో వున్నదొక ఫోటో పెట్టాలి. అలాగే ఉరేసుకున్నటువంటి చేనేత కార్మికుని ఫోటో ఒకటి పెట్టాలి. అత్యాచారాలకు గురయ్యో, లేకపోతే దాడులకు గురైనటువంటి మహిళల ఫోటోలు పెట్టాలి. ఎవరైతే త్రాగునీరు దొరక్క, మంచి నీరు దొరక్క ఇబ్బందిపడుతున్నారో అలాంటివారి ఫోటోలు పెట్టాలి. అలాంటి సమస్యలతో ఎవరైతే వున్నారో... ఎందుకంటే నిరంతరం మనం ఇక్కడికొచ్చేసరికి డిఫరెంట్ అట్మాస్ఫియర్‌లో వుండి మనమందరం క్యారీ ఆన్ అయిపోయి, తేలిగ్గా నవ్వుకుంటూ, ఈజీగా తీసుకుంటూ, ఈ హాలు దాటి వెళ్లిపోగానే మళ్లీ మామూలుగా అయిపోతున్నాం. ఎంతవరకూ మనం వీటిని పట్టించుకోవడం లేదు. ఎదురుగా మనకి గుర్తుచేసే విధంగా, మనల్ని హెచ్చరించే విధంగా ఖచ్చితంగా అవన్నీ వుండాలని మనస్ఫూర్తిగా నేను కోరుకుంటూ, కనీసం మనం ఊహించుకుంటాం. మన ఊహల్లో వున్నది అనుకుని ఒక్కొక్క ఈ బ్లాక్‌ఫేంకు (అసెంబ్లీ సమావేశపు హాలులోని గోడలను చూపిస్తూ) ఒక్కొక్క ఫోటోగ్రాఫ్‌ను ప్రతిరోజూ మీరు ఇమేజిన్ చేసుకోండి. వాళ్లను చూస్తూ వుండండి. ఈ రోజున ఏ సమస్యను తీసుకున్నా, ఏ ఒక్క నిర్ణయం తీసుకున్నా సరే, నిజంగా వాళ్ల సమస్యల్లోంచి, వాళ్ల బాధల్లోంచి ఆలోచించాలే తప్ప, మన కంఫర్ట్‌గాని, మళ్లీ రాజ్యాధికారం రావాలని గాని, మళ్లీ ఓట్లు ఎలా వేయించుకోవాలని గాని ఏవీ ఆలోచించకూడదని, మానవీయ కోణంలో చూడాలని మిమ్మల్నందరినీ మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాను.

అధ్యక్షా, ఏదైనా సరే సలహాలుంటే...

(బెల్ )

అధ్యక్షా, మీరు బెల్ కూడా కొట్టారు.. అయిపోయింది. ఇక నుంచి ప్రతిపక్షం వాళ్లం మేమందరం కలిసి ఏదైనా ఒక సలహా ఇస్తే, ఆ సలహాను ఆచరించడానికి వాళ్లకేమీ అభ్యంతరాలుండక్కర్లేదు. ఒకవేళ ఆ సలహా ఆచరిస్తే గనుక, ఎక్కడ వీళ్లు మార్కులు కొట్టేస్తారోనని, తద్వారా మాకు ఉపయోగపడదు అనుకోనక్కర్లేదు. ఆ రకంగా వాళ్లు దాన్ని స్వాగతిస్తూ, ఆచరించాలి. అది బాగుంటే వెల్‌కం చేయాలి. అలాగే పాలకపక్షం వాళ్లు ఏదైనా ప్రపోజ్ చేస్తే, బాగుంటే చిత్తశుద్ధితో ముందుండి ఎస్.. మీతోపాటే మేమూ వస్తాం, మీకు ఆమోదముద్ర వేస్తామని నేను ముందుకువస్తాను. నాతోబాటు మా వాళ్లందరూ కూడా ముందుకు వస్తారని తెలియజేస్తున్నాను. అంతమాత్రం చేత వాళ్లుండగా ఎందుకయ్యా మీకేంటి అవసరం అంటారా? ఎస్.. అన్ని రకాలుగా పాలకపక్షం వాళ్లు అన్నీ సజావుగా చెయ్యగలిగిన రోజున, నిజంగా చెబుతున్నాను నేను ఇక్కడ (ప్రతిపక్ష స్థానాల్లో) గర్వంగా కూర్చుంటాను. మీకు అన్ని రకాలుగా సహకరిస్తాము, మీతోబాటు వుంటాము. మీరు చెయ్యండి. ప్రతిరోజూ, ప్రతిక్షణం, ప్రతి సెకను కూడా ప్రజాసమస్యలు ఎలా అధిగమించాలి, ఏదో ఒక రిజల్ట్ ఓరియెంటెడ్‌గా మీరు పనిచేస్తూ పొండి, అక్కర్లేదు.. నిరంతరం మీరే వుండండి, జీవితకాలం మీరే వుండండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

హ్యాపీ.. కొట్టండింకా క్లాప్స్. క్లాప్స్ పడాలి. అయితే ఎక్కడ, ఏ సెకను అయినాసరే వృథా చేసారు, ఏ ఒక్క సెకను అయినా ప్రజా సమస్యల్ని పట్టించుకోలేదంటే, రాజకీయ లబ్ధి కోసం ఎవరైనాసరే ప్రయత్నిస్తున్నారు అంతేగానీ, ప్రజల సమస్యల్ని కాదు అన్న రోజున ఆ అవకాశం మేం తీసుకుంటాం, మాలో ఎవరో ఒకరం అని చెప్పి తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

కుదరదు అధ్యక్షా. ఇది ఎవరి సొంతం కాదు. మనం చేసే పనితనం మీద వుంటుంది. ఖచ్చితంగా అది నిరూపించుకుందాం. ఇక నుంచి వచ్చిన అవకాశాన్ని మనమందరం మానవీయ కోణంలో నుంచి ఆలోచించి, వాళ్ల సమస్యల్ని అధిగమించేలా మీరు చేస్తారని, ఆ నమ్మకం నాకుంది. చూస్తాము. లేదా మేము చేస్తాము, మీరు చూస్తూ వుండండి. కాబట్టి, అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను అధ్యక్షా. Thank you very much.

మిస్టర్ స్పీకర్ : తెలంగాణ రాష్ట్ర సమితి రాజేందర్ గారూ.. 30 minutes.

(ఈ సందర్భంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపకుండానే ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యులు డా. కె. చిరంజీవి గారు ప్రసంగాన్ని ముగించారని అధికార పక్ష సభ్యులు కొందరు గుర్తు చేసారు)

డా. కె. చిరంజీవి : మీరు కొంత ఆలస్యంగా వచ్చారు. మొట్టమొదటగా వారికి ధన్యవాదాలు చెప్పాను. అలాగే ముఖ్యమంత్రి గారికి నేను శుభాకాంక్షలు చెప్పి, ఇంతమంది పెద్దల ముందు నిలబడి మాట్లాడటమనేది మహద్భాగ్యంగా చెప్పాను. అది రికార్డుల్లో వుంటుంది, కావాలంటే ఒకసారి విని వెరిఫై చేయండి.

MR. SPEAKER : Good made in speech. Etala Rajender Garu…. 30 minutes.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, పదేపదే గుర్తు చేయొద్దు. వ్యక్తులు తమ, తమ అభిప్రాయాలను సందర్భాన్ని బట్టి మార్చుకునే అవకాశం వుంటుంది. రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా తన విధానాలను మార్చుకునే ప్రక్రియ వుంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, రాజకీయాలు గాని, మనుషులు గాని స్టాటిక్ కాదు, డైనమిక్‌గా వుంటారు. ఈ మధ్యకాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారి పట్ల, శాసన సభ్యులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయం విశ్వసనీయతకు మారుపేరు మా ముఖ్యమంత్రి గారు, విశ్వసనీయతకే పట్టం కట్టారు ప్రజానీకం అని మాట్లాడుతున్నారు.

(ఎస్.. ఎస్.. అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

ఎస్.. నేను కూడా అదే అంటున్నాను. డైనమిక్‌గా వుండాలి కాబట్టి, ఇప్పటి వరకు మీరు ఇచ్చిన హామీలు, మీరు చెప్పిన మాటలు అమలుకాకపోతే, మీకు విశ్వసనీయత లేదు కాబట్టి, కనీసం రాబోయే కాలంలోనైనా విశ్వసనీయతను నిలబెట్టుకుంటారనే తపనతోటి, ఆశతోనే మళ్లీ గతంలో ఇచ్చిన కొన్ని హామీలను గుర్తుచేయడానికి నేను ప్రయత్నం చేస్తాను. అధ్యక్షా, బాధాకరమైంది ఏమంటే, గవర్నర్ గారు ఈ రాష్ట్రానికి ప్రథమ పౌరులు, గొప్ప వ్యక్తి. వారి చేత గవర్నర్ గారి ప్రసంగంలోనే మొదటి పేరాగ్రాఫ్‌లోనే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు పోరాటాన్నే వేర్పాటువాద ఉద్యమంగా మాట్లాడించిన తీరు అత్యంత అత్యంత బాధకరమైంది,

దుర్మార్గమైందని నేను భావిస్తున్నాను.  మీకు నిజంగా విశ్వసనీయత అనేది వుంటే మీరు గవర్నర్ గారి చేత పలికించిన ఆ పదాన్ని వాపసు తీసుకోవాలని నేను కోరుతున్నాను.
ఉ.9.20

గవర్నర్‌గారి ప్రసంగం అంతా కూడా క్యాబినెట్ ఆమోదంతో ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో తీసుకొన్న నిర్ణయాలే కాబట్టి ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఏర్పాటుపై వేర్పాటువాదమనే మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. వేర్పాటువాదానికి, రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న తేడాను వారు తెలుసుకోవాలి.  పంజాబ్‌లో బింద్రన్‌వాలే నాయకత్వంలో ఖలిస్థాన్ కావాలని చెప్పడం లాంటిది కాదు తెలంగాణ. జమ్మూ కాశ్మీర్‌లోలో జె.కె.ఎల్.ఎఫ్ ఏర్పాటుచేసుకొని కాశ్మీర్ విముక్తికోసం చేస్తున్నటువంటి పోరాటం కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భారతదేశం, పాకిస్తాన్‌లాగా ముండ్ల కంచెలు ఏర్పాటుకు ఆస్కారం లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో పద్నాలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి.  కానీ రాష్ట్రాల మధ్య ముళ్ల కంచెలకు ఆస్కారం లేదు.  రాష్ట్రాలన్నీ కూడా భారతదేశ సార్వభౌమాధికారానికి లోబడి మాత్రమే ఉన్నాయి తప్ప వేరు కాదనే సత్యం గుర్తు పెట్టుకోవాలి.  21.9.2000 నాడు ఇప్పటి సభా నాయకులు అప్పుడు కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకునిగా వారి నాయకత్వంలోని నలభై ఒక్క మంది శాసనసభ్యులున్నారు.  వారిలో ప్రస్తుత మంత్రులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు, పొన్నాల లక్ష్మయ్యగారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు, ఉత్తమకుమార్‌రెడ్డిగారు కూడా ఉన్నారు.  సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్ని విధాలా అన్యాయం జరిగిందని, మా నిధులు, నీరు తీసుకెళ్లారని, ఉద్యోగాలు తీసుకెళ్లారని, ఇంకా కొన్ని రోజులు సమైక్య రాష్ట్రం కొనసాగితే మా తెలంగాణ ప్రాంత ప్రజలకు మిగిలేది కన్నీరు మాత్రమే అని ఆరోజు నలభై ఒక్క మంది శాసనసభ్యులు  చర్చించుకొని ఒక తీర్మానంతో మెమోరాండం తయారుచేసుకొని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి సోనియా గాంధీగారికి, అప్పటి రాష్ట్రపతి డా.కె.ఆర్.నారాయణన్‌గారికి ఇచ్చారు.  వారు చెప్పిన మాటల్లో "రాసుకొన్న రాతలు, చేసుకొన్న ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయని, నవంబర్ 1వ తేదీ, 1956లో చేసుకొన్న పెద్ద మనుషుల ఒప్పందం ఉల్లంఘించబడిందని, తెలంగాణ ప్రాంతానికి కావలసింది రాయితీలు కాదని, మా రాష్ట్రం మాకు కావాలని " ఆరోజు కోరిన మాట వాస్తవం కాదా అని కాంగ్రెస్ పార్టీని అడుగుతున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పద్నాలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి.  ప్రపంచ బ్యాంకు కూడా సంస్కరణలు కొనసాగించాలని చెపుతున్నది.  భారతదేశం చాలా పెద్ద దేశం కాబట్టి పెద్ద పెద్ద రాష్ట్రాలు ఉంటే అభివృద్ధి చెందదని, చిన్న రాష్ట్రాలు ఏర్పాటుతో బాగుపడే ఆస్కారం ఉందని, పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఏర్పాటును స్వాగతించింది.  అదే పద్ధతిని కొనసాగించాలని చెప్పిన మాటను గుర్తు చేస్తున్నాను.  అక్కడితో ఆగలేదు.  అప్పటి శాసనసభ్యులు •★★నాయకత్వంలో టీఆర్‌సీసీని ఏర్పాటుచేశారు.  అంతేకాదు, స్వయంగా తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేక పీసీసీ ప్రెసిడెంట్ పదవిని క్రియేట్ చేయాలని రికమెండ్ చేశారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పుడు అనేక సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ★★ చేసేది అవకాశవాద రాజకీయం కాకపోతే, ★★ చేతిలో ఏజెంట్ కాకపోతే తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమాలు మాత్రమే చేయడం కాదు, మేం కూడా తెలంగాణ కోసమే పోరాడుతున్నాం కాబట్టి.......

మిస్టర్ స్పీకర్ : పేర్లు ప్రస్తావించకండి.

---

• Expunged as order by the Chair

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, వారు అన్న మాటలే చెబుతున్నాను. మేం కూడా తెలంగాణ రాష్ట్రం అడుగుతున్నవారమే కాబట్టి మాతో కలవండి, మాతో చేతులు కలపండని అడిగారు. అప్పటి పీసీసీ అధ్యక్షులు ★★ అన్న మాటలు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః పేర్లు ప్రస్తావించకండి. Please don't take the names. వారు సభలో లేరు కాబట్టి వారు డిఫెండ్ చేసుకొనే పరిస్థితి ఉండదు. Please avoid names. కాంట్రవర్సీ తీసుకరావద్దు.

శ్రీ ఈటెల రాజేందర్ ః అప్పటి పీసీసీ అధ్యక్షులు అన్న మాటలు ఏమిటంటే, ఎన్నికల సందర్భంగా మీరు మాతో కలిసి రండని కోరారు. అప్పుడు వారు కూడా తెలంగాణ కోసం తీర్మానం చేశారు, వారు కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోనియా గాంధీ గారికి వినతిపత్రం సమర్పించి ఉన్నారు. 2004లో నిజామాబాద్ పట్టణ మైదానంలో ఎన్నికల ప్రచార సందర్భంగా శ్రీమతి సోనియా గాంధీగారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మ గౌరవం గుర్తిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజలు కోరేది నాకు తెలుసు, మా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేసి చూపిస్తామని చెప్పారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కూటమికి అనుకొన్న దానికంటె మంచి ఫలితాలు వచ్చాయి. మా కష్టం తీరిందని, మా కోరిక ఫలించిందని, మంచి రోజులు వచ్చాయని మేం చాలా సంతోషపడ్డాం . యూపీఏ కనీస ఉమ్మడి కార్యక్రమంలో తెలంగాణ అంశం పెట్టింది వాస్తవం కాదా? భారత ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ గారు వారి మాటల్లో చెప్పినది నిజం కాదా? పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి అప్పటి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో చెప్పలేదా? ప్రణబ్ ముఖర్జీ గారి నాయకత్వంలో తెలంగాణ అంశాన్ని స్టడీ చేయడంకోసం, ఎనిమిది వారాల్లో రిపోర్టు చేయాలని చెప్పిన మాట వాస్తవం కాదా? ఏదేమైనా కానీ, అన్ని పార్టీలవారు కూడా అది మంచో, చెడో తెలంగాణ కావాలనో, వద్దనో వారి వారి అభిప్రాయాలు వారు తెలియజేశారనే విషయం నాకు తెలుసు. భారతదేశంలోని 28 పార్టీలు అవి యూపీఏలో ఉన్నవైనా, ఎన్డీఏలో ఉన్నవైనా ఏకగ్రీవంగా తెలంగాణ ఏర్పాటుకోసం లేఖలు రాశారు. అంతేకాదు, కేంద్రంలో అప్పుడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ స్వయంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ నిజాయితీగా తెలంగాణా ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఉంటే మీరు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టండి, మేం సపోర్ట్ చేస్తామని చెప్పారు. ఇంక ఏ ఇతర పక్షాల మద్దతు అవసరం లేదు, కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ ఏకమై తెలంగాణ ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెడితే పార్లమెంట్‌లో ఆమోదం పొందే ఆస్కారం ఉందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః రాజేందర్‌గారూ, మీరు ఇటు చూసి మాట్లాడండి.

( అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, చరిత్ర చెప్పకపోతే అర్థం కాదు. తెలంగాణ ఇవ్వకపోగా చివరకు మీరు చేసిందేమిటి? తెలంగాణ రాష్ట్ర సమితి మీకు మిత్రపక్షం . మీతోబాటు మంత్రివర్గంలో కొంత కాలం కొనసాగాం . మంత్రివర్గంనుంచి రాజీనామా ఎందుకు చేయవలసివచ్చిందో ఆ సంగతి కూడా చెప్పాం. మేం మంత్రివర్గంలో ఉండగానే మా కంట్లో మీ వేలితో పొడిచే ప్రయత్నం చేశారు. మాకు ఆమోదయోగ్యం కాని పులిచింతల కడుతున్నారు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కడుతున్నారని చెప్పి మేం మంత్రి పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చాం. తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు 26 మంది కలసికట్టుగా కొనసాగితే కష్టం కాబట్టి

తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకొనే ప్రయత్నంలో భాగంగా మీరు చేసిన పనేమిటో రాష్ట్ర ప్రజానీకానికి, దేశ ప్రజానీకానికి, శాసనసభ్యులందరికీ తెలుసు. పది మంది తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులను రకరకాల ప్రలోభాలతో మా నుంచి చీల్చడమే కాకుండా, వారు మా నుంచి విడిపోతూ ఏమి చెప్పారంటే మేం నిజమైన తెలంగాణ వాదులం, కేసీఆర్ తెలంగాణ సాధించడంలో వైఫల్యం చెందారు, మేమే తెలంగాణ అంశాన్ని ముందుకు తీసుకవెళతామని చాలా గొప్పగా చెప్పారు. మీ ప్రయాణం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రయాణంలాగా ఉంటుందని ఆ పదిమంది సభ్యులకు మేం ఆరోజే చెప్పాం..............

మిస్టర్ స్పీకర్ : మీరు గవర్నర్ అడ్రస్‌పై ప్రసంగించండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మా పార్టీనుంచి చీల్చిన సభ్యులకు కాంగ్రెస్ పార్టీనుంచి శాసనసభకు పోటీ చేయడానికి సీట్లు కూడా ఇచ్చారు. దానిని విశ్వాసఘాతుకమనాలో, విశ్వసనీయత అనాలో మీ అంతరాత్మకే వదలివేశాం .

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రిగారు రాజ్యాంగంమీద ప్రమాణంచేసి చెప్పారు. కులాలకు, మతాలకు అతీతంగా, ప్రాంతీయ విబేధాలు లేకుండా సమన్యాయం, సమధర్మంతో పాలిస్తామన్నారు.

ఉ.9.30

నేను ఒక్కటే గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. నంద్యాల సభలో 16, ఏప్రిల్ 2009 నాడు దాదాపు 3.40 నిమిషాలకు స్వయంగా ముఖ్యమంత్రిగారు అన్నమాటలు ఏమిటి? సమన్యాయం నిజమే అయితే, అన్ని ప్రాంతాల ప్రజల మనోభావాలను గౌరవించడం నిజమే అయితే, వారు ఆ రోజు మాట్లాడిన మాటలు మూడున్నాయి. 1. తెలంగాణా ఏర్పడితే హైదరాబాద్‌లో మనం విదేశీయుల్లాగా బ్రతకాలి అని వారు మాట్లాడిన మాటలు నిజమా కాదా అని వారే క్లారిఫైచేయాలి. 2. ఇతర దేశస్థుల్లాగా పాస్‌పోర్ట్ తీసుకొని రావాలని చెప్పిన మాట నిజమా కాదా? తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే, రాయలసీమ, కోస్తా ప్రాంతాలు ఎడారిగా మారతాయని చెప్పిన మాట నిజమా కాదా? వారు చెప్పాలి. ఆ రోజు 16వ తారీకున మాట్లాడిన, ఆ మాటలను గనుక 14వ తారీకో, 15వ తారీకో అంటే ఏమి జరిగేదో, ఏమి గుణపాఠం మీకు వచ్చేదో, ఇవ్వాళ్ల తెలిసేది. ఆయనా ఆ లోకంలోకి నేను పోను అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషమండి. గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ కె.రోశయ్యగారు మాట్లాడతారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో, బహుశా, కేవలం ఆ స్పీచ్‌లో ఉన్న కంటెంటే కాకుండా కొంచెం ఎక్స్‌టెండ్ చేసి మాట్లాడటంగాని, ఇతర విషయాలు ప్రస్తావన చేయడానికి గాని నేను అభ్యంత పెట్టడం లేదు. కాని, సభ్యులు రాజేందర్ గారు ఏదోఒకటి తీసుకువస్తున్నారు. నంద్యాలసభలో అన్నారని, పీసీసీ అధ్యక్షులు అన్నారని, శ్రీమతి సోనియాగాంధీగారు అన్నారని, మన్మోహన్ సింగ్‌గారు అన్నారని, ఇవన్నీ కూడా వస్తున్నాయి. ఇవన్నీ కూడా అక్కరలేదు రాజేందర్

గారు నిన్న మొన్న జరిగిన పరిణామాల సంగతి ఏమిటి? " మీ పార్టీలో ★★ద్రోహివి, నిన్నే పాతి పెట్టాలి, నువ్వుకాదు ఇతరులను పాతి పెట్టేది" అని అంటున్నారా లేదా?

మిస్టర్ స్పీకర్: దయచేసి పేర్లను తీసుకోవద్దండి, రిక్వెస్ట్ చేస్తున్నాను. మళ్లీ వాళ్లు ఆన్సర్ ఇవ్వాలి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను కోరేది ఒక్కటే, అవన్నీ వారు మాట్లాడితే, తిరిగి ఇవతలి వైపు నుంచి మాట్లాడే వారు కూడా ఈరకంగా మాట్లాడవలసి వస్తుంది. అందువల్ల నా రిక్వెస్ట్ ఏమిటంటే, కన్ఫైన్ టు ద సబ్జెక్ట్, మీరేదైనా మాట్లాడాలంటే, బ్రీఫ్‌గా ఒక మాట మాట్లాడండి. ఈ స్పీచేస్ అన్నీ కోట్ చేస్తే, ఇవ్వాళ్ల పత్రికల్లో వచ్చినటువంటివన్నీ కూడా, ఇవతల వైపు నుంచి కూడా కోట్ చేస్తారు. ఆ చర్చ ఫలప్రదమైన చర్చ కాదు. వేరే సందర్భంలో ఏదైనా మాట్లాడితే, మీరు మాట్లాడండి, ఇలాగే మాట్లాడుతారు. కనుక దయచేసి, నేను మిమ్ములను కోరేది, గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి వారు సమయోచితంగా ఏదైనా మాట్లాడదలచుకుంటే మాట్లాడటానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని, అదే స్టోరీ క్రింద కన్వర్ట్ చేసి, సభలో లేనటువంటి వారి గురించి ప్రస్తావన చేస్తూవుంటే, కొన్ని రూలింగ్స్ ఉన్నాయి. ఆ రూలింగ్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: నా రిక్వెస్టు రాజేందర్ గారు, ఈ హీట్‌ను జనరేట్ చేయాల్సిన అవసరం లేదు. పేర్లను మీరు ఉపయోగించవద్దు, ప్రభుత్వం వైపు నుంచి... పేర్లు ఎవరైతే వారిని ప్రొటెక్ట్ చేసుకోలేరో, నేమ్స్ మెన్షన్ చేయవద్దని పదేపదే అందుకే నేను కోరుతున్నాను. దయచేసి పేర్లను మెన్షన్ చేయవద్దు. మీరుగాని, ప్రభుత్వం నుంచిగాని క్లారిటీ ఉండాలి. ఇక్కడ హౌస్‌లో లేని వారి పేర్లను తీసుకోవద్దండి. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి మాట్లాడండి.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, అధికారం శాశ్వతం కాదు. చాలా చరిత్ర ఉన్నది. పెద్దపెద్ద వాళ్లు చరిత్రలో ఈ కాలగర్భంలో కలిసిపోయిన చరిత్ర ఉన్నది. ఒకరి గురించి మాట్లాడవలసిన సందర్భం కాదని నేను మనవిచేస్తున్నాను. రెండవ అంశం, 2004 నుంచి ప్రయత్నం చేస్తున్నారు, ఇది క్రొత్తదేమికాదు. మీరు ముందుకు పోవడం ఎంత ఇంపార్టెంటో, ఇతర పార్టీలలో ఉన్నటువంటి వాళ్లను డిఫ్యూజ్ చేయడం కూడా అంత గొప్పగా చేస్తున్నటువంటి కార్యక్రమం రాష్ట్ర ప్రజానీకానికందరికీ తెలుసు.

ఇవ్వాళ్ల, మీ ప్రయత్నం తెలంగాణా రాష్ట్ర సమితిని fizzle out చేయాలని మీకొక ఎజెండా ఉన్నది. మా పార్టీ వ్యవహారాలను మేము చూసుకుంటాం. ఒకటి మాత్రం సత్యం అధ్యక్షా, మా పార్టీ వ్యక్తి మీద నిర్మాణమయ్యే పార్టీ కాదు. మా పార్టీ మూడున్నర కోట్ల ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడిచే పార్టీ. తప్పకుండా, ఆ ఆశయం నెరవేరేంతవరకూ కే.సీ.ఆర్ గారి నాయకత్వంలో మేము ముందుకు పోతాం తప్పా, ఇంకొకటి కాదనే విషయం గుర్తుపెట్టుకోవాలి.

మిస్టర్ స్పీకర్: గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడండి.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, నేను పాజిటివ్‌గా అడుగుతున్నాను. నాకు చాలా మంది సీనియర్ శాసన సభ్యులు చెప్పారు. డా.రాజశేఖర్ రెడ్డిగారిని, మీరు ఇట్లా డిమాండ్ చేస్తే ఇవ్వరండి. పాజిటీవ్‌గా

స్పందించండని, ఇవ్వాళ్ల, నేను పాజిటీవ్‌గా అడుగుతున్నాను. ఆ రోజు స్వయంగా ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌ను పెట్టారు. శ్రీమతి సోనియా గాంధీ గారి మాటలకు విలువనిస్తానని చెప్పినారు, సోనియా గాంధీ గారు ఏ నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పినారు.

MR.SPEAKER: Do not get into the controversy please. Get into the Governor's Address.

శ్రీ ఇ.రాజేందర్: ఏఐసీసీ ప్రెసిడెంట్ గారు ఈ మాట చెప్పారు కదా అని అంటే, వారన్నారు. వారు మోనార్కేమీ కాదు. ఇప్పట్లో, ఈ టర్మ్‌లో తెలంగాణా రాష్ట్రం ఏర్పడే ఆస్కారం లేదని చెప్పినారు. వారే స్వయంగా, మళ్లీ రోశయ్యగారి నాయకత్వంలో ఏప్రిల్‌లో దేనికోసం కమిటీని వేసారు? నాకు తెలిసి, ఈ దేశంలో 14 రాష్ట్రాలు ఏర్పడిన సందర్భంలో, ఏ రాష్ట్ర శాసన సభలోనైనా కమిటీ వేసిన సందర్భాలున్నాయా? నాకు తెలిసి శాసన సభలు తీర్మానం చేసి పంపించిన సందర్భాలున్నాయి. ఆ నిర్ణయాన్ని తీసుకోవలసింది కేంద్రప్రభుత్వం తప్పా, రాష్ట్ర ప్రభుత్వం కాదని నాకు తెలుసు. ఒక్కటే అధ్యక్షా, మరి ప్రణబ్ ముఖర్జీ గారి కమిటీ, వారి తీర్మానాన్ని ఇవ్వకుండా, దాని మీద వాళ్ల అభిప్రాయాలు చెప్పకుండా, మరి ఈ కమిటీ ఏమిటీ? దీని sanctity ఏమిటో, వారే చెప్పాలని నేను మనవిచేస్తున్నాను.

అందుకనే, మీకు నిజంగా ఆ విశ్వసనీయత ఉంటే, ఈ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలనుకుంటే, మీరు 2004 ఎన్నికల్లో చెప్పినారు. తెలంగాణా తెచ్చేది, ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చెప్పి, తెలంగాణా మ్యాప్‌లో చెయ్యి గుర్తు వేసుకున్న సందర్భాన్ని మర్చిపోవద్దు. మొన్నటిమొన్న ఉప-ఎన్నికలలో కూడా తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేది మేం మాత్రమే. ఇచ్చేది కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ తప్పా, ప్రాంతీయ పార్టీలు కాదని చెప్పిన వాళ్లు, 2004 ఎన్నికల్లో కూడా చెప్పినారు. మొన్న ఎన్నికల్లో కూడా చెప్పినారు. నేను అడుగుతున్నా, నిన్న గవర్నర్ గారి ప్రసంగం చేస్తున్నప్పుడు కూడా మేము నిలబడినప్పుడు, వారు స్వయంగా చెప్పిన మాటలేమిటంటే, అవునయా ఇప్పటికీ కూడా చెబుతున్నాం, ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే మీరుకాదని చెబుతున్నారు. మీ నిజాయితీ, మీ విశ్వసనీయత నిజమే అయితే, ఇవ్వాళ్ల, ఇక్కడ పూర్తి స్థాయిలో మెజారిటీ ఉంది. 98 శాతం శాసన సభ్యులు, పార్టీలు, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కావాలని ఇప్పటికే మాట్లాడుతున్న తీరును మీరు చూస్తున్నారు. కాబట్టి, మీ విశ్వసనీయతను నిరూపించుకొని, మీరు గతంలో చేసిన ఆ విశ్వాస ఘాతకాన్ని తుడిపేసుకునే సందర్భం ఆసన్నమైయ్యింది కాబట్టి, దానిని ప్రూవ్ చేసుకోవాలని కోరుతున్నాను.

రెండవది, వ్యవసాయానికి సంబంధించిన కొన్ని సమస్యలున్నాయి. వ్యవసాయం గురించి చాలా గొప్పగా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 4 శాతం అభివృద్ధిని గీటురాయిగా పెట్టుకుంటే, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం 6.38 శాతమని మీరు ప్రకటించారు. మీ వృద్ధి రేటు 6.38 శాతమని చెప్పారు. ఒక్కటి అడుగుతున్నాను. మీకు తెలుసు, ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ కె.చిరంజీవి గారు కూడా ఒక మాట చెప్పారు. మీరు ఎన్ని ఆదేశాలిచ్చారనేది ముఖ్యం కాదు, ఎంత ఆచరణలో అమలవుతుందనేదే ముఖ్యం. గతంలో అనేకసార్లు ఎరువులు దొరకకపోతే, రైతాంగం పంట పొలాలలో పని చేసే, రోడ్ల మీదకి వచ్చి కిలోమీటర్ల తరబడి లైన్లు కట్టి నిలబడి, సొమ్మసిల్లి చనిపోయినటువంటి మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

నకిలీ విత్తనాలు మొలకెత్తకపోతే, నకిలీ విత్తనాల వలన పంటలు పండకపోతే, అనేక సందర్భాలలో వారు రోడ్లమీదకు వస్తే, వాటికి చట్టాలు లేవని చెప్పి, తప్పించుకున్న సందర్భం వాస్తవం కాదా అని నేను మనవిచేస్తున్నాను. గతంలో ఈ నకిలీ విత్తనాల బెడదను నిర్మూలించాలని చెప్పి, విత్తనాల నాణ్యతను కాపాడాలని చెప్పి, ఇలాంటి కంపెనీల మీద చర్యలు తీసుకోవాలని చెప్పి, ఈ శాసన సభ ఒక ఏకగ్రీవ తీర్మానం చేసిన సందర్భం మీకు తెలుసు. కాని, కేంద్రం నుంచి చట్టాలు రాలేదనే పేరిట, ఇప్పటికి కూడా ఆ సమస్యను మనం పట్టించుకున్న పాపాన పోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇప్పటికైనా ఈ సీడ్ కంపెనీలు రైతాంగంతో చేసుకున్న ఒప్పందాలు ఏవైతే ఉన్నాయో, ఆ ఒప్పందాల సందర్భంగా ప్రభుత్వం కూడా మధ్యవర్తిగా ఉండి, అలాంటి వాటిని నియంత్రించే ఆస్కారం ఉండాలని నేను మనవిచేస్తున్నాను.

మూడవదిగా, ఈసారికైనా ఈ ఎరువుల బాధలు పోవాలని చెప్పి, మీరు తప్పకుండా ప్రయత్నం చేయాలి. కాని అందుతున్న సమాచారం ప్రకారం, వర్షాలు పడకపోవడం వల్ల, ఇప్పటికే ఉన్న సమస్యతీవ్రత మీకు అర్థం కావడం లేదు. ఈనాటికి కూడా ఎరువులు మండల కేంద్రాలలో పూర్తిస్థాయిలో నిల్వలు లేవు. వాటిని సమకూర్చే ప్రయత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను.

నాలుగవదిగా, ప్యాడీ గురించి మీరు గొప్పగా చెప్పారు. రూ.880-00 కేంద్రం ప్రకటిస్తే, రూ.50-00 అదనంగా కలిపి , రూ.930-00 ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో పంట చేతికొచ్చేది మార్చి నెలలో లేక ఏప్రిల్ మొదటి వారంలో. అప్పుడు మనమందరం ఎలక్షన్స్‌లో ఉన్నాము. మా మంత్రి శ్రీధర్ బాబుగారు కూడా ఇక్కడే ఉన్నారు.
ఉ. 9.40

మా జిల్లా టార్గెట్ రూ. 11 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి రూ.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేతికి వస్తుందని మేం భావించాం. కాని ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పిన టార్గెట్ కేవలం మూడు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. నెలల తరబడి పంటను ఐ.కె.బి సెంటర్ దగ్గర పోస్తే బస్తాలు లేవనే పేరిట, కాంటాలు పెట్టుకునే స్థాయి లేక అవి రవాణా చేయడానికి వాహనాలు లేక వెళ్లిన వాహనాలు అక్కడ అన్‌లోడ్ కావడానికి స్థలం లేకపోతే మూడు, నాలుగు రోజులు అక్కడే వుంచే పద్ధతి వున్నది. చివరికి డబ్బుల విషయంలో చూస్తే రెండు నెలలు గడుస్తున్నా ఈనాటికీ ఒక్క పైసా కూడా లేదు. ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి మళ్లీ పంటలు వేయడానికి పెట్టుబడులు కావాలి. పైసలు లేని పరిస్థితి వుంది కాబట్టి దయచేసి నేను ఒకటే కోరుతున్నాను మీరు కొన్నదే తక్కువ ధరకు. ఆ కొన్న వాటికైనా ఏదో ఒక రూపంలో డబ్బులు చెల్లించాలని నేను మనవి చేస్తున్నాను.

ఇవ్వాళ రైస్ మిల్లర్లు కనీస ధర రూ.930/- పూర్తి స్థాయిలో అమలు చేస్తామని చెప్పారు. కాని రైస్ మిల్లర్లు కొన్నది కేవలం రూ.830/- నుంచి రూ.870/- మాత్రమే. మేం మొన్ననే మా డి.ఆర్.సి లో అడగడం జరిగింది. స్వయంగా శ్రీధర్ బాబు గారే మాట కూడా ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో రైతాంగం రైస్ మిల్లర్లకు అమ్మిన పంటకు పూర్తి స్థాయిలో ధర రాలేదు కాబట్టి అది ఇప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. అంతే కాదు ఇవ్వాళ రైస్ మిల్లర్లకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. ఏమిటయ్యా అని అడిగితే ఏమంటారంటే మేం మిల్లింగ్ చేసినా కూడా మా బియ్యం దించుకునే స్థలం లేదు, మా బియ్యం కొనే ఆస్కారం లేదు. మీరు ఏదో ఒక రకంగా మాకు ఎక్స్‌పోర్టు పర్మీషన్ ఇస్తే తప్ప, ఏదో ఒక రకంగా

ఈ సమస్యను పరిష్కరిస్తే తప్పు లేదంటే మొన్న కేంద్ర ప్రభుత్వానికి ఏదో గోడౌన్ స్థలం కావాలని వెళ్లారట. ఒకవైపేమో కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి మాదిరిగా వున్నది. సామాన్య మానవుడు బియ్యం కొందామని వెళితే వాటి ధర రూ.25/- నుండి రూ. 35/- పలుకుతుంటే ఇంకొక వైపు బియ్యం అమ్ముడు పోలేదనే పేరిట రైతాంగం వడ్లు కొనలేక ఆ రైతాంగానికి కనీస గిట్టుబాటు ధర రావడానికి ఆస్కారం లేదు కాబట్టి దయచేసి ప్రభుత్వం తక్షణమే స్పందించి మాటలు కాకుండా చేతల్లో ఈ సమస్యను పరిష్కారం చేయాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాను.

అధ్యక్షా, మొక్కజొన్న పంట ఎం.యస్.పి రేటు రూ.840/- కాని ఎక్కడ కూడా అది అమలు కావడం లేదు. కేవలం తూతూ మంత్రంగానే కొన్ని మాత్రమే కొంటున్నారు. ఒక విషయాన్ని మీరు గుర్తు చేసుకోవాలి, గతానికి ఇప్పటికి తేడా ఏమిటంటే గతంలో గనుక గవర్నమెంటు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ మొదలు పెడితే వెంటనే సెట్ అయ్యే వాతావరణం వుండేది. కాని ఇవ్వాళ ఇచ్చిన ఈ ధర ఎగుమతులు లేకపోవడం వల్ల కనీస ఎం.యస్.పి ధరలు కూడా అమలయ్యే ఆస్కారం లేదు కాబట్టి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే కొనే ఆస్కారం వుంది కాబట్టి అది అమలు కావడం లేదు. మొక్కజొన్న పంట విషయంలో మార్క్‌ఫెడ్ లేకపోతే ఇంకెవరైనా ఇంటర్‌ఫియర్ అయి మొక్కజొన్నకు పూర్తి స్థాయిలో రూ.840/- ఇవ్వాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా పసుపు పంట గురించి ప్రభుత్వం ఇన్ని బీరాలు పలికినప్పటికి కూడా ఈ దేశంలో క్వాలిటీ పసుపు పండే ఏకైక జిల్లా నిజామాబాద్ జిల్లా. బొత్సా సత్యనారాయణ గారు మార్కెటింగ్ మంత్రిగా వున్నప్పుడు వారిని వేడుకుంటే వారు వెంటనే ఇంటర్‌ఫియర్ అయి పసుపుకు రూ.400/-, రూ.500/- మద్దతు ధర ఇచ్చే ప్రయత్నం చేశారు కాని సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఒక మాట మాత్రం సత్యం ఇప్పటికైనా పసుపు పండించిన రైతాంగమంతా కూడా రోడ్ల మీదకు వచ్చి బండ్లు పెట్టి, బార్కేడ్లు పెట్టి మొత్తం ఏవైతే బ్లాక్ చేసి పెట్టారో అలాంటి పరిస్థితి రాకుండా ఆ పసుపు రైతాంగానికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, why has he taken my name? When he has taken my name, shall I not clarify? I cannot keep quiet. I may definitely be given an opportunity to speak.

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ ఇ.దయాకరరావు శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గార్లు అక్బరుద్దీన్ ఓవైసిని ఉద్దేశించి " కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయారు, కాంగ్రెస్ పార్టీకి చెంచాలుగా వ్యవహరిస్తున్నారు." అంటూ గట్టిగా అన్నారు.)

MR. DY. SPEAKER (Addressing the Hon'ble MIM members) : Please take your seats. I want to talk to Akbaruddin Owaisi. Please sit down.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (నగరి): (శ్రీ ఓవైసీ ని ఉద్దేశించి) మీ దగ్గర మేము నేర్చుకోవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీకి మీరు ★★ మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

MR. DY. SPEAKER (Addressing the Hon'ble MIM members) : Please take your seats. I am speaking to your Floor Leader.

SRI AKBARUDDIN OWAISI : Please give me a chance Sir.

MR. DY. SPEAKER : Please sit down.

SRI AKBARUDDIN OWAISI : Sir, I want to come and record and say that Muslims can never vote for a party who had joined hands with the Gujarat Chief Minister, ★★Muslims can never vote for those who shot dead Azam and Azeez in fake encounters. Muslims can never vote for a party who supported the NDA Government when Muslims were being slaughtered and burnt alive in Gujarat.

డా. నాగం జనార్ధనరెడ్డి : నాకు మీరు ఇచ్చిన అవకాశం పై వారు ~~ఈ~~ విధంగా గందరగోళం జరపడం విచారకరం.

MR. DY. SPEAKER : Please take your seats.

SRI AKBARUDDIN OWAISI : Sir, I have not mentioned the name of Telugu Desam Party. I only said that Muslims can never vote for a party which had supported Narender Modi.

MR. DY. SPEAKER : Please take your seats.

SRI AKBARUDDIN OWAISI : Sir, I never said that Muslims will not support the TDP. Why are they so worried? I only told that Muslims can never support those who joined hands with the BJP. We are not supporting those who were responsible for the demolition of the Babri Masjid. We will definitely re-construct the Babri Masjid at its original place.

డా. నాగం జనార్ధనరెడ్డి : గౌరవనీయులైన అక్బరుద్దీన్ గారు మేము ★★ సపోర్ట్ చేశామని.... బాబ్రీ మసీదును కూల్చివేసిన ★★ వారికి వీరు సపోర్టు చేస్తున్నారు. నేడు వీరా మాట్లాడేది?

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI : Sir, we are not supporting those who demolished the Babri Masjid. ★★ was then responsible for the same. Congress Party President Ms. Sonia Gandhi is not responsible for the demolition of the Babri Masjid as she had already tendered an apology towards the Muslims. But Mr. Nara Chandra Babu Naidu, though he was hand in glove with the NDA Government when Muslims were being massacred in Gujarat, and never withdrew his support to the NDA Government at that time, has never tendered apology to the Muslims till date. Thus, it is evident that ★★ has always deceived the Muslims.

**ఉ.10.50**

**(అంతరాయం )**

SRI AKBARUDDIN OWAISI : Sir, I want to clarify…

MR. SPEAKER: I want to put an end to this subject. Nothing will go on record.

(Both the Telugu Desam and MIM Party Members started arguing with each other)

MR. SPEAKER: Please co-operate. Let the House transact the slated business.

( At this juncture, Sri Akbaruddin Owaisi started pleading with the Chair to give him an opportunity to present his views)

Mr. SPEAKER: Mr. Owaisi, you should know that nothing will go on record. You are aware of the rules. Kindly resume your seat. I will give you an opportunity later. First, let the temperaments cool down. I will certainly provide you an opportunity.

SRI AKBARUDDIN OWAISI : Sir, I may not get an opportunity.

MR. SPEAKER: Definitely I will provide you an opportunity to speak. Now, kindly resume your seat.

( Sri Akbaruddin Owaisi then resumed his seat)

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి) : అధ్యక్షా, ఇంత రసవత్తరమైనటువంటి గొడవ మధ్య నేను చర్చ ప్రారంభించ వలసిన దురదృష్ట కరమైన పరిస్థితి వచ్చింది. ఎన్నికలు జరిగిపోయాయి. ఎన్నికల వేడి బయట అయిపోయింది. ఫలితాలు వచ్చాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిపోయింది. ఇక ఈ రోజు ఎన్నికల వేడిని

తగ్గించుకుని శాసన సభను హుందాగా నడుపుకోవలసిన ధోరణితో ప్రవర్తించవలసిన బాధ్యత , అవసరం మన ప్రతి శాసన సభ్యునిపైన వుంది. రాజుని మించిన రాజ భక్తిని ప్రదర్శించి సమయాన్ని వృధా చేసేటువంటి సందర్భం ఇది కాదని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను.

అధ్యక్షా, అత్యున్నమైనటువంటి శాసన సభకు ఎన్నికలు జరిగిన అనంతరం మన ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గారు మన ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి 30 పేజీల ప్రసంగాన్ని శాసన సభలో గంటకు పైగా తమ ప్రసంగంలో ప్రభుత్వ అభిప్రాయంగా చెప్పినటువంటి విషయం మనకందరికీ తెలుసు. ఈ సందర్భంలో గవర్నరు గారికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై యిప్పుడు మన చర్చ జరుగుతోంది. గవర్నరు గారి పట్ల నాకు అత్యంత గౌరవం వుంది. వారు పాత తరానికి నాయకుడు. 80 సంవత్సరాల వయసు కలిగిన వారు. ఆయన ప్రసంగాన్ని మనం చూశాము. ఆయన గంభీరమైన స్వరంతో మాట్లాడారు, అప్పుడప్పుడు యువకుడిలా అందరినీ ఉద్రేకపరిచే ఉత్సాహపరచే మాటలు చెప్పడానికి వారు ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని మనందరం గమనించాము. కాని గవర్నరు గారు ఏదైతే ప్రసంగం చేశారో దానిలో పస లేదు. వారి ప్రసంగం ఒక జిరాక్సు కాపీలాగా వుంది. ఇదివరకు అనేక సందంర్భాలలో మనం యిలాంటి విషయాలు మాట్లాడుకున్నాము. అవే మాటలతో గవర్నరు గారి ప్రసంగం జిరాక్సు కాపీలాగా వుంది. ఈ ప్రసంగం చాలా బాగుంది. ఫలితం ఏమిటో కాలమే నిర్ణయిస్తుంది.

' కళ్యాణం బాగా జరిగింది. కాపురం వుంటుందా లేదా ? పిల్లలు పుడుతారా లేదా అనేటువంటి సమస్య యిందులో వుంది. పిల్లలు పుట్టాలి. ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలలో పయనించాలి అన్న ఆలోచన నాకుందని నేను చెబుతున్నాను. ఈ సందర్భంలో నేను మనవి చేసేదేమంటే, బాధ్యత కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా మేము ఈ ప్రభుత్వానికి మీరు ఏ ఏ మంచి పనులు చేశారు, ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు అన్నవి చూస్తాము. మీరు రాష్ట్ర ప్రయోజనాలు చూసినా, సామాజిక వర్గాల సమస్యలు చూసినా , ప్రజలకు అనుకూలమైన ఏ విధానాలు మీ ప్రభుత్వంలో ఏవి వున్నా మేం తప్పకుండా ఈ ప్రభుత్వాన్ని సమర్థిస్తాము. అలాగే మీరు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే వాటిని వ్యతిరేకిస్తాము. ప్రతిఘటిస్తాము. మా పార్టీదేదో ఈ సభలో సంఖ్య తక్కువ వున్నదని మీరు ఆలోచించవలసిన అవసరం లేదు. కౌరవులు ఎంతమంది వున్నా , పాండవులు అయిదుగురే అన్న పద్ధతిలో మేం వుంటాం . మేం ఐదుగురం వున్నాము. మా సోదర పార్టీకి సంబంధించిన వారు అయిదుగురు వున్నారు. మేం మాట్లాడితే సరిపోతుందనే విషయాన్ని నేను మనవి చేయదలచుకున్నాను.

అధ్యక్షా, శాసన సభా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మనకు తెలిసింది, ఈ రోజు మనందరం కొంచెం విషయ పరిజ్ఞానం వున్నవారం అని ప్రజలు మనమీద నమ్మకంతో ఈ శాసన సభకు మనలను పంపించారు. ఆ విధంగా ఈ శాసన సభకు మనం వచ్చాము. ఈ రోజు ఎన్నికలలో ఓట్లు వచ్చి గెలిచిన వాళ్లము మనం . ఈ రోజు ఎన్నికైన పద్ధతి మనం చూస్తే, ఈ ఎన్నికల విధానంలో డబ్బు ప్రవాహం ఎంత వుందో ఒకసారి మన శాసన సభ్యులం అంతా ఆలోచించుకోవలసిన సమయం ఇది. ఎన్నికలకు ప్రజాస్వామ్యంలో కొన్ని పద్ధతులు వున్నాయి. అయితే, ఈ ప్రజాస్వామ్యం నేడు వక్రమార్గాన నడుస్తున్నది.
ఉ. 11.00

ఈరోజు ప్రజాప్రతినిధులుగా గెలిచినటువంటి వారి ఎన్నికల ప్రక్రియను చూస్తే సామాన్య మానవవుడు పోటీ చేసే స్థితి లేదు. డబ్బు లేకపోతే నామినేషన్ దాఖలు చేయడమే కష్టమైన రోజులున్నాయి. ఈరోజు బడా పారిశ్రామికవేత్తలు, బహుళజాతి సంస్థలు, ఇతర సంస్థలు వెనక వుండి గెలిపించిన గెలుపుతో, అనైతిక గెలుపుతో కొంతమంది ఎన్నికైన మాట ముమ్మాటికీ నిజం . ఈ డబ్బు ప్రభావం ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాద సంకేతాన్నిస్తోంది. దీన్ని కర్బ్ చేయవలసిన అవసరం వుంది, దీన్ని కర్బ్ చేయాలని చెబుతున్నామే తప్ప చేయడంలో విఫలమవుతున్నాం . మొన్నటి వరకు మేము కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా వున్నాం . మేము ఎందుకు మీకు (కాంగ్రెస్) దూరం అయ్యామో ఆలోచించండి, కారణాలు తెలుసుకోండి. మాటలు చెప్పడం కాదు. నేను ప్రధానంగా మనవి చేసేదేమంటే మా కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ పార్టీ . భారత కమ్యూనిస్ట్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో సమానమైన స్థాయిలో దేశ స్వాంతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పార్టీ, ప్రజా పోరాటాలలో వున్న పార్టీ . అనేక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ ప్రమాదకర పరిస్థితుల్లో వుంటే మీతో కలిసి వచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ . ఓట్లు, సీట్లు ఎలా వున్నా, మొదటి నుంచీ దేశ నిర్మాణంలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన పార్టీ మాది అనే విషయాన్ని గుర్తించుకోవాలని కోరుతున్నాను. ఈరోజు కేవలం 36 శాతం ఓట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మాట వాస్తవం . మీరు ఒక విషయం అర్థం చేసుకోవాలి. మిమ్ములను 64 శాతం ప్రజలు ఇష్టపడే స్థితిలో లేరనే విషయాన్ని గుర్తించుకోమని చెబుతూ, మీ పరిపాలన సమర్థవంతంగా, చక్కగా, ప్రజల ఆశలు వమ్ము చేయకుండా వ్యవహరించాలని కోరుతున్నాం . రాజశేఖర్ రెడ్డిగారు మీకంటె మాకు బాగా తెలుసు, రాజకీయాలలో వున్న వారందరికీ ఆయన తెలుసు , ఆయన పట్టుదల గల మనిషి, ఆయన్ని పొగిడి ఆయన మైండ్ దిశను మార్చకండి. రాజుగారికంటె రాజభక్తి ప్రమాదకరమనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం వుంది. అది కొంత ఓవర్ యాక్షన్ అవుతోంది, గుర్తుంచుకుంటే మంచిదని సలహా ఇస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారి మీద మాకు సదభిప్రాయమే వుంది. అది వేరే విషయం .

అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగం మొదటి పేజీలో ఒక అపశృతి దొర్లిన విషయాన్ని మనమంతా చర్చిస్తున్నాం. తెలంగాణా సమస్య గత 50 సంవత్సరాల నుంచి చర్చించబడుతోంది. వాయిదా వేయబడుతోంది. కాంగ్రెస్ పార్టీలో అనేకమంది తెలంగాణాకు అనుకూలమైన వారున్నారు. కానీ వాళ్ల నోళ్లు నొక్కేయబడ్డాయి. తెలంగాణా సమస్య 50 ఏళ్ల నుంచీ నాన్చబడుతున్న సమస్య . మేము తెలంగాణాకు అనుకూలం, తెలంగాణా మావల్లే వస్తుంది అని అనేక సందర్భాలలో ఛోటా నాయకుల మొదలు బడా నాయకుల వరకు అందరూ చెప్పారు. దేశ స్థాయిలో ఏదైతే కామన్ మినిమమ్ ప్రోగ్రాము ఏర్పాటు చేయబడిందో అందులో – అప్రోప్రియేట్ టైములో ఈ సమస్యను పరిష్కారం చేస్తామని రాయబడింది. అప్రోప్రియేట్ టైము అయిపోయింది, ఐదు సంవత్సరాలు దాటినా ఆ సమస్య ముగియలేదు. తెలంగాణాకు సంబంధించి ఏర్పాటు చేయబడిన ప్రణబ్ ముఖర్జీ కమిటీ ఒక పనికి రాని కమిటీగా మారింది. ఆ కమిటీకి సిపిఐ లిఖితపూర్వకంగా తెలియజేసింది, మీరు పార్లమెంటులో బిల్లు పెట్టండి, మేము మద్దతు ఇస్తామనే విషయాన్ని కేంద్రానికి తెలియజేయడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా రోశయ్యగారి నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. రోశయ్యగారు పెద్దవారు, మంచి మాటకారి, ముఖ్యమంత్రి కావలసిన అర్హత వున్నవారు . ఆయనకు ఇతర విషయాలలో రోషం ఎక్కువగా వుంటుంది కానీ ఆయన వేసిన కమిటీ ఫంక్షనింగ్‌లో లేకపోతే ఆయనకు రోషం వచ్చి పరిష్కారం చేసే మార్గం ఎందుకు చూడడం లేదో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ఉ.11.10

మన ముఖ్యమంత్రి గారు అంటే నాకు అమితమైన గౌరవమున్నది. ముఖ్యమంత్రి గారు శాసన సభ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో తెలంగాణాలో ఎన్నికలు అయిపోయిన తరువాత ఆంధ్ర ప్రాంతానికి పోయి తెలంగాణా ఏర్పడితే పరాయి దేశానికి పోయే పరిస్థితి వస్తుందని రెచ్చ గొట్టేవిధంగా, బాధ్యతా రాహిత్యంగా మాట్లాడడం ఏమాత్రం సరియైనది కాదు. (ఈ సందర్భంగాగౌ. మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారు మైకు లేకుండా ఏదో మాట్లాడే ప్రయత్నం చేశారు.) దయచేసి మీరు నేను పూర్తి చేసిన తరువాత మాట్లాడండి .... తెలంగాణా రాష్ట్ర సమస్యను జాప్యం లేకుండా పరిష్కరించాలని మా పార్టీ ఇదివరకే రాయడం జరిగింది. అందువల్ల సత్వరమే ఆ సమస్యను పరిష్కరించాల్సినవ అవసరమున్నది. అంతర్జాతీయ మార్కెట్ పడిపోతున్నది. అందుకే అమెరికా లాంటి దేశాలు కూడా ఆర్థిక సంక్షోభానికి గురై ఉద్యోగాల సంఖ్యను తగ్గించివేస్తున్నందువల్ల మన దేశం నుంచి చదువుల నిమిత్తం మరియు ఉద్యోగాల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లిన వారు వెనక్కి తిరిగి వచ్చే పరిస్థితి ఏర్పడింది. అట్లాగే చదువుల నిమిత్తం, ఉద్యోగాల నిమిత్తం ఇతర దేశాలలో వున్న మన వారిపై రోజు రోజుకూ అమానుష దాడులు, హత్యలు పెరిగిపోవడం వలన ఈ విషయం పార్లమెంటులోనూ చర్చకు రావడంతో మన రాష్ట్రానికి సంబంధించి శ్రీ డి.శ్రీధర్ బాబు నాయకత్వంలో ఒక మంత్రిత్వ శాఖను మన ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేయడంహర్షించదగినదే. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో సరిపోదు. దాని అవసరం పెరిగింది. కాబట్టి దానికి కొంత బడ్జెట్ ఉండాల్సిన అవసరమున్నది. ఇక్కడి వారు విదేశీయుల దాడిలో మరణించిన సందర్భాలలో ఆ డెడ్ బాడీలను తీసుకురావడానికి, అట్లాగే ఆర్థిక పరిస్థితి బాగాలేని పేద వారైన మృతుల తల్లిదండ్రులను కాని, వారి బంధువులను కాని అక్కడికి పంపించడానికి మరియు ఇతరత్రా ఖర్చుల కోసం కూడా కొంత బడ్జెట్ ప్రొవిజన్ పెట్టాల్సిన అవసరమున్నది. ఇవ్వాళ పెరిగిపోయిన నిత్యావసర సరుకుల ధరలను అరికట్టే యంత్రాంగమేదీ లేదు. అవినీతి, బ్లాక్ మార్కెట్ విపరీతంగా పెరిగిపోయింది. వాటిని అరికట్టాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉన్నది. ఇకపోతే పారిశ్రామిక విధానానికి సంబంధించిన స్పష్టత ప్రభుత్వానికి లేదు. పెరుగుతున్న నిరుద్యోగాన్ని తొలగించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే మన రాష్ట్రంలోకి ఎక్కువ పరిశ్రమలు తీసుకురావాల్సిన అవసరమున్నది. పారిశ్రామికప్రగతికి శ్రీకారం చుట్టాల్సిన అవసరమున్నది. ఇవ్వాళ గవర్నర్ గారి ఉపన్యాసంలో దాని గురించి ఒక జనరల్ సెంటెన్స్ తప్ప పరిశ్రమలు తెచ్చే పరిస్థితి కనపడలేదు. ఈ ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు మరియు రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి విషయంలో దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరమున్నది. ఆర్థికాభివృద్ధి బ్రహ్మాండంగా పెరుగుతున్నదని మూడు నాలుగు సార్లు చెప్పారు. కాని ఆర్థికాభివృద్ధి బ్రహ్మాండంగా వుంటే మన రాష్ట్రంలో కాని,దేశంలో కాని సామాన్యుల పరిస్థితి ఏరకంగా వుందో చెప్పాల్సిన అవసరమున్నది. సెజ్‌ల పేరుతోనూ వర్తక, వాణిజ్యం పేరుతోనూ ప్రభుత్వం చుట్టూ తిరిగే బహుళ జాతి సంస్థల ప్రగతి పెరిగిపోతే మన రాష్ట్ర ఆర్థిక ప్రగతి పెరిగిపోయినట్లు కాదు. దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారు, పేదల యొక్క ఆర్థిక పరిస్థితి పెరిగితేనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి పెరిగినట్లు భావించాల్సిన అనవసరమున్నది. కేంద్రం నియమించిన రెండవ లేబర్ కమీషన్‌చైర్మన్ అర్జున్ సేన్ గుప్తా గారు దేశమంతటా పర్యటించి 27 కోట్ల80 లక్షల మంది ప్రజలు ఇంకా మన దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్నట్లు, ఇవ్వాళ కనీస వేతనం రోజుకు రు. 20 కూడా దొరకని వారి సంఖ్య ఎక్కువగా వుందని,వారి ప్రగతి కోసం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడం జరిగింది. అందువల్ల అసంఘటిత రంగంలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరమున్నది. ఆ సిఫార్సులను అమలు చేయాల్సిన అవసరమున్నది. నిన్న ఫారెస్టు చట్టం మేరకు గిరిజనులకు భూపంపిణీకి శ్రీకారం చుట్టారు. భారత దేశంలో కాని మన రాష్ట్రంలో కాని ఈ భూమి కొరకు ఎన్నో పోరాటాలు జరిగాయి. దున్నేవారికే భూమి అనే నినాదం వచ్చింది. కారణాలేవైనప్పటికీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎంతో మంది పాలకులు

మారినా, ప్రభుత్వాలు మారినా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. మన రాష్ట్రంలో కోటి ఎకరాల మిగులు భూమి వుంటే ఐదారు లక్షల ఎకరాలు పేద వారికి ఇచ్చినట్లు కేవలం కాగితాలు మాత్రం ఇచ్చారు. అట్లాగే మిగతా వారందరికీ కూడా మిగులు భూములు పంపిణీ చేయాల్సిన అవసరమున్నది. అట్లాగే అటవీ హక్కుల చట్టం క్రిం భూముల కోసం గిరిజనులు దీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్నారు. మొత్తం 30 లక్షల ఎకరాలుంటే కేవలం మూడు, నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం న్యాయం కాదు. ఈ చట్టం చాలా మంచి చట్టం. ఈ చట్టం అమలు విషయంలో వామ పక్షాలు కేంద్రంలోని అప్పటి యు.పి.ఎ. ప్రభుత్వానికి అండగా నిలబడి ఆ అంశాన్ని కనీస ఉమ్మడి కార్యక్రమం క్రింద తీసుకురావడం జరిగింది. కాని ఆ చట్టం అమలు లోపభూయిష్టంగా వున్నందువల్ల దానికి సవరణలు చేసి ఆ భూములు గిరిజనులతో పాటు ఆర్థికంగా బలహీన వర్గాలైన కమ్మరి, కుమ్మరి లాంటి ఆర్థికంగా వెనుకబడిన, దారిద్ర్య రేఖకు దిగువన వున్న భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాల్సిన అవసరమున్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఇవ్వాళ రోజుకు రు. 80 వున్న వేతనాన్ని వంద రూపాయలకు పెంచడం అభినందించదగ్గ విషయమే. అయితే ఇందులో అవినీతి విలయతాండవం చేస్తున్నది. దీని అమలు విషయంలో కొన్ని చీకటి శక్తులు ప్రవేశించి పెద్ద యెత్తున కాజేస్తున్నారు. దానిని అరికట్టాల్సిన అవసరమున్నది. ఇక మేము పారిశ్రామిక వేత్తలకు వ్యతిరేకం కాదు. కాని సెజ్‌ల పేరుతో పేదల భూములను బలవంతంగా సేకరించి, అత తక్కువ ధరలకు ప్రభుత్వ భూములను కట్టపెట్టి వారిని మరింత ధనవంతులుగా తయారు చేయడానికి, పేదలను మరింత పేదలుగా తయారు చేయడానికి ఉపయోగపడే ఈ విధానాలను ఒకసారి పరిశీలించాల్సిన అవసరమున్నది. ఇక చిత్తూరు జిల్లాలోని రేణిగుంట వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వున్నది. కాని అందులో పని చేస్తున్న వాళ్లలో మన రాష్ట్రం వారికన్నబీహార్ రాష్ట్రం వాళ్లే అత్యధికంగా వున్నారు. అప్పటి రైల్వే మంత్రి శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్ గారు అందర్నీ తమ బీహార్ నుంచి తీసుకొచ్చి అందులో నియమించారు. ఆ విధంగా మన రాష్ట్రానికి ఉద్యోగుల విషయంలో చాలా అన్యాయం జరిగింది. ఇక మన రాష్ట్రంలో ప్రతిష్టాకరమైన సింగరేణి బొగ్గు గనులున్నాయి. అయితే ఈ బొగ్గు గనుల యాజమాన్యం అత్యధిక సంఖ్యలో ఓపన్ కాస్ట్ గనులను ఏర్పాటు చేసి బెల్లంపల్లి, కాజీపేట్, ముత్యంపల్లి, గండవెంకటాపురం, మందమర్రి, రామకృష్ణాపురం మొదాలైన పట్టణాలు, గ్రామాలను బొందలగడ్డగా మారుస్తున్నది. అందువల్ల ఓపన్ కాస్ట్ గనులత్రవ్వకాన్ని వెంటనే నిలుపుదల చేసి అండర్‌గ్రౌండ్ గనుల త్రవ్వకానికి ఎక్కువ ప్రధాన్యత ఇచ్చే విధంగా ఇకముందైనా వీటికి శ్రీకారం చుట్టాల్సిన అవసరమున్నది. ఇక మన రాష్ట్రంలో ఎస్‌సి ఎస్‌టి కమీషన్ అమలులో వున్నప్పటికీ ఇంకా చట్టాల ఉల్లంఘన జరుగుతున్నది. ఇప్పటికీ మన రాష్ట్రంలో సామాజిక వివక్షత కొనసాగుతున్నది. అట్లాగే మనం ఎస్‌సి ఎస్‌టిలకోసం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు వారి అభివృద్ధి, సంక్షేమం కోసం సక్రమంగా ఖర్చు కావడం లేదు.

ఉ.11.20

నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తే గత శాసనసభలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు, కానీ అది అమలు జరగడం లేదు. ఈ దళిత, సామాజిక వర్గాల సమస్యలను పరిష్కారం చేయాలి. కమ్యూనిస్టులు వ్యతిరేకం – అనే విషాన్ని మామిత్రులు కక్కారు. నేను అంటున్నాను, కమ్యూనిస్టుల మీద విషాన్ని కక్కిన చాలామంది కాలగర్భంలో కలిసిపోయారు, కొంచెం విజ్ఞతతో మాట్లాడవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు సోషలిస్టు అని చెప్పారు. నిజంగా ఆయన సోషలిస్టయితే సంతోషమే. కడుపు కాలినవాడు కమ్యూనిస్టు, ఇతరుల కడుపులు మాడ్చేవాడు కేపిటలిస్టు . కేపిటలిస్టుల పక్షాన నిలబడిన వారు ఎప్పుడు సోషలిస్టులుకారు, కాజాలరనే విషయాన్ని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే ముందు, ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని అభినందిస్తున్నాను. ఎందుకంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో సాంకేతికపరంగా ఓట్లు, సీట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందుకు పూర్తిగా ముఖ్యమంత్రిగారిని, అలాగే వారి మంత్రివర్గ సహచరులను అభినందిస్తున్నాను. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి, జనం ఓట్లు వేస్తూనే వుంటారు. ఓటు వేస్తున్న జనం ఓటమి పాలవుతున్నారు. గెలిచినటువంటి వ్యక్తులు ఎవరైతే వున్నారో వారు జనం సమస్యలను పట్టించుకోని కారణంగా ఎన్నో సంవత్సరాలుగా జనం మాత్రం ఓటమి పొందుతూనే వున్నారు. డబ్బు ఎన్నికల ప్రచారాన్ని శాసిస్తోంది. ధనం ప్రభుత్వ అధికారాన్ని నడుపుతోంది. పార్టీ ఎజెండా పట్ల ఎటువంటి కమిట్‌మెంట్లు లేవు. నిర్భీతిగా, నిర్మొహమాటంగా ఈ తంతు ప్రజాస్వామ్యంలో కొనసాగుతూనే వుంది. ఈరోజు న్యాయ జమీందార్లు ప్రజాసేవకులుగా అవతారమెత్తుతున్నారు. పీడిత కులాల ఉద్ధరణ పార్టీలు, వెనుకబడిన ప్రాంతాల పార్టీలు ఈరోజు రంగం మీదకు వచ్చి పార్లమెంటరీ వ్యవస్థ అనే నాటకంలో పాత్రధారులుగా ఇముడడానికి ఆలోచన చేస్తున్నారు. ఇటీవల కాలంలో రాజకీయ నాయకుల వారసులు కోకొల్లలుగా వస్తున్నారు. పబ్బులలో, క్లబ్బులలో కాలం గడిపేవారు ఈరోజు అకస్మాత్తుగా ప్రజాసేవకులుగా అవతారమెత్తుతుంటే, వావిలాల గోపాలకృష్ణయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, తెన్నేటి విశ్వనాథం, సర్వేపల్లి రాధాకృష్ణన్, డి. సూర్యప్రకాశ్‌రెడ్డి లాంటి వారు – మేము చేసింది తప్పా ఈరోజు వస్తున్నటువంటి వ్యక్తులది కరెక్టా అని ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. ఈరోజు ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చకూడదు, ఓటును నోట్లతో లెక్కించవద్దు, కష్టాలలో వున్న ప్రజల కన్నీళ్లను తుడిచే ఉద్దేశ్యంతో ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలోని రాజకీయాలలో అడుగుపెట్టామనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మనకు ఓటు వేసిన ప్రజలు – సమర్థులకు అవకాశం ఇచ్చామని సంతోషించాలే తప్ప, మిమ్ములను గెలిపించి మేము ఓడామనే భావన ప్రజల్లో రాకుండా వుండే విధంగా మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే విషయాన్ని మనందరమూ గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. కానీ ఇటీవల 2009, ఏప్రిల్ మాసంలో జరిగిన ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యవహరించిన తీరు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా పత్రికా ప్రకటనలు చేయడం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను. ప్రధాన పార్టీలు ఇచ్చిన పత్రికా ప్రకటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు, ప్రజాస్వామ్యం మీద విశ్వాసం సన్నగిల్లే విధంగా ఈ పార్టీలు వ్యవహారం చేశాయి. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఎన్నికల ప్రచారంలో చెప్పారు, గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా వేర్పాటువాద రాజకీయాలను సంపూర్ణంగా నిరాకరించారనే మాట చెప్పారు. నిజంగా చాలా బాధ వేస్తోంది అధ్యక్షా . ఈరోజు ఎన్నికలలో ప్రకటనలు చూస్తే....(దినపత్రికల ప్రతులను చూపిస్తూ) ఈ రకమైన ప్రకటనలు ప్రధాన పార్టీలు చేస్తుంటే, అది వేర్పాటువాద ధోరణికి వ్యతిరేకమా లేక వేర్పాటువాదానికి అనుకూలమా అనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈరోజు వేర్పాటువాదాన్ని ఓడించామని చెబుతున్నారు. ఎవరో ఒకవ్యక్తి అన్నాడని చెప్పి, పత్రికలలో పూర్తిస్థాయిలో ప్రకటనలు చేసుకుని ప్రజలను విభజించాలనుకుంటున్నారా? లేక ప్రజలను సంఘటితం చేయాలనుకుంటున్నారా? ఓట్ల కోసం రాష్ట్రాన్ని వేర్పాటువాద ధోరణులతో ప్రాంతీయ విభేదాలను సృష్టించాలనుకుంటున్నారా? ఈరోజు రాజకీయ పార్టీలు గానీ, అధికారంలో వున్న పార్టీ గాని చెప్పవలసిన అవసరం వుంది ఒక అయ్యకు, అమ్మకు పుట్టినట్లయితే రాజీనామా చేయండని ఒక పార్టీ వ్యక్తి అంటే – దాన్ని ఫ్రంట్ పేజీలో వేయించుకుని, తర్వాత ఎన్నికల ప్రచారంలో కూడా చెప్పి, ఈ రకమైన ప్రకటనలతో మీరు అధికారంలోకి వచ్చి ఏమి ఉద్ధరిస్తారని అడుగుతున్నాను. అటువంటి వారి వేర్పాటువాద ధోరణిని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించారని ఏవిధంగా గవర్నర్ ప్రసంగంలో చెప్పించారో ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. ఇది న్యాయమా? ఆలోచన చేయాలి . మరొక ప్రధానమైన

పార్టీ .. రక్తసిక్తమైన .......... ఫ్రంట్ పేజీ అడ్వర్టయిజ్‌మెంట్(దినపత్రికలను చూపిస్తూ), ఈవిధంగా రక్తసిక్తమైన ఫోటోలతో ప్రకటనలు ఇచ్చారు, ఏ పార్టీ అయినప్పటికీ . మనం ఈ ప్రజాస్వామ్యంలో ఎక్కడికి పోతున్నాం? అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కడం, రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ రాజకీయ పార్టీలు చేసిన వ్యవహారానికి చరమగీతం పాడవలసిన అవసరం వుంది. ఒక నూతన తరం రాజకీయాన్ని , ఒక నవతరం రాజకీయాన్ని దేశంలో, రాష్ట్రంలో తీసుకరావలసిన అవసరం వుంది. "వై.యస్. – ఇది రాక్షస పాలన " (దినపత్రికలలో వచ్చిన ఫోటోలను చూపిస్తూ) ఇంత రక్తసిక్తమైన ఫోటోలతో ప్రకటనలు ఇచ్చారు, ఏ పార్టీ అయినప్పటికీ . ఎక్కడికి పోతున్నాం మనం ఈ ప్రజాస్వామ్యంలో? మనం ఈరోజు గాంధీ మహాత్ముని ఫోటో క్రింద కూర్చున్నాం . ఆయన చెప్పినటువంటి అహింసా సిద్ధాంతం, ఆయన చెప్పినటువంటి నైతిక విలువలతో కూడిన రామరాజ్యం తీసుకొస్తామని ప్రతిజ్ఞ పూనిన మనం ఈ రకమైన ప్రకటనల ద్వారా అధికారంలోకి వచ్చి, ఎమ్మెల్యేలమై ఎవరిని ఉద్ధరిస్తామో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఏరు దాటేంతవరకు ఓడ మల్లన్న అని, ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అనే విధంగా తెలంగాణాలో ఎన్నికలు పూర్తయిన తర్వాత రాయలసీమలోకి వెళ్లి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో చాలామంది మాట్లాడారు, మళ్లీ నేను ఆ విషయం చెప్పదలుచుకోలేదు. ఈరోజు మనం ఎన్నికల తర్వాత కలిశాం కాబట్టి, ఎవరైనా ఒక సగటు వ్యక్తి నిజాయితీగా ప్రజాసేవ చేయాలనుకుంటున్న వ్యక్తి, నీతి, నిజాయితీలతో కూడుకున్న వ్యక్తి, నైతిక విలువలున్న వ్యక్తి ఇప్పుడున్నటువంటి ఈ రాజకీయ వ్యవస్థలో ఎన్నికలలో పోటీ చేసి ఈ చట్ట సభలలోకి రావడానికి ఎంతమేరకు అవకాశం వుందో అందరూ ఆలోచన చేయవలసిన అవసరం వుంది. నేను ఏ పార్టీని తిట్టడం లేదు, అన్ని పార్టీలు అలాగే వున్నాయి. నిజానికి వావిలాల గోపాలకృష్ణయ్య లాంటి వ్యక్తులు ఈరోజు ఎన్నికలలో పోటీ చేసి గెలిచి చట్టసభల్లోకి రాగలుగుతారా? ప్రజాస్వామ్య వ్యవస్థను మనం ఎక్కడికి తీసుకెడుతున్నాం? మనం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. లాబీలలో ఎమ్మెల్యేలు అనుకుంటున్నారు ఒకరికొకరు, నేను ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి వచ్చాను, నేను ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి వచ్చానని.

(ఈదశలో కాంగ్రెస్‌పార్టీ సభ్యులు – మీరు అంబర్‌పేటలో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి వచ్చారని అడిగారు. )

అంబర్‌పేటకు వచ్చి చూడండి ఎన్ని కోట్లు ఖర్చు చేశానో తెలుస్తుంది. మీ మంత్రిగారిని 28వేల ఓట్ల మెజారిటీతో ఓడించి, ప్రజల మద్దతుతో నేను ఇక్కడికి వచ్చాను. మీ వ్యవస్థను, మీ పార్టీ నాయకులను అడగండి తెలుస్తుంది, ఒక్క నయాపైసా కూడా ఓట్ల కోసం ఖర్చు చేయకుండా , నిజాయితీతో ఐదు సంవత్సరాలు కష్టపడి పని చేసి ఈరోజు ఈ శాసనసభకు వచ్చాననే విషయాన్ని మనవి చేస్తున్నాను. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వలేదు. సాంకేతికంగా మాత్రమే మీకు అవకాశం వచ్చింది. కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేక ఓట్లు చీలడం ద్వారానే మీ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించారు, వైయస్ ను ముఖ్యమంత్రి చేశారు. రాజశేఖర్‌రెడ్డిగారు గానీ, కాంగ్రెస్ పార్టీ గాని నైతికంగా ఓడిపోయింది. గత 2004వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కూటమి 48 శాతం ఓట్లు పొంది 226 సీట్లు గెలిచారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీగా 234 స్థానాలలో పోటీ చేసి 38 శాతం ఓట్లు పొంది 185 స్థానాలు గెలుచుకున్నారు. అప్పుడు 234 స్థానాలలో పోటీ చేసి 38 శాతం ఓట్లు పొంది, ఇప్పుడు 294 సీట్లకు పోటీ చేసి 36 శాతం ఓట్లు మాత్రమే పొందారు. అంటే గతంలో కంటే ఇప్పుడు ఓట్ల శాతం పడిపోయింది, సీట్ల సంఖ్య తగ్గిపోయింది. జాతీయ పత్రికైన The Hindu లో ... Congress Party's victory by default. అని వచ్చింది. నేను చెప్పింది కాదు ఇది. ఇది వాస్తవం . ఇది సంఖ్యాపరంగా, ఓట్లపరంగా చెబుతున్న విషయమని గుర్తుపెట్టుకోండి. మీరు గెలిచామని జబ్బలు చరుచుకోవడం కాదు. మీరు సాంకేతికంగా మాత్రమే గెలిచారు . ఈ అయిదు సంవత్సరాలైనా సరిగా పరిపాలన చేయాలని చెప్పడం కోసమే ఇవన్నీ

చెబుతున్నానే తప్ప వేరే ఉద్దేశ్యం కాదు. This is a clear anti-incumbency against your Government, but still you won because opposition votes got divided . You must remember that 64% of the voters voted against you. పోలింగ్‌బూత్‌కు వెళ్లిన వంద మందిలో 64 మంది కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ సభ్యులను కోరుతున్నాను.

ఉ.11.30

ముఖ్యమంత్రిగారు టెలీకాన్ఫరెన్సులో కలెక్టర్లుతో మాట్లాడుతూ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, దాని కారణంగా డిస్టింక్షన్ రాలేదని, పాస్ మార్కులు వచ్చాయని అన్నారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారి కార్యాలయం రిలీజ్ చేసింది. పాస్ మార్కులు కూడా రాలేదు. గ్రేస్ మార్కులతో ప్రతిపక్ష పార్టీల వైఫల్యం కారణంగా ఇలా జరిగింది. ముఖ్యమంత్రిగారు ఇదే సభలో గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం అన్నారు. ఈ స్వర్ణ యుగంలో నూటికి 36 మంది మాత్రమే ఎందుకు ఓటు వేశారో సమాధానం చెప్పాలి. అయినప్పటికీ ఈ ముఖ్యమంత్రి ప్రవర్తనలో మార్పు రాలేదు. అధికారంలోకి రాగానే డిజిపిని మార్చారు, ఐజిని మార్చారు. ఎలక్షన్ కమీషనర్, ఎస్పి మీద అవినీతి ఆరోపణలు వస్తే మరల తీసుకువచ్చి గద్దె మీద కూర్చో పెట్టారు. ఈ ప్రభుత్వంలో మార్పు ఉందా అని ఆలోచన చేయాలి.

ఆర్థికపరమైన విషయాలకొస్తే , 2004వ సంవత్సరంలో రు.7091కోట్లు అప్పు ఉంటే మీరు వచ్చిన ఐదు సంవత్సరాల తరువాత 2009వ సంవత్సరంలో రు.16336కోట్లుకు అప్పు పెరిగింది. ఇదేనా గుప్తుల కాలం నాటి స్వర్ణ యుగం ? వ్యవసాయం వృద్ధి సాధించామని అన్నారు. ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి? రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. వాటికోసం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వాటి కోసం వెళితే పోలీసులు లాఠీఛార్జీ చేస్తున్నారు. పోలీసులతో తొక్కిస్తున్నారు. రైతు కూలీల వలసలు తగ్గాయని అన్నారు. కూలీలు వలస కూలీలుగా మారుతున్నారు. విత్తనాలు, ఎరువులు దొరకడం లేదు.

(అంతరాయం)

సభను కంట్రోల్ చేయండి. ఈ రోజు అనేకమైన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి 26 ప్రాజెక్టు రు.46 వేల కోట్లతో ప్రారంబించిన ప్రాజెక్టు చేంతాడులా పెరిగాయి. ఎప్పుడు ఏ ప్రాజెక్టు అందులోకి వచ్చి చేరుతుందో ప్రజలకు తెలియడం లేదు. ఇప్పుడు 86 ప్రాజెక్టులు ఒక లక్షా డెబ్బై ఆరువేల కోట్ల రూపాయలకు పెంచారు. వాటిని ఏ ప్రాతిపదికన పెంచారు? ఎవరిని మభ్య పెట్టడానికి? నిధులు ఎక్కడ నుండి తెస్తారు? ఈ ప్రభుత్వం వద్ద సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ ఉందా? ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రు.5లక్షల కోట్లు కావాలి. ఈ విధంగా చేంతాడులాగా పెంచుతున్నారు. ఐదు సంవత్సరాల యుపిఏ పాలనలో ఏ ప్రాజెక్టు తీసుకురాలేకపోయింది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెసు పార్టీ కాని కేంద్రం నుండి మన హక్కులు కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.

హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ వారు రెండు సీట్లు గెలిస్తే ఆ ఇద్దరిని క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. కర్నాటకలో కాంగ్రెసు పార్టీ ఏడు సీట్లు గెలిస్తే ముగ్గురికి క్యాబినెట్ మంత్రులుగా

నియమించారు. మన ఆంధ్రప్రదేశ్‌లో 33మంది ఎమ్‌పిలు గెలిస్తే ఒక క్యాబినెట్ మంత్రి పదవి ఇచ్చారు. ప్రాజెక్టు మనకు రావు. కిరోసిన్ తగ్గిస్తారు. వంట గ్యాస్ కొరత విధిస్తారు. మన రాష్ట్రంలో యుపిఎ ప్రభుత్వానికి ఓట్లు, సీట్లు ఇచ్చాము. కాని మన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి, చేయి గుర్తుకు ఓటు వేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల కాంగ్రెసు పార్టీ భస్మాసుర హస్తం పెడుతుంది. ఈ రోజు ధాన్యం మద్ద తు దర రు.1000లు కావాలంటే అతీగతి లేదు. వరదలు, తుఫాన్లు వస్తే కంటితుడుపు సాయం అందుతుంది. ఎస్‌సి వర్గీకరణ గురించి పట్టించుకోరు. ఏకీకృత సర్వీసు రూల్సు గురించి పట్టించుకోరు. స్కూలు ఫీజులు కట్టలేక కార్మికులు, ఉద్యోస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్కూలు ఫీజుల నియంత్రణ గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. వివేకానంద మ్యాన్ మేకింగ్ ఎడ్యుకేషన్ విద్య అనేది విద్య యొక్క లక్షణంగా ఉండాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో అది మనీ మేకింగ్ విద్యగా మారింది.

హైదరాబాదులో ట్రాఫిక్‌కు సంబంధించి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. వర్షం వస్తే ట్రాఫిక్ జామ్ అవుతుంది. అసెంబ్లీకి రావాలంటే ఎప్పుడు, ఎక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుందో తెలియదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ప్రజలకు మంచినీరు ఇవ్వలేని పరిస్థితి. మంచినీరు ఇస్తే 14 మంది చనిపోయారు. అందుకుగాను గవర్నమెంట్ మీద కేసు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. జిహెచ్ఎమ్‌సి దివాలా తీసింది. వాటర్ వర్క్స్‌కు నిధులు లేవు. స్ట్రీట్‌లైట్స్ మెయింటెయిన్ చేసే కాంట్రాక్టర్సు ఒక రోజు సమ్మె చేశారంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించాలి. నేను హైదరాబాదుకు సంబంధించిన శాసనసభ్యుడిని. చాలా బస్తీలలో కలుషిత నీరు వస్తుంది. (బాటిల్‌లోని నీరు తెచ్చి సభలో చూపించి ఆ బాటిల్‌ను స్పీకర్‌కు అందచేశారు.) కలుషిత నీరు త్రాగి 14 మంది చనిపోయారు. ముఖ్యమంత్రిగారు 24 గంటలూ నీళ్లు ఇస్తామన్నారు. ఈ మంచినీరు సరఫరా చేసే విషయంలో ఆలోచన చేయాలి. హైదరాబాదుకు సంబంధించి సరైన చర్య తీసుకోవాలి. హైదరాబాదులో ఉంటున్నారు. కాని హైదరాబాదుకు నిధులు ఇవ్వడం లేదు.

MR.SPEAKER: I cannot give you any more time. Kishan Reddy Garu please cooperate with the Chair. I have given too many opportunities. Please cooperate with the Chair.

SRI AKBARUDDIN OWAISI: What does the rule book say? Speaker Sir, has the Hon'ble Member taken permission for bringing the water bottle into the House?

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ రోజు శాంతిభద్రతల పరిస్థితి బాగుందని అన్నారు. మక్కామశీదులో బాంబు పేలుళ్లు జరిగాయి. కారకులను ఇంతవరకు పట్టుకోలేదు. సెక్రటేరియట్‌కు ఎదురుగా లుంబినీ పార్కులో బాంబు పేలితే ఇంతవరకు పట్టుకోలేదు. ఫలక్‌నుమాలో పోలీసు కానిస్టేబుల్ చనిపోతే ఎవరినీ పట్టుకోలేదు. హైదరాబాదులో ముఖ్యమంత్రిగారు, కాంగ్రెసుపార్టీ మత పార్టీల చేతిలో కీలుబొమ్మగా మారింది. ఎవరు పోలీసు ఆఫీసర్‌గా ఉండాలి? ఎవరు కమీషనర్‌గా ఉండాలి? మొదలైన విషయాలన్నీ మత పార్టీలే నిర్ణయం చేస్తున్నాయి. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలి.

ఉ 11.40

( అంతరాయం )

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః సర్, కిషన్ రెడ్డి గారు నాకు మంచి స్నేహితుడు. అతను మాట్లాడిన విషయాలకు పోదలచుకోలేదు గానీ అతను చాలా బాధపడుతున్నాడు. ప్రతిపక్షాల వైఫల్యం వల్ల 64 శాతం ఓట్లు

వచ్చినా, మాకు 34 శాతం ఓట్లు వచ్చినా వారు అధికారంలోకి రాలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చినందుకు చాలా బాధపడుతున్నాడు. కర్నాటకలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్‌కు ఎక్కువ శాతం ఓట్లు వచ్చాయి. 37 శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 35 శాతం ఓట్లు వచ్చాయి. ఇక్కడ నేను ఒకటే చెప్పేది కిషన్ రెడ్డి గారూ. మాకు ఏమీ ఇబ్బంది లేదు. రెండు పార్టీలు వుంటే ఆ శాతాల వారీగా లెక్క వేయవచ్చు. మొన్న కూడా మీరు చాలా ప్రయత్నం చేశారు. నిజానికి పార్టీలు మహాకూటమి అయితే ఇప్పుడు అన్ని పార్టీలూ ఒకటే అయిపోయినాయి. టిఆర్‌యస్‌తో, పిఆర్‌పితో కలిసే ప్రయత్నం చేశారు. 2014లో మీ అన్ని పార్టీలు ఒకటి కండి ఇప్పటి నుండే. ఒకటి కండి. మీరు ఒకటి కండి మీకు చేతనైతే. చెప్పండి ఈ రోజు నుండి. మీకు సైద్ధాంతిక విబేధాలు లేవు. సైద్ధాంతికంగా కలసి మీరు రండి. మీరందరూ ఒకటయ్యారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మన గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి వారు చేసినటువంటి ప్రసంగం చూసినట్లయితే, పైపైన చూస్తే బాగానే కనిపిస్తుంది, లోతుగా పరిశీలించినట్లయితే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే విధంగా లేదని మేము భావిస్తున్నాము. ఈ రోజు నూటికి 80 శాతం మంది ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది. నూటికి ఇద్దరు, ముగ్గురుగా వున్నటువంటి వ్యక్తుల చేతులలోకి సంపద చేరిపోతుంది అనే విషయాన్ని కూడా గమనించవలసిన అవసరం వుంది. నిన్న అధికారపక్షం నుండి మాట్లాడుతున్నటువంటి ప్రతినిధులు వారు గవర్నరు గారి యొక్క అడ్రెస్ మీద మాట్లాడడం తప్పు లేదు. మీరు ఏమి చేస్తారో చేయండి అనేది వదిలేసి కమ్యూనిస్టుల మీద, మార్క్సిస్టుల మీద కొన్ని నిందాపూరితమైన ఆరోపణలు చేశారు. మేమే నిజమైన కమ్యూనిస్టులము, మేమే నిజమైన మార్క్సిస్టులము, సోషలిస్టులము అని చెప్పారు. అంటే కమ్యూనిస్టుల సిద్ధాంతాల మీద, మార్క్సిస్టుల సిద్ధాంతాల మీద మీకు ఒక మంచి నమ్మకం ఏర్పడింది. వాటిని అమలు చేసినట్లయితే ప్రజలకు ఉపయోగపడుతుంది అని మీరు భావిస్తున్నారు, చాలా సంతోషం. కాని వాటి మీద చిత్తశుద్ధితో మార్క్సిజాన్ని, కమ్యూనిజాన్ని అధ్యయనం చేసి పేదరికం లేకుండా, దోపిడీ లేకుండా అందరికీ అన్ని ప్రయోజనాలు అందే విధంగా మీరు అలాంటి విధానాలు తీసుకువస్తే మేము మనస్ఫూర్తిగా సహకరిస్తాము, బలపరుస్తాము. ఇవాళ మీరు ఈ ప్రభుత్వం చేసేటటువంటి .............

( అంతరాయం )

నిన్న మాట్లాడారు సార్, మీ ప్రభుత్వం తీసుకొనేటటువంటి నిర్ణయాలు......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్లీజ్ అడ్రెస్ ది ఛైర్

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు ఏమున్నా కూడా మేము బలపరుస్తాము. ప్రజలకు వ్యతిరేకమైనటువంటి విధానాలు తీసుకున్నట్లయితే మేము ఖచ్చితంగా వ్యతిరేకిస్తాము, వాటికి వ్యతిరేకంగా పోరాడతాము తప్ప మరొకటి కాదు. అందుకని ప్రతిపక్షాలు ఏమైనా విషయాలు చెబితే మీరు అందులోని వాస్తవాలను పరిశీలించి, లోపాలు ఎంతవరకు వున్నాయని చెప్పి వాటిని రెక్టిఫై చేసుకొనే ప్రయత్నం చెయ్యాలి. ఎట్లా వున్నా మీరు చేసే పనులు మీరు చెప్పుకుంటారు. మీరు చేసే పనులన్నీ కూడా మేము కూడా గొప్పగా చెప్పుకుంటే దానివల్ల ప్రతిపక్షాలు ఎందుకు? అధికారపక్షం ఎందుకు? కాబట్టి దానిని అధికారపక్ష సభ్యులు గమనించాలని చెప్పి కోరుతున్నాను. ఇంతకు ముందు మాట్లాడినటువంటి మిత్రులు చెప్పినట్లుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నిజంగా గతంలో ఎప్పుడూ చూడని విధంగా మొన్న జరిగినటువంటి ఎన్నికలలో డబ్బు ప్రభావం అనేది బాగా పనిచేసింది. ఈ రోజు దగ్గుబాటి వెంకటేశ్వరరావు

గారి ప్రకటన చూశాము. ఈ రోజు పార్లమెంటులో చూస్తే మూడు వందల మంది పార్లమెంటు సభ్యులు శత కోటీశ్వరులు పార్లమెంటుకు ఎన్నికై వచ్చారని మనం పత్రికలలో చూశాము. మన శాసనసభలో ఎంతమంది వున్నారో మనకు తెలియదు. ఐదు కోట్లు, మూడు కోట్లు, సీట్లు రావడానికి డబ్బు, ఓట్లు రావడానికీ డబ్బు. కాబట్టి సీట్ల కొరకు డబ్బు, ఓట్ల కొరకు డబ్బు. కార్పోరేట్ రాజకీయాలు అయిపోయినవి. ఒక కార్పోరేట్ సంస్థగా మారిపోయి ఈ రోజు డబ్బు ప్రభావం అనేది విపరీతంగా పని చేస్తుంది. అధికారపార్టీకి చెందినటువంటి గౌరవ సభ్యులు కూడా అనేక సందర్భాలలో ఆవేదన చెందుతూ చేసిన ప్రకటనలు కూడా చూశాము. ఈ డబ్బు ఏమిటి, ఈ ఖర్చు ఏమిటి? ఎటు పోతుంది ప్రజాస్వామ్యం అని. ఎన్నికలలో ఖర్చు పెట్టడానికి కొంతమంది తీసుకువస్తుంటే 45 కోట్ల రూపాయలు పట్టుకున్నారు. అందుకనే ఇంతమంది పెద్ద మనుషులు డబ్బు ఖర్చు పెట్టి పెద్ద పెద్ద బడా కోటీశ్వరులు ఆ రకంగా ఉపయోగించి ఎన్నికై వస్తే ఇక్కడికి వచ్చిన తరువాత ఏమి చేస్తారు? మనం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మనం ప్రమాణాలు చేసి ఇంతే పెట్టామని అనవచ్చు, ఇంతే పెట్టామని చెప్పవచ్చు. ఈ హౌస్‌లోనే గుండె మీద చేయి వేసుకొని ఈ నిండు హౌస్‌లో ఎవరు ఎంత డబ్బు ఖర్చు పెట్టి వచ్చారనేది చెబితే, ఆ రకంగా మనమందరమూ కూడా ఈ హౌస్‌లోనే ప్రమాణాలు చేస్తే మరి ఎంత మంది వున్నారనేది అర్థమవుతుంది. కాబట్టి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో డబ్బు ప్రభావం అనేది బాగా పనిచేస్తుంది. ఆ డబ్బు ఉపయోగించి మనం ఈనాడు ఈ ఎన్నికలలో గెలిచి ఈ రకంగా రావడం వల్ల ప్రజలకు చేయవలసిన సేవలు చేయలేకపోతున్నారనేటటువంటి దానిని అందరమూ గమనించవలసిన అవసరం వుంది. సీట్లు రావడానికి కూడా డబ్బు ఖర్చు పెట్టారనేది చూశాము. అలాంటి పార్టీలు, వాటిని ఏమనాలనేది అర్థం కానటువంటి విషయం. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయానికి వస్తే గవర్నరు ఇచ్చినటువంటి ఉపన్యాసంలో తొమ్మిది శాతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగిందని చెప్పారు, 6 శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని చెప్పడం జరిగింది. ఇది నిజంగా వాస్తవం అయితే సంతోషించదగిన వాళ్లలో మేము మొదటి వాళ్లము. ఇది తక్కువని చెప్పి మేము భావిస్తున్నాము, దానిని పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ రోజు వ్యవసాయ రంగం విషయానికి వస్తే 70 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడిన రాష్ట్రం మనది కూడా. కానీ ఈ రోజు కార్పోరేటీకరణ, కాంట్రాక్టీకరణ, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ పేరుతో, తరువాత కొన్ని మీటర్లు పెట్టి నీళ్లు అందించాలని అంతటా ఒక ఆలోచన చేస్తున్నట్లుగా చూస్తున్నాము. ప్రపంచ బ్యాంకు ఆదేశాలు, సూచనల ప్రకారంగా గత ప్రభుత్వాలు మీటర్లు పెట్టి నీళ్లు అందించాలని అన్నప్పుడు మేము వాటికి వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటాలు చేశాము. మీటర్ల ద్వారా నీళ్లు అందించి రైతుల మీద ఆ రకంగా పన్నులు వేసి, ఆ రకంగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకువెళితే దాని వల్ల ఎలాంటి ఫలితాలు రావని భావిస్తున్నాము. అలాంటి ఆలోచన విరమించుకోవాలని చెప్పి, మీటర్ల ద్వారా నీళ్లు అందించడం కాకుండా రైతులకు, పంటలకు అవసరం వున్న మేరకు నీళ్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టండి. అప్పుడు మాత్రమే ముందుకు పోతుంది తప్ప ఇంకొకటి కాదు. రైతుల ఆత్మహత్యలు తీసుకుంటే మేమే ఆపుతామని చెప్పారు. కాని గత నాలుగు సంవత్సరాలలో చూస్తే 7,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన రాష్ట్రంలో జరిగిన ఆత్మహత్యలను మనం చూస్తున్నాము.

( అంతరాయం )

ఇప్పుడు హెల్ప్ లైన్ అని పెట్టారు. హెల్ప్ లైన్ అనేది అందరికీ ఉపయోగపడడం లేదు. ఎంతమందికి ఇచ్చారు? ప్రారంభంలో కొంతమంది రైతులకు ఇచ్చారు. తరువాత రైతులకు ఎవరికీ కూడా సరిగా అందనటువంటి పరిస్థితి చూస్తున్నాము. కాబట్టి ఎంతమంది రైతులను హెల్ప్‌లైన్ ద్వారా మీరు ఆదుకోడానికి ప్రయత్నం చేశారో చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజు రైతులు పండించిన పంటలకు 80 శాతం మద్దతు ధరలు వస్తే,

నిత్యావసర వస్తువుల ధరలు 200 శాతం నుండి 800 శాతం వరకూ పెరిగాయి. అది సిమెంటు కానివ్వండి, స్టీలు కానివ్వండి, బియ్యం ధరలు కానీ, ఇతర నిత్య జీవితావసర వస్తువుల ధరలు 200 నుండి 800 శాతం వరకూ ఈ రోజు పెరగడం అనేది జరిగింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది, దానిని గమనించవలసిన అవసరం వుంది. అదే విధంగా జల యజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేస్తున్నారు. 12 ప్రాజెక్టులు పూర్తి చేశాము, ఇంకొక 13 ప్రాజెక్టులు పూర్తయ్యేటటువంటి దశలో వున్నాయని చెప్పడం జరుగుతుంది. అదే విధంగా పత్రికలలో చూశాము, ప్రాజెక్టులు పూర్తి చేస్తాము, కాలువలు అన్నీ కూడా రైతులే చేసుకుంటారు అనేటటువంటి పద్ధతులలో ఆ రకంగా ప్రకటనలు వచ్చాయి. కాలువలు త్రవ్వకుండా ప్రాజెక్టులు కట్టడం వల్ల కూడా ఉపయోగం లేదు. దానితోబాటు వెనుకబడిన ప్రాంతాలలో వున్నటువంటి ప్రాజెక్టులను ముందు పూర్తి చేస్తే దాని వల్ల ఉపయోగకరంగా వుంటుంది. ఒకేసారి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తారని చెప్పి ఏ ప్రాజెక్టులు కూడా సరిగా పూర్తికాక ఇబ్బంది పడేటటువంటి పరిస్థితి వుంది.
ఉ. 11.50

ఒకేసారి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఇబ్బంది వస్తుంది. ముందు వెనుకబడిన ప్రాంతాలలోని ప్రాజె క్టులను పూర్తి చేయాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మన రాష్ట్రానికి అన్నం పెట్టే ప్రాజెక్టు. మన దేశంలోనే అది అతి పెద్ద ప్రాజెక్టు. దానిని ఆధునీకీకరించడానికి ప్రపంచబ్యాంకు నుండి నాలుగు వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొస్తామని చెప్పారు. ఆ పనులు అక్కడ నత్తనడకన నడుస్తున్నాయి. భూమి లేదు, నీరు వృథా అవుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా డ్యామ్‌కు రక్షణ కొరవడిందని అనేక మంది చెబుతున్నారు. మనకు హెచ్చరికలు కూడా వస్తున్నాయి. నాగార్జునసాగర్ డ్యామ్‌కు ప్రమాదం ఉంది. దాని రక్షణ కోసం ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి డ్యామ్‌కు ప్రమాదం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య గారు ఒక మాట చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే, రాష్ట్రంలోని నీటి వనరులు ఎక్కడెక్కడైతె ఉన్నాయో, వాటిని ఉపయోగించుకొని ప్రాజెక్టుల నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మూడు ప్రాంతీయ బోర్డులను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ ప్రాంతీయ బోర్డులు నడుస్తున్నాయా లేదా? ఆ ప్రాంతీయబోర్డు విధి విధానాలు ఏమిటి? వాటికి నిధులు, విధులు కేటాయించారా అని అడుగుతున్నాను. నిధులు, విధులు లేవు. వాటికి ఛైర్మన్లను పెట్టారు. వారు రెండు రోజులు కూర్చొని వెళ్లిపోయారు. ఏ ఉద్దేశ్యం కొరకు ప్రాంతీయబోర్డులను ఏర్పాటు చేశారు? వాటికి విధివిధానాలను రూపొందించి, వాటికి నిధులు కేటాయించి రాష్ట్రసర్వతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, భూ సమస్య ఉంది. కోనేరు రంగారావు కమిటీ మీరు వేసిన కమిటీనే. కోనేరు రంగారావు కమిటీ రాష్ట్రం మొత్తం తిరిగి, అధ్యయనం చేసి, భూ పంపిణీ ఏ విధంగా జరగాలి అనే విషయం పై దాదాపు 114 సిఫారసులను చేశారు. ఆ కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను యాజ్ ఇట్ ఈజ్‌గా అమలు చేయాలని కోరుతున్నాను. దాదాపు ముప్పై, నలభై లక్షల ఎకరాల వృధాగా పడిన ప్రభుత్వ భూమిని సమగ్రంగా సర్వే చేయించి, బయటకు తీయించి పేద వారికి ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా భూపంపిణీ జరిగే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను. ఉపాధి హామీ పథకం గురించి వామపక్ష పార్టీలు యు.పి.ఏ ప్రభుత్వం మీత ఒత్తిడి తీసుకొచ్చాయి. ఏప్రిల్ నెల నుండి ఇప్పటివరకూ పరిశీలిస్తే

మన రాష్ట్రానికి సగటున 26 రోజులు మాత్రమే పని కల్పించారు. రెండు కోట్ల ఇరవై అయిదు లక్షల జాబ్ కార్డులను ఇచ్చారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అయిదు లక్షల మంది పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి గారికి అనేకసార్లు చెప్పాము. వైద్య,శాఖ, మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో ఈ విధంగా కాంట్రాక్ట్ బేసిస్ మీద అయిదు లక్ష మంది పనిచేస్తున్నారు. వీళ్లకు కనీస వేతనాలు లేవు. వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి వేసినప్పటికీ, కమీషన్ ఇంకా రిపోర్ట్ ఇవ్వలేదు. వైద్య రంగానికి సంబంధించి ఆరోగ్యశ్రీ అని పెట్టారు. పెద్ద జబ్బులు వచ్చిన వారికి ఆరోగ్యశ్రీ ఉపయోగపడుతుంది. దానిని ఎవరూ కాదనడం లేదు. ఆరోగ్యశ్రీని ఇంకా పటిష్టపరచడానికి అన్ని రకాల జబ్బులను దృష్టిలో పెట్టుకొని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లాలలోని యాభై, వంద పడకల ఆసుపత్రులను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ ఆరోగ్యశ్రీ పథకం క్రిందికి వాటిని కూడా తీసుకొచ్చే విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మిమ్మల్ని కంక్లూడ్ చేయమని ఇందాకటి నుండి చెబుతున్నాను. కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జె. రంగారెడ్డి: మీరు నిన్నే ఎన్నికై అంత స్ట్రిక్ట్‌గా ఉంటే ఎలా సార్?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఈ సభ అందరిది.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, శాంతిభద్రతల విషయానికి వస్తాను. ఆ శాఖను గౌరవ సోదరీమణికి అప్పజెప్పారు. దేశంలోనే హోంశాఖను మహిళకు అప్పజెప్పడం అభినందనీయం. ఆ శాఖను మహిళకు అప్పజెప్పడం వల్ల మహిళలకు న్యాయం జరుగుతుందనుకుంటే సరిపోదు. ఆ శాఖకు సంబంధించిన సిబ్బందిని పెంచాలి, హోంగార్డుల వేతనాలను పెంచాలి. స్త్రీల మీద అనేక అత్యాచారాలు జరుగుతున్నాయి. దొంగతనాలు, దోపిడీలు ఎక్కువయ్యాయి. శాంతిభద్రలను కాపాడాలని కోరుతున్నాను. గవర్నర్ ప్రసంగం పై 8 సిఫారసులను పరిగణనలోకి తీసుకోవాలని మా పార్టీ తరపున ఇవ్వడం జరిగింది. వాటిని పరిశీలించి గమనంలోకి తీసుకోవాలని, వాటి పై తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా పనిచేసినట్లయితే బాగుంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ(కూకట్‌పల్లి): అధ్యక్షా, మొదటిగా 13వ శాసనసభకు ప్రజల విశ్వాసాన్ని పొందిన శాసనసభ్యులను మనసారా అభినందిస్తున్నాను. రాజకీయ వ్యవస్థలో ఎన్నో లోపాలున్నాయి, దారుణాలున్నాయి. వ్యాపార రాజకీయం, ధనబలం తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ వ్యవస్థను మార్చాలి అంటే మనకున్న ఒకే ఒక ఆయుధం ఈ రాజ్యాంగం, ఒకే ఒక్క వేదిక ఈ చట్టసభలు. అందువల్ల ప్రతిరోజూ విలువైన రోజు. ఈ పార్టీ అధికారంలోకి వచ్చింది, ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది అనే విషయం పక్కన పెట్టాలి. ఈ అయిదు సంవత్సరాల సమయాన్ని వృథా చేస్తే కోట్లాది మంది కన్నీళ్లు పెట్టవలసి వస్తుందనే విషయాన్ని గుర్తించి, పార్టీలకు అతీతంగా, పక్షపాతాలకు, రాగ ద్వేషాలకు అతీతంగా ఉమ్మడిగా కృషి చేయాలని ఆశిస్తున్నాను. ఎన్నికల ప్రచారం వేడి ఇంకా పోయినట్లు లేదు. ఇప్పటికీ, ధూషణలు, ఆరోపణలు మనం చూస్తూనే ఉన్నాము. ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. గవర్నర్ ప్రసంగం ప్రధానంగా, గత అయిదు సంవత్సరాల ప్రభుత్వ ఆలోచనల ప్రకారం, వారి ఫలితాలను చూపించే సమీక్షగా ఉంది కాని భవిష్యత్ దిశను ఉద్దేశించలేకపోయింది నా

దృష్టిలో. రైలులో మనం ఢిల్లీకి వెళ్లాలా లేక చెన్నైకి వెళ్లాలా అనే నిర్ణయం ముందు తీసుకోవాలి. ఢిల్లీకి వెళ్లాలంటే ఉత్తరానికి వెళ్లే రైలులో వెళ్లాలి కాని చెన్నై రైలులో ఢిల్లీకి వెళ్లలేము కదా! స్పష్టమైన దిశ, నిర్దేశం లేకుండా మనం ఏమీ చేయలేము. ఈ ప్రసంగంలో ఆ దిశను చూపించే అవకాశం కోల్పోయాము. ఒక రకంగా ఇది ఆర్థికశాఖ వారి ప్రోగ్రెస్ రిపోర్ట్ లాగ ఉంది. క్రిసిల్ రేటు గురించి చెప్పారు. ఇక్రా, కేర్, ఫిచ్స్ అని అన్నారు. మూడేళ్ల క్రితం ఈ రాష్ట్రంలో పెద్ద కంపెనీలకు క్రిసిల్ వారు ఎక్సలెంట్ రేటింగ్ ఇచ్చారు. మూడేళ్లలో ఆ కంపెనీలు మూత పడే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, మనం ఉన్నది ... హౌస్ ఆఫ్ ది పీపుల్ లో . ఇది బ్రిటన్‌లోవున్న హౌస్ ఆఫ్ కామన్స్‌కి దాదాపు ప్రతిరూపం. ప్రభుత్వం ఉన్నది కేవలం రేటింగ్స్ కోసం కాదు. ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో ఏమి చెప్పారంటే, 20th century is characterized by perfection of means and confusion of ends మనం సాధనలో పరిపూర్ణతను సాధించాము. అధికారాన్ని పొందడం ఎలాగో బ్రంహాండంగా నేర్చుకున్నాము.

మ 12.00

దేశం అంతటికి పాఠాలు చెప్పగలం కానీ confusion of ends. ఏ లక్ష్యాల కోసం పనిచేస్తున్నాము? ఎందుకోసం కూర్చున్నాము అనే విషయంలో చాలా గందరగోళం చెలరేగుతుంది ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో. పార్టీలకు అతీతంగా మనసు నుంచి చెప్పగలుగుతున్నాను ఈ మాట. ఈవేళ ఆర్థిక ప్రగతి గురించి ప్రభుత్వం గవర్నరు గారి చేత కొన్ని మాటలు చెప్పించింది. ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. ప్రగతి రేటు ఈ దేశంలో చాలా కాలం తరువాత జాతీయ సగటు రేటు కంటే ఎక్కువ వుండడము, వ్యవసాయ రంగములో 6 శాతం వుండడం సంతోషించదగిన పరిణామాలు కానీ ఈ ప్రభుత్వమే తయారు చేసినటువంటి మానవ అభివృద్ధి సూచిక ప్రగతి ఎందుకోసం? మన జీవితాన్ని బాగుచేయడం కోసం, పుట్టిన ప్రతి బిడ్డకూ ఎదిగే అవకాశాన్ని ఇవ్వడం కోసం, కులంతో, కుటుంబముతో నిమిత్తం లేకుండా కన్నీళ్లను తొలగించడం కోసం ప్రతి గంటా నివారించదగ్గ మానవ అభివృద్ధి సూచికల్లో ఆంధ్ర ప్రదేశ్, అధ్యక్షా మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను దక్షిణాది రాష్ట్రాలలో అథమ స్థానంలో వుంది. దేశంలో మనకంటే తక్కువగా వున్న రాష్ట్రాలు కేవలం బీహార్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మాత్రమే. వీటిల్లో కూడా కొన్ని రాష్ట్రాలు ఈ మానవ అభివృద్ధి సూచికల్లో మనకంటే ముందుకు వెళుతున్నాయి. ఆరోగ్యాన్ని తీసుకోండి. ఈ ప్రభుత్వం ఆరోగ్య శ్రీని చాలా సగర్వంగా చెప్పుకుంటుంది. ఆరోగ్యాన్ని తీసుకోండి. కేవలం ఒక పక్షం కాలంలో ఈ రాష్ట్రంలోని జనాభాలో పది శాతం మంది ఏదో ఒక జబ్బుకి చికిత్స అవసరమై వున్నారు. వారిలో కేవలం 7.7 శాతానికి మాత్రమే చికిత్స అందుతుంది. 2.3 శాతం, పదిలో 2.3 శాతం అంటే మొత్తం జబ్బుకి వచ్చిన వాళ్లలో 2.3 శాతం మందికి వైద్యం లేక, చికిత్స లేక ఈ రాష్ట్రంలో ఈవేళ దారుణ పరిస్థితులలో వున్నారు. అంటే ప్రతి పక్షానికి 18 లక్షల మంది జబ్బు చేసి దానికి చికిత్స అందక కన్నీళ్లతో విలపిస్తున్నారు. విద్య తీసుకోండి. 2009, జనవరిన ఇది విడుదల అయింది మన రాష్ట్రం నుండి పాఠశాలల్లో విద్య ఎట్లా వుంది అనే దానిని గూర్చి. Annual status of education report. 40 శాతం మంది 5వ తరగతిలో వున్న పిల్లల్లో ఈ రాష్ట్రంలో గ్రామ ప్రాంతాలలో ప్రభుత్వ స్కూళ్లలో వున్నా, ప్రయివేటు స్కూళ్లలో వున్నా రెండవ తరగతికి చెందినటువంటి ఒక ప్యాసేజీని చదవలేకపోతున్నారు. 40 శాతం మంది అధ్యక్షా. అది భయంకరమైన విషయం. నేను స్కూలుకు వెళ్లడం గురించి మాట్లాడడం లేదు. స్కూళ్లలో చదువుతున్న వారి గురించి మాట్లాడుతున్నాను. 64 శాతం మంది ఒక చిన్న భాగాహారం చేయలేకపోతున్నారు. 967ని తొమ్మిదితో భాగించు నాన్నా అంటే 64 శాతం మందికి 5వ తరగతిలో భాగాహారం రావడం లేదు. పోనీ 8వ తరగతిలో బాగుపడ్డదా అంటే 8వ తరగతిలో 15 శాతం మందికి కనీసం రెండవ తరగతి స్థాయిలో ఒక చిన్న ప్యాసేజీ చదవడం రాదు. 35 శాతం మందికి, ముఖ్యమంత్రి గారికి తెలియాలి అధ్యక్షా. 35 శాతం మందికి చిన్న భాగాహారం మూడంకెల సంఖ్యను

ఒక్కంకెతో భాగించడం రాదు ఈ రాష్ట్రంలో. ఈ అంకెలు ఎక్కడి నుంచో రాలా, మన రాష్ట్రంలో, మన డైట్ స్కూల్స్ నుండి వారు సర్వే చేశారు ప్రయివేటు సర్వే కాదు ఇది. ప్రాథమిక పాఠశాలల్లో, 37 శాతం పాఠశాలల్లో ఇప్పటికీ ఒకే రూముతో వున్నాయి. 47 శాతం పాఠశాలల్లో ఒక్క టాయిలెట్ కూడా లేదు. 29 శాతానికి మంచి నీళ్ల ట్యాప్ లేదు. 7 శాతం స్కూళ్లలో బ్లాక్ బోర్డు లేదు. ప్రభుత్వం విద్య మీద పెడుతున్న ఖర్చు తలసరి ఖర్చు దక్షిణాది మొత్తంలో అతి తక్కువ ఈ రాష్ట్రంలో. మొత్తంలో 14 పెద్ద రాష్ట్రాల కంటే తక్కువ. ఒక్క పంజాబ్, హర్యానా మినహాయించి భారత దేశంలో మరే పెద్ద రాష్ట్రంలో మన కంటే విద్య కోసం ఖర్చు పెట్టడం లేదు తలసరి ఖర్చు. కఠోర వాస్తవాలు ఇవి. ఇక మంచినీళ్లు త్రాగితే మరణ శిక్షకు గురవుతున్నారు. కేవలం భోలక్‌పూర్‌లో కాదు, హైదరాబాదులో వందలాది, వేలాది బస్తీల్లో 33 శాతం ఇళ్లకు విద్యుత్ లేదు. 67 శాతం ఇళ్లకు మరుగుదొడ్డి లేదు. టి.విలు ఎక్కువగా వున్నాయి ఈ రాష్ట్రంలో మరుగుదొడ్డి లేకుండా. 52 శాతం ఇళ్లకు మంచినీళ్ల సదుపాయం లేదు. 73 శాతం ఇళ్లు ఇప్పటికీ కూడా కిరోసిన్ కానీ, లేకపోతే పిడకలు కానీ, లేదా కట్టెలు కానీ ఆ పొయ్యితోనే వండుకోవాలి. వర్షం చినుకు పడితే వరదలు వస్తున్నాయి హైదరాబాదు నగరంలో కూడా. రెండు నిమిషాల వర్షానికి విద్యుత్ అంతరాయం వస్తుంది. రాష్ట్రంలోని ఒక్క గ్రామంలో కూడా ఇరవై నాలుగు గంటలూ విద్యుత్ అందించేటటువంటి గ్రామం ఒక్కటి కూడా లేదు ఈవేళ. ముఖ్యమంత్రి గారు ఈ మధ్య హైదరాబాదు నగరంలో నాలాలు చూశారు, ఓపెన్ నాలాలు. రెండు తరాలుగా మల,మూత్రాలు అక్కడే ప్రవహిస్తుంటే పిల్లలు పడిపోతున్నారు. వర్షాకాలంలో అవన్నీ పొంగిపోయి ఇళ్లల్లోకి వస్తున్నాయి. ఆ నరక కూపంలో జనం బతుకుతున్నారు. మన పథకాలు అన్నీ ఏమి చేస్తున్నాయి? నేను ఏ పార్టీ మీద కోపంతో మాట్లాడడం లేదు. పేదరికం కొనసాగించడం మన లక్ష్యమా? పేదరికాన్ని కొనసాగించి కాస్తంత తాత్కాలికంగా బిచ్చమేసినట్లు చేసి ఓటు బ్యాంకులుగా మార్చడం మన లక్ష్యమా? పేదరికాన్ని అంతం చేయడం మన లక్ష్యమా? గాంధీజి, మన వెనుక ఆ పటంలో వున్న ఆయన ఒకటి చెప్పారు. మీకు ఏ పని చేయాలో సందేహం కలిగితే ఒక్కసారి మారుమూల పూరిగుడిసెలో వున్న నిరుపేదను గురించి ఆలోచించు. అతడికి సాయం చెయ్యి అనలా. నీవు చేస్తున్న పని వల్ల అతను తన కాళ్ల మీద తాను నిలబడగలిగేటట్లు చేసినట్లయితే ఆ పని సరైన పని, అతన్ని మరింత పరాధీనుడ్ని చేసినట్లయితే ఆ పని సరైంది కాదు. ఈ వేళ ఏటియంలో క్యాష్ తీస్తున్నాము. కొత్త ఫోన్‌లు క్షణాలలో తెచ్చుకోగలుగుతున్నాము. శాటిలైట్ టి.విలలో ఏ క్షణం ఏమి జరిగిందో చూడగలుగుతున్నాము. ఐదేళ్లలో మనం తల్చుకుంటే ఖచ్చితంగా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. కాని దానికి దారి నిర్ణయించుకోవాలి. ఢిల్లీ వెళ్లాలంటే చెన్నై దారి కాదు. మద్యం గురించి పెద్దలు అంతా ప్రసంగించారు. ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రంలో ఒక పేరు వుంది. మంచో, చెడో ముఖ్యమంత్రి గారు ఒక మాట చెబితే కట్టుబడి వుంటారని.

( సభలో చప్పట్లు )

ముఖ్మమంత్రి గారు మాట ఇచ్చారు ఈ రాష్ట్రానికి ఇచ్చారు, నాకు స్వయంగా ఒక పౌరుడిగా ఇచ్చారు. నా మాట నమ్మండి. ఈ రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని. ఎన్నికల సంఘం ఒక్కసారి ఆదేశం ఇవ్వగానే ఎనిమిది వేల బెల్ట్‌షాపులు మూసివేయగలిగారు. రాష్ట్రంలో లక్ష షాపులు వున్నాయి. ఆదాయం కోసం జనాన్ని తాగబోయించి 80 లక్షల కుటుంబాలను నాశనం చేస్తుంటే అది ప్రగతి కాజాలదు. ఆ మహిళల కన్నీళ్ల వల్ల ఈ రాష్ట్రం బాగుపడదు. దీనికి బెల్ట్ షాపులు మూసేయడమంటే ఆదేశంతో వచ్చేటిది కాదు. దీనిని ఆదాయ మార్గంగా భావించబోకండి. ఆక్షన్‌లు ఆపివేయండి. రేపు మళ్లీ జూలై నుండి ప్రారంభమవుతుంది ఎక్సైజ్ ఇయర్. ఆక్షన్‌లు ఆపండి, ప్రభుత్వాన్ని నడపండి, బెల్ట్ షాపులు మూయండి, కఠినంగా నియంత్రించండి, పంచాయితీలకు అధికారం ఇవ్వండి. గ్రామాల నుండి వలసలు ఆగిపోయాయని గవర్నరు గారు చెప్పారు,

వాస్తవం కాదు. 31 శాతం జనాభా రాష్ట్రంలో ఈవేళ వలసకు వచ్చి వున్నారు. 2.3 కోట్లలో వ్యవసాయం మీద ఆధారపడిన వారు ఇప్పటికీ 59 శాతం జనాభా వుంది. 24 శాతమే వారి ఆదాయం. దేశంలోనే, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా గమనించాలి. వ్యవసాయం పట్ల వారికి వున్న మక్కువ మనకందరికీ తెలుసు. దేశంలోనే వ్యవసాయ రంగంలో అప్పుల పాలైన వారి సంఖ్య ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధికంగా 82 శాతం రైతులు. దేశంలో బ్యాంకుల నుండి అప్పులు పొందిన వారి శాతం అతి తక్కువ ఆంధ్ర ప్రదేశ్‌లో 30 శాతం. ఈ రెండింటిని చూడండి. అతి ఎక్కువ రుణాలు, రుణగ్రస్తులు వ్యవసాయంలో భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ 12 శాతం. ఆ రుణాలలో అతి తక్కువ శాతం ఇన్‌స్టిట్యూట్ లోన్స్ అన్నది ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ 30 శాతం. ఒక దానిలో హైయస్ట్, ఇంకొక దానిలో లోయస్ట్. దీని పరిణామం నేను చెప్పక్కర్లా. పొట్ట చేతబట్టుకొని వలసపోతున్నారు వేలాది మంది. నగరాలలో దుర్భర జీవితం గడిపేస్తున్నారు.

( అది తప్పు, అది వాస్తవం కాదని కాంగ్రెస్ శాసనసభ సభ్యుల నుండి అంతరాయం )

నేను చెప్పింది వాస్తవాలు కాకపోతే నేను తప్పకుండా సరిచేసుకుంటాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి నేను చాలా గౌరవంతో మనవిచేస్తున్నాను, కోపంతో కాదు. ఒక ప్రభుత్వం మీద, ఇంకొక ప్రభుత్వం మీద కాదు. హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు తయారుచేయించింది. Centre for Economic Studies and Human Development Report. కావాలంటే మీకు కాపీ పంపిస్తాను.
మ. 12.10

MR. DEPUTY SPEAKER: One more minute. Please conclude.

శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ : తొలి సమావేశం. మధ్యలో త్వరపడకండి. ఒకటి అందరికీ రుణ సౌకర్యం బ్యాంకుల నుంచి అందించే ఏర్పాటు, గ్రామాల్లో పట్టణ సౌకర్యాలు కేవలం వ్యవసాయోత్పత్తి కాకుండా, అదనపు విలువ చేకూర్చి దానికి మార్కెట్లో రేట్లు వచ్చే ఏర్పాట్లు, పొట్టచేతపట్టుకుని పారిపోతున్న యువతకి ఉపాధి కోసమని చెప్పి ప్రత్యేకంగా ఏర్పాట్లు ఇవి లేకుండా మనం మన బిడ్డలకి న్యాయం చేయలేం. చివరగా, గవర్నరు గారు మూడవ సహస్రాబ్దిలోకి వస్తున్నామని సగర్వంగా చెప్పారు. కానీ ఇంకా 19 వ శతాబ్దం పాలనా పద్దతులేవిటి? ఇంకా ఈ DMCM SYNDROME ఏమిటి? నాకు అధికారుల మీద కోపం లేదు. ఈ సభలో వున్న వాళ్లందరిలో ఒక డి.ఎం. గా వున్న వాణ్ణి, చాలా కాలం సగర్వంగా వున్న వాణ్ణి నేనొక్కడినే ఇప్పుడు. వాళ్ల మీద కోపంతో మాట్లాడటం లేదు. అధికార యంత్రాంగంతో, అధికార కేంద్రీకరణ చేస్తే ప్రజలకు న్యాయం చేయలేం. ప్రతి గ్రామానికి, ప్రతి జిల్లాకి, ప్రతి మండలానికి, ప్రతి పట్టణానికి, ప్రతి నగరానికి అధికారాలు ఇచ్చేయండి. వారి బాధ్యత వారి చేతికివ్వండి. తలసరి రు. 1000 ప్రతి గ్రామ పంచాయితీకి, ప్రతి పట్టణంలో ప్రతి వార్డుకి ఇచ్చేయండి. అన్ని హైదరాబాదులో పెట్టుకుని, పైరవీలు చేస్తేనే పనులు అవుతాయని వంద అర్జీల్లో ఒక అర్జీ పట్టుకుని ప్రజలను నిరాశకు గురిచేయబోకండి, వారి ఆగ్రహాన్ని చవిచూడకండి అని సవినయంగా అర్థిస్తున్నాను.

అవినీతిని గురించి ఒక్క మాట కూడా ప్రస్తావన లేదు. There is stunning silence in the Governor's Address with regard to this issue. కాని దాని గురించి మన ముఖ్యముంత్రి గారు ఈ మధ్య కాలంలో మాట్లాడుతున్నట్లు పత్రికల్లో చూస్తున్నాము, అందుకు వారిని అభినందిస్తున్నాను. కాంట్రాక్టుల్లో

కమిషన్లు, బదిలీల్లో ముడుపులు, పోలీస్ కేసుల్లో పైరవీలు, మైనింగ్ లైసెన్స్‌లు లీజులు, భూకబ్జాలు ఇవి ఇవాళ్టి పాలన తీరు. దీన్నుంచి బయట పడాలంటే ఇప్పుడున్నటువంటి చట్టాలు చాలవు. చివరి అంశం అధ్యక్షా. ఏసిబి, విజిలెన్స్ కమిషన్, లోకాయుక్త.. ఎవరికీ ఏం తెలియదు ఎవరేం చేస్తున్నారో. కోరలు పీకినటువంటి, పళ్లు లేనటువంటి సంస్థలు అయిపోయాయి. క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటే డిపార్టుమెంటల్ ఎంక్వైరీ, ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లీనరీ ఎంక్వైరీస్, ఎప్పుడో ఒక చట్టముంది. పబ్లిక్ సర్వీసెస్ ఎంక్వైరీ యాక్టు, కమీషనరేట్ ఆఫ్ ఇంక్వైరీస్, విజిలెన్స్ కమీషన్, లోకాయుక్త. ఈ గందరగోళంలో దేవుడికి కూడా అర్థం కాదు ఏం జరుగుతుందనేది. అందుకనే ఇక్కడ జవాబుదారీతనం లేదు, సాధ్యం కాదు. అవినీతిని అంతం చేయాలనే ముఖ్యమంత్రి గారి సంకల్పం గనుక వాస్తవ రూపం ధరించాలంటే మనం ఖచ్చితంగా ప్రత్యేక కోర్టులను పెట్టాలి. గత సభలో రెండు పక్షాల మధ్య ఎంతో చర్చ జరిగింది. ఆరోపణలు, ఒకరి మీద మరొకరు ప్రత్యారోపణలు, దూషణలే తప్ప పరిష్కారాన్ని తీసుకొద్దాం, తెద్దామన్న కోరిక కనిపించడంలేదు. నిజాయితీగా జరగాలంటే అవినీతిపరుల ఆస్తులు జప్తు కావాలి. ఏసీబీకి స్వతంత్ర ప్రతిపత్తి కావాలి. స్వతంత్రంగా ప్రాసిక్యూషన్ చేయడానికి న్యాయవ్యవస్థ నుంచి అనుమతి తెచ్చుకోవాలి. స్పెషల్ కోర్టులను ప్రతి జిల్లాకు ఏర్పాటు చేయాలి. అలాంటి బిల్లుని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి సమర్పిస్తున్నాను. దయచేసి మీరు ఆలోచించండి. అన్నిపక్షాలను కూర్చోబెట్టండి. ఏకాభిప్రాయాన్ని మీరు సాధించండి. మీరు ఇలాంటి అవినీతిని అంతం చేసే వ్యవస్థ కోసం పునాది పెట్టండి. నూటికి నూరు పాళ్లు మేం మీకు మద్దతిస్తాం. ఒక వేళ ఇలాంటి బిల్లును మీరు బడ్జెట్ సెషన్‌లో ప్రవేశ పెట్టకపోతే, ప్రైవేట్ మెంబర్ బిల్లుగా నేను దీన్ని ప్రవేశపెడతానని ముందుగానే మీకు మనవిచేస్తున్నాను.

చివరి క్షణం. నేను చాలా ఆశావాదిని. సమాజం ఎంత దారుణంగా వున్నా, రాజకీయాలు ఎంత కుళ్లిపోయినా కూడా ప్రజాస్వామ్యమే మన సమస్యలకు పరిష్కారమని నూటికి నూరుపాళ్లు నమ్మేవాడిని. ఈ రాజ్యాంగంలోనే మన జీవితాల్లో మన బిడ్డలకి భవిష్యత్తు వుందని విశ్వసించేవాడిని. కానీ, window of opportunity for this country. ఈ దేశంలో మన బిడ్డల భవిష్యత్తును బాగుచేయడానికి, వారికి ఆత్మవిశ్వాసాన్నివ్వడానికి, ఈ దేశ భవిష్యత్తుపట్ల నమ్మకాన్ని కలిగించడానికి, window of opportunity వున్న కొద్దీ తగ్గిపోతోంది. ఆర్థిక ప్రగతి తగ్గిపోతోంది. అంతర్జాతీయ సంక్షోభం, దేశ భద్రతకి దేశం చుట్టూ వున్న ముప్పులు, దేశం లోపల ఆంతరంగికంగా వున్న ముప్పులున్నాయి. ఈ నేపథ్యంలో దయచేసి ప్రతి క్షణాన్ని విలువైనదిగా భావించండి. ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోకండి. ఈ దేశాన్ని మళ్లీ మళ్లీ అవమానాలకు గురిచేయబోకండి. ఎవరు గెలిచినా కూడా మేం ఓడిపోతున్నామని జనం అనుకుంటున్నారో, మేం గెలిచాం అన్న నమ్మకాన్ని కలిగించండి. అలాంటి నమ్మకాన్ని కలిగించడానికి మీరు ముందుకు వచ్చినట్లైతే, రాగద్వేషాలకు, పక్షపాతాలకు అతీతంగా ఇక్కడ మా పార్టీతరపున సభలో నేనొక్కడినే కానీ, ఈ సభలో పార్టీలకతీతంగా అందరూ కలిసున్నామని నేను నమ్ముతున్నాను. సభ బయట కోట్లాది మంది గుండె ఘోషకు గొంతునిద్దామని అనుకుంటున్నాం మేమంతా. దయచేసి window of opportunity పోగొట్టబోకండి. ఈ రాజకీయ కడలిలో మునిగి తేలబోకండి. కక్షలు, కార్పణ్యాలు వదిలేసి, ఈ దేశ భవిష్యత్తుకోసం మీరు నడుం కట్టండి, మేమంతా కలిసివస్తాం. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు నమస్కారాలు తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

## సంతాప తీర్మానములు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి ఎన్. విమలాదేవి మృతి పట్ల

**MR. DEPUTY SPEAKER : Let me read out Condolence Motions.**

**1) This House places on record its deep sense of sorrow at the demise of Smt. N. Vimala Devi, former Member of Andhra Pradesh Legislative Assembly and coveys its deep sense of sympathy to the members of the bereaved family.**

**mt. N. Vimala Devi represented the Legislative Assembly from Chennuru Constituency of Warangal District during 1967-72. She contributed a lot for the development of her Constituency.**

**She passed away on 13th February 2009.**

2 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బండ్లమూడి వెంకట శివయ్య మృతి పట్ల

**2) This House places on record its deep sense of sorrow at the demise of Sri Bandlamudi Venkata Sivaiah, former Member of Andhra Pradesh Legislative Assembly and coveys its deep sense of sympathy to the members of the bereaved family.**

**Sri Bandlamudi Sivaiah was born on 19th June 1926. He represented twice to the Legislative Assembly from Martur Constituency during 1955-1962. He worked hard for development of his Constituency.**

**He was 80 years. He passed away on 8th March, 2009.**

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జువాది శ్రీరంగనాయకులు మృతి పట్ల

3) **This House places on record its deep sense of sorrow at the demise of Sri Juwadi Sri Ranganayakulu, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.**

**Sri Juwadi Sri Ranganayakulu represented Penugonda Assembly Constituency in West Godavari District during 1989-94. He contributed a lot for the development of their Constituency.**

**He was 86 years. He passed away on 13th March, 2009.**

**4.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి మృతి పట్ల

4) **This House places on record its deep sense of sorrow at the demise of Sri Jenna Reddi Janardhan Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family.**

**Sri Jenna Reddi Janardhan Reddy represented five times to the Mahabubabad Constituency of Warangal District in the Legislative Assembly from 1972 to 1994. He worked hard for the development of the Constituency.**

**He was 90 years. He passed away on 11th May, 2009.**

**5.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వెన్నా నాగేశ్వరరావు మృతి పట్ల

5) **This House places on record its deep sense of sorrow at the demise of Sri Venna Nageswara Rao, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of bereaved family.**

**Sri Venna Nageswara Rao represented thrice Pithapuram Assembly Constituency of East Godavari District in 1983, 1985 and 1994. He contributed all efforts for the development of his Constituency.**

**He was 69 years and passed away on 12th May, 2009.**

**Let us observe Two minutes silence as a mark of respect to the departed souls.**

**(The House then stood up and observed two minutes of silence as a mark of respect to the departed souls)**

**(Bell)**

**( Hon'ble Member then assumed their respective seats)**

**MR. DEPUTY SPEAKER : Thank you. Now, Chief Minister's reply on Governor's Address.**

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎం. నర్సింహులు గారు తమకు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

**MR. DEPUTY SPEAKER :We are going by the time. Kindly resume your seats. Now, reply by the Hon'ble Chief Minister.**

(ఈ సందర్భంలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యురాలు శ్రీమతి వంగా గీత గారు మహిళా సభ్యురాలిగానైనా తమకు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

దయచేసి మీరు కూర్చోండి.

( అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడటానికి ఒక్క మహిళకు కూడా అవకాశం రాలేదు అంటూ తమకు అవకాశం కల్పించాలని పీఆర్పీ గౌరవ సభ్యురాలు శ్రీమతి వంగా గీత గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు )

గీతా గారూ.. మీరు కూర్చోండి. Please sit down. Reply by the Chief Minister.

( గౌరవ సభాపతి శ్రీ ఎస్. కిరణ్‌కుమార్ రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు)

MR. SPEAKER : Now, reply by the Chief Minister. I request all the Hon'ble Members to cooperate with the Chair. Thank you.

శ్రీ ఎం. నర్సింహులు : అధ్యక్షా, మా గొంతు నొక్కుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రెడీ మీరు నోటీసుకు తీసుకువచ్చారు. ఒక్కనిమిషముండి.

శ్రీ ఎం. నర్సింహులు : సార్, రోశయ్య గారు చెప్పిందే. మేమేం అదనంగా టైం కోరడం లేదు. సభ్యులను బట్టి అవకాశమివ్వండి. ఒక్క నిమిషం మాట్లాడేందుకు అవకాశమివ్వండి. సభ్యులను బట్టి టైం అలాట్‌మెంట్ అనేది జరుగుతుందని చెప్పారు, అందుకు సంతోషం. మేం మొత్తం 92 మంది శాసనసభ్యులున్నాం. ప్రధాన ప్రతిపక్షం. ఇక్కడ ఎన్ని పార్టీలున్నాయో, అందరికీ సమయమివ్వద్దని మేం అనడం లేదు. వాళ్ల సభ్యులను బట్టి వాళ్లకూ ఇవ్వాల్సిందే. కానీ మా సమయాన్ని కట్‌చేసి వేరే వాళ్లకిచ్చి, మీరు ఈ విధంగా నోళ్లు నొక్కితే ఏవిధంగా న్యాయమిది? మా సమయాన్ని మాకివ్వండి. ప్రధాన ప్రతిపక్షంగా...

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి.. పూర్తయ్యిందా?

శ్రీ ఎం. నర్సింహులు : అధ్యక్షా, పూర్తయ్యిందా అంటే మీరు ఇస్తారన్న నమ్మకంతో కూర్చోవాల్సిందే.. పూర్తవ్వడమంటే ఎట్లా అవుతుంది ?

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి.

మ.12.20

మిస్టర్ స్పీకర్: ఒక్కసారి టైం అలాట్ చేసి అనౌన్స్‌చేయడం జరిగింది. Next time we will follow the convention. I Next time there will not be any ambiguity, గత 5 సంవత్సరాల నుంచి ఏవిధంగా చేస్తున్నామో అదేవిధంగా చేశాము. Next time BAC లో మనం కూర్చున్నప్పుడు ఈ యాంబిగ్యుటీ 5 సంవత్సరాల వరకు లేకుండా క్లియర్‌గా ఎంత సమయం ఎవరికి ఇచ్చేది, ఖచ్చితంగా చేస్తాం. నేను ఫస్ట్ చెప్పాను, చిన్న పార్టీలే కాదు, ప్రధాన ప్రతిపక్షం, రూలింగ్ పార్టీలో కూడా బ్యాక్ బెంచెస్‌కి ఎక్కువ అవకాశమిస్తానని ఖచ్చితంగా చెప్పాను. చిన్నపార్టీలకు కూడా ఖచ్చితంగా అవకాశమివ్వడం జరుగుతుంది. కాని, మీ టైం తీసుకోవడం జరగదు. కచ్చితంగా I am assuring you that next time, we will follow all these things. Thank you. చీఫ్ మినిస్టర్ గారూ...

శ్రీ ఎం.నర్సింహులు: మా ఆవేదనను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లనివ్వండి. పేద ప్రజల గురించి ఒక్క నిమిషం మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: నర్సింహులు గారు, మీరు మీ ఆవేదనను తెలియజేసారు. Next time we will rectify this. దయచేసి కూర్చోండి. You are a senior Legislator. You should be a role model for all the young MLAs. మీ ఆవేదనను నేను విన్నాను. I have taken note of it. We will rectify it. Thank you. చీఫ్ మినిష్టర్ గారూ...

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
## (ముఖ్యమంత్రిగారి జవాబు)

(కొనసాగింపు)

**డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:** అధ్యక్షా, నాలుగు మాసాలలో గవర్నర్ శ్రీ నారాయణ్ దత్ తివారిగారు రెండవసారి, రాష్ట్ర శాసనసభను, రాష్ట్ర శాసన మండలిని ఉద్దేశించి ప్రసంగించే అవకాశం వచ్చింది. శ్రీ నారాయణ్ దత్ తివారిగారి ప్రసంగం పైన చాలా సుధీర్ఘమైన చర్చ జరిగింది.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు, శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, శ్రీ కె.చిరంజీవి గారు, శ్రీ ఇ.రాజేందర్ గారు, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీగారు, శ్రీ జి.మల్లేష్ గారు, శ్రీ జి.కిషన్ రెడ్డిగారు, శ్రీ జె.రంగారెడ్డిగారు, శ్రీ జై ప్రకాష్ నారాయణ గారు వీరందరు కూడా మాట్లాడటం జరిగింది. గౌరవ సభ్యుల నుంచి చాలా మంచి సలహాలు వచ్చాయి. వాళ్లందరినీ కూడా హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఇవ్వాళ్ల ఈ సభలోకి వచ్చిన క్రొత్త సభ్యులందరికీ కూడా, 156 మంది క్రొత్త సభ్యులు వచ్చారు. వాళ్లందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆహ్వానిస్తూ, గెలిచిన 294 మంది సభ్యులను కూడా, దురదృష్టవశాత్తు ఇవ్వాళ్ల ఒక సభ్యుడు లేరు. మిగిలిన 293 మంది సభ్యులను కూడా హృదయపూర్వకంగా ఈ సభకు ఆహ్వానిస్తూ, ఈ 5 సంవత్సరాలలో ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి మేళ్లు జరిగించేవిధంగా మనం ప్రయత్నం చేయాలి. మంచి చట్టాలను తీసుకురావాలి. ప్రజల యొక్క సమస్యలు ఈ సభ ద్వారా చక్కగా ప్రస్తావించబడాలి. ప్రభుత్వం దానికి స్పందించి తగు విధమైన జవాబులు ఇవ్వగలగాలని ఆశిస్తున్నాను.

మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల యొక్క ఆశీర్వాద బలంతో గెలవడం జరిగింది. ఎప్పుడు కూడా నాకు తెలిసినమేరకూ, ప్రజలు అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్ల, ప్రభుత్వాన్ని బాగా నిశితంగా గమనిస్తూ ఉంటారు. గడచిన 5 సవంత్సరాలలో మేము చేసిన ప్రభుత్వం, మేము ప్రజలకిచ్చిన మేళ్లుగాని, అభివృద్ధిగాని, బాగా ఉన్నాయా లేదా, వారికి సంతృప్తికరమైన స్థాయిలో ఉన్నాయా లేదా, లేక వారిచ్చిన అధికారాన్ని అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏమైనా దుర్వినియోగం చేసిందా అనే విషయాన్ని చాలా నిశితంగా విశ్లేషణ చేస్తూ ఉంటారు. ఏ ఒక్కరోజు, ఏ ఒక్కరైనా, ప్రజలను వారేమీ చూడలేదులే, వారు గమనించలేదులే అని అనుకొని, చిన్నాపెద్దా పొరపాట్లు చేస్తే, తగువిధమైన జవాబు చెప్పే అవకాశం కేవలం ఈ 5 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. అంతకుముందు వాళ్లు మాట్లాడినా, మాట్లాడకపోయినా, నిజంగా ప్రజాస్వామ్యంలో ఉన్న ఒక అత్యంత గొప్ప విషయం ఏమిటంటే, సామాన్య ప్రజలందరికీ కూడా, సమాజంలో అత్యంత పేదవాడికి కూడా, ధనవంతుడికి ఏవిధంగా ఒక్క ఓటుందో, చదువుకున్న వాడికి ఏవిధంగా ఒక్క ఓటుందో, చదువులేనివాడికి, పేదవాడికి కూడా అదేవిధమైన ఓటు బలం ఉంటుంది. ఆ

విధంగా, ఈ రాష్ట్ర ప్రజలు గడచిన 5 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలను బేరీజు వేసి, తూకమేసి, మా ప్రభుత్వాన్ని ఆశీర్వాదించి, O.K, good, go ahead, continue అన్నారు. Good, O.K, continue అన్నారే గాని, very Good అనలేదు. మాకు distinction marks వేయలేదు. ఒక 60 శాతం మార్కులు వేసి, it's O.K, continue అన్నారు.

డా. నాగం జనార్ధన్ రెడ్డి: 36 శాతమే వచ్చాయి. Just pass marks.

DR.Y.S.RAJASEKHARA REDDY: So now, it is all the more necessary for us to be more vigilant. మరింత జాగ్రత్తగా గడిచిన 5 సంవత్సరాల మా పరిపాలనలో చిన్న పెద్ద లోటుపాట్లు ఏ ఒక్క చోట ఉన్నా, చాలా జాగ్రత్తగా పరీక్షించి, పరిశీలన చేసి, మరింత మేలైన ప్రభుత్వం ప్రజలకు ఇవ్వమని, మాకు ఇవ్వాళ్ల రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదీ అని నేనైతే అనుకుంటున్నాను. అభివృద్ధి O.K బాగానే చేసారు. సంక్షేమం కూడా బాగానే చేసారు. కాని మరింత వేగవంతంగా అభివృద్ధి జరగాలి. మరింత ఎక్కువగా సంక్షేమం జరగాలి. ఏ ఒక్క చోట కూడా డెలివరీ సిస్టంలో ఏ చిన్న పొరపాట్లు కూడా జరగకూడదు. ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటాలి. ఎక్కడా ఏ లెవల్లో చిన్న అవనీతి జరిగినా ఇది తప్పవుతుంది.

డా. నాగం జనార్ధన్ రెడ్డి: సార్, దాని గురించి మాట్లాడవద్దు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: జనార్ధన్ రెడ్డి గారు, we are serious. We are talking on a serious issue.

(అంతరాయం)

MR.SPEAKER: Avoid such comments and running comments. You are a Senior Member. Please, we don't expect it from you.

డా. నాగం జనార్ధన్ రెడ్డి: అవినీతి గురించి మీరు మాట్లాడితే ఎట్లా.

DR.Y.S.RAJASEKHARA REDDY: It is not that డెలివరీ సిస్టంలో బాగాచేయాలనే ప్రయత్నం మేము చేయలేదనేది ఏమాత్రం కరెక్ట్ కాదు. చేసాం కూడా. అసలు ఈ శాట్యురేషన్ అనే కాన్సెప్టు, రేషన్ కార్డులలో కానివ్వండి. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వడం కానివ్వండి. తెల్ల రేషన్ కార్డు ఉన్న ఏ ఒక్కరికైనా కూడా అదే అర్హతగా గుర్తించి, ఆ కుటుంబాలలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు ఇచ్చే విషయంలో కానివ్వండి, ప్రతీది శాట్యురేషన్ అనే కాన్సెప్టును, మేలైన ఈ డెలివరీ సిస్టం కోసమే ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ అదేవిధంగా ఏర్పాటు చేయగలిగితే, ఇంతకు ముందు ఎట్లా జరిగేదో గుర్తుకు తెచ్చుకోండి. ఏదో ఎమ్మెల్యేలకు కోటాలు వచ్చేవి, అది కూడా సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో దాదాపు 5 వందలు, లేక 6 వందలు ఇళ్లు కోటాలుగా వచ్చేవి. ఆ కోటాలో ఎవరికి ఇవ్వాలి అనేది ఆలోచించి, న్యాచురల్‌గానే, I am not trying to find fault with any one. వాళ్లకు ఓట్లు వేసిన వాళ్లు ఎవరు అని చూసుకుంటారు.

డా.నాగం జనార్ధన్ రెడ్డి: ఇందిరమ్మ కమిటీలు సార్.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: సీరియస్‌గా చర్చ జరుగుతుంది జనార్ధన్ రెడ్డిగారు, మీ కామెంటరీ కొంచెం ఆపితే బాగుంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

మ.12.30

అధ్యక్షా, వాళ్లు ఏదో ఒక విధంగా అర్హత వున్న వాడికి ఇస్తున్నామా లేనివాడికి ఇస్తున్నామా అన్నది చూడకుండా నాకు ఓట్లు వేసిన వారు ఎవరు, వేయని వారు ఎవరు అని చూస్తారు. ఆ విధంగా చూడటానికి వీలే లేదు. పేదవాడు మనకు ఓట్లు వేసినా, వేయకపోయినా పేదవాడికి ఒక పార్టీ అంటగట్టి పార్టీ పేరుతో తనకు రావలసిన మేలును ఇవ్వకుండా పోవడం అనేది పాపం అవుతుంది. ఈ విధమైన పద్ధతి వుండకూడదనే ఆలోచన చేసే ఈ శాచ్యురేషన్ అనే కాన్సెప్టును తీసుకువచ్చాం . ఇంతకు ముందు ఎప్పుడైనా ఈ శాచ్యురేషన్ అనే కాన్సెప్టే లేదు కదా. అవసరమున్న ప్రతి వాడికి ఇవ్వాలనే ఆలోచన ఏ ఒక్కరు కూడా చేయలేదు కదా. కానీ ఇంత చేసినా ఎక్కడో ఒకచోట అర్హత వున్నవాడికి ఇవ్వలేక పోయినా అర్హత లేని వాడికి ఒకటో రెండో పోవడం, లేదంటే ఇల్లు ఉన్న వాడికి మరొక ఇల్లు రావడం ఈ విధంగా అక్కడో, ఇక్కడో చిన్న చిన్న పొరపాట్లు జరిగే వుంటాయి. ఇల్లు లేని వాడికి ఇల్లు వస్తే ఆ ఇల్లు వచ్చిన సంతోషంతో పాటు నాకైతే ఒక ఇల్లు వచ్చింది, ఫలానా వాడికి చేతులు పొడుగ్గా వుంటాయి కాబట్టి వాడికి రెండు ఇళ్లు వచ్చాయని ప్రభుత్వంపైన ఎంతో కొంత బాధ పడతారు. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీని అడ్మినిస్ట్రేషన్‌లోకి చాలా పెద్ద యెత్తున తీసుకువచ్చాం.

ఇవ్వాళ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు అవుతుందంటే ఎవరైనా పని అడిగితే చాలు వంద రోజుల పని కల్పించడం ఒక హక్కుగా కేంద్ర ప్రభుత్వం కల్పించింది. యు.పి.ఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు ఎన్నికలకంటే ముందు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తామని, వంద రోజులు పని కల్పించే కార్యక్రమాన్ని ఒక చట్టం ద్వారా తీసుకువచ్చారు. అడిగిన ప్రతి వాడికి రూ.80/– కూలీ పడేటట్లు, ఆ వచ్చిన కూలీని కూడా తన పేరుతో బ్యాంకులోనో లేకపోతే పోస్టాఫీసులోనో ఒక అకౌంటును తెరిచి ఆ కుటుంబానికి నేరుగా చేర్పించే ప్రయత్నం జరిగింది. రూ.80/-గా వున్న కూలీని ఈ మధ్యనే రూ.100/-కు పెంచాం. దానిని రూ.120/- కూడా చేసే ప్రయత్నం చేస్తున్నాం.

జాతీయ ఉపాధి హామీ పథకం ఇవ్వాళ ఏ విధంగా జరుగుతుంది, అనే దానికి ఇన్ని రకాలైన అకౌంటబిలిటీని ఎస్టాబ్లిష్ చేశాం. విలేజ్ లెవెల్స్‌లో కూడా అకౌంటబిలిటీ ఉండేటట్లుగా సోషల్ ఆడిట్‌ను దానికి ఏర్పాటు చేశాం. ఎంత చిన్న complaint వచ్చినా కూడా చాలా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. ఏ ఒక్కచోట కూడా తప్పులు జరుగకుండా చాలా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ ఉపాధి హామీ పథకం ఇవ్వాళ భారత దేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైంది. జాతీయ ఉపాధి హామీ పథకం ఈ రాష్ట్రంలో ఇంత చక్కగా ఎలా అమలు చేస్తున్నారని ఇంతర రాష్ట్రాల అధికారులు మన రాష్ట్రానికి వచ్చి చూసి వెళ్లి మనల్ని మిగిలిన రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నారు. దయచేసి మీరు గమనించండి ఇవ్వాళ జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం ఏ విధంగా వుంది? అంతకు ముందు వున్న తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాలలో జరిగిన పనికి ఆహారం పథకం అమలు ఏ విధంగా వున్నది?

2004 సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో నుండి తొలగిపోవడానికి పనికి ఆహారం పథకం ఒక ప్రధానమైన అస్త్రంగా మారింది. కాంగ్రెస్ పార్టీనుంచి దానిని మేం కాదనడం లేదు. 2004 సంవత్సరం ఎన్నికలలో ప్రతి ఎన్నికల మీటింగులో పనికి ఆహారం పథకం తెలుగు దేశం పార్టీకి సంబంధించిన భోజన కార్యక్రమమైందని చాలా గట్టిగా మాట్లాడాం. ఇంకా పబ్లిక్ మీటింగులలో అయితే చాలా గట్టిగా విమర్శించాం, మేం కాదనడం లేదు. నిజంగా అది మాకు ఆరోజున ఒక అస్త్రంగా దొరికింది. ప్రతిపక్ష పార్టీలు తప్పనిసరిగా వాడుకుంటాయి, అది నేను కాదనడం లేదు. ప్రజలు దాన్ని గమనించారు కాబట్టి ఆ రోజున తెలుగు దేశం పార్టీని అధికారంలో నుండి తొలగించి వేశారు.

ఆరోజు ఇదే హౌస్‌లో చంద్రబాబునాయుడు గారి ప్రక్కన కూర్చున్న అశోక్ గజపతి రాజు గారు ఒప్పుకున్నారు, ఇప్పుడు ఆయన ఇక్కడ ఉన్నారు. పనికి ఆహారం పథకంలో ఇరవై శాతం కనీసం దుర్వినియోగం అయి వుంటుందని మా దగ్గర కూడా సర్వే లెక్కలు వున్నాయని 2003 వ సంవత్సరంలో ఆయన ఇక్కడ మాట్లాడటం జరిగింది. కనీసం దానికి సంబంధించి ఆడిట్ కూడా లేదు అధ్యక్షా. కొన్ని కొన్ని పోలీస్ స్టేషన్‌లలో మామూలుగా వున్న రైస్ మిల్లులలో వరి ధాన్యం బియ్యం అవడం మనకందరికీ తెలుసు. కాని ఆ రోజులలో కొన్ని పోలీస్ స్టేషన్‌లలో బియ్యం తిరిగి మళ్లీ వరి ధాన్యం కూడా అయ్యాయి. కాకినాడ పోర్టు నుండి పనికి ఆహారానికి సంబంధించిన బియ్యం ఎగుమతి అయిపోయాయి. కర్నూలు నుండి ముంబైకి వెళితే ముంబై నుండి ...................

**(ఇంటరప్షన్స్)**

అధ్యక్షా, నేను ఎవరిని కూడా అగౌరవపరచే విధంగా మాట్లాడటానికి ప్రయత్నం చేయడం లేదు. కాని నేను చెప్పేది ఒకటే అధికారంలో వున్న పథకాలన్ని ప్రజలు నిశ్చయంగా పరిశీలన చేస్తారు. వారికి సుపరిపాలన ఇవ్వలేదనుకుంటే తీసి ప్రక్కన పెడతారు.

**(ఇంటరప్షన్స్)**

MR.SPEAKER;- When the Leader of the House is speaking, Ruling Party Members and Other Party members should not comment.

డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, మా కాంగ్రెస్ పార్టీ పరిపాలన పరవాలేదు అనుకున్నారు, మాకు ప్రజలు మరొక్క అవకాశం ఇచ్చారు. కాని really with all humility I am bringing it to the notice of the House that we are not happy with the mandate given by the people. We really tried for a better mandate. నేను 230 కి పైగా సీట్లు వస్తాయని చెప్పాను కాని కనీసం నా మనసులో అయినా కూడా ఎంత తక్కువ అనుకున్నా కూడా కనీసం 2004 సంవత్సరంలో వచ్చిన 184 సీట్లు అయినా వస్తాయని మేం అనుకున్నాం . కాని అంతకంటే కొంచెం తగ్గాయి, దీనికి రకరకాలైన కారణాలు వున్నాయి. ఒకటి ప్రజలు పరిపాలన పట్ల పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదు. వాళ్లు అనుకున్న మేరకు డెలివరీ సిస్టమ్స్‌లో అక్కడో ఇక్కడో ఎక్కడో చిన్నా పెద్ద పొరపాట్లు జరిగాయి.

ఇక పారదర్శకతకు సంబంధించి ప్రతిపక్షాలు బాగానే ఎక్స్‌ప్లాయిట్ చేయగలిగాయి. నిజంగా కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ అభినవందించాలి. శ్రీమతి సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం **"రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్"** చట్టాన్ని తీసుకు వచ్చింది. గడచిన కొన్ని

దశాబ్దాలుగా ఈ రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్ చట్టాన్ని తీసుకురమ్మని చెప్పి చాలా మంది చాలాసార్లు దీని గురించి ప్రస్తావించినా ఇది అమలు జరుగలేదు. నాలుగు సంవత్సరాల క్రితం ఇది ఒక చట్టంగా రూపొందింది. రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్ చట్టం అమలులో ఆంధ్ర ప్రదేశ్ భారతదేశంలోనే అత్యున్నతమైన స్థాయిలో వున్నది. ఎక్కడ ఎవరికి ఏ విధమైన ఫైల్ అవసరం వచ్చినా దానికి సంబంధించిన వివరాలన్నీ ఒక్క రూపాయ ఫీజు కడితే రావడానికి అవకాశం వుంటుంది. కాని దానికి సంబంధించిన వివరాలు తీసుకుని అక్కడ ఏం తప్పులు ఉన్నాయన్న విషయం తేలకపోతే ఏదో ఒకటి అసెంబ్లీకి తప్పుడు సమాచారం కావాలని తీసుకువచ్చి అయినా కూడా యల్లంపల్లి లాంటి సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టుపైనా ఇదే అసెంబ్లీలో దాదాపు పది, పదిహేను రోజులు మాట్లాడటం జరిగింది.

మ. 12.40

ఆఖరికి ప్రతిపక్ష నాయకుడే స్వయంగా డెలిబరేట్‌గా, తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చామని చెప్పి అన్నారు. డెలిబరేట్‌గా, ఇంటెన్షనల్‌గా తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చామని చెప్పిన పరిస్థితి ప్రజాస్వామ్య చరిత్రలో ఒక్క ఈ అసెంబ్లీలోనే నేను చూశాను. ఇంక ఎక్కడ ఈ పరిస్థితిని నేను చూడలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కడైనా సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల్లో తప్పులుంటే చూపించండని, చెప్పి పనులు చేపట్టిన నలభై ఒక్క ప్రాజెక్టుల దగ్గర బహిరంగ చర్చ పెట్టాం. మీరు రండి వచ్చే వాళ్లెవరైనా వుంటే వచ్చి ఋజువు చేయండని చెబితే, ఏ ఒక్కరు వచ్చి ఒక్కటి కూడా ఋజువు చేయలేకపో యారు. ఇన్ని కార్యక్రమాలు జరిగినప్పుడు ఎక్కడో ఒకక్కడ ఏదో చిన్నో, పెద్దో ఏదైనా సమస్య వున్నప్పుడు, ఏదైనా కరప్షన్ ప్రాక్టీస్ జరిగినప్పుడు, ఏదైనా వుంటే రండి, చూపించండి అన్నప్పుడు, నలభై ఒక్క ప్రాజెక్టుల దగ్గర బహిరంగ చర్చ పెడితే, ఆరోజు ఏ ఒక్కటి చూపించలేకపోయారు. అయిన వారికున్న ప్రతిపక్ష పాత్రలో వారికి ఇంకోక పెద్ద అడ్వాంటేజ్ వుంది రాష్ట్రంలో. మంచి మీడియా సపోర్ట్ వుంది. రాష్ట్రానికి సంబంధించిన, గడ చిన సంవత్సరం రోజుల వరకు కూడా రాష్ట్రంలో, ఈ రాష్ట్రానికి సంబంధించిన అత్యధికమైన సర్క్యులేషన్ గల రెండు ప్రధానమైన పత్రికలు కూడా వారికి సంబంధించినవే.

(అంతరాయం)

''ఈనాడు, ఆంధ్రజ్యోతి'' అనే రెండు పత్రికలు అన్ని రకాలుగా వారికి ఊతం పడుతూ, వారికి మద్దతు పలుకుతూ మేం చేసిన ప్రతి పనిలో తప్పులు పడుతూ, వారికి కొమ్ముకాసే పరిస్థితులు వున్నాయి కాబట్టే ప్రజలు కూడా ఎంతో కొంత they got carried away to some extent.

(అంతరాయం)

మేం ఎంత మంచి చేసినా, ఎంత మంచి పనిచేయడానికి ప్రయత్నం చేసినా, మేం చేసిన మంచి కంటే, మేం చేసిన మంచి పనిని ప్రాజెక్ట్ చేయాలనేటటువంటి ఆలోచననైనా చేయకపోయినా పర్వాలేదు. కానీ, ఎక్కడో ఒకచోట జరిగిన చిన్న పొరపాటును పట్టుకుని, ఒకవేళ పొరపాటు జరగకపోయినా, పొరపాటు వుందని చెప్పి అనిపించి, దాన్ని భూతద్ధంలో చూపించి, రకరకాలుగా వారు, వారికి సంబంధించిన మీడియా చాలా కష్టపడ్డారు కాబట్టి అది ఒక ప్రధానమైన కారణమైంది. అందువల్లనే ఈ ఎన్నికల్లో మేము అనుకున్న ఫలితాలు రాకపోవడా నికి కారణమైనాయి.

(అంతరాయం)

అధ్యక్షా, దానికి తోడు 2004వ సంవత్సరంలో మాతో కలిసి పోటీ చేసిన టి.ఆర్.యస్. కానివ్వండి, సి.పి.ఐ. కానివ్వండి, సి.పి.యం. కానివ్వండి, ఏవో చాలా చాలా ఇతర కారణాల వల్ల, ఆ కారణాల జోలికి నేను పోదలచుకోలేదు, ఆ పార్టీలు మాకు దూరమైనాయి. వారికి దగ్గరైనాయి. వారందరు కలిసి పోటీ చేసినారు. మహా కూటమి అన్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఒకటి, వీళ్లందరూ కలిసి ఒక్కటై మహా కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసినా, నాలుగు పార్టీలు ఒక్కటై పోటీ చేసినా, మేము ఒంటరిగానే పోటీ చేసినా, ఈ నాలుగు పార్టీలకు కలిసి వచ్చిన ఓట్ల కంటే, మాకు మరొక్క 1.80% ఎక్కువగానే ఓట్లు వచ్చాయా, లేదా?

(సభలో అధికార పార్టీ సభ్యుల వైపు నుండి చప్పట్లు).

మాకు ఇంతకంటే ఎక్కువ ఓట్లు రాకపోవడానికి గల మరో ప్రధానమైన కారణమేమిటంటే, శ్రీ చిరంజీవిగారు ''ప్రజారాజ్యం'' పార్టీని పెట్టడం వలన. శ్రీ చిరంజీవి గారి ప్రజారాజ్యం పార్టీకి రాష్ట్రంలో వచ్చిన 17% ఓట్లల్లో, కొన్ని ప్రతిష్ఠాత్మకమైన సర్వేల ప్రకారం కూడా సి.యన్.యన్. అండ్ ఐ.బి.యన్. లాంటి ప్రతిష్ఠాత్మకమైన సర్వే రిపోర్ట్స్ ప్రకారం కూడా, శ్రీ చిరంజీవి గారి ప్రజారాజ్యం పార్టీకి వచ్చినటువంటి పదహేడు శాతం ఓట్లల్లో పదకొండు శాతం పైగా మా ఓట్లు, ఆరు శాతం పైగా వాళ్ల ఓట్లు చీలిపోయాయని చెప్పి సర్వేలు చెప్పాయి. Whatever it is. Ultimate గా we go by a system well established. గడచిన అరవై సంవత్సరాలుగా.

అధ్యక్షా, అసలు మనకు ఈ దేశానికి మొట్టమొదట స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, భారత దేశం స్వాతంత్ర్యానంతరం వెనువెంటనే రాజ్యాంగం ఏర్పరచుకుని, ''Universal Adults Franchise'' అని అందరికి, కేవలం ధనవంతులకే కాదు, లేక భూస్వాములకే కాదు కేవలం చదువుకున్నవారికే కాదు, అట్లాగాకుండా యూనివర్సల్ ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి కూడా ఒక ఓటు హక్కు కల్పించాలని చెప్పి ఆరోజు చాలా మంది అంటే, వాళ్లన్నారు భారత దేశం అసలు నిలబడలేదని చెప్పి. వీళ్లందరికి ఓటు హక్కు కల్పిస్తే ఇదెక్కడ నిలబడుతుందని చెప్పి చాలా మంది అనుకున్నారు. కానీ అధ్యక్షా, గడచిన అరవై సంవత్సరాల్లో ఈ దేశం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోగల్గిన దేశంగా భారత దేశ ప్రజలు నిరూపించుకున్నారు. Salute them. మరీ ముఖ్యంగా ఈ ఎన్నికల్లో అసెంబ్లీతో పాటు పార్లమెంటుకు ఎన్నికలు కూడా జరిగాయి. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో వున్న డా.మన్మోహన్‌సింగ్ గారు మీకు తెలుసు అధ్యక్షా, ఎన్నికల కంటే ఐదారు మాసాల క్రితం కమ్యూనిష్టు పార్టీలతో విభేదించి, న్యూక్లియర్ అగ్రిమెంట్ అవసరం లేదు, కాకూడదు అని చెప్పి కమ్యూనిష్టులు బాగా గట్టిగా అంటే, కాదు, కూడదని వారికి వ్యతిరేకంగా అయినా కూడా న్యూక్లియర్ అగ్రిమెంట్‌తో ముందుకు పోయి, సంతకాలు అయ్యాక, న్యూక్లియర్ అగ్రిమెంటును అమలులోకి తీసుకువచ్చి, ఒక క్రెడిబుల్ గవర్నమెంట్ తప్పనిసరిగా అవసరమని దేశ ప్రజలందరూ కూడా గుర్తు వుంచుకొనేలా చేశారు. కమ్యూనిష్టులేమో న్యూక్లియర్ అగ్రిమెంటు వల్ల భారత దేశ సార్వభౌమాధికారమే తగ్గిపోతుందనే పద్ధతుల్లో వాళ్లు మాట్లాడితే, కానీ చైనాలాంటి దేశాలే న్యూక్లియర్ అగ్రిమెంట్‌ను అమలులోకి తీసుకువస్తే, చైనాలోనేమో అభివృద్ధికావాలి, భారత దేశంలో అభివృద్ధి అవసరం లేదని చెప్పి భారత దేశపు ప్రజలు అనుకోవడం కానివ్వండి,

లేదా మనకు విద్యుచ్ఛక్తి ఉత్పాదనా శక్తి తప్పని సరిగా పెరగాలని, అందులో మేలైన, నాణ్యమైన, పర్యావరణానికి అనుకూలమైన విద్యుత్ ఉత్పత్తి తప్పనిసరిగా కావలెనంటే, న్యూక్లియర్ విద్యుత్ తప్పకుండా కావాలి, ఆ విధంగా కావల్సినంత విద్యుత్ వుంటేనే ఇంకా పరిశ్రమలు వస్తాయి, ఇంకా ఉద్యోగావకాశాలు వస్తాయని చెప్పి దేశ ప్రజ లందరూ ఆలోచించి, దేశంలో ఒక సుస్థిరమైన ప్రభుత్వం, గడచిన ఐదు సంవత్సరాలుగా వున్న ప్రభుత్వాన్ని మళ్లీ కొనసాగిస్తే మరీ బాగుంటుందని, శ్రీమతి సోనియా గాంధి గారికి వున్న విశ్వసనీయత మరియు భారత దేశ ప్రధాని అయిన డా.మన్మోహన్‌సింగ్ గారికి వున్న విశ్వసనీయత దేశ ప్రజలు బాగా గుర్తించి, అటువంటి ప్రభు త్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడం చాలా అవసరమని దేశంలోని ప్రజలందరూ కూడా గుర్తించారు. మరీ ముఖ్యంగా మా కంటిన్యుయిటీకి కూడా. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మంచి వారసత్వం వుంది. జవహర్ లాల్ నెహ్రూ గారి నుంచి వస్తున్న వారసత్వం. అది రాహుల్ గాంధి గారిపైన నిలబడింది ఇవాళ. రాహుల్ గాంధి గారిని భారత ప్రజలు మాకు భావి, భారత ప్రధాని అని చెప్పి కూడా అనుకుంటున్నారు. (అధికార పక్షం సభ్యుల నుండి చప్పట్లు ). మరీ ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా .............

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, సభలో లేని వ్యక్తుల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడవచ్చా?

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు సభలో లేని వారు, వారి పైన స్టేట్‌మెంట్స్ వస్తే వారు రిప్లై ఇచ్చే పరిస్థితిలో వుండరు కాబట్టి ఎవరన్నా పొగడాలనుకుంటే దయచేసి పొగడండి. దానికేమి అభ్యంతరం లేదు.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రంలోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకున్నదంటే, దానికి పూర్తిగా రాహుల్ గాంధి గారికి క్రెడిట్ ఇవ్వాల్సిన అవసరముందని చెప్పి ఆ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి కాంగ్రెస్ వాది, ప్రతి పౌరుడు విశ్వసిస్తున్నాడు.

మ.12.50

ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలోనే మళ్లీ కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకొంది అంటే అది పూర్తిగా రాహుల్ గాంధీ గారికి క్రెడిట్ ఇవ్వవలసి వుంది అనేది ప్రతి కాంగ్రెస్ వాది ఆ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పౌరుడు విశ్వసిస్తున్నాడు. విశ్వసనీయతతో నేను అంటున్నాను నెహ్రూ, ఇందిరాగాంధి కుటుంబాని కంటే ఈ దేశంలో మరొక రాజకీయ కుటుంబం అంత విశ్వసనీయత ఉన్న కుటుంబం వుందా? లేకపోతే అంత త్యాగం చేసిన కుటుంబం మరొకటి వుందా? దయచేసి చెప్పండి నాకు. ఈ దేశం కోసమై ఇందిరాగాంధీ ఆత్మబ లిదానం చేశారు. ఈ దేశం కోసమై రాజీవ్‌గాంధీ ఆత్మబలిదానం చేశారు. ఈ దేశంకోసమై ఆత్మబలిదానాలు చేసిన కుటుంబానికి సంబంధించిన వారసత్వం వుంటే ఆ వారసత్వాన్ని ప్రజలందరు కూడా గుర్తిస్తుంటే ఈ రాష్ట్రానికి సంబంధించిన కొంతమంది ప్రతిపక్ష నాయకులో, ప్రతినిధులో గుర్తించకపోయినంత మాత్రాన నష్టం ఏమీ లేదు. అది ఏదో నా కోడి కూయకపోతే తెల్లవారదు అని చెప్పి అనుకున్నది అట ఒక ముసలమ్మ, అట్లాగే వుంటుంది. మొత్తం మీద గడచిన 5 సంవత్సరాలలో మా ప్రభుత్వ నిర్వహణలో కాని లేక మేము అను కుంటున్న కార్యక్రమాలు కాని మేము చేసిన కార్యక్రమాల్లో ఒకసారి విశ్లేషణ చేస్తే అర్థం అవుతుంది. మా ప్రభుత్వానికి తప్పనిసరిగా మంచి క్రెడిబిలిటీ, కంపేషన్, కరేజి వుందని we have got credibility,

compassion and courage అధ్యక్షా, ప్రజల్లో మాట చెబితే మాట మీద వుంటామని మాట తప్పము, మడమ తిప్పమని ప్రజలు అనుకుంటున్నారు. గడచిన 5 సంవత్సరాలలో నిర్వహణనుబట్టి, నిర్వాహకాన్ని బట్టి మేము చేసిన పనులను బట్టి అట్లాగే కంపేషన్ కూడా ఎక్కడ ఎవరికైనా ఏవిధమైన పేద వాడికి ఇబ్బంది వచ్చినా పరిష్కరించకపోతే మనం ప్రభుత్వంలో ఉండడానికి అర్హులం కాదు అనే భావన మాకు ఎప్పుడు కూడా వుంది. దీనికి ఒక షైనింగ్ ఎగ్జాంపుల్ రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్ ఆరోగ్యశ్రీకి సంబంధించిన ఇన్సూరెన్సు పథకాన్ని ఒక దానిని ఏర్పాటు చేసి పూర్తిగా ఉచితంగా రాష్ట్రంలో 80 శాతం మంది పేద ప్రజలకు ఎప్పుడు ఏవిధమైన అవ సరం వచ్చినా రెండు లక్షల రూపాయలు ట్రీట్‌మెంటుకు అవసరమైన కార్పొరేటు ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం చేయించే ప్రక్రియ జరుగుతోంది. భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రాలలోను జరుగుతుందా? ఏ ఒక్క ఇతర రాష్ట్రాలలో ఇటువంటి కార్యక్రమం జరుపుతున్నామని చెప్పి జరపగల్గుతామని కనీసం ఆలోచన చేశారా అని నేను అడుగుతున్నాను. నా కంటే ముందు 9 సంవత్సరాలు అధికారంలో వున్న చంద్రబాబూ, ముఖ్యమంత్రిగా ఎప్పు డైనా కనీసం ఇటువంటి ఆలోచన చేయాలని చెప్పి మీకు ఎప్పుడైన వచ్చిందా?

(అంతరాయం)

నేను ఇవాళ మిమ్ములను విమర్శించాలనే ఉద్దేశ్యం నాకు లేదు. కాని కనీసం మీరు అధికారంలో వున్నప్పుడు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ గురించి కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన సభ్యులు ఏ ఒక్క రోజు అయినా మీ దగ్గరకు వస్తే కనీసం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అయినా ఇచ్చారా మీరు? అది కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంఎల్ఎలకే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అన్నట్టు వ్యవహారం చేయలేదా, మిమ్ములను మీరే ప్రశ్నించుకోండి. కాని ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కోసం ఒక కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన ఎంఎల్ఏ మీ దగ్గ రకు వస్తే అది తన కోసం కాదు వస్తున్నది. ఒక ఆపరేషన్ చేయించవలసిందని చెప్పి దానికి లక్షా, రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంటే ఆపరేషన్ చేయించుకోవడానికి, తన దగ్గర కావలసినటువంటి సొమ్ములు లేక తను చావుబ్రతుకుల్లో వుంటే ఆ విధంగా చావుబ్రతుకుల్లో వున్న వాడి కోసమే, కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన శాసన సభ్యుడు నా దగ్గరకు వచ్చాడనే ఆలోచన ఏ ఒక్క రోజు అయినా చేశారా మీరు? ఇవాళ రాజీవ్ ఆరోగ్యశ్రీ వచ్చింది ఓవర్‌నైట్ రాలేదు . ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌లో మేము అధికారంలోకి వచ్చిన తరు వాత బాగా ఎక్కువ ఇవ్వడం మొదలు పెట్టాము. ఇందులో పర,తమ బేధంతో ఏ ఒక్కర్ని చూడలేదు. మా పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు ఏ విధంగా నా దగ్గరకు వస్తే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ఇచ్చానో అంతకంటే ఎక్కు వగా ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వాళ్ళకి ఇచ్చానో, లేదో గుండె మీద చెయ్యిపెట్టుకొని చెప్పమనండి. ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ ఇచ్చినా కూడా ఓ లక్ష రూపాయలు ఆపరేషన్‌కు ఖర్చు అయితే ఒక లక్ష రూపాయలు వైద్యా నికి ఖర్చు అయితే అందులో మామూలుగా అయితే 30 శాతం ఇస్తాము, లేదా 50 శాతం ఇస్తాము. 30 శాతం ఇచ్చినా, 50 శాతం మేము ఇచ్చినా కూడా మిగిలిన 50 శాతమో, 70 శాతమో వాళ్లు సమకూర్చుకోలేక, మేము శాంక్షన్ చేసిన డబ్బులు కూడా వాళ్లు డ్రా చేసుకోలేని పరిస్థితి చూశాను. ఆ విషయాన్ని గమనించి నేను బేసి క్‌గా డాక్టర్‌ను కూడా కాబట్టి దీనికి శాశ్వతమైన పరిష్కారం రావాలని చెప్పి చాలా సార్లు అధికారులతో మీటింగ్ పెట్టి వివిధమైన జబ్బులు ఐడింటిఫై చేసి ఇవాళ 943 వివిధమైన ప్యాకేజిలుగా ఏర్పాటు చేసి దాదాపు సంవత్స రానికి 1300 కోట్ల రూపాయలు ఖర్చు దానిపైన పెట్టడానికి ఏమాత్రం వెనుకాడడంలేదు. ఇంకా కూడా దీనికి ఫర్దర్ ఇంప్రూవుమెంటు చేయవలసిన అవసరం వుంది. ఇంకా కూడా ఎక్కడైనా చిన్నచిన్న పొరపాట్లు జరగ కుండా చూసుకోవలసిన అవసరం వుంది. పూర్తిగా ఆన్‌లైన్‌లో చేస్తున్నాను నేను. పూర్తిగా పారదర్శకంగా ఉండా లని ప్రయత్నం చేస్తున్నాము. కనీసం ఆసుపత్రిలో అడ్మిషన్ రోజు నుంచి లేదా వాళ్లు క్యాంపు ఎక్కడైనా కండక్టు చేస్తే అక్కడ పేషెంటును ఐడింటిఫై చేసిన దగ్గర నుంచి మొత్తం అంతా కూడా ఆన్‌లైన్‌లో తీసుకొని వచ్చి

పేషెంటు యొక్క ఫొటో ఆన్‌లైన్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆఫీసుకు వస్తుంది. ఆపరేషన్ చేయాలంటే లేదా ఇక్కడ ఉన్న డాక్టర్సు బృందం చూసి ఆపరేషన్ చేయాలనే పర్మిషన్ వీళ్లు ఇస్తారు. తీరా ఆపరేషన్ అయిపోయిన తరువాత ఫాలోఅప్ కార్యక్రమాన్ని చూస్తారు . ఒక ప్రక్క ఆపరేషన్ అయిన తరువాత ప్రతి వారానికో, నెలకో బిల్సు వస్తూవుంటే బిల్సు కూడా తీసుకోవడానికి మనుష్యులు రారు. పూర్తిగా ఆన్‌లైన్‌లోనే వస్తాయి. ఎప్పుడైతే మనిషికి, మనిషికి, వాళ్లు బిల్లు తీసుకొని ఆఫీసుకు రావడంలేదు. ఇక్కడ ఆఫీసులో బిల్లు శాంక్షన్ చేయడం ఇటువంటి కార్యక్రమాలు లేకపోతే కరప్షన్‌కు కూడా అవకాశం ఏ కొంచెము లేకుండా వుంటుంది అనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్‌లో పేమెంటు కూడా ఏర్పాటు చేశాము. కాని ఇంతా చేసినా కూడా ఎక్కడోఅక్కడ చిన్నచిన్న పొరపాట్లు జరుగుతున్నాయి . ఇంత పెద్ద కార్యక్రమంలో గడచిన సంవత్సరం లోపల కనీసం మూడు లక్షల మందికి పైగా ఇటువంటి ఆపరేషన్ చేయడం జరిగింది. 8కోట్ల జనాభాలో 3 లక్షల మంది అంటే తక్కువే, 8 కోట్ల మందికి ఇటువంటి జబ్బులు రావాలని మీరు ఎక్సెపెక్టు చేయకూడదు, అవసరం లేదు కదా? ఎవరికైతే వచ్చాయో .........................

(అంతరాయం)

మ.1.00

అధ్యక్షా, ఈ వేళ గడిచిన సంవత్సరంలో మూడు లక్షల మందికి అపరేషన్లు చేయించి, ఈ మూడు లక్షల మందిని కాపాడామనే తృప్తి మాకుంటే, అంతకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలో వుండగా సంవత్సరానికి ఈ విధంగా ఎన్ని లక్షల మంది చనిపోయారో అనేది కనీసం అలోచననైనా చేశారా చంద్రబాబు నాయుడు గారు? ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఏర్పాటు చేసే దాని కంటే ముందు మరొక సమస్య వచ్చింది. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే చిన్న పిల్లలకు సంబంధించిన గుండె అపరేషన్లు చేయించమని చెప్పి మంద కృష్ణ మాదిగ గారు ఒక పెద్ద ఊరేగింపు చేశారు. ఆయన కూడా 12 సంవత్సరాల వయస్సు వున్న పిల్లలందరికీ అపరేషన్లు చేయించాలని పెద్ద ఊరేగింపు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 12 సంవత్సరాల వయస్సు వున్న పిల్లలందరిని ఆ ఊరేగింపుకు తీసుకొని వచ్చినప్పుడు ఆ ఊరేగింపులో అలసటతో ఇద్దరు, ముగ్గురు పిల్లలు కూడా చనిపోయారు.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKAR: Please avoid the comments.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మా దృష్టికి వచ్చిన వెనువెంటనే చిన్న పిల్లలకు గుండె అపరేషన్లకు డబ్బులు లేక అపరేషన్‌లు చేయించుకోలేని పరిస్థితి వుంటే, వారి పరిస్థితిని అర్థం చేసుకునే శక్తి మాకు వుంది. ఆ కంపాక్షన్ మాకు వుంది. ఆ దయార్ద్ర హృదయం మాకు వుంది. అందుకనే వెంటనే ఏర్పాటు చేశామా, లేదా అధ్యక్షా? అంతకు ముందు ఎప్పుడైనా జరిగాయా ఇవి? రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం చాలా బాగుంది. ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేయించాల్సినటువంటి అవసరం వుంది. మా అధికారం వుండే రాష్ట్రాలలో దీనిని అమలు చేసే ప్రయత్నాన్ని మేము కూడా చేస్తామని వెంకయ్య నాయుడు గారు లాంటి వారు మాట్లాడినా కూడా మా రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపక్ష నాయకులకు మంచి ఆలోచన రావడం లేదు.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)

నిన్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, విశ్వసనీయత గురించి చాలా సేపు మాట్లాడారు. విశ్వసనీయత మీకు కూడా కొంచెం తక్కువే వుంది, మీరు కూడా పెంచుకోండి, నేను కూడా పెంచుకుంటా అని అన్నారు. I am really happy Chandra Babau Naidu garu. విశ్వసనీయత మనం అందరం కూడా పెంచుకోవాల్సిన అవసరం వుంది. 2009వ సంవత్సరంలో జరిగిన ఎన్నిక విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరిగిన ఎన్నిక అని మనవి చేస్తున్నాను. విశ్వసనీయతకు, మోసానికి జరిగిన ఎన్నిక అని మనవి చేస్తున్నాను. గడిచిన అయిదేళ్ల మా పెర్ఫార్మెన్స్‌కు, మా పరిపాలనకు వీళ్లు చేసిన ఆల్ఫ్రీ వాగ్దానాలకు మధ్య జరిగిన ఎన్నిక అని మనవి చేస్తున్నాను. విశ్వసనీయత అంటే ఎట్లా వస్తుంది చెప్పండి? 1994వ సంవత్సరంలో, 1999వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు వాళ్లు ప్రజలకు చేసినటువంటి వాగ్దానాలు ఏమిటి?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మీ పీసీసీ అధ్యక్షుడు ఎందుకు ఓడిపోయాడు?

MR. SPEAKAR: No running commentary please.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధక్షా, తెలుగు దేశం పార్టీ కానివ్వండి, కాంగ్రెస్ పార్టీ కానివ్వండి ప్రతి ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టో తయారు చేసుకుంటుంది. ఆ ఎన్నికలలో మేము అయిదు సంవత్సరాలకు అధికారంలోకి వస్తే, ఎన్నికల కంటే ముందు వేసుకునేదే ఎన్నికల ప్రణాళిక . మేము అధికారంలోకి వస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో తప్పనిసరిగా మేము ఇవి అమలు చేస్తామని చెప్పి ప్రజలకు వాగ్దానాలు చేస్తాం. ఆ చేసిన వాగ్దానాలు అమలు చేశారా, లేదా అని ప్రజలు చూస్తుంటారు. ఆ వాగ్దానాలు అన్ని అమలు చేసి ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొంటే అది విశ్వసనీయత అవుతుంది. ఆ వాగ్దానాలను భంగం చేస్తే, తుంగలో త్రొక్కితే అది మోసం అవుతుంది. అది వంచన అవుతుంది. 1994వ సంవత్సరం, 1999వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రధానమైన వాగ్దానాలు తీసుకుంటే రెండు రూపాయలకు కిలో బియ్యం, 50 రూపాయలకు హార్స్ పవర్ కరెంట్ ఇస్తామననడం, సంపూర్ణ మధ్యపాన నిషేధం, ఆడ పిల్ల పుట్టితే 5,000 రూపాయలు, మహిళలకు ప్రత్యేకమైన బ్యాంకు, ప్రతి సంవత్సరం ఏడు లక్షల ఇళ్లు, 25,000,00 ఎకరాలకు కొత్తగా ఇరిగేషన్ సదుపాయం ఈ విధంగా రకరకాల వాగ్దానాలు చేశారు. అమలులోకి వచ్చేసరికి ఇవి జరిగాయా, లేక వున్నవి పోయాయా అని దయచేసి ఆలోచన చేయమని నేను కోరుతున్నాను. మీరు ఆ వాగ్దానాలు అమలు చేసి వుంటే మీకు విశ్వసనీయత వుండేది. మీరు ఆ వాగ్దానాలు అమలు చేయలేదు కాబట్టి, మీరు ప్రజల ముందు ఆ విశ్వసనీయత కోల్పోయారు. దయచేసి ఆలోచన చేయండి. ఇటువంటి సమయంలో ఇటువంటి ఆలోచనలు అవసరం వున్నప్పుడు కూడా చేయలేకపోయారు మీరు. రైతాంగానికి అన్ని మేలు చేస్తామని మీరు అధికారంలోకి వచ్చారు కదా, 1994వ సంవత్సరం, 1999వ సంవత్సరంలో తీవ్రమైన కరువులు వుంటే, రైతులు వలసలు పోతుంటే, రైతుల ఆత్మహత్యలు ప్రతి రోజు జరుగుతుంటే, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పి, గుర్తించడానికి కూడా మీరు ఒప్పుకోలేదు. రైతుల ఆత్మహత్యలు లేవని మిమ్మల్ని మీరు మోసపుచ్చుకున్నే ప్రయత్నం చేశారు. రకరకాలుగా మాట్లాడారు, డబ్బుల కోసం ఆత్మహత్యలు చేసుకున్నారని ఒకరు అంటే, తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకున్నారని మరొకరు అంటే, వ్యవసాయం దండుగ అని మరొకరు అంటే, వ్యవసాయదారులను ఆదుకోవాలి, వారికి తీవ్రమైన కరువులు వచ్చాయే, వారు అధికారంలో

వున్న తొమ్మిదేళ్లలో ఏడు సంవత్సరాలు కరువులు వస్తే అటువంటి కరువు వచ్చిన సంవత్సరంలో కూడా వారిని ఏదైనా ఆదుకుంటామనే ఆలోచన ఏ ఒకసారి కూడా చేయలేదు. అందుకనే వారు విశ్వసనీయత కోల్పోయారు. 2001వ సంవత్సరంలో చాలా భయకరమైన కరువు వచ్చింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి నాకు గుర్తు వున్నంత వరకు ఆ సంవత్సరంలో కేవలం 107 లక్షల క్వింటాల్స్ ఎంతో వచ్చింది. అటువంటి సమయంలో కూడా రైతులు ఇబ్బందుల్లో వున్నారే వారికి సంబంధించిన అప్పులో, బకాయిలో కట్టలేక వున్నారే ఇటువంటి బకాయిలను రద్దు చేయించడానికి మనం ప్రయత్నం చేయాలనే ఆలోచన ఎప్పుడైనా చేశారా అని నేను అడుగుతున్నాను. కరెంటు బిల్లులు కట్టలేదని చెప్పి 77 వేల ముంది రైతుల మీద కేసులు పెట్టిన ఘనత మీది కాదా? రైతులకు సంబంధించి కనీస మద్దతు ధర పెంచాలని ఎప్పుడైనా ఆలోచన చేశారా?

ము.1.10

మేము అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో రైతాంగానికి సంబంధించిన కనీస మద్దతు ధరల విషయానికి వస్తే, ఉదాహరణకు వరి ధాన్యాన్ని తీసుకుంటే 1998-99 సంవత్సరంలో కనీస మద్దతు ధర రు.470 ఉండగా, వారు అధికారంలోకి వచ్చిన 2003-04 సంవత్సరంలో కనీస మద్దతు ధర రు.580 కి పెరిగింది. అనగా ఐదు సంవత్సరాలలో కనీస మద్దతు ధర రు.110 పెరిగింది. మేము అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో కనీస మద్దతు ధర రు.930 కు పెరిగింది. అనగా ఐదు సంవత్సరాలలో రు.350 పెరిగింది. రైతులంటే స్పృహ ఉన్న ప్రభుత్వమైతే ఈ విధంగా చేస్తుంది. మేము ఆ విధంగా చేశాం కాబట్టే మా పట్ల ప్రజలకు విశ్వసనీయత కల్గింది. రైతులకు కరవు వచ్చినప్పుడు కూడా వారు కనీస మద్దతు ధర పెంచాలనే ఆలోచన చేయలేదు కాబట్టే వారి పట్ల ప్రజలకు విశ్వనీయత రాలేదు.

అధ్యక్షా, వారు రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడారు. 2004 సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రైతుల ఆత్మహత్యలు 12000 అని ఒకరు, 9000 అని ఒకరు, 7500 అని ఒకరు ఇలా రక, రకాలైన సంఖ్యలను చెపుతున్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితులలోను రైతులు ఆత్మహత్యలకు పాల్పడకూడదు, రైతులను ఆదుకోవడానికి అనుకూలమైన ప్రభుత్వం వచ్చిందని చాలా నమ్మకంగా చెప్పడం జరిగింది. రైతులకు పూర్తి స్థాయిలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలుగచేసే ప్రయత్నం మా ప్రభుత్వం చేసింది. రైతులు ఆత్మహత్యలు ఎక్కడ చేసుకున్నా 24 గంటల లోపు లోకల్ డి.ఎస్.పి, లోకల్ ఆర్.డి.ఓ, సంబంధిత వ్యవసాయ అధికారి ముగ్గురూ వెళ్లి అది వ్యవసాయానికి సంబంధించిన ఆత్మహత్యా, కాదా అని నిర్ధారణ చేసి వెంటనే ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని చెప్పాం. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, వారి కుటుంబానికి ఉపాధి కల్పించడం, వారికి సంబంధించిన అప్పులను ఒక ప్యాకేజ్ ద్వారా తీర్చివేయడం వంటి అన్ని రకాలైన మేలు చేసే కార్యక్రమాలను మేము చేపట్టాం. ఇన్ని విధాలుగా మేము రైతులకు మేలు చేశాం కాబట్టే ప్రతి సంవత్సరం రైతు ఆత్మహత్యలు తగ్గుతూ వస్తున్నాయి. మేము 14.05.2004 న అధికారంలోకి వచ్చాం. మేము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడు మాసాలలో రైతుల ఆత్మహత్యలు జరిగాయి. అది మా తప్పా? లేక అంతకు ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం తప్పా? తర్వాత క్రమ, క్రమంగా రైతు ఆత్మహత్యలు తగ్గాయంటే దానికి కారణం ఏమిటి? మేము అధికారంలోకి వచ్చిన 2004 సంవత్సరంలో 1031 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మేము అధికారంలోకి వచ్చిన రెండవ సంవత్సరంలో అది 631కి, మూడవ సంవత్సరంలో 530కి, నాల్గవ సంవత్సరంలో 427కి, ఐదవ సంవత్సరంలో 267కి రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఈ సంవత్సరం గడచిన ఐదు మాసాలలో నలుగురు రైతుల ఆత్మహత్యలు మాత్రమే జరిగాయి. అధ్యక్షా,

శరద్‌పవార్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించి మహారాష్ట్ర ప్రభుత్వానికి, మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోమని చెప్పడం జరిగింది. మహారాష్ట్రలో వారి గవర్నమెంటే అధికారంలో ఉంది. కాని అక్కడి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతోందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యల నివారణకు మంచి చర్యలు తీసుకుంటోందని మహారాష్ట్రలో సంబంధిత అధికారులను ఇక్కడకు తీసుకువచ్చి, మన రాష్ట్రంలో చేస్తున్న కరెంటు సప్లై విధానం, రైతులకు సంబంధించిన అప్పులను ఏ విధంగా డీల్ చేశాం, రైతులకు కావలసిన సదుపాయాలు మరియు విత్తనాలను ఏ విధంగా చూస్తున్నాం అనే ప్రతివిషయాన్ని వారు పరిశీలించారు. రైతులకు ఎప్పుడు ఏ విధమయిన అవసరం వచ్చినా కూడా మా ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయగలిగింది. రైతులకు ఏ విధమైన సమస్య వచ్చినా దానిని పరిష్కరించడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ వెనుకాడలేదు. మొన్నటికి మొన్న గోదావరి డెల్టాలో నీళ్లు తక్కువ వచ్చాయి. గత సంవత్సరం రబీలో రావలసిన వర్షాలు కొంచెం తగ్గి ఒరిస్సా నుండి రావలసిన నీరు తక్కువ వస్తే గోదావరిలో నీరు తగ్గితే దాని వలన గోదావరికి సంబంధించిన పంట అంతా ఎండిపోతుంది అని అందరూ చాలా భయపడ్డారు. అప్పుడు మా ప్రభుత్వం చాలా రకాలుగా ప్రయత్నాలు చేసి, కావలసిన చోట్ల లిఫ్ట్‌లు పెట్టి, పంపింగ్ చేసి ఒరిస్సా గవర్నమెంటుతో మాట్లాడి వారి దగ్గర నుండి 12 టి.ఎమ్.సి ల నీరు అదనంగా తీసుకువచ్చి పదకొండు లక్షల ఎకరాలలో ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చూసిన ఘనత మా ప్రభుత్వానిదే. గోదావరి జిల్లాకు చెందిన శాసనసభ్యులు మన సభలో చాలా మంది ఉన్నారు నేను చెప్పేది నిజమో, కాదో వారినే అడగండి. ప్రతి చిన్న అంశాన్ని జాగ్రత్తగా గమనించాం. మనం ఎంత కష్టపడి పనిచేస్తే భగవంతుడి ఆశీర్వాదం మరింతగా ఉంటుందంటారు. గోదావరి నదిలో నీరు తగ్గినా, ఉత్పత్తి పెరిగింది. మొన్నటి వరకూ ఎకరానికి 40 బస్తాలు వచ్చే ఉత్పత్తి ఈ సంవత్సరం నీరు తగ్గింది కాబట్టి ఎకరానికి 50 బస్తాలు వచ్చాయి. వారు అధికారంలో ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు వస్తే తెలుగుదేశం పార్టీ వారు ఏమి చేశారో వారిని ఆలోచించుకోమనండి. 2004 సంవత్సరంలో అతి భయంకరమైన పరిస్థితులు ఉంటే ఆ రోజుల్లో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అయినా యుద్ధప్రాతిపదిక పైన చేపట్టే ఆలోచన వారు చేశారా? సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు చేపట్టలేక పోతే మనలను చరిత్ర మరియు ప్రజలు క్షమించరని ఏ ఒక్క రోజయినా వారు ఆలోచన చేశారా? వారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఖర్చు పెట్టిన డబ్బు కేవలం 10,119 కోట్ల రూపాయలు. ఐదేళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో 41,000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఈ రోజున యుద్ధప్రాతిపదికన 21 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాం. వారు ప్రారంభించిన 26 పెండింగ్ ప్రాజెక్టులను పట్టించుకోకుండా వదిలివేశారు. అందుకే ప్రజలకు వారిపై విశ్వసనీయత లేదు. మీరు ఎన్ని రకాలుగా మాటలు చెప్పినా, ఎన్ని రకాలుగా ఆల్ ఫ్రీ వాగ్దానాలు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. వారు విశ్వసనీయత గురించి మాట్లాడితే నేను ఈ విషయం చెబుతున్నాను. వారు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలుపుకోలేదు. విశ్వసనీయత గురించి, నన్ను గురించి చంద్రబాబు నాయుడు గారు రెండు మాటలు చెప్పారు.

అధ్యక్షా, ప్రజా జీవితంలో సమస్యలు ప్రతీ రోజూ ఉంటాయి. Challenges are ever evolving అంటారు. ప్రతి రంగానికి ఒక సమస్య ఉంటుంది. ప్రతీ కుటుంబానికి ఒక సమస్య ఉంటుంది. ప్రతీ ప్రాంతానికి ఒక సమస్య ఉంటుంది. ప్రతి సీజన్‌కు ఒక సమస్య ఉంటుంది. సమస్యలు వచ్చినప్పుడు ఎప్పటికప్పుడు వాటి పట్ల స్పందించి సమస్యలను తీర్చడమే ప్రభుత్వానికి విధి, విధానంగా ఉండాలి.
ఎం.1.20

అధ్యక్షా, మేము అధికారంలోకి రాక ముందు చేసిన వాగ్దానాలు ఏమిటి ప్రధానంగా? మేము అవి తీర్చగలిగేమా లేదా? తీర్చి వుండివుంటే గడిచిన 5 సంవత్సరాలలో మా పార్టీ విశ్వసనీయత పెరిగి వుంటుంది. అధ్యక్షా, మేము అధికారంలోకి రాక ముందు చేసిన ప్రధానమైన వాగ్దానాలు ఏమిటి? 2004లో మా ఎన్నికల ప్రణాళికలో మేము చేసిన ఎన్నికల వాగ్దానాల గురించి ఎన్నికలు అయ్యాక, గెలిచాక ప్రతి 6 మాసాలకు ఒకసారి మేము చేసిన వాగ్దానాలు నిలబెట్టుకుంటున్నామా లేదా, అవి అమలు జరుగుతున్నాయా లేదా అని ఆ మేరకు పనులు చేస్తున్నామా లేదా అని చూసుకుంటున్నాము. వారెప్పుడైనా అలా చూసుకున్నారా? మేము చేసిన ప్రధానమైన వాగ్దానాలు ఉచిత కరెంటు ఇస్తామని రైతాంగానికి; కరెంటుకు సంబంధించిన హర్డిల్సును పూర్తిగా తొలగిస్తామని. వ్యవసాయానికి సంబంధించిన రుణాలకు వన్ టైమ్ సెటిల్‌మెంటు చేస్తామన్నాము. మినిమం సపోర్టు ప్రైస్ పెంచుతామని చెప్పాము. డ్వాక్రా మహిళలకు 3 శాతం పావలా వడ్డీకి రుణాలిప్పిస్తామని అన్నాము. ఆసుపత్రులలో యూజర్ ఛార్జీలు తీసివేస్తామని చెప్పాము. పెన్షన్లు రూ.200 చేస్తామని చెప్పాము వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు. ఎంతమందికి అర్హమైతే అంతమందికీ పెన్షన్లు ఇస్తామని చెప్పాము. మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పాము. ఇవన్నీ చేసే కార్యక్రమాలు చేశామా లేదా? ఇవన్నీ దాదాపు పూర్తి అయ్యే కార్యక్రమం చేశామా లేదా? అధ్యక్షా, మేము చేశాము కాబట్టే ప్రజలు [illegible] అన్నారు.

అధ్యక్షా, చేసిన వాగ్దానాలే కాదు, చేయని వాగ్దానాలు కూడా పూర్తి చేశాము. మేము చెప్పలేదే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని మా ఎన్నికల మేనిఫెస్టోలో. అత్యంత పవిత్రంగా చూసుకునే మా ఎన్నికల మేనిఫెస్టోలో కిలో రెండు రూపాయలకు బియ్యం ఇస్తామని చెప్పలేదే. కాని నిత్యావసర వస్తువుల ధరలు కొన్ని పెరగడం వంటి సమస్యలు వస్తున్నాయి కాబట్టి కనీసం వాళ్లకు అవసరమైన బియ్యం అయినా తక్కువ ధరకు ఇస్తే, కనీసం నెలకు రూ.60 గాని 65 గాని మిగులుతాయని, వెసులుబాటుగా వుంటుందని. కిలో రూ5.25 బియ్యం రూ.2 కు ఇస్తే ప్రతి నెలా కనీసం రూ.65 మిగిలినా పేద వాడికి అది పెద్ద డబ్బే. అది మిగిలినా బాగుంటుందని.

రైతులకు సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంటు చేస్తామని చెప్పాము. [illegible], అధ్యక్షా? [illegible] ఏదో కొంత తీసుకుని, కొంత పే చెయ్యమనడం వన్ టైమ్ సెటిల్మెంట్. కాని ఆ విధంగా కూడా కాకుండా బకాయి పడ్డ రైతులకు మొత్తానికి మొత్తం అంటే రూ.11,500 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రుణ మాఫీ పథకాలు వస్తే 63 లక్షల మంది రైతులకు రుణ మాఫీ వర్తిస్తే, రుణ మాఫీ వర్తించని రైతులకు కూడా ఎంతో కొంత సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో మరో 36 లక్షల మంది రైతులకు మా అంతట మేము ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరో రూ.5 వేలు ఇచ్చామని అంటే రైతులకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశం ఉన్న ప్రభుత్వం అవునా కాదా మాది? చెప్పండి అధ్యక్షా.

ఇంతకు ముందు బిసిలకు, మైనారిటీలకు స్కాలరుషిప్పులు ఎట్లా వచ్చేవి, ఇప్పుడెట్లా వస్తున్నాయి అధ్యక్షా? అదీ శాచ్యురేషన్ అని చెప్పాము. ఎంతమందికి అర్హమైతే అంత మందికి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. వాళ్లకు ఇస్తే ఎకనమిక్లీ బ్యాక్‌వర్డు క్లాసెస్ వాళ్లు ఇబ్బంది పడుతున్నారు, అగ్రవర్ణాలకు చెందిన పేద పిల్లలు ఉన్నారని ఇబ్బందులు పడుతున్న అగ్రవర్ణాల వారి తల్లితండ్రులు అనుకుంటున్నారు అని వారికి కూడా ఇచ్చే ఏర్పాటు చేశాం ఈ సంవత్సరం బడ్జెటులో పెట్టాం, వోట్ ఆన్ ఎకౌంటులో.

యూనివర్సిటీలు తెచ్చాం, అది ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. మెడికల్ కాలేజీలు పెట్టాం, అది ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. రాజీవ్ ట్రిపుల్ ఐటి పెట్టాం, అది ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. రాజీవ్ ట్రిపుల్ ఐటి గురించి చెప్పాలంటే, ప్రత్యేకించి గ్రామాలలో ఉన్న పేద పిల్లలకు అవకాశాలు రాకుండా పోతున్నాయి. ఎంసెట్ వంటి పరీక్షలలో వారు ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. గ్రామాలలో ఉన్న పిల్లలకు అవకాశాలు రావడం లేదు. పట్టణాలలో చదువుకుంటున్న వారికి ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. సమాజంలో మిగిలిపోతున్నవారు, పేద వారు, గ్రామాలలో ఉన్న వారు అటువంటి వారికి మేలు జరగాలని రాష్ట్రంలో మూడు చోట్ల ట్రిపుల్ ఐటిని ఏర్పాటు చేస్తే, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మూడు చోట్ల ఇటువంటి ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటు చేస్తే, పాపం చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడూ కూడా ఇడుపులపాయలో చేసిందే కనబడుతుంది గాని, బాసరలో ఏర్పాటు చేసింది కనబడదు, నూజివీడులో ఏర్పాటు చేసింది కనబడదు. అధ్యక్షా, 2,200 మంది పిల్లలకు ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికీ లక్ష రూపాయల చొప్పున ఖర్చు పెట్టి, పదవ తరగతి పాసైన వారికి గవర్నమెంటు స్కూల్లో మెరిట్ ప్రకారం అడ్మిషన్లు తీసుకుని; చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నపుడు ఏర్పాటు చేసిన హైదరాబాదు ట్రిపుల్ ఐటిలో సంవత్సరానికి కేవలం 100 మంది చేరుతున్నారో లేక 150 మంది చేరుతున్నారో నాకు తెలియదు గాని, ఈ రాజీవ్ ట్రిపుల్ ఐటిలో మాత్రం సంవత్సరానికి 6,600 మంది చేరుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటిలో ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిలకు రిజర్వేషన్స్ వంటివి జాంతానై. అటువంటి వాళ్ళకు ఏమీ లేదు. ఒక్కొక్కరూ సంవత్సరానికి రెండు లక్షలో మూడు లక్షలో చెల్లించుకోవలసిందే. కాని ఇక్కడేమో పూర్తి ఉచితంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు అందరికీ ఇస్తున్నాము. ఈ సంవత్సరం నుంచి ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణాల పేద పిల్లలకు కూడా అవకాశాలు ఉచితంగా భోజన సదుపాయాలతో సహా కల్పిస్తున్నాం. అటువంటివి మేము చేశాము కాబట్టే, ప్రతి చోట పేద వాళ్ళకు ఏదో మేలు చేయాలనే హృదయం ఉందని రాష్ట్ర ప్రజలు గమనించారు కాబట్టే మాకు వోటు వేశారధ్యక్షా.

అధ్యక్షా, ఆలోచించండి. చంద్రబాబు గారు మొన్న ఎన్నికలలో ఆల్ ఫ్రీ వాగ్దానాలు ఎన్నో చేశారు. అధికారంలోకి వస్తే తొలి సంతకం ఆ పథకంపైనే. ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిన చంద్రబాబు. ఎన్నికల ప్రణాళిక – 'ఈనాడు' తేది 3-4-2009. పేదలకు నగదు బదిలీ – క్యాప్షన్. అది బేనర్ అనుకుంటా. అయ్యేవుంటుంది. చంద్రబాబు గారి ఎన్నికల మేనిఫెస్టో 'ఈనాడు'లో బేనర్ లేకుండా ఎట్లా వుంటుందని మేము అనుకోవాలి? బేనరే అయివుంటుంది. అధికారంలోకి వస్తే తొలి సంతకం ఆ పథకంపైనే – ఎన్నికల ప్రణాళిక విడుదల చేసిన చంద్రబాబు. ఇవి తెలుగుదేశం పార్టీ హామీలు. 7 గంటలకు బదులు 12 గంటలు. అది కూడా పగటి పూటే. రెండు రూపాయలకు కిలో బియ్యం. ఉచిత బియ్యం. ప్రజలకు మరాల వాన. నిరుపేదలకు రెండు వేల రూపాయలు. పేదలకు 1500 రూపాయలు. మధ్య తరగతికి వెయ్యి రూపాయలు. నెల నెలా మహిళలకు వాళ్ల బ్యాంకు ఖాతాల్లోనే జమ. ప్రతి పేద కుటుంబానికి నెలనెలా 20 కేజీల ఉచిత బియ్యం. రైతులందరికీ రుణ మాఫీ. ఉద్యోగులకు వారానికి 5 రోజుల పని దినాలు. అర్హులందరికీ లక్ష రూపాయలతో ఉచిత ఇళ్ళు. ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉపాధి. ఉపాధి లభించే దాకా ప్రతి నిరుద్యోగికి నెలకు వెయ్యి రూపాయలు. మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్. రూ.150 కే సిలిండర్. ఉచిత రంగుల టీవీలు. విద్యార్థులకు మెస్ ఛార్జీలు కనీసం నెలకు రూ.900 కు పెంపు. వికలాంగులకు ప్రతి నెలా వెయ్యి రూపాయల పింఛనులు. చేతి వృత్తులకు మళ్లీ ఆదరణ. తెలంగాణాపై రాజకీయ చట్టపరమైన చర్యలు.

అధ్యక్షా, ఇన్ని రకాలుగా ఆయింతి వాగ్దానాలు చేసినా, 'ఈనాడు' దానిని అత్యంత ప్రతి ఉఖంగా ప్రచురించినా, బేతి ర్ హెడ్క్ లెతి ్సలో పెట్టినా, 'జ్యోతి' కూడా ఏ ఇి ాత్రం తక్కువి కాకుండా బేతి ర్ హెడ్ లెతి ్స పెట్టినా .. వీళ్ళ ఎన్నికలలో ఎటిఎం కార్డులు పంచారు అధ్యక్షా.

మ.1.30

బోగస్ ఏ.టి.ఎమ్. కార్డులు పంచారు. ఆ విధంగా పంచిన వారిపై న్యాయంగా అయితే క్రిమినల్ అఫెన్స్ క్రింద బుక్ చేయాలి. అప్లికేషన్ ఫారమ్స్ తీసుకోవడం ...

(అంతరాయం)

ఇన్ని రకాలుగా వీరు అప్లికేషన్ ఫారమ్స్ పంచినా, బోగస్ ఏ.టి.ఎమ్. కార్డులు ఇచ్చినా, గెలవలేకపోయారు. చంద్రబాబునాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈయన హయాంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పెన్షన్ విషయంలో వారు ఏమన్నారంటే, ఆ ఇచ్చే పెన్షన్ 50 రూపాయలో, 75 రూపాయలో కనీసం మాకు నెల నెలా ఇవ్వకుండా మూడు మాసాలకో, ఆరు మాసాలకో ఒకసారి ఇస్తున్నారు, ఇతను మాకేమిస్తాడని అన్నారు. గ్రామాల్లోని వృద్ధుడో, వికలాంగుడో, వితంతువో మాకు పెన్షన్ ఇప్పించాలని అడిగితే, మీ గ్రామంలోని పెన్షన్ దారు ఎవరైనా చనిపోతే, ఆ చనిపోయిన వ్యక్తి ద్వారా ఏర్పడే ఖాళీలో పెన్షన్ ఇస్తామని అన్నాడు. ఇటువంటి ఆయన అన్నీ ఉచితంగా ఇస్తామని, నెలకు వెయ్యి రూపాయలు, రెండు వేల రూపాయలు ఇంటికి పంపుతామని చెపితే మేము ఇటువంటి హామీలను ఎట్లా నమ్ముతాము అని అన్నారు. చంద్రబాబూ, విశ్వతనీయత అన్నది ఒక్క రోజులో రాదు. It takes time. సమయం పడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చిన్నప్పటి నుండి నిన్ను చూశారు. నీకు ఇప్పుడు 58 సంవత్సరాలు అనుకొంటాను. ఈ 58 సంవత్సరాలుగా మీరు చేసిన పనులన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తూనే ఉన్నారు. ఈ రోజు మీరు All Free అంటే ప్రజలు ఏవిధంగా నమ్ముతారు. దయచేసి ఆలోచించండి.

(అంతరాయం)

అధ్యక్షా, ఇంకో గొప్ప విషయం జరిగింది. ఈయన మాటలు ప్రజలు నమ్మరని మనందరం అనుకోవడమే కాదు. వారి సొంత వియ్యంకుడు, బావమరిది బాలకృష్ణ కూడా అనుకొన్నాడు. వారి కోసం ప్రచారం చేసిన జూనియర్ ఎన్.టి.ఆర్. కూడా అనుకొన్నారు.

(అంతరాయం)

నేను ఏ ఒక్కరి గురించి డేరోగేటరీగా మాట్లాడడం లేదు. కానీ వారు ఎన్నికల ప్రచారంలో ఏమన్నారు? 'చంద్రబాబునాయుడు గారు చేసిన వాగ్దానాలు అమలు పూచి మాది' అన్నారు. అన్నారా లేదా చెప్పండీ. అంటే మీ విశ్వసనీయత ఎట్లా ఉందో చెపుతాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి నేమ్స్ అవాయిడ్ చేయండి.

డా. నాగం జనార్ధనరెడ్డి : సభలో లేని వారి పేర్లు పదే పదే చెపుతున్నారు. మీరు ఎక్స్‌పంజ్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ముఖ్యమంత్రిగారు డేరొగెటరీగా ఏమీ మాట్లాడ లేదు. ఎలక్షన్ క్యాంపెయిన్‌లో పార్టిసిపేట్ చేశారని చెప్పారు. దయచేసి కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మాట వరసకు చిన్న అబద్ధం చెప్పాలన్నా బాధగానే ఉంటుంది. ఉదాహరణకు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రోజుకి 18 గంటల పాటు పనిచేస్తున్నానని చాలాసార్లు చెప్పుకొనేవారు. 18 గంటల పాటు ఎట్లా పనిచేసేవారో నాకు ఇప్పటి వరకు అర్థం కాలేదు. మీరు, నేను, ఎవరైనా కనీసం ఆరు గంటల పాటు నిద్రపోతామా? లేదా? 24 గంటల్లో ఆరు గంటలు పోతే మిగిలిన 18 గంటల సమయంలో మూడు పూటల భోజనాలు చేయాలి, కాల కృత్యాలు తీర్చుకోవాలి, వ్యాయమం లాంటివి ఏవైనా చేసుకోవాలి, భార్య బిడ్డలు ఉంటే మాట్లాడుకోవాలి. నేనైతే మామూలుగా ఉదయం 7.30 గంటలకు బయటకు వస్తాను. రాత్రి 8.30కి ఇంటికి వెళతాను. అంటే 12 గంటలే పనిచేస్తున్నాను నేను, చంద్రబాబునాయుడు గారు 18 గంటలు ఎట్లా పనిచేస్తున్నారని సంవత్సరం రోజులు ఆలోచన చేశాను. నాకు అర్థం కాలేదు. ఒకసారి అడిగాను. 'బాబూ, ఇదేదో సీక్రెట్ చెప్పు నువ్వు' అని అడిగాను. చెప్పలేకపోయారు. ఈయనేదో అబద్ధం ఆడాడని అనుకొన్నాను. అధ్యక్షా, చిన్న చిన్న అబద్ధాలు ఆడినా నాకు బాధగా ఉంటుంది. మీ పైన మహాత్మాగాంధీ గారి పఠం, దానిపైన మూడు రగుల జండా, దాని క్రింద ' సత్యమే వజయతే' అని వ్రాసి ఉంది. 'సత్యమే వజయతే' అంటే సత్యం జయిస్తుంది అనేది ఒక్కటే కాదు. ఇంకా దీర్ఘంగా ఆలోచిస్తే 'సత్యం మట్టుకే' జయిస్తుందని కూడా అనుకోవాలి. Ultimately truth always prevails. ఎవరు ఎన్ని రకాలుగా మాట్లాడినా Truth prevails.

చంద్రబాబునాయుడు గారు పరిపాలించిన తొమ్మిది సంవత్సరాల్లో ఆయన అనేక సార్లు చెపుతారేమంటే, ' మేము ఇన్ని రకాలైన అభివృద్ధిని సాధించి, ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నామంటే దీనికి సంబంధించిన బ్రాకెట్ మాది కాదు కేవలం ఆయనదే' అని చెప్పుకొంటారు. ఆయన అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లల్లో సరళీకృత ఆర్థిక విధానాల వల్ల చాలా రకాలైన మేళ్లు చేశారుట, చాలా రకాలైన అభివృద్ధిని తీసుకు వచ్చారుట. దానికి సంబంధించిన ఫలితాలను మేము అనుభవిస్తున్నామట. వారు అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లల్లో అంత గొప్ప కార్యక్రమాలు చేసి ఉంటే, మరి జాతీయ సగటు గ్రోత్ రేటు కంటే ఆంధ్రప్రదేశ్ తక్కువ ఉన్న మాట వాస్తవం కాదా.

( అంతరాయం)

డా. నాగం జనార్ధనరెడ్డి : ఆ సమయంలో వర్షాలు లేవు. కరువు ఉంది. ప్రభువు దయ వల్ల వర్షాలు కురిశాయి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి : భగవంతుని దయవల్ల, మేము అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు బాగా వర్షాలు కురిశాయి. ఈ ఐదు సంవత్సరాలు కూడా పడబోతున్నాయి. కానీ, భ గవంతుడు చేసే మేలు తోబాటు, భగవంతుని దయతోబాటు, మనం కుడా కొంత చేయాల్సిన పని చేయాల్సి ఉంటుంది. అది చేయాలా? వద్దా? అది మేము చేశాము. మా స్ట్రాటజీ అల్లా, మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు చెప్పిందే ఇప్పుడు చేశాము.

కొత్తదేమీ చేయలేదు.ఎప్పుడైనా public investment is something very very important for any State. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ వస్తే దానికితోడుగా ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆటోమేటిక్‌గా వస్తుంది.

డా. నాగం జనార్ధనరెడ్డి : సిమెంట్ ఫ్యాక్టరీలు, స్టీల్ ప్లాంట్స్ వస్తున్నాయి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ అదేపనిగా ఒక కాన్షియస్ ఎఫర్ట్ చేసి, మేము అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజే ఇరిగేషన్‌లో ఉన్న అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిసైడ్ చేసుకొన్నాము. అదే విధంగా ఇరిగేషన్ పై ఒక పెద్ద త్రస్ట్ ఇచ్చాం కాబట్టి, పెద్దఎత్తున నిధులు కేటాయించాం కాబట్టి మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 3,300 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. మీరు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రెండవ సంవత్సరంలో మేము రూ.6300లు ఖర్చు చేయగా, మూడవ సంవత్సరంలో రూ.9000కోట్లు, నాల్గవ సంవత్సరంలో రూ. 12,000కోట్లు ఖర్చు అయింది. ఈ విధంగా ప్రతి సంవత్సరం పెరుగుతోంది.
మ. 1.40

ఈ విధంగా పెరిగే విధంగా ఇరిగేషన్‌పై ఖర్చులు పెడుతూ వుంటే, దానిపై బోల్డన్ని అదర్ ఎకనమిక్ యాక్టివిటీస్ కూడా వచ్చాయి. సిమెంట్ సేల్సు కానీయండి, స్టీల్ సేల్స్ కానీయండి, ఎంప్లాయిమెంట్ ఆపర్ట్యూనిటీస్ కానీయండీ, యివన్నీ ఒకదానికొకటి పెరిగాయి. సిమెంట్, స్టీల్ సేల్సు బాగా పెరిగాయి. అంతకు ముందు మనం ఎక్కడో వున్నాం సిమెంటు , స్టీల్ కన్సంప్షన్‌లో భారత దేశంలో. మనం ఇరిగేషన్ కార్యక్రమాలు మొదలు పెట్టక ముందు మహారాష్ట్ర నెంబర్ వన్ గా వుండేది. మనం ఇరిగేషన్ కార్యక్రమాలు మొదలు పెట్టిన తర్వాత Andhra Pradesh is standing as No.1 in cement and steel consumption among all the States in the country. We thank you for accepting that cement and steel industries have come in Andhra Pradesh. మనకన్నా చాలా పెద్ద స్టేట్స్, చాలా బలవంతమైన స్టేట్స్ చాలా వున్నాయి భారత దేశంలో.

ఆ విధంగా మనం సిమెంట్, స్టీల్ కన్సంప్షన్ చేసుకుంటూ వుంటే దానికి సంబంధించిన ప్రొడక్షన్స్ పెరిగాయి, కొత్త యూనిట్సు వస్తున్నాయి ఆ సిమెంటుపై, స్టీల్‌పై వచ్చే సేల్సు టాక్సు మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా ఆదాయం వస్తుంది. ఆ విధంగా రాష్ట్రానికి సంబంధించిన ఖజానాలో నిల్వలు పెరుగుతున్నాయి. ఖజానాలో ఆదాయం పెరుగుతోంది.

అధ్యక్షా, మేం చేసిన పనులను ఒకసారి చూడండి. మేం చేసిన ప్రతి పనిలో కూడా ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ పెరగాలనే విధంగా ప్రయత్నం చేశాము. రైతాంగానికి ఫ్రీ పవర్ యిచ్చాము. ఎందుకిచ్చాం అధ్యక్షా? రైతులకు అప్పులు మాఫీ చేశాము. ఎందుకు చేశామధ్యక్షా? రైతులకు మంచి ఎమ్.ఎస్.పి యిచ్చాం . కారణం ఏమిటంటే వాళ్ల దగ్గర 10 రూపాయలు ఎక్కువ డబ్బు వుంటే మళ్లీ వాళ్లు దానిని పెట్టుబడిగా పొలాలపై పెడతారు. మళ్లీ ఎక్కువగా ఆదాయం తీసుకు రాగలుగుతారని. ఆ విధంగా మేం చేశాం కాబట్టి రైతాంగం బాగా మేలు పొంది బాగా ఉత్పత్తిని సాధించుకోగలుగుతోంది.

అధ్యక్షా, రైతులకు సంబంధించిన ఉత్పత్తులను తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో వున్న చివరి 5 సంవత్సరాలలో చూస్తే యావరేజ్ ఆహార ధాన్యాల ఉత్పత్తి కేవలం 137 లక్షల టన్నులు మాత్రమే అయితే, మేం అధికారంలోకి వచ్చిన ఈ 5 సంవత్సరాలలో అది 172 లక్షల టన్నులు అయింది. అంటే అది 35 లక్షల టన్నులు పెరిగింది. 137 లక్షల టన్నులలో 35 లక్షల టన్నులు పెరిగింది. అంటే ఆల్మోస్ట్ 28 పర్సెంట్ గ్రోత్. ఇ జీట ఇజ్బ్బుటఫీ ౯ాజ జ్బీ జ్బి ఘజీట్బు ఛొ౷టడ భారత దేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనూ యింత పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల లేదు. మరీ ముఖ్యంగా లాస్ట్ టూ ఇయర్స్ నుంచి చూస్తే, 2007-08 లో 198 లక్షల టన్నులు, 2008-09 లో 199 లక్షల టన్నులు ఉంది. అంతేగాకుండా, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకి ఋణాలిచ్చే ఏర్పాటు చేస్తామన్నాము. ఎందుకన్నాం అధ్యక్షా? స్ట్రాటజీ లేక కాదు, ఆలోచన లేక కాదు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గరున్న డబ్బు అంతా ఏదో రకంగా వాళ్లకు ఒక 10 రూపాయలు యిచ్చి 5 రూపాయలు ఖర్చు పెట్టుకోమంటే బాగానే వుంటుంది కావలసినంత డబ్బుంటే. కానీ మా ఆలోచన వారికి మనం కొంత మేలు చూపించి, వాళ్లలో క్రమశిక్షణ ఎక్కువగా అలవరచి , బ్యాంకుల నుంచిఎక్కువ ఋణాలు తీసుకునేలా ఏర్పాటుచేస్తే బాగుంటుందని. లేని వాడిదగ్గర ఎంత ఎక్కువ డబ్బుంటే ఆ రాష్ట్రానికి గాని, ఆ ప్రాంతానికి గానీ అంత మంచి ఆర్థిక ప్రగతి వుంటుందని. ధనవంతుల వద్ద ఎక్కువ డబ్బు వుంటే అది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రాంత ప్రగతికి దోహదం చేయదు. పేద వారి దగ్గర ఎంత ఎక్కువగా వుంటే అంత ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూట్ అయితే అంత మేలు జరుగుతుంది. ఆ విధమైన ఆలోచన చేయడం మూలంగా ఈ రోజు కోటీ 25 లక్షల మంది డ్వాక్రా మహిళలకు పావులా వడ్డీకి ఋణాలు యిస్తున్నాము. ఆ విధంగా డ్వాక్రా మహిళలకు ఋణాలు యివ్వడం ద్వారా వాళ్లలో ఒక డిసిప్లిన్‌ను ఇంకల్‌కేట్ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం వారికి సబ్సిడీ - we have linked it up with prompt repayment. ఆ విధంగా చేయగలిగాము కాబట్టి దానిలోకి మహిళలు చాలా ఎక్కువగా ముందుకు వచ్చారు.

తొమ్మిదేళ్ల తెలుగు దేశం పార్టీ పాలనలో డ్వాక్రా మహిళలకు యిచ్చిన ఋణాల మొత్తం రూ. 1709 కోట్లయితే, కాంగ్రెసు పార్టీ ఈ అయిదేళ్ల పరిపాలనలో అది రూ. 20 వేల కోట్లయింది. ఆ విధంగా చేయగలిగాము కాబట్టే ఈ రోజు వారందరికీ గొర్రెలున్నాయి, బర్రెలున్నాయి వ్యాపారాలు చేసుకుంటున్నారు. కొందరు ధాన్యం వ్యాపారం చేస్తున్నారు. కొన్ని చోట్ల మిల్క్ చిల్లింగ్ సెంటర్సు పెట్టుకున్నారు. They are running milk chilling centers. They are running mini hydro power plants. అన్ని రకాలుగా పెరిగాయి. వాళ్ల పర్చేజింగ్ కెపాసిటీ పూర్తిగా పెరిగింది. పేద వాడి పర్చేజింగ్ కెపాసిటీ పెరిగితే ఆ డబ్బు మళ్లీ వెనక్కు సిస్టం లోకి వస్తుంది. That makes a virtuous cycle to happen. ఒక మంచి రెండవ మంచిని చేసే ఏర్పాటు జరిగింది కాబట్టి , యిన్ని మేళ్లు వచ్చాయి. ఇవన్నీ పేదవాడు ఎక్కడా కూడా యిబ్బంది పడకూడదని మేం చేసిన ప్రయత్నాలు అధ్యక్షా యివి. పోనీ వ్యవసాయం గురించి పట్టించుకోలేదు, మిగిలినవి అన్నీ పట్టించుకో లేదు అంటే కాదు. భారత దేశానికి సంబంధించి మిగిలిన అన్ని విషయాలలో పెరిగిన యావరేజ్ గ్రోత్ రేట్ ఎనిమిదిన్నర శాతం అయితే,ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రోత్ రేట్ 9 శాతం అయింది. అలాగే ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ కూడా భారత దేశానితో పోలిస్తే మన రాష్ట్రంలో యావరేజ్ గ్రోత్ రేట్ చాలా ఎక్కువగా వుంది. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో అంతకు ముందు 5 సంవత్సరాల కంటే మేం చాలా చాలా ఎక్కువ. ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ నేషనల్ యావరేజ్. ఈ రోజు నేషనల్ యావరేజ్‌తో పోలిస్తే మన రాష్ట్రంలో మోర్ దెన్ యావరేజ్ వుంది.

ఇక సర్వీస్ సెక్టార్‌లో నేషనల్ లెవెల్ కంటే కొంచెం తక్కువ వున్నాము గాని, టిడిపి వారు వున్న పీరియడ్ కంటే కనీసం రెండున్నర శాతం ఎక్కువగా మనం వున్నాము.

ఇక ఐటి గురించి చెబుతాను అధ్యక్షా. వారు ఐటి ని గురించి ఏదో చెబుతున్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన చివరి సంవత్సరంలో కూడా భారత దేశం మొత్తంలో ఎగుమతి చేసే ఐటి ఎగుమతులలో ఆంధ్ర ప్రదేశ్ యొక్క వాటా 8.6 శాతం వుంటే, అది ఇవ్వాళ14 శాతం అయింది. అవునా కాదా? Is it not commendable?

ప్రతి విషయంలోనూ మొన్న చంద్ర బాబు నాయుడు గారు మాట్లాడుతూ, మీరు వ్యవసాయం వ్యవసాయం అంటారు గానీ అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ పెట్టే ఏర్పాటు చేయలేకపోయారన్నారు. దానిని పెట్టడానికే మీకు మూడేళ్లో, నాలుగేళ్లో పట్టింది అన్నారు. అధ్యక్షా, అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ అంటే ఏమిటి? ఈ రోజు మేం చేస్తున్న అన్ని పనులూ అంటే, అగ్రికల్చరూ, యానిమల్‌హజ్బెండరీ, బ్యాంక్ లెండింగ్ వీటికి సంబంధించిన రిలేటెడ్ యాక్టివిటీస్ అన్నీ కూడా అంటే, అగ్రికల్చర్, సిరికల్చర్ మిగతా అన్నీ కలిపి , అన్నిటినీ కో ఆర్డినేట్ చేసుకుని పోవడం జరిగింది. ఎటిఎం అంటే 3 సంవత్సరాల క్రితం పెట్టాం గాని, అంతకు ముందునుంచి మనకు సోమయాజులు గారని ఒక ఎకనమిక్ అడ్వైజర్ వున్నారు. అతను అన్నీ చూసే వారు. ఆయన చూడటం కోఆర్డినేట్ చేయడం జరిగింది కాబట్టే, యింత పెద్ద ఎత్తున అగ్రికల్చర్ జోష్ వచ్చింది. ఆ విధంగా వచ్చింది కాబట్టే,యు.పి.ఏ ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు వ్యవసాయానికి సంబంధించి నేషనల్ గ్రోత్ టార్గెట్ 4 శాతం అని పెట్టుకున్నారు. కానీ 2.7 శాతం మాత్రమే ఎచీవ్ చేయగలిగారు మొత్తం దేశంలో. కాని ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం గడచిన 5 సంవత్సరాలలోదానిని6.8 శాతంగ్రోత్ రేట్‌ను ఎచీవ్ చేయగలిగింది. క్వాంటిటీలోకి పోతే, క్వాంటిటీలో గ్రోత్ రేట్ 8.47 పర్సెంట్ వచ్చింది. ఏ ఒక్కరూ కూడా దీనిని కాదనడానికి వీలు లేని పరిస్థితి అధ్యక్షా. ఆ విధంగా మేం యిన్ని రకాల మేళ్లు చేయగలిగాం కాబట్టే రాష్ట్రానికి సంబంధించిన పరపతి పెరిగింది. రాష్ట్రంలో క్రెడిట్ రేటింగ్ పెరిగింది.
మ.1.50

రాష్ట్రానికి సంబంధించిన క్రెడిట్ రేటింగ్స్ పెరుగుతుంటే చంద్రబాబు నాయుడుగారికి అనుమానం వచ్చింది. ఇదేదో అప్పులు చేసుకునే కార్యక్రమాన్ని పెంచేస్తున్నారనుకున్నారు. అప్పులు చేసే కార్యక్రమాన్ని పెంచితే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు, మరిన్ని ప్రాజెక్ట్‌లు కడతారు, నాకేమో మరల మరల ఇక్కడకు రావటానికి అవకాశం ఉండదేమో అనే అనుమానాలేవో వస్తున్నాయి. అధ్యక్షా, నిజానికి చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉండగా రాష్ట్రం దివాళాతీసింది. రెవెన్యూ కోసమై, రెవెన్యూ డిఫిసిట్ మీట్ కావటం కోసమై అప్పులుచేయవలసిన పరిస్థితి ఉన్నది. ఆరోజు ఎస్సెట్, లయబిలిటి రేషియో 63:100 అయితే ఈరోజు అది చాలా పాజిటివ్‌గా వచ్చింది. కరెక్ట్‌గా చెప్పాలంటే చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలు, వారు మరియు ఎన్.టి. రామారావుగారు అధికారంలో ఉన్న 10 సంవత్సరాలను లెక్కలోకి తీసుకుంటే ఆ 10 సంవత్సరాలలో, 1994 నుండి 2004 సంవత్సరం మార్చి వరకు రాష్ట్రానికి సంబంధించిన మొత్తం బారోయింగ్స్ రూ.34,867 కోట్లు కాగా అందులో [illegible]15,853 కోట్లు అంటే 45% మాత్రమే. మిగతా 55% బారోయింగ్స్ [illegible] స్నో వ్రాసుకోవటానికి, పౌడర్ వ్రాసుకోవటానికి ఖర్చయిందని అప్పుడప్పుడు చెబుతామే, వాటికి ఖర్చయింది. ఈ 5 సంవత్సరాలలో, మా పార్టీ అధికా

రంలో ఉన్న ఈ 5 సంవత్సరాలలో, 2004 నుండి 2009 మార్చి వరకు మేము అప్పుడు తీసుకువచ్చింది రూ.33,716 కోట్లు అయితే అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.49,451 కోట్లు అంటే [illegible] 16,000 [illegible]. వారేమో సుమారు రూ.20,000 కోట్లు రెవెన్యూ డెఫిసిట్‌లో ఉన్నారు. ఈ 5 సంవత్సరాలలో మేము సుమారు రూ.16,000 కోట్లు సర్‌ప్లస్‌లోకి వచ్చాము. అందుకే మాకు క్రెడిట్ రేటింగ్స్ వచ్చాయి. క్రెడిట్ రేటింగ్స్ వచ్చాయి కాబట్టే ఇంకా అదనంగా అప్పులు తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. 2003-04 సంవత్సరంలో ఆరోజు రాష్ట్రానికి సంబంధించిన రెవెన్యూ రూ.26,848 కోట్లు ఉంటే ఆ సంవత్సరం వారు తీసుకువచ్చిన అప్పులు రూ.8,687 కోట్లు. గత సంవత్సరం, అంటే 2008-09లో రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం రూ.65,000 కోట్లు ఉంటే ఆ సంవత్సరం మేము తీసుకువచ్చిన అప్పు రూ.9,986 కోట్లు. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం డబుల్ అయినా, ఎక్కువగా పెరిగినా అప్పనంగా అప్పులు ఎక్కువ తీసుకురాలేదు. కాబట్టే క్రెడిట్ రేటింగ్ పెరిగింది. ఈరోజు రెసిషన్ వచ్చింది, ఎకానమి స్లోడౌన్ అయినది. నిన్న, మొన్న ప్రధానమంత్రిగారు క్రొత్త ప్యాకేజ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. 9% జి.డి.పి. గ్రోత్ తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నారు. మనం కూడా అదే పద్ధతిలో ప్రయత్నం చేస్తున్నాము. భారతదేశం మొత్తంలో జరుగుతున్న దానిసే ఇక్కడ కూడా ఆచరించాలనే ప్రయత్నం చేస్తున్నాము. అదనంగా అప్పులు ఇప్పించే ప్రయత్నాన్ని చేయమని అడుగుతున్నాము. కేంద్ర ప్రభుత్వం మనం అదృష్టవశాత్తు ఈ వెసులుబాటు కల్పిస్తే మరింత ఎక్కువగా అభివృద్ధి చేసుకోవటానికి అవకాశం ఉంటుంది, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవటానికి అవకాశం ఉంటుంది.

ప్రతి విషయంలో ఏ ఒక్క వర్గానికి తక్కువ కాకుండా ప్రయత్నంచేశాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు సంబంధించిన కార్పొరేషన్స్ తీసుకువచ్చిన బకాయిలన్నింటినీ పూర్తిగా వేవ్ చేశాము. 48 లక్షలమంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు మేలు జరిగింది. ఎస్.సి., ఎస్.టి.లు ఎక్కడెక్కడైతే ఇందిరమ్మ ఫేజ్-1లో ఇళ్లు కట్టుకోకుండా నిలిచిపోయారో అటువంటి ఎస్.సి., ఎస్.టి.లు అందరికీ ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నాము.

ట్యాపర్స్, వీవర్స్, షెప్పర్డ్స్ అందరికీ కూడా వారికి కావలసిన ప్రతి మేలు చేస్తున్నాము. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నాము. చెప్పమనండి, వారు అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్‌లో కేవలం రూ.30 కోట్లు మాత్రమే కేటాయించిన విషయం వాస్తవమా, కాదా? అది ఈ రోజు రూ.200 కోట్లు అయిన విషయం వాస్తవం కాదా? మైనారిటీలకు కూడా బి.సి.లతో సమానంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్న విషయం వాస్తవం కాదా? పేదవారు ప్రతిఒక్కరూ బాగా చదువుకోవాలనే ఆలోచనతో విద్యార్థులకు సంబంధించి, వారి ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో రకాల మేలుచేస్తున్నాము.

ఆరోగ్యానికి సంబంధించిన బడ్జెట్‌ను పెంచాము. పేదవారికి ఉపయోగపడే గవర్నమెంట్ హాస్పటల్స్ అన్నింటినీ స్ట్రెంగ్దెన్ చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఆరోగ్యశ్రీ, 108, 104 సేవ లేకాకుండా ప్రతి గవర్నమెంట్ హాస్పటల్‌ను స్ట్రెంగ్దెన్ చేయటానికై అందులో ఉన్న వేకెన్సీస్ అన్నీ ఫిలప్‌చేశాము. మందులకు, ఎక్విప్‌మెంట్‌కు అదనంగా బడ్జెట్ ఇస్తున్నాము. ఇవన్నీ చేస్తున్నాము. పోయిన సారి ఎన్నికల్లో చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో మహాకూటమి ఎన్నో రకాల వాగ్దానాలు చేసింది, ఆల్‌ఫ్రీ వాగ్దానాలు చేసింది. మేమై

తే వాగ్దానాలు చేయలేదు. మేము గడచిన 5 సంవత్సరాల్లో చేసిన పనులు కంటిన్యూ చేస్తామని చెప్పాము. అవన్నీ తప్పకుండా కంటిన్యూ చేస్తాము.

ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సంబందించి మేము అధికారంలోకి వచ్చినప్పుడు 26 ప్రాజెక్ట్‌లు అనుకున్నాము. ఈరోజు అది 81 ప్రాజెక్ట్‌లు అయ్యాయి. ఆరోజు రూ.41 కోట్లు అనుకున్నాము. అది ఈరోజు రూ.1.73 లక్షల కోట్లు అవుతుంది. వీటిల్లో కొన్నింటినైనా నేషనల్ ప్రాజెక్ట్‌లుగా చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాము. పోలవరం, ప్రాణహిత, చేవెళ్ల, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ ఇటువంటి వాటిని నేషనల్ ప్రాజెక్ట్‌లుగా చేసే ప్రయత్నం తప్పనిసరిగా చేస్తాము. నిన్న చంద్రబాబునాయుడు గారు చాలా పాజిటివ్‌గా మాట్లాడుతూ ఇటువంటివన్నీ నేషనల్ ప్రాజెక్ట్స్‌గా చేసుకునే విషయంలో తమ సంపూర్ణ సహకారం ఇస్తామని అన్నారు. [illegible] తప్పకుండా మీ ఇన్‌ఫ్లుయెన్స్ కేంద్రప్రభుత్వంపై ఎప్పుడైతే వాడుకోవాలని అనిపిస్తుందో తప్పనిసరిగా [illegible] ఇవన్నీ కాకుండా కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ జరుగుతోంది. మరో సంవత్సరానికి అది పూర్తవుతుందని అనుకుంటాను. అది పూర్తి అయిన తరువాత మనం ఎడిషనల్‌గా వాటర్ వాడుకోవటానికి అవకాశం ఉంటుందని అనుకుంటున్నాను. అది వస్తే మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు 4 రాయలసీమ జిల్లాలకు అదనంగా నీటిని వాడుకోవటానికి అవకాశం ఉంటుంది. మరికొన్ని ప్రాజెక్ట్స్‌లు కూడా టేకప్‌చేసే ప్రయత్నం చేస్తాము. [illegible] అందుకు ప్రయత్నం చేస్తాము. వీటన్నింటితోపాటు పెద్దయెత్తున లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెట్టాము. వీటికి సంబంధించి దాదాపు 10,000 మెగావాట్స్ అదనపు కెపాసిటీ అవసరం అవుతుందని అన్నారు. ఇప్పటికే చాలా పెద్దయెత్తున ప్రాజెక్ట్‌లు మొదలయ్యాయి. ఈ ప్రాజెక్ట్స్ పూర్తయ్యేనాటికి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఏమాత్రం ఇబ్బందిలేకుండా పవర్ జనరేషన్‌ను టేకప్‌చేస్తాము. రాష్ట్రప్రజలకు సంబంధించిన ప్రతి హక్కు కాపాడేదాంట్లో [illegible] అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో ఏ ఒక్క చోట కూడా వెనుకాడము.

అధ్యక్షా, శాంతిభద్రతల పరిస్థితి గడచిన 5 సంవత్సరాలలో అంతకుముందుకంటే చాలా బాగా ఉందనే విషయంలో నాకు ఏమాత్రం అనుమానం లేదు. [illegible], మరింత బాగా చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఉగ్రవాదం, తీవ్రవాదం రకరకాలైన సమస్యలు ఉన్నాయి, లేవని కాదు. తీవ్రవాద సమస్య అయితే దాదాపుగా తీర్చగలిగాము. ఉగ్రవాద సమస్యలు ఇంకా అక్కడా, ఇక్కడా ఉన్నాయి. అది మన రాష్ట్రం ఒక్కదానికే సంబంధించిన లిమిటెడ్ సమస్య కాదు. ఇతర రాష్ట్రాలనుండి, బయటనుండి వచ్చేవారు ఎప్పుడు వస్తారో, ఎట్లా వస్తారో తెలియదు. మరింత ఎక్కువగా పటిష్టమైన యంత్రాగాన్ని నిర్మించుకోవలసిన అవసరం ఉన్నది. పోలీసులలో దాదాపు 47,000 మందిని క్రొత్తగా రిక్రూట్‌చేసుకోవటానికి ప్రాసెస్ మొదలుపెట్టటం జరిగింది. 20,000 మంది రిక్రూట్‌మెంట్ పూర్తి అయింది. మిగిలినవారి రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి బాగా ఉంటేనే సంపూర్ణమైన ప్రయోజనాలు సాధించుకోగలుగుతాము.

మ. 2.00

ఇవ్వాళ మనం ఎన్ని మాట్లాడుకున్నా రాష్ట్రంలో రైతాంగం కోసం ఎన్నో మేళ్లు చేశామనుకుంటున్నామే కాని ఇప్పటికీ రైతులు పూర్తిగా బాగున్నారా అంటే ఇంకా బాగా లేరనే అనుకుంటున్నాను. కారణమేమంటే

మనం ఎంతసేపూ  ప్రొడక్షన్ గురించి,  ప్రొడక్టివిటీ గురించే ఆలోచన చేస్తున్నాం కాని  రైతులకు సంబంధించి ప్రొడక్షన్ ఏవిధంగా పెంచాలని, ప్రొడక్టివిటీని ఏ విధంగా పెంచాలనే ఆలోచన ఇంకా చేయటం లేదు. ఉదాహరణకు  మిగిలిన దేశాలకు మనకు వున్న ప్రధానమైన తేడా ఏమిటంటే వ్యవసాయ పరంగా బాగా ముందుకెళ్లిన దేశాల్లో ల్యాండ్ హోల్డింగ్స్ చాలా పెద్దవిగా వుంటాయి. మన ల్యాండ్ హోల్డింగ్స్ చాలా చిన్నవి.  మన ల్యాండ్ హోల్డింగ్స్ సగటున  ఒక్కొక్క రైతుకు సంబంధించి మూడు ఎకరాల కంటే ఎక్కువుండదు.  ఆ కమతాల్లో  ఏ కొంచెం అభివృద్ధి చేయాలన్నా మెకనైజేషన్, ప్రెసిషన్ ఫార్మింగ్ లాంటివి చేసుకోవాలన్నా లేక తనకు సంబంధించి ప్రొడ్యూస్‌ను మార్కెట్ చేసుకోవా లన్నా రైతులు  చాలా ఇబ్బందిపడుతున్నారు.  ఓకె. ఇరిగేషన్ మనం చేస్తున్నాం.  Irrigation is one of the major item.   అందుకే మనం కోటిన్నర లక్షల ఎకరాలకు నీరిచ్చుకోగలిగితే    అల్టిమేట్‌గా  అంతకుముందున్న పరిస్థితి కంటే చాలా మెరుగైన పరిస్థితిలో వుంటాం. అయితే Irrigation is not the ultimate answer.  మనకున్న స్మాలర్ హోల్డింగ్స్‌ను పెద్ద హోల్డింగ్స్‌గా చేసుకోగలిగితే బాగుంటుంది.  అదేమైనా చేయాలంటే పేద రైతులకు సంబంధించిన పొలాలు మనం తీసుకోవటానికి వీలు కాదు. కాబట్టి ఒక కొత్త ఆలోచన చేసే ప్రయత్నం చేస్తున్నాం . I will invite the Floor leaders of all the parties into this meeting.  కోఆపరేటివ్ ఫార్మింగ్ విధానం గురించి ఆలోచిస్తున్నాం. అయితే ఆ విధానం అంతకుముందు దెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, గతంలో వచ్చిన ఇబ్బందులను తొలగించుకొని బాగా ఎక్కువగా  ఫలితాలు వచ్చేందుకుగాను ఒక మోడల్‌గా కొన్ని గ్రామాల్లో  ఏవిధంగా కోఆపరేటివ్ సొసైటీస్ ఫార్మ్ చేద్దామా, లేక ఏదైనా కంపెనీ ఫార్మ్ చేద్దామా లేక రైతులకుసంబంధించిన పొలాలను పెట్టుబడిగా పెట్టి అవసరమైతే రు. ఐదు కోట్లో లేక రు. పది కోట్లో  ఒక గ్రామం మీద ప్రభుత్వం పెట్టుబడిగా పెట్టి ఈ పెట్టుబడులతో  పాటు బ్యాంకులతో ఎక్కువగా  లివరేజ్ చేసి  వ్యవసాయం  అంటే  కేవలం పొలమే కాదు  డెయిరీయింగ్ అండ్ ఆల్ అదర్ అలైడ్ థింగ్స్ లైక్ ఫిషరీస్, షీప్ రీరింగ్  ఇవన్నీ కూడా చేసి   ఈవన్ గ్రీన్ హౌస్ ఫార్మింగ్ అంటారు.   ఆ  గ్రీన్ హౌస్ ఫార్మింగ్‌లో  మామూలుగా చేసే సాధారణ వ్యవసాయం కంటే పది రెట్ల ఈ ల్డింగ్ వస్తుంది.  ఆ విధంగా చేయాలంటే  అవసరమయ్యే కోట్లాది రూపాయల పెట్టుబడి సాధారణ రైతు వద్ద వుండదు. కాబట్టి ఆ విధమైన ప్రయత్నం చేస్తున్నాం. I will involve the Floor leaders of all the parties.  అల్టిమేట్‌గా  కేవలం  20, 30 గ్రామాల్లో  దాన్ని ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్ క్రింద అమలు చేసినట్లయితే  We want to set them as model so that ఆయా గ్రామాలకు చెందిన రైతులకు మంచి ఆదాయం సమకూరగలిగితేఆ  సక్సెస్‌ను బట్టి  అల్టిమేట్‌గా మిగతా గ్రామాలకు కూడా అడాప్ట్ చేసుకునే ప్రయత్నం చేద్దాం. Nothing speaks like success.ఇక ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు  అవన్నీ  అట్లాగే కొనసాగిస్తున్నాం. ఇకగవర్నర్ గారి ప్రసంగంలో  తెలంగాణాకు సంబంధించిన అంశం వచ్చింది.  మిత్రులు రాజేందర్ గారు,  అట్లాగే ప్రధాన ప్రతిపక్ష నాయకులు కూడా  అన్నారనుకుంటాను. ఒక సెంటెన్స్ అభ్యంతరకరమన్నారు.  "I am amazed at the level of maturity shown by the common man in voting decisively for continuity, stability and performance, rejecting outright all sorts of allurements and the politics of divisiveness and negativism.  " అధ్యక్షా, ఇందులో అభ్యంతరకరమైనదేమిటో నాకైతే అర్థం కాలేదు.

(ఒకసారి తెలుగు వర్షన్‌లో చూడండి అంటూ తెలుగుదేశం పక్షం వైపు నుంచి సభ్యులు వ్యాఖ్యానించారు.)

నాదగ్గర తెలుగు వర్షన్ కాపీ లేదు కాని మీరు అందులో ఏముందో చదివితే  ఐ విల్ బి హ్యాపీ .....

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః "ప్రభుత్వ కొనసాగింపు, సుస్థిరత, పనితీరు కోసం నిర్మాణాత్మకంగా ఓటు చేయడంలోను అన్ని రకాల ప్రలోభాలను, వేర్పాటువాద, వ్యతిరేకవాద రాజకీయాలను సంపూర్ణంగా నిరాకరించడంలోనూ సామాన్య ప్రజలు చూపిన పరిపక్వ స్థాయికి నేను ఆశ్చర్యపడ్డాను ". అని వుంది. దీని అర్థం చెప్పండి సార్?

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః ఇందులో ఏం పొరపాటుంది? ట్రాన్స్‌లేషన్‌లో కూడా ఎటువంటి పొరపాటు జరగలేదు.politics of divisiveness ను వేర్పాటువాదమని అన్నారు. నిన్న ప్రైమ్ మినిస్టర్ గారు కూడా ఇదే పద్ధతిలో మాట్లాడటం జరిగింది. వేర్పాటువాదం అంటేఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాల గురించి మాట్లాడారు.That is not about the State at all.You please be rest assured. అదొకటే మీకుఅభ్యంతరకరంగా కనపడిందా?అల్యూర్‌మెంట్స్ అభ్యంతరకరంగా కనబడలేదా?all sorts of allurements అంటే మీరు చేసిన ఆల్ ఫ్రీ వాగ్దానాల గురించి మాట్లాడటంఅభ్యంతరకరంగా కనపడలేదా? ప్రతీది నెగటివ్‌గా మాట్లాడటమే మీ పద్ధతి అని Negativism అన్నామే. అది అభ్యంతరకరంగా కనపడలేదా? డెసిసివ్‌నెస్ అంటే కులం పేరుతోనో , మతం పేరుతోనో ఏదోవిధంగా విచ్ఛిన్నకరమైన ధోరణులు అన్నాం. అంతే తప్ప This is not relevant to Telangana problem or demand of forming separate State for Telangana.

divisive forces అంటే కులపరంగా, మతపరంగా రాష్ట్రాన్ని, దేశాన్ని, సంఘాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడమని చెప్పాము. కాశ్మీర్ తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి వాటికి వ్యతిరేకం అని చెప్పాము.

(నంద్యాల సభలో ఏమి మాట్లాడారో దాని గురించి చెప్పాలని ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులు వ్యాఖ్యానించారు)

నంద్యాలలో నేను ఏం మాట్లాడాను? అధ్యక్షా, మా పార్టీ లైన్‌కు ఏ కొంచెమైనా తప్పుగా మాట్లాడానా? ఏమీ మాట్లాడలేదే? మా పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాను. మా పార్టీ 2004 ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిందేమిటంటే మా పార్టీ 2004 ఎన్నికల ప్రణాళికకు సంబంధించి పేజి నెంబర్ 19లో తెలంగాణా అనే ఒక అంశముంది. " తెలంగాణా ప్రజల్లో పెరిగిపోతున్న ఆకాంక్షలు, ఆశలు, ఉద్వేగాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తోంది. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి ఈ అంశాన్ని నిశితంగా పరిశీలించింది. అందువల్ల రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మొదటి కమీషన్ నివేదికను గుర్తిస్తూనే విదర్భ, తెలంగాణాల్లో ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు సకారణాలున్నాయని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనేక సమస్యలను లేవనెత్తుతోంది. అందులో ఇమిడివున్న సమస్యలను పరిశీలించి ఈ అంశాన్ని నిర్ధారించటానికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు రెండవ కమీషన్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరముందని కాంగ్రెస్ భావిస్తోంది." ఇది మా ఎన్నికల మ్యానిఫెస్టో. ఎన్నికల్లో మేం అధికారంలోకి వస్తే సెకండ్ స్టేట్ రీఆర్గనైజేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఒక బైబిల్ లాగా, ఒక ఖురాన్ లాగా ఒక భగవద్గీత లాగా ఆ ఎన్నికల ప్రణాళికలో మేం వాగ్దానమిచ్చాము. అయితే ఆ వాగ్దానం తప్పాలనే ఉద్దేశం మాకేమాత్రం లేదు.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)

**మ.2.10**

కాని అధ్యక్షా, కేంద్రంలో యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టి.ఆర్.ఎస్. అధ్యక్షులు ఈ సెకండ్ స్టేట్ రీఆర్గనైజేషన్ కమిటివేస్తే ఈ సమస్య తేలదు, తెల్లవారదు, ఒక కమిటివేసి, ప్రణబ్ ముఖర్జీగారి ఆధ్వర్యంలో ఒక కమిటివేసి అన్ని పార్టీలలో ఏకాభిప్రాయం తీసుకువచ్చే ప్రయత్నం చేయమన్నారు. ఏకాభిప్రాయం తీసుకురావటానికి ప్రణబ్ ముఖర్జీగారి కమిటి చాలా దూరం ప్రయత్నం చేసింది. కొన్ని పార్టీలలో .................... (అంతరాయం)

డా. ఎన్. జనార్దనరెడ్డి: కాంగ్రెస్‌పార్టీవారు వారి అభిప్రాయమే చెప్పలేదు. చాలా దూరం ప్రయత్నంచేసిందని ఇక్కడ అసత్యాలు పలుకుతున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అంతకంటే ముందు ఇంకొకటి కూడా చెప్పాలి అధ్యక్షా. Common Minimum Programme of the UPA Government had also echoed the sentiments of the people of Telangana in its categorical statement. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో దీనిని పొందుపరచటం కుడా జరిగింది. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో UPA Government will consider the demand of Telangana State at an appropriate time after due consultation and consensus అనే ప్రయత్నం చేశారు. దయచేసి గమనించండి. ఆ రోజులలో మాకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్న సి.పి.ఐ(ఎమ్) ఒప్పుకోలేదు, ములాయంసింగ్ పార్టీ ఒప్పుకోలేదు.

(అంతరాయం)

కాన్‌సెన్సస్ అంటే ఏమిటి? What exactly consensus is? ఏకాభిప్రాయము. ఆనాడు కేంద్రంలో దాదాపు **30** పార్టీలవరకు ఉంటే **10, 15** పార్టీలు ఒప్పుకుని మరో **10, 15** పార్టీలు ఒప్పుకోకపోతే కాన్‌సెన్సస్ వచ్చినట్లా అధ్యక్షా? ఎంత ప్రయత్నం చేసినా కాన్‌సెన్సస్ రాలేదు కాబట్టే , దీనికి సంబంధించిన సమస్య నేషనల్ లెవెల్లో పరిష్కారం అయ్యేట్లు లేదు కాబట్టి మనల్నే స్టేట్ లెవెల్లో పరిష్కరించుకోమన్నారు. శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు అందరూ కలసి కూర్చుని ఒక ఆలోచనకు రండని కేంద్రప్రభుత్వం ఈ సమస్యను మనయొక్క సంపూర్ణమైన విజ్ఞతకు వదిలిపెట్టింది. మనందరం కలసి ఏదైనా ఒక ఆలోచనచేస్తే బాగుంటుందని చెప్పింది. దానిని బేస్ చేసుకుని నేను ఈ అసెంబ్లీలో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో స్టేట్‌మెంట్ ఇవ్వటం జరిగింది.

శ్రీ ఎమ్. నర్సింహులు: ఈ సభలో తీర్మానం చేయండి. అన్ని పార్టీలు తెలంగాణాకు ఒప్పుకుంటున్నాయి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఆరోజు నేను కేటగారికల్‌గా చెప్పాను, రాష్ట్రప్రభుత్వం తరపున కేటగారికల్‌గా స్టేట్‌మెంట్ చేశాను, "Government of Andhra Pradesh has no objection for the formation of Telangana State in principle and feels that the time has come to move forward decesively on this issue. However, before taking a decision many of the issues need to be sorted out as serious concern has been raised with regard to the State Borders. The Government has therefore decided to constitute a Committee of Members of both the Houses to delilberate the issues and to come to a consensus for the formation of Telangana and further steps will be taken after the report from the Joint Committee of

Memkbers from both the Houses is submitted to the Government. ఆ చెప్పిన మాట మేరకు రోశయ్యగారి ఆధ్వర్యంలో ఒక కమిటి వేయటం జరిగింది. ఇంతలోపు ఎన్నికలు వచ్చాయి. ఈ క్రొత్త అసెంబ్లీకి సంబంధించిన సభ్యులతో ఆ కమిటీని మరలా రీకాన్స్టిట్యూట్ చేయాలి. వీలైనంత త్వరలో దానిని రీకాన్స్టిట్యూట్ చేస్తాము. ఆ విధంగా రీకాన్స్టిట్యూట్ చేసిన తరువాత ఇక్కడి స్టేట్ హోల్డర్స్‌కు సంబంధించిన సమస్యలు అడ్రస్‌చేసి, దానికి సంబంధించిన పరిష్కారాలు కనుక్కుని గవర్నమెంట్ రిపోర్ట్ సబ్‌మిట్‌చేస్తే Government will do the needful in the matter. ఆరోజు నేను అసెంబ్లీలో చెప్పినదానికి ఈరోజు నేను చెబుతున్నదానికి ఎక్కడా తేడాలేదు. ఎన్నికల సమయంలో నేను మాట్లాడిన మాటల్లో కూడా ఎక్కడా తేడా లేదు. కొంతమంది ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులు ఎన్నికల సమయంలో కావాలనే నాపైన దుష్ప్రచారం చేశారు. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులు ఆరోజు ఏమన్నారు, నేను మాట్లాడింది వక్రీకరించారు. తెలంగాణా వస్తే ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు విదేశీయులుగా బ్రతకాల్సి వస్తుంది, వీసాలపై బ్రతకాల్సి వస్తుందని నేను అన్నట్లు నాపైన దుష్ప్రచారం చేశారు. నిజానికి నేను అన్నది, ఆరోజు **17**వ తేదీ వార్తాపత్రికల్లో రిపోర్ట్‌లు వచ్చాయి, వీడియో క్లిప్పింగ్స్ కూడా ఉన్నాయి, కావాలంటే మీరు వచ్చి చూసుకోవచ్చు, నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఆరోజు నేను అన్న మాటలు, I am quoting all the Newspapers. **17, ఏప్రిల్, 2009** సాక్షి వార్తాపత్రిక, ‘టి.డి.పి.కి ఓట్లువేస్తే ప్రాజెక్ట్‌లు గల్లంతు’ అని నంద్యాలలో, పోతిరెడ్డిపాడువద్ద నేను మాట్లాడిన మాటలు. తెలంగాణాలో దేవాదులు, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌లు చేపట్టాము. మరలా చెబుతాను, కాప్షన్ ఏమంటే ‘టి.డి.పి.కి ఓట్లువేస్తే ప్రాజెక్ట్‌లు గల్లంతు. సబ్‌కాప్షన్ ఏమంటే, తెలంగాణాలో దేవాదుల, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌లు చేపట్టాము. మిగతా ప్రాంతాలలో పోతిరెడ్డిపాడు, పులిచింతల, పోలవరం నిర్మిస్తున్నాము. ఈ ప్రాజెక్ట్‌లకు టి.ఆర్.ఎస్. అడుగడుగునా అడ్డుపడుతోంది. ఆంధ్ర విద్యాసంస్థలను కొనసాగనివ్వమని బెదిరిస్తోంది. హైదరాబాద్‌లోని వారికి కోస్తా, రాయలసీమవాసులు విదేశీయులా? ఇలాంటి పార్టీలతో పొత్తుపెట్టుకున్న టి.డి.పి.కి ఓట్లువేస్తే కష్టాలు తప్పవు. శ్రీశైలం నీరు రాయలసీమకు దక్కదు, గోదావరి నీరు కృష్ణకు రాకుండా ఆగిపోతుంది. అందుకే టి.డి.పి.ని కూకటివేళ్లతో పెకళించండి. కోస్తా, సీమ బహిరంగసభల్లో వై.ఎస్. ఇది సాక్షి. I am quoting same day Eenadu Newspaper. ఈనాడులో బ్యానర్ ఎట్లా ఉందో చూడండి. బ్యానర్ ఒకటి ఉంటుంది, మేటర్ ఇంకొకటి ఉంటుంది. రెచ్చగొట్టు, ఓట్లు కొట్టు; కోస్తా, సీమలపై తెలంగాణా బూచి’

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: వాస్తవమే కదా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈనాడును వాస్తవమే, వాస్తవమే అనుకునే మీరు అక్కడ ఉన్నారు. వాస్తవమంటు, వాస్తవాలు వ్రాసి ఉంటే మీరు అక్కడ ఎందుకు ఉంటారయ్యా? ధరలు, సెజ్‌లనుండి దృష్టి మరలించే యత్నం, మారిన వై.ఎస్. మలివిడత ప్రచార పంథా. తొలిదశ ఫలితం నిరాశాజనకంగా ఉండబోతోందనే నిశ్చయానికి వచ్చిన కాంగ్రెస్ వ్యూహం మార్చింది. కీలకమైన రెండవ విడతలో ఎలాగైనా సరే అధిక సీట్లు సంపాదించాలనే ఆలోచనతో ప్రచార వ్యూహం రూపొందించారని అనిపిస్తోంది. తొలివిడతలో కాంగ్రెస్‌తోనే తెలంగాణా వస్తుందని చెప్పిన వై.ఎస్. ఇప్పుడు అదే తెలంగాణా బూచి చూపి కోస్తా, రాయలసీమ ప్రజలలో భావోద్వేగాల్ని ప్రేరేపించి ఓట్లు రాబట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. తద్వారా తమకు ఇబ్బందిగా మారిన అధిక ధరలు, సెజ్‌లు, భూముల బాగోతంలాంటి అంశాలపైనుండి ప్రజల దృష్టిని మళ్లించవచ్చనే ఆలోచన. దాని క్రిందే ఇంకొక సబ్‌హెడ్డింగ్, గురువారం నంద్యాలలో వై.ఎస్. ప్రసంగం అని లో పెట్టారు. Inverted Commas begins, “తెరాస మద్దతుతో, మరలా చెబుతాను, తెదేపా అధికారంలోకి వస్తే అంటే

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే, తెలంగాణా రాష్ట్ర సమితితో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, చూడండి మరలా చెబుతాను, తెరాస మద్దతుతో తెదేపా అధికారంలోకి వస్తేనే ఇదంతా వర్తిస్తుంది. హైదరాబాద్‌లో కోస్తా, రాయలసీమవాసులు విదేశీయులుగా బ్రతకాల్సి వస్తుంది. అసలు ఈ ప్రాంతవాసులు వ్యాపారాలు చేసుకోలేని, అసలు ఉండలేని పరిస్థితి వస్తుంది.

(అంతరాయం)

Yes, I stand by my words even today. మీ మద్దతుతో తెలంగాణా వస్తేనే ఇదంతా జరుగుతుంది. దయచేసి గుర్తుంచుకోండి. మేము అధికారంలోకి వస్తే దీనికి సంబంధించిన సమస్తమైన సమస్యలు పరిష్కరించి తెలంగాణా ఇస్తే ఈ సమస్యలు రావు. ఈ ఎన్నికల్లో మీరు రైడర్‌ను ప్రక్కనపెట్టి దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేశారు. మీడియాను అడ్డంపెట్టుకుని మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ప్రజలను మోసంచేశారు. This is what I am trying to say.

మ.2.20

అదే రోజున ఈనాడులో ఒక ప్రెస్ కటింగ్ ఉంది. నయ వంచన – తెలంగాణా విడిపోతే – అని హెడ్డింగు . హైదరాబాదులో విదేశీయులము అవుతామన్నారు. కోస్తా సీమ వాసులను అక్కడ వ్యాపారాలు చేసుకోనివ్వరు. కూటమి వస్తే పోతిరెడ్డిపాడు మూసివేస్తారని అన్నారు. మేము వస్తే పోతిరెడ్డిపాడు మూస్తామని అనలేదే. కూటమి వస్తే పులిచింతల, పోలవరం ఉండదు. మీరు అధికారంలోకి వస్తే పులిచింతల కడతారా? గాలేరు నగరి నిర్మాణం ఆగిపోతుంది. చిత్తూరు శాశ్వత ఎడారిగా మారిపోతుంది. మీరు అధికారంలోకి వస్తే ఇవన్నీ జరుగుతాయా? అందుకే మీరు అధికారంలోకి రాలేదు. భగవంతుడు పై నుండి చూస్తున్నాడు. ఎంత అన్యాయంగా మాట్లాడుతారు?

(అంతరాయం)

MR.SPEAKER: I will give clarification.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఎన్నెన్ని రకాల అన్యాయాలు చేశారు? ఆంధ్రజ్యోతి, జనవరి 8, 2008వ తేది నాడు తెలంగాణాలో ఆంధ్ర విద్యా సంస్థల నిషేధం – వరంగల్‌లో కెసిఆర్ మాట్లాడారు. తెలంగాణాలో ఆంధ్ర విద్యాసంస్థల నిషేధమా? అంటే ఆ అధికారం ఎవరు ఇచ్చారు? వరంగల్ వారి ఎస్టేటా? వారి ఇంట్లోకి వెళుతున్నారా ఆంధ్రవాళ్లు? ఎలా కనపడుతుంది వారికి? ఈనాడు తే. జనవరి 8,2008న తెలంగాణేతర విద్యాసంస్థలను నిషేదిస్తాము. విద్యార్థులకు కెసిఆర్ పాఠాలు. ఆ ప్రాంతంలో ఆంద్ర విద్యా సంస్థలు వాళ్ల పర్మిషన్‌తో రావాలా? ''వార్త'' అప్పటికి సాక్షి లేదు. తే.9, జనవరి, 2008 తెలంగాణా రాగానే ఆంధ్ర కాలేజీలను నిషేదిస్తాము. విద్యార్థుల అవగాహన సదస్సులో కెసిఆర్. 2009లో కూడా అలాగే అన్నారు. తే.18 ఫిబ్రవరి, 2009 సాక్షి– తెలంగాణా వస్తే ఆంధ్ర విద్యాసంస్థలను నిషేదిస్తాము–కెసిఆర్. తెలంగాణాకు అంతిమ యుద్ధం . ఒక్క ఎకరాకు నీరు ఇచ్చారేమో చూడండి – మక్తల్ అసెంబ్లీ అభ్యర్థి వెల్లడి. తెలంగాణా కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు, ఎమ్.పి.లు చవటలు, దద్దమ్మలు . ఏమిటండీ ఎలా కనపడుతున్నాము. మీకు చవటలు, దద్దమ్మల్లా కనపడుతున్నామా? హిందూ పేపర్ "Plans to ban Non-Telangana institutes", Times of India "We will shut down Corporate Colleges" KCR.తే.20 మార్చి 2008 ఈనాడు– తెలంగాణా ఏర్పాటుతో కార్పోరేట్ విద్యాసంస్థలకు అడ్డుకట్ట. ఆంధ్రభూమి 20 మార్చి 2008 – ఆంధ్ర

విద్యాసంస్థల నిషేధం .  హైదరాబాద్ న్యూస్ టుడే అంటే ఈనాడు తే.18.2.2009 మేము గెలిచాక ఆస్తులను లాక్కుని తీరతాము  ఆంధ్ర ప్రాంత వాసులకు కెసిఆర్ హెచ్చరిక.  మీ దయాదాక్షిణ్యాలతో బ్రతకాలా?  ఎలా కనపడుతున్నాము.  ఈ ఎన్నికలలో తెలుగుదేశం, తెరాస, ప్రరాప పార్టీలు గెలిస్తే ఆంధ్రప్రదేశ్ మనకు ఉండదు. తెలంగాణా సెటిలర్స్‌కు ఎన్నో తీవ్ర పరిణామాలు.   మనందరం కూడా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి తెలుగుతల్లిని ఒక సెంటిమెంట్‌గా పెట్టుకుంటాము.  తెలంగాణా తల్లి గురించి ఆంధ్రభూమిలో తే.14 అక్టోబర్ 2006లో  ఎవరీ తెలుగుతల్లి? ఎవరికి తల్లి?  తెలుగుతల్లి గురించి ఇలా మాట్లాడుతారా?  She is not a personality.  She is symbolic of all the  Telugus in the State.  అటువంటి సింబల్ గురించి మాట్లాడుతారా?  ప్రభాత వార్త 16 అక్టోబర్‌లో ఎవని తెలుగుతల్లి?  ఎక్కడ తెలుగుతల్లి?

( అంతరాయం)

మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడవచ్చా?  ఏమిటిది?  తే.20 ఫిబ్రవరి 2008 ఆంధ్రజ్యోతి – అయ్యకు అమ్మకు పుడితే రాజీనామా చేయండి.  రాయలసీమ నేతలకు సవాలు.  ఇవి మర్యాదస్తులు మాట్లాడే మాటలా? ఏమిటిది?

( అంతరాయం)

తెలంగాణాకు సంబంధించి చిత్తశుద్ధి ఈదేశంలో  కాంగ్రెసు పార్టీ కంటే మరొక్క ఏ పార్టీకీ లేదు, లేదు అని తెలియచేస్తున్నాను.  మాకు తెలుసు తెలంగాణా ప్రాంతానికి  సంబంధించిన  సేద్యపు నీటి రంగంలో అభివృద్ధి తెలంగాణాలో తక్కువ ఉందని తెలుసు కాబట్టి గడచిన ఐదు సంవత్సరాలలో ఏమి  చేసినా ప్రతి పనిలో ఈ ప్రాంతానికి  దాదాపు సగం ఇచ్చాము.  ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ...............

డా.నాగం జనార్ధన్ రెడ్డి:  చర్చ పెట్టండి.

( అంతరాయం)

MR.SPEAKER:  Please sit down.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి:  మీరు తెలంగాణాకు గుత్తదారులా?  119 సీట్సులో  50 సీట్లు కాంగ్రెసు పార్టీకి  ఇచ్చి గెలిపించారు.  తెలంగాణాలో కాంగ్రెసుపార్టీ, సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్, నా పట్ల ఉన్న విశ్వసనీయత మీలో ఏ ఒక్కరి పైనా  లేదు.  మీరు కల కంటున్నారు.  మీరందరూ కలిసి దుష్టచతుష్టయం అయి ఏమి చేయలేరు.

మ 2.30

( అంతరాయం )

శ్రీ ఈటెల రాజేందర్ :  ముఖ్యమంత్రి గారు ఇప్పుడేమి చేస్తారో చెప్పమనండి.

( అంతరాయం )

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి :  తెలంగాణాకు సంబంధించి చిత్తశుద్ధితో రోశయ్య గారి కమిటీ వేశాము. కమిటీలో మీరు పార్టిసిపేట్ చేయమని అన్నారు. కనీసం ఇప్పుడైనా పద్ధతి మార్చుకోండి. ఆ ఆలోచన

మార్చుకోండి. Let us all come together. ఈ సమస్యను ఎట్లా పరిష్కరించాలి అని చెప్పి మనందరమూ కలసి కూర్చొని We will come to a viable conclusion. We are all learned people, intelligent people. నాలుగు ఆలోచనలు చేయగలుగుతాము. Put our fheads together to come to a solution.

( అంతరాయం )

డా.యన్. జనార్ధన రెడ్డి ః ఎంత కాలం మోసం చేస్తారు?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః డోంట్ రియాక్ట్

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి ః బేసిక్‌గా తెలంగాణాకు సంబంధించి చిత్తశుద్ధి మీకంటే మాకు ఎప్పుడూ ఎక్కువగా వుంది. అసలు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్న తొమ్మిదేళ్లలో సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో బాగా సీరియస్‌గా పనిచేసి వుంటే, ప్రత్యేకమైన శ్రద్ధ చూపి వుంటే, తెలంగాణా పట్ల, తెలంగాణా సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పట్ల, నిర్మాణం పట్ల చేసి వుండి వుంటే అసలు ఈ సమస్య వచ్చి వుండేది కాదు. ఆ విధంగా చేయలేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసన సభ్యులు ఎంతసేపు కూడా ఉమ్మడి రాష్ట్రంలో వుంటే మా సమస్యలు తీరవు, ప్రత్యేకమైన రాష్ట్రంలో అయితే బాగుంటుందని మా వాళ్లు అనుకోవడం, సోనియా గాంధీ గారికి రిప్రజెంట్ చేయడం, అది మళ్లీ వర్కింగ్ కమిటీలో డిస్కస్ చెయ్యడం, వర్కింగ్ కమిటీలో సెకండ్ యస్ఆర్‌సిని వేయమని కోరడం ఇవన్నీ చరిత్రలు. అసలు తెలంగాణా సమస్యలు రానే రాకూడదని చెప్పి ఆ రోజు వాజ్‌పేయి గారు రిజెక్ట్ చేయడం ఇవన్నీ చరిత్రలో ఎవరూ కాదనడం కాదు. అదే వాజ్‌పేయి గారు వందరోజులలో తెలంగాణా ఇస్తామని అంటారు. ఎన్నికలప్పుడు ఎన్నికల మాటలు మాట్లాడతారు ఏ రోజుకారోజు. ఆ రోజు ఎందుకు చెయ్యలేదు అంటే ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ఒప్పుకోలేదు కాబట్టి చేయలేదు అంటారు. కేవలం రాజకీయమైన ప్రయోజనాల కోసం ఏమైనా చేస్తారు. అసలు నేను అడుగుతాను టిఆర్‌యస్ రాజేందర్ ఒక్క మాట చెప్పయ్యా. నాకు చెప్పు రాజేంద్రా? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఎంపికైన 99వ సంవత్సరంలో, 99వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు రెండవ సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కె. చంద్రశేఖర రావుని మంత్రివర్గంలో తీసుకొని వుంటే అసలు టిఆర్‌యస్ పెట్టి వుండే వాడా? ఈ ఒక్క దానికి జవాబు చెప్పయ్యా నువ్వు? కేవలం రాజకీయాలకు వాడుకుంటున్నారు తెలంగాణాను. తెలంగాణాను రాజకీయాలకు వాడుకుంటున్నారు. తెలంగాణా పట్ల మీకు కాదు చిత్తశుద్ధి వుంది, మాకు వుంది చిత్తశుద్ధి. తెలంగాణా పైన, తెలంగాణా ప్రజలకు మీ పట్ల విశ్వసనీయత వుండి వుంటే రాజేంద్రా ఎన్ని సీట్లు పోటీ చేశారయ్యా మీరు. 50 సీట్లు పోటీ చేస్తే ఎన్నికలలో, ఎన్ని సీట్లు గెలిచింది మీరు. పట్టుమని పది సీట్లు గెలవలేదు 50 సీట్లలో. తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థమవుతుందా రాజేంద్రా మీకు? తెలంగాణా పట్ల మీకు విశ్వసనీయత వుందా, మాకు విశ్వసనీయత వుందా చెప్పు? 50 సీట్లు పోటీ చేసి 10 సీట్లు గెలిస్తే సిగ్గుపడవలసిన అవసరముంది రాజేంద్రా? పద్ధతి కాదు ఇది.

( అంతరాయం )

(T.R.S. Members came to the podium shouting "K.C.R. name should be expunged)

MR.SPEAKER: Please go back to your seats. I will give clarification after the Chief Minister completes his reply.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : కాబట్టి నేను మనవి చేస్తున్నాను పెద్దలకు ఇప్పటికైనా కూడా ..........

( అంతరాయం )

( సభలో లేని వ్యక్తి పేరు తీసుకువస్తున్నారంటూ టిఆర్‌యస్ సభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు )

శ్రీ ఈటెల రాజేందర్ : మమ్ములను కూడా మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : మాట్లాడనిస్తాను, Please go back to your Seats. I will give you an opportunity.

( మాకు మైకు ఇవ్వండి, మేము కూర్చుంటాము అని అంటూ టిఆర్‌యస్ సభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు.

డా.యన్. జనార్ధన రెడ్డి : కెసిఆర్ ఇక్కడి సభ్యుడు కాదు, పార్లమెంటు సభ్యుడు, ఆయన గురించి మాట్లాడే హక్కు లేదు.

( అంతరాయం )

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఎప్పుడైనా పార్టీల గురించి మాట్లాడేటప్పుడు, పార్టీ అధ్యక్షుడి గురించి మాట్లాడేటప్పుడు ఆ పార్టీకి సంబంధించిన వాళ్లు ఎక్స్‌ప్లనేషన్ చెబుతామంటే తప్పకుండా చెప్పుకోవచ్చు, నో అబ్జెక్షన్, మీరు టైం ఇవ్వండి, తప్పకుండా చెప్పండి. అధ్యక్షా, ఇవాళ ప్రత్యేకంగా నేను మనవి చేసేదేమిటంటే మనందరి ముందూ ఒక సమస్య వుంది, పరిష్కారం చేసుకొనే ప్రయత్నం చేద్దాం. రోశయ్య గారితో ఒక కమిటీ అపాయింట్ చేయబడింది. ఒక సీనియర్ సభ్యుడు రోశయ్య గారు. తెలంగాణా అంటూ ప్రత్యేకంగా ఇస్తే మాకు సమస్యలు వుంటాయి అని చెప్పి కొంతమంది స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతున్నారు కాబట్టి వాళ్లను పిలిచి ఏమిటి పరిస్థితులు అని చెప్పి ఆ సమస్యల గురించి మాట్లాడుకొని పరిష్కారం చేసుకోవాలి. నేను మనవి చేసేదేమిటంటే ఒక పరిష్కారం చేయాలనుకున్నప్పుడు మళ్లీ కొత్త సమస్యలు రాకూడదు. ఒక సమస్యను పరిష్కరించే దిశలో మళ్లీ కొత్త సమస్యలు వస్తుంటే ఎట్లా? కాబట్టి ఏయే సమస్యలు వస్తాయో అవన్నీ కూడా ఆలోచన చేసుకొని దానికి పరిష్కార మార్గాలు కూడా చేసుకొని చూసుకోగలిగినప్పుడు, అందరమూ కలసి కంబైండ్ ఆలోచనతో చేసుకోగలిగినప్పుడు We will take it forward. ఆ రోజు మేము ఉత్తరాలు రాస్తే అన్ని పార్టీలు దాదాపుగా మేము రాము అన్నారు ఎక్స్‌ప్ట్ యంఐయం. ఇవాళ లోక్‌సత్తా పార్టీ వచ్చింది. చిరంజీవి గారి పిఆర్‌పి వచ్చింది. మీ అందరి యొక్క సామూహిక విజ్ఞతను జోడిద్దాం. ఏ విధమైన సమస్యలు వస్తాయనే విషయాన్ని గమనిద్దాము.

My sincere request to you is that all the parties

మ. 2.40

అందరి సామూహిక విజ్ఞతను జోడిద్దాము. ఏ విధమైన సమస్యలు వస్తున్నాయనే విషయాన్ని గమనిద్దాము. ఆ సమస్యలను పరిష్కరించడానికి ఆలోచిద్దాము.Then we will go ahead. చంద్రబాబు నాయుడు గారు నిన్న కొంచెం పాజిటివ్‌గా మాట్లాడారు. యెస్టర్‌డేస్ స్పీచ్ అఫ్ చంద్రబాబు నాయుడూ was quite ….. During the course of his speech, I found some change in his attitude. I welcome it Chandra Babu Naidu garu. మనందరం కలిసి ఏమి చెయ్యాలి అనేది గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రానికి సంబంధించిన ప్రగతిని గురించి ఆలోచన చేసి, సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలి. గవర్నమెంట్‌లో ఉన్న వారికే తప్పులు చేయడానికి అవకాశం ఉంటుంది. గవర్నమెంట్ తప్పు చేస్తే, it is the duty of the Opposition to highlight them, to bring them to the notice of the House or public and correct us. We are prepared. We are willing. మాకు తప్పును సరిదిద్దుకోడానికి ఏ విధమైన సంకోచం లేదు. మేము అడిగేది ఒక్కటే. Let it be little constructive. కేవలం విమర్శల కోసమే విమర్శలు చేయాలని అనుకోవద్దు. చంద్రబాబు నాయుడు గారి స్పీచ్ అంతా విన్నాను. బాగానే అనిపించింది. కాని, చివరికి వచ్చేసరికి సమస్య వచ్చింది. వారు ఏమన్నారంటే, మీరు ఇప్పటికైనా సరే, మీరు చెప్పారు కాబట్టి మేము చేయము అని అనుకోకుండా ఈ క్యాష్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌ను చేపట్టండి అని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక స్థితిగతులు ఆ రోజు ఏ విధంగా ఉన్నాయో, ఈరోజు ఏ విధంగా ఉందో ఆయనకు తెలుసు. మనం జూలై నెలలో ఫుల్ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాము. లాస్ట్ ఇయర్‌కి సంబంధించి ఇయర్ ఎండింగ్ అకౌంట్స్ అన్నీ వస్తాయి. ఈ సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్ ఉంటుంది. ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత క్యాష్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌ని, వారిచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేస్తాము. వారు చెప్పిన వాటి కంటే ఎక్కువే చేస్తాము. మాకు కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయని చెప్పాను. ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదూ అని ప్రాధాన్యతలు ఉన్నాయి. నా ఫిలసఫీ ఏమిటంటే, వీలైనంత ఎక్కువ డబ్బు పేద వాడి చేతికి వెళ్లాలి. ఆ విధంగా చేస్తేనే బాగుంటుంది. అన్నీ చేయడానికి నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. I only request you to look at this budget. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోశయ్య గారి ఈ స్థానంలో యనమల రామకృష్ణుడు గారుండేవారు. అంతకు ముందు అశోక్ గజపతి రాజు గారు ఉండేవారు. వారు ఇప్పుడు మీ పక్కనే ఉన్నారు. యనమల రామకృష్ణుడు గారు ఇప్పుడు బయట ఉన్నారు. వీళ్లందరి కంటే మీరే మంచి ఎకానమిస్ట్. ఎం.ఏ ఎకనామిక్స్ చదివారనుకుంట, కదా!

అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల అయిదు లక్షల తెల్ల రేషన్ కార్డులున్నాయి. ఈ కార్డులను రీ వెరిఫికేషన్ చేయిస్తున్నాము. ఎవరైనా అనర్హులుంటే తీసివేయమంటున్నాము, అర్హులైన వారికి ఇవ్వమంటున్నాము. రఫ్‌గా రెండు కోట్ల తెల్ల రేషన్ కార్డులున్నాయని అనుకుందాము. బాగా దరిద్రుడికి రెండు వేల రూపాయలు, కొంచెం బెటర్‌గా ఉన్నవాడికి 1500 రూపాయలు, ఇంకొంచెం బెటర్‌గా ఉన్నవాడికి 1000 రూపాయలు ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. గవర్న్‌మెంట్ అఫ్ ఇండియా లెక్కల ప్రకారం బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వాళ్లు అత్యంత దరిద్రులు. మొత్తం రాష్ట్ర జనాభా 8 కోట్ల 60 లక్షల మంది. వీరిలో రెండు కోట్ల మందికి తెల్ల కార్డులున్నాయి. ఇంటికి సగటున నలుగురు అని వేసుకున్నా రెండు కోట్ల 15 లక్షల మంది ఉండాలి. వారిలో15 లక్షల మందిని తీసివేస్తే రెండు కోట్ల మంది ఉంటారు. గవర్నమెంట్ అఫ్ ఇండియా లెక్కల ప్రకారం 25 శాతం మంది బిలో పావర్టీ లైన్‌లో ఉన్నారని అనుకుందాము. నెలకు 1500 రూపాయలు తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండొచ్చు. ఆ లెవల్ వాళ్లు ఎక్కువగా ఉంటారు. ఇంకొంతమంది లోయర్ మిడిల్ క్లాస్ వాళ్లు. వాళ్లు 25 శాతం మంది ఉండొచ్చు అనుకుందాము. రెండు కోట్ల కుటుంబాలకు సగటున నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని అనుకోండి, సంవత్సరానికి 18,000 వేల రూపాయలు అవుతుంది.

ఒకొక్క కుటుంబానికి ఈ విధంగా ఇస్తే, రెండు  కోట్ల కుటుంబాలకు ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలు అవుతుంది.  సింపుల్. అది కాక, ఇంకా టీవీలు, వికలాంగులకు నెలకు వెయ్యి రూపాయల పెన్షన్, ఉపాధి లభించని ప్రతి నిరుద్యోగికి వెయ్యి రూపాయలు, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్, నూట యాభై రూపాయలకే వంట గ్యాస్,  ఉచితంగా బియ్యం వీటికి ఎంత అవుతుందో లెక్క వేసుకోండి.  వారు వీటి గురించి మాట్లాడిన తరువాత నేను కూడా ఎంక్వయిరీ చేశాను.  వాళ్ల అబ్బాయి దీని గురించి స్టడీ చేసి వచ్చాడనని నేను పేపర్‌లో చదివాను.  నేను కూడా కొంతమంది తెలిసిన వాళ్లతో మాట్లాడాను. సౌత్ అమెరికాలో పూర్తిగా  అడ్మినిస్ట్రేషన్ కొలాప్స్ అయిన చోట ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకం పెట్టినా కనీసం ఒక శాతం కూడా ప్రజలకు చేరడం లేదు కాబట్టి నేరుగా ఇచ్చేదేదో, కుటుంబానికి ఇంత డబ్బు ఇస్తే పోతుందని వారు అనుకున్నారు.  ఇక్కడ మనకేమో చాలా రకాల సమస్యలున్నాయి. దీనికి సంబంధించి అదనంగా డబ్బు కావాలి.  అదనంగా డబ్బు లేకపోతే  ఈ కార్యక్రమాలు చేయడం కష్టం. హైదరాబాదులో ఎక్కడో మేనిఫెస్టో రిలీజ్ చేశారు.   మేనిఫెస్టో వచ్చిన మరుసటి రోజు  చంద్రబాబు నాయుడు గారు రంగారెడ్డి జిల్లాలోనో, మహబూబ్‌నగర్ జిల్లాలోనో ఒక మాట అన్నారు.  రెండు రూపాయలకు కిలో బియ్యం కూడా ఈ పదిహేను వందల రూపాయలలో అడ్జస్ట్‌మెంట్ అని అన్నారు. మేనిఫెస్టోలో అది లేదు.  నేను ఊరుకోకుండా వెంటనే, చంద్రబాబు నాయుడూ ఇది అన్యాయం కదా అని ప్రెస్ ద్వారా చెప్పాను.  మేనిఫెస్టోలో   దానికి, దీనికి సంబంధం లేదని ఉంది, క్యాష్ ట్రాన్స్‌ఫర్, ఇప్పుడిస్తున్న రెండు రూపాయలకు కిలో బియ్యం కూడా ఫ్రీ అని అన్నావు. అక్కడికి వెళ్లి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇందులో అడ్జస్ట్‌మెంట్ అంటావేంటి అని నేనంటే, అప్పుడేమన్నారు తమరు .. అట్లా అన్నానా నేను అయితే ఇక్కడన్నది తప్పే,  ఓ.కే మేనిఫెస్టో ప్రకారం అదీ ఫ్రీ ఇదీ ఫ్రీ  అన్నీ ఫ్రీ అన్నారు.  ఆల్ ఫ్రీ అన్నారు. .
మ.2.50

మరలా మూడవ రోజు, నాల్గవ రోజు ప్రెస్‌వారు నగదు బదిలీ పథకానికి అంత డబ్బు ఎక్కడనుంచి తెస్తారని ఇంకొక ప్రశ్న అడిగితే  స్విట్జర్లాండ్ బ్యాంకులనుంచి తెస్తామన్నారు.  స్విస్ బ్యాంకుల్లో రాజకీయవేత్తలు, కాంగ్రెస్‌వారు దాచిపెట్టుకున్న ధనాన్ని, సోనియాగాంధీ చాలా ఎక్కువ డబ్బు దాచుకున్నారని, అక్కడనుంచి ఆ మొత్తాలు తెస్తామని, పేదలకు ఇస్తామని అన్నారు.

(అంతరాయం)

చంద్రబాబు నాయుడుగారూ, తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తమరున్నప్పుడు కేంద్రంలో తమరు చెప్పినట్లు నాట్యమాడే కేంద్ర ప్రభుత్వం అక్కడ ఉంది.  స్విస్ బ్యాంకుల్లో కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన డబ్బులు అక్కడ మూలుగుతుంటే మీరెందుకు తీసుకరాలేకపోయారు?

(అంతరాయం)

తప్పు బాబూ.  నాకున్న రాజకీయ పరిజ్ఞానంతో, ఆర్థికశాస్త్రంపై ఉన్న పరిజ్ఞానంతో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల గురించి నేను ఆలోచన చేయగలిగితే ఈరోజున్న పరిస్థితుల్లో నాకేమీ అభ్యంతరం లేదు.  నాకు ఇష్టమే.  ఒక్కొక్కరికి నెలకు పదిహేను వందలు కాదు, మూడు వేల రూపాయలు ఇద్దాం .  అందుకు నాకేమీ అభ్యంతరం లేదు.  కానీ ప్రస్తుతం కొనసాగుతున్న స్కీములన్నీ కొనసాగించేలా చేయగలిగితే బాగుంటుంది. ఉదాహరణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉంది.  నగదు బదిలీ పథకం పెట్టాం కాబట్టి ఒక్కొక్కరికి నెలకు 1500 రూపాయలు ఇస్తున్నాం కాబట్టి రాజీవ్ ఆరోగ్యశ్రీ లేదని అంటామా?  పెన్షన్లకు దాదాపు మూడు వేల కోట్ల రూపాయలు ఇస్తున్నాం .  ఇది ప్రారంభించాం కాబట్టి పెన్షన్లు లేవని చెబుదామా?  రైతులకు ఉచిత కరెంటుకు

మామూలుగా కమర్షియల్ రేటు ప్రకారం లెక్కిస్తే ముప్పై లక్షల రైతులందరికీ ఒక్కొక్కరికి పదిహేను వేల రూపాయల లెక్కన ఇస్తున్నాం . మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్క రైతు దగ్గర మూడు వేల రూపాయలు వసూలు చేశారు. సబ్సిడీ లేదనుకుంటే పదిహేను వేల రూపాయలు ఇస్తున్నది రద్దుకావలసి వస్తుంది. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకం ఉండదు కదా మీరు చెప్పిన లెక్కల ప్రకారం! డ్వాక్రా మహిళలకు అభయహస్తం ఉండదు కదా! విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజుల రీయింబర్స్‌మెంట్ ఉండవు కదా! గృహనిర్మాణ కార్యక్రమం ఉండదు కదా! అవన్నీ తీసివేసి నగదు బదిలీ పథకం పెడతారా? అవన్నీ కంటిన్యూ చేసి పెడతారా? చంద్రబాబు నాయుడుగారూ, వాటిని ఎలా అమలుచేయగలుగుతారో దయచేసి చెప్పండి. మీ విజ్ఞతకు, మీ తెలివితేటలకు నిజంగా అభినందిస్తాను. ఎంతో విషయ పరిజ్ఞానం తెలిసిన ఆర్థికశాస్త్రవేత్త ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. ఏ విధంగా చేయాలో చెప్పమనండి. అధికారంలో ఉన్న మేం వారు చెప్పిన విధంగా అమలుచేయడానికి సిద్ధంగా ఉన్నాం . మేం చేతగానివాళ్లం, మేం అజ్ఞానులం అనుకోండి. మా అజ్ఞానం అపారం అనుకోండి. మీరు చెప్పిన దానిని చేయడానికి సిద్ధంగా ఉన్నాం . ★★ © లక్ష రూపాయలు ఇస్తానన్నారు. ఆ విధంగానే మీరు కూడా ఏమైనా చేస్తారా? అది కూడా చెప్పండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, ముఖ్యమంత్రి సభలో లేనివారి పేర్లు ప్రస్తావించారు.

మిస్టర్ స్పీకర్ : పేర్లు అవాయిడ్ చేద్దాం .

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : ప్రతిపక్ష నాయకులను ఏ విధంగా చేయగలుగుతారని, శ్వేతపత్రం విడుదల చేయమని అడగకూడదు. శ్వేత పత్రాన్ని ప్రభుత్వం ఇస్తుంది. దానికి సంబంధించిన క్రిటికల్ అనాలసిస్ దయచేసి ఇవ్వండి. జూలై, ఆగస్టు నెలల్లో బడ్జెట్ సమావేశాలు పూర్తవుతాయి కాబట్టి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అయినా క్రిటికల్ అనాలసిస్ దయచేసి ఇస్తే వచ్చే సంవత్సరం బడ్జెట్ ప్రక్రియ డిసెంబర్ నెలలో ప్రారంభమవుతుంది కాబట్టి ఆలోపు అందచేస్తే తప్పనిసరిగా మీరు చెప్పినది అమలుచేయడానికి మేం శాయశక్తులా ప్రయత్నం చేస్తాం. అందుకు నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు, భేషజం లేదు. I appreciate your indulgence. ఇవాళ జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలి. అందుకోసం బాగా ప్రయత్నం చేయాలి. సంక్షేమంలో చాలా పెద్దఎత్తున రెండు కోట్ల మందికి ఎన్నోరకాలైన ప్రయోజనాలు కలుగజేస్తున్నాం. ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. అటువంటి చెడ్డపేరు రాకుండా ఫోకస్‌గా, ఎఫిషియెంట్‌గా అధికార యంత్రాంగాన్ని పనిచేయించడానికి ప్రయత్నం చేస్తున్నాం . దయచేసి మీరందరూ కూడా సహకారం అందించాలి.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి:అధ్యక్షా, నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నప్పుడు ఒకటిన్నరకు గడియారం చూపించారు.

డా.నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, ఇంత పక్షపాతం పనికిరాదు.

మిస్టర్ స్పీకర్ : ముగిస్తున్నారు.

---

© Expunged as oredered by the Chair

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, జయప్రకాష్ నారాయణగారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన హ్యూమన్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉందని, దక్షిణ భారతదేశంలోకెల్లా గ్ఫి ౖట్భ్ఛ్ఛి జూౌర్ఫీట్ట అని చెప్పారు. జయప్రకాష్ నారాయణగారూ, ఆ రిపోర్టు 2004-05వ సంవత్సరానికి సంబంధించినది. ఈ మధ్య కాలంలో కొంత అభివృద్ధి అయింది. We will wait for our next report. I am quite sure that. Andhra Pradesh was always the lowest for years together – decades together. How can you expect that it will become more over-night? 2004-05 సంవత్సరానికి సంబంధించిన వరకు నేషనల్ జిడిపి కంటే ఆంధ్రప్రదేశ్ జిడిపి సంవత్సరాల తరబడి, దశాబ్దాల తరబడి ఎప్పుడూ తక్కువగా ఉంది. కానీ ఈ మధ్య కాలంలో పెరిగిందని అనుకుంటాను. ఇంకా బాగా చేయాలని అనుకొంటున్నాం .

చిరంజీవిగారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య గురించి చాలా కన్సర్న్ ఎక్స్‌ప్రెస్ చేశారు. వారికంటె ఎక్కువ కన్సర్న్ మాకు ఉంది. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత గ్రామాలు సుమారు 550వరకు ఉన్నాయి. అందులో సుమారు ఎనభై శాతం గ్రామాలకు కృష్ణా జలాలు అందించడం ద్వారా ఆ సమస్యను ఇప్పటికే తీర్చడం జరిగింది. మిగిలిన ఇరవై శాతం గ్రామాలకు కూడా తీర్చే కార్యక్రమం జరుగుతున్నది. Tenders are at various stages. మిమ్మల్ని తీసుకువెళ్లింది బహుశా ఎక్కడైతే కృష్ణా జలాలు అందించలేదో ఆ గ్రామాలకు తీసుకెళ్లి ఉంటారు. We totally agree with your concern. You have expressed about drinking water in Nalgonda. We have solved this problem to the extent of 80 per cent. అదే కాకుండా ఫ్లోరైడ్ బాధితులందరికీ అంగ వైకల్యంగలవారికిచ్చే పెన్షన్‌లు ఇస్తున్నాం. టెంపరరీగా potable drinking water బయటినుంచి అందించడానికి ప్రయత్నిస్తున్నాం . వచ్చే సంవత్సరంలో మిగిలిన ఇరవై శాతం గ్రామాలకు కూడా తప్పనిసరిగా ఆ సమస్య తీరిపోతుంది. తాగునీటిని అందించడంలో చాలా ఎక్కువ కష్టపడుతున్నాం. అనంతపురం జిల్లాలో రెండు వేల కోట్ల రూపాయల ఖర్చుతో తాగునీటికి సంబంధించిన ప్రాజెక్టులు జరుగుతున్నాయి. కారణమేమంటే అనంతపురం జిల్లాలో నీటి వనరులు లేవు. ఎక్కడెక్కడినుంచో తీసుకరావాలి. కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్ నుంచి, సోమశిల ప్రాజెక్టు నుంచి తీసుకువెళ్లాలి. పెన్నా అహోబిలం రిజర్వాయర్‌నుంచి సుమారు రెండు వందల కిలోమీటర్ల దూరం నీటిని తరలించి హిందూపురం పట్టణానికి మంచినీరు అందించడానికి ఆరు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఇన్ని రకాలైన కార్యక్రమాలు జరుగుతున్నాయని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అటవీ హక్కుల గురించి సుమారు 150 సంవత్సరాలనుంచి గిరిజనులు అడుగుతున్నారు. అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలకు ఇపుడు జవాబు దొరికింది.

హైదరాబాదు నగరరలో ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే మరో రెండు నెలల్లో పూర్తి కావస్తున్నది. ఆగస్టు 15వ తేదీన ప్రారంభం చేయాలని కూడా నిర్ణయించాం . హైదరాబాదు నగరంలో మెట్రో రైలుకు సంబంధించిన విషయం మీకు తెలుసు. టెండర్లు ఫైనలైజ్ కాబోయే సమయంలో సత్యం సమస్య వచ్చింది. గ్ఫి ౖట్భ్ఛ్టడఙ్ఝీఝ్జ్టౌ టౌట్ట జ్టీ ౌ్టం వారు చేయగలుగుతారా, లేక మరలా టెండర్లు పిలవాలా అనేది ఇంకా నిర్ణయించాలి.

మ. 3.00

గోదావరి నీటిని హైదారాబాదు సిటీకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం, మొదలుపెట్టాం, పని కూడా జరుగుతోంది. దీనికి సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి జెఎన్‌యూఆర్‌ఎం క్రింద తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. భోలక్‌పూర్ లాంటి స్లమ్స్ క్లియర్ చేయించడమో... క్లియర్ చేయించడం పూర్తి కాదు, వాళ్లను అక్కడి నుంచి లేచిపొమ్మంటే పోరు.. కానీ ఉన్నచోటనే, అక్కడున్న pollution making industries ను తొలగించి, మౌళిక సదుపాయాలను కలుగజేసే ప్రయత్నం చేస్తున్నాం. ఎక్కడ ఏవిధమైన అవసరం వచ్చినా ఓల్డ్ సిటీకి సంబంధించి దాదాపు రెండు వేల కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. అవి వేగవంతంగా పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నాం. డ్రైనేజీలు కూడా లేని ప్రాంతాలు ఇంకా హైదరాబాదు సిటీలో వున్నాయి, అవన్నీ కూడా పూర్తి చేస్తాం. హైదరాబాదుతోబాటు, విశాఖపట్నం అనండి, విజయవాడ అనండి, అవి గాక మిగతా అన్ని మున్సిపాలిటీలనండి, మున్సిపాలిటీల్లో వున్న అన్ని సమస్యలు కూడా we are committed to solve them. అన్ని రకాలుగాను, ప్రతి విషయంలో ప్రతి మేళ్లూ చేయవలసిన అవసరముంది. ఇవాళ అధ్యక్షా, పేద వాళ్లకు రెగ్యులరైజేషన్ చేసే స్కీము ఇంకా సులభతరం చేసి ఎవరెవరికైతే రెగ్యులరైజ్ చేయడానికి అవకాశముందో వారందరికీ రెగ్యులరైజ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నాము. ఎక్కడెక్కడ ఏఏ విధమైన మేలు వుందో, అన్నీ కూడా చేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. With all humility at our command. I only request all the Members of this House over and above the Party Lines, let us rise to the occasion. 4 లక్షల మంది ప్రజలకు, రెండున్నర లక్షల మంది ఓటర్లకు మనం ప్రజాప్రతినిధులుగా వుండే అవకాశం లభించి ఒక్కొక్కళ్లం ఒక్కొక్కళ్ల ప్రతినిధులుగా ఇక్కడకు వచ్చాం. మనమందరం కలిసి ఒక మంచి ఆలోచన చేద్దాం. మెజారిటీ పార్టీ గవర్నమెంట్‌లోకి వస్తుంది, మైనారిటీ పార్టీ అపోజిషన్‌లో వుంటుంది. This is all part of Democracy. ఒక రెండు శాతం ఓట్లు అటో, ఇటో వుంటే మెజారిటీలోనో, మైనారిటీలోనో అవుతూ వుంటాయి. All this is part of Democracy. కాబట్టే నేను మనవి చేస్తున్నాను. ఇవాళ మీరు అపోజిషన్‌లో వున్నా, మేం రూలింగ్‌లో వున్నా, మేం అపోజిషన్‌లో వున్నా, మీరు రూలింగ్‌లో వున్నా, they are all coincidence. ఇవన్నీ జరుగుతుంటాయి. రూలింగ్‌లో వున్నామని చెప్పి మాకు గర్వమూ వద్దు, మేం అపోజిషన్‌లో వున్నామని చెప్పి మీకు బాధా వద్దు. We have to do our duty. రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రతి అభివృద్ధి, ప్రతి సంక్షేమం యుద్ధప్రాతిపదికన జరిగేటట్టు మీ అందరి సంపూర్ణమైన సహకారమివ్వమని, ఈ సభలో వున్న ప్రతి సభ్యుడికీ హృదయపూర్వకంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : చాలా ఎలాబరేటివ్‌గా సీఎం గారు సమాధానమిచ్చినా, ఇంకా క్లారిఫికేషన్స్ వున్నాయా? Leader of the Opposition - please limit it to the questions as short as possible.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, ఇప్పుడాయన (గౌ. ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు) అన్-ఇంటరప్టెడ్‌గా మూడు గంటలు మాట్లాడారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లేచేటప్పటికి రిస్ట్రిక్షన్స్ పెడతారు. ఇది కరెక్టు కాదు సార్.

MR. SPEAKER : Please sit down. Don't you want your Leader to speak?

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, మీరు అట్లా డిక్టేట్ చేయకండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, నిన్నా, ఈ రోజు అన్ని పార్టీలు మాట్లాడిన విధానం చూస్తే, ముఖ్యమంత్రి గారికి ఎందుకోగాని అధికారంలోకి వచ్చిన తరువాత ఎమోషన్ ఎక్కువైనట్లుంది, కొంచెం బాధల్లో కూడా వున్నట్లున్నారు. అందుకనే చాలా ఎమోషన్‌కు పోయారు. ఈ 5 సంవత్సరాలు మీకు బాధలు తప్పవు. ఇంత ఎమోషన్ మీకు పనికి రాదు. రెచ్చగొట్టే విధానం మీకు పనికి రాదు. మీరు మామూలు వ్యక్తిగా ఏం మాట్లాడినా పర్వాలేదు గాని, ఒక బాధ్యత గలిగిన ముఖ్యమంత్రిగా వుండి ఇష్ట ప్రకారం మాట్లాడితే చాలా తీవ్ర పరిణామాలుంటాయి. రాష్ట్రంలో ఏది జరిగినా కూడా మీరు బాధ్యతగా వుండాల్సిన అవసరముంది, లేకపోతే చాలా సమస్యలు వస్తాయి. అందుకనే అధ్యక్షా, నేను ఒకే ఒక్క విషయం మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. బాధ్యత కలిగిన వ్యక్తిగా, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయవలసిన వ్యక్తిగా మీరు చాలా సంయమనం పాటించాల్సిన అవసరముంది. ఆ సంయమనాన్ని మీరు పాటించలేకపోతున్నారు. మీ పక్కన ఎవరైతే వున్నారో, మీరు చూస్తున్నారు ముఖ్యమంత్రి గారూ.. బాగా చప్పట్లు కొడుతున్నారు. మీరు కష్టాల్లోకి వస్తే, వీళ్లే మిమ్మల్ని వదిలిపెట్టి మిమ్మల్ని ఎన్ని విధాల ఇంటికి పంపించాల్నో పంపిస్తారు, ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోండి.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఈ రోజు పాపం పదవుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పారు రేపో, ఎల్లుండో పదవుల పందేరం జరుగుతుందని. అందుకని పాపం, పదవులు వచ్చిన వాళ్లైతే చాలా బాగా సపోర్టు చేస్తారు, బాధ లేదు. పదవులు రావాల్సిన వాళ్లున్నారు. దానికంటే ముఖ్యంగా.. ఈ హౌస్‌లో కొన్ని విషయాలు చెప్పారు. మా పార్టీని వుద్దేశించి చెప్పారు, నన్ను గురించి చెప్పారు. నేను చాలా సూచనలిచ్చాను. ఈ ముఖ్యమంత్రి గారు సూచనలన్నీ చాలా పాజిటివ్‌గా తీసుకుంటారనుకున్నాను. నేను విశ్వసనీయత గురించి మాట్లాడాను. విశ్వసనీయత అనేది మనం ఎప్పటికప్పుడు పెంచుకుని ప్రజలకు ఆదర్శంగా వుండాలి. నేను కొన్ని ఎగ్జాంపుల్స్ మీ గురించి క్వోట్ చేసాను. దాన్ని ఎందుకు కోట్ చేసానంటే, మళ్లీ భవిష్యత్తులో అలాంటి తప్పులు చేయకుండా వుంటారని కోట్ చేస్తే, దానికి సమాధానం చెప్పకుండా, ఏదో చెప్పారు. అది కూడా మట్లాడుకుందాం. ఈ రోజు నగదు బదిలీ గురించి మీరు మాట్లాడారు. నేను రెండు, మూడు విషయాలు మాట్లాడతాను. ఎందుకంటే ఇంకా చాలా సమయం వుంది కాబట్టి అన్ని ఇస్యూస్‌కు నేను రావడం లేదు. మూడు, నాలుగు ఇస్యూసే నేను మాట్లాడతాను. ఈ రోజు మీరు ఇక్కడే ఈ హౌస్‌లో రాహుల్ గాంధీగారి గురించి మాట్లాడుతూ, భావి ప్రధానిగా మీరు చిత్రీకరించారు. మీరు మాట్లాడటంలో తప్పు లేదు, మీ నాయకుడు. మీరు మాట్లాడకపోతే మీకు సమస్యలుంటాయి. ఎంత వీలైతే, ఎక్కడెక్కడ వీలైతే అక్కడ పొగిడితేనే మీకు పదవులుంటాయి కాబట్టి మీరు పొగడటం సహజం. దాన్ని కూడా నేను తప్పు పట్టడం లేదు. ఈ రోజు అధ్యక్షా, రాహుల్‌గాంధీ గారు మాట్లాడుతున్నప్పుడు చెప్పింది – My father Sri Rajiv Gandhi used to say that only ten paise out of Re.1/- reached the genuine people, but I say that the needy people will get only ten paise out of Rs. 100/-. మా తండ్రి గారు పది పర్సెంట్ ఎక్స్‌పెండిచర్ అవుతుందని చెప్పారు. ఈయన చెప్పింది ఒక్క పైసా కూడా .. ఎందుకంటే వంద రూపాయలు ఖర్చుపెడితే, పది పైసలు ఖర్చవుతూ వుంది. అది కూడా Central Development and Welfare Development Schemes అని చాలా స్పష్టంగా చెప్పాడు.

(" ఆ విధంగా ఏ పత్రికలో చెప్పారో చెప్పండి " అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

మీరు ఒకసారి Outlook magazine చూసుకోండి. ఈ వారంలో వచ్చింది. తేదీ. 01.06.2009 సంచిక ఒకసారి చదువుకోండి. ఆయన మీ లీడర్ కాబట్టి. ఆయన స్టేట్మెంట్ ఒకసారి బాగా చదువుకోవాల్సిన అవసరముంది. అది చదువుకోండి...

(ఈ సందర్భంలో ` అధికార పక్షానికి చెందిన మంత్రులను కంట్రోల్ చేయండి సార్ ` అని తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి గారు అన్నారు)

మిస్టర్ స్పీకర్ : అటు వాళ్లనూ కంట్రోల్ చేయాలి, మిమ్మల్ని కంట్రోల్ చేయాలి. ఇద్దరి విషయంలోనూ ప్రాబ్లమ్స్ వున్నాయి. అందుకని మీరు కంట్రోల్ అయితే, వాళ్లూ కంట్రోల్ అవుతారు. వాళ్లు కంట్రోల్ అయితే, మీరూ కంట్రోల్ అవుతారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇక్కడ హౌసింగ్లో ఎంత అవినీతి జరిగింది, అడ్మినిస్ట్రేషన్లో గాని, ఎస్టాబ్లిష్మెంట్ కాస్ట్ గాని, డెలివరీ మెకానిజం గాని ఇవన్నీ చాలా వీక్గా వున్నాయని చెప్పి మనమందరం ఒప్పుకుంటున్నాము. ఆ సందర్భంగానే ఈ రోజు నేను నగదు బదిలీ విషయాన్ని చెబితే, ముఖ్యమంత్రిగారు ఎంతవుతుందనేది లెక్కలు చెప్పారు. రెండు కోట్ల కుటుంబాలు చెప్పారు. రెండు కోట్ల కుటుంబాలుంటే, ఇంటికి యావరేజి నాలుగు మందిని లెక్కేస్తే, ఎనిమిది కోట్ల జనాభా కవరవుతారు. అంటే వారు చెప్పినవన్నీ కూడా సిన్సియర్గా ఆలోచించినప్పుడు, ఏవిధంగా పరిష్కారం చెయ్యాలనేది మనం ఆలోచించాల్సిన అవసరముంది. 68, 70 వేల కోట్ల రూపాయల ఆదాయమన్నారు. అవినీతి ఇవన్నీ జరిగినా కూడా 18 to 20 % growth rate వుంది అని అన్నారు. అంటే ప్రతి సంవత్సరం రు. 15 వేల కోట్ల అదనపు ఆదాయం వస్తూ వుంది. ఈ రోజు ఆర్థిక సంస్కరణలు పెట్టిన తరువాత, ప్రపంచంలో పది మంది రిచెస్ట్ పీపుల్లో నలుగురైదుగురు ఇండియా నుండే వచ్చారు. ప్రపంచంలో వుండే ధనవంతుల్లో మొత్తం 40 శాతం ఇండియాలోనే వున్నారు. ప్రపంచంలో వుండే నిరుపేదల్లో 70 శాతం పేదవాళ్లు ఇండియాలోనే వున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించాలనేదే మనందరి ధ్యేయం. రాజకీయాలంటే ఏదో మాట్లాడటం కోసం కాదు....

డా. వై.ఎస్. రాజశేఖర్రెడ్డి : చంద్రబాబు నాయుడు గారూ.. మళ్లీ స్పీచ్ ఇస్తుంటే, ఆ స్పీచ్ అంతా విన్న తరువాత మళ్లా రిప్లై చెప్పాలంటే నా వల్ల కాదు. కౌన్సిల్లో మళ్లా బిజినెస్ వస్తోంది. భోంచేసి మళ్లా కౌన్సిల్కి పోవాలి. కాబట్టి, వాళ్లు క్లారిఫికేషన్గా పాయింటెడ్ క్వశ్చన్ అడిగితే పర్వాలేదు. లేదూ.. స్పీచ్లివ్వాలంటే నేనుండను గాని, మా క్యాబినెట్లో మంత్రులుంటారు, వారు జవాబులు చెబుతారు.
మ.3.10

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఆ ఉద్దేశంతో మేము నగదు బదిలీ చెప్పాము. అదేమాదిరిగా స్విస్ బ్యాంక్ అకౌంట్స్ అన్నీ ఆయన సృష్టి. ఎన్నికలప్పుడు భారత దేశం మొత్తం ఒక చర్చ జరిగింది. శ్రీ రాహుల్ గాంధీగారు మాట్లాడారు. శ్రీ ఎల్.కె. అధ్వాని గారు మాట్లాడారు. మేము కూడా మాట్లాడాం. ఎందుకంటే, స్విస్ బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి, ఇల్లీగల్ అకౌంట్స్ ఉన్నాయి. ఇవన్నీ కూడా దేశ ప్రయోజనాల కోసం తేవాలని చెప్పాము తప్పా, ఆ డబ్బులను తీసుకువచ్చి నగదు బదిలీ ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. అది మీరు రాజకీయంగా ఎన్నికల కోసం చెప్పుకున్నారు. నాకేమి బాధ లేదు, మేము కూడా కౌంటర్ చేసాం. దానికి దీనికి లింక్ పెట్టవద్దండీ.. రాజశేఖర్ రెడ్డిగారు. స్విస్ బ్యాంక్ అకౌంట్ సపరేట్గా డీల్ చేయాలి. దేశభక్తి కలిగిన ప్రతి

ఒక్కరు కూడా ఎవరైతే స్విస్ బ్యాంకుల్లో అకౌంట్ పెట్టారో, ఆ డబ్బును తీసుకురావడం కోసం ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో వాటిని చేయాల్సిన అవసరం ఉంది. దాని మీద దేశం మొత్తం మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. అయితే, దీనిపైన ఇంకా చర్చలు జరగాల్సిన అవసరం ఉంది. నగదు బదిలీ గురించి నాకేమి బాధ లేదు, చర్చిద్దాం. దేశం మొత్తం మీద కూడా చర్చ జరుగుతుంది. కొన్ని దేశాలు సక్సెస్ అయినాయ్. మనం కూడా చర్చ చేద్దాం.

రెండవ విషయం ఒక్కసారి హైదరాబాద్‌ను గురించి చూస్తే, రాజశేఖరరెడ్డిగారు, ఇక్కడ ఉండే అందరం కూడా ఆలోచించాలి. హైదరాబాద్‌లో ఏదైనా డెవలప్‌మెంట్ జరిగిందంటే, అది తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో జరిగింది తప్పా, మీరు వరగపెట్టిందేమీలేదు. సైబరాబాద్ సిటీకి క్రిష్ణా వాటర్ తీసుకొచ్చాం, ఇంటర్ నేషనల్ ఏయిర్ పోర్ట్‌ను తీసుకువచ్చాం. బయోటెక్నాలజీ పార్కు తీసుకువచ్చాం. కన్వెన్షన్ సెంటర్ గాని, హై –టెక్ సిటీ గాని, స్పోర్ట్స్ స్టేడియంగాని, అన్నీ కూడా తెలుగు దేశం పార్టీ హయాంలో జరిగాయి. రాజశేఖర్ రెడ్డిగారూ.. మేము కట్టిన స్పోర్ట్స్ స్టేడియంలో మీరు పెళ్లిళ్లు చేస్తున్నారు. మీటింగులు పెట్టుకుంటున్నారు తప్పా, స్పోర్ట్స్ కూడా కండక్ట్ చేసే పరిస్థితిలో మీరు లేరు.

అదేమాదిరిగా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా, మీరు మీ కుటుంబమంతా బెంగుళూరులో వ్యాపారాలు చేస్తున్నారు. ఏం మీరు కాలేజీలు పెట్టుకోలేదా? మీరు ఇళ్లు కట్టుకోలేదా? తెలుగువాళ్లు పోయి బెంగుళూరులో కాలేజీలు పెట్టలేదా అని అడుగుతున్నాను. ఇంకా మైనారిటీ కాలేజీలకు ఎక్కువ గ్రాంట్లు ఇచ్చే పరిస్థితి ఉంది. ఒకప్పుడు తమిళనాడు హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పుడు, చెన్నై హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పుడు, చాలామంది అక్కడే ఉన్నారు. అక్కడ వ్యాపారాలు చేయలేదా అని అడుగుతున్నాను. అక్కడ కాలేజీలు పెట్టలేదా అని అడుగుతున్నాను. ఈ విషయాలన్నీ గుర్తుపెట్టుకోకుండా, మీరు రెచ్చగొట్టే విధంగా ప్రవర్థిస్తున్నారు ముఖ్యమంత్రిగారు... అది మంచిది కాదు, అది మీ హుందా తనం కాదు. ఈరోజు ఒక రాజకీయ పార్టీ అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం సార్, నాకు అర్థమయ్యింది ఏమిటంటే....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను 5 నిమిషాలకంటే ఎక్కువ మాట్లాడను.

MR.SPEAKER: Please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలి. 2004లో, మీరు ఆరోజు టీ.ఆర్.యస్‌తో పొత్తుపెట్టుకున్నారు. ఆ రోజు టీ.ఆర్.ఎస్‌తో పొత్తుపెట్టుకొని, తెలంగాణా ఇస్తామని మీరు కూడా ఆరోజు వారితో చెప్పారు. తరువాత కామన్ మినిమమ్ ప్రోగ్రాం పెట్టారు. అందులో ప్రణబ్ ముఖర్జీ నాయకత్వంలో కమిటీ వేస్తామన్నారు. ఇంతవరకూ మీ పార్టీ, మీ అభిప్రాయాన్ని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి చెప్పలేదు. అన్నీ రాజకీయ పార్టీలు చెప్పాయి గాని, మీ పార్టీ ఆ విషయం కూడా చెప్పలేదు.

అదేమాదిరిగా, కేంద్రంలో మంత్రులుగా పెట్టుకున్నారు. ఇక్కడ 6 మంది మంత్రులు మీ క్యాబినెట్లో పనిచేసారు. ఆ రోజు చంద్రశేఖర్ రావు చెప్పిన స్టేట్‌మెంట్లు మీకు గుర్తురాలేదా అని అడుగుతున్నాను.

మీకు తెలియవా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇవన్నీ గుర్తుపెట్టుకోవాలి. ఆరోజు మీ ప్రక్కన క్యాబినెట్లో కూర్చొని ఉంటే, మీకు మాత్రం చాలా ఆనందంగా ఉంది. ఇవన్నీ అయినై, అయిన తరువాత, ఇటీవలి కాలంలో సెంట్రల్లో మంత్రిగా ఉన్నారు. మీ దగ్గర మంత్రిగా ఉన్నారు, కలిసున్నారు. అవన్నీ జరిగిన తరువాత ఇటీవల ఎన్నికలొచ్చాయి. ముఖ్యమంత్రిగారూ... నేను అందుకనే విశ్వసనీయత గురించి మాట్లాడాను. 16వ తారీకున ఎన్నికలైతే, అదే రోజు సాయంత్రం మీరు నంద్యాలకు వెళ్లారు. పోలింగ్ అయిన తరువాత 4.00 గంటలకు మీరేమి మాట్లాడతారు ముఖ్యమంత్రిగారు... తెలంగాణా విడిపోతే, హైదరాబాద్లో విదేశీయులౌతామని.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఆ స్టేట్మెంట్స్ అన్నీ ఎక్స్ప్లెయిన్ చేసారు. క్లారిఫికేషన్ ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నేను అడుగుతున్నాను అధ్యక్షా, ఒక ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తి, కూటమిగా ఉండి, మీరు అధికారంలోకి వచ్చినప్పుడు, మీరు అలయన్స్ పెట్టుకున్నప్పుడు, మొత్తం పోలవరం పూర్తవుతుంది, లేకపోతే ఇంకొకచోట నీళ్లు వస్తాయి. పులిచింతల అవుతుంది, ఇవన్నీ అవుతాయి. ఈరోజు మీరొకసారి చూస్తే, పులిచింతల పౌండేషన్ వేసి, పులిచింతల ప్రారంభించాలంటే, ఇక్కడే ఉన్నారు, మీరు ప్రమోషన్ ఇచ్చి తీసుకున్న మంత్రి, ఆ వ్యక్తేపోయి అక్కడ వాహనాలను తగలబెట్టారు. ఆ విషయం మీకు గుర్తులేదు. తెలుగుదేశం పార్టీ ఎక్కడున్నా ఒక పద్ధతి ప్రకారం ఉన్నాం తప్పా, ఎక్కడికక్కడ రెచ్చగొట్టే విధానాన్ని ఎప్పుడూ చేయలేదు. ఈరోజు రాష్ట్రంలో మీరు జిల్లాకు జిల్లాకు విభేదాలు సృష్టించే పరిస్థితిలో ఉన్నారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే పరిస్థితిలో ఉన్నారు.

MR.SPEAKER: Clarifications please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మా సజెషన్ సార్, వారు క్లారిఫైచేయాల్సిన అవసరముంది. మూడు గంటలసేపు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. నేనేమి మాట్లాడలేదు అధ్యక్షా. నేను మిమ్ములను ఒకటే అడుగుతున్నాను. మీరు నన్ను కూర్చోమని డైరెక్షనిస్తే కుర్చుంటాను.

మిస్టర్ స్పీకర్: మీకు అవసరమున్నవి మీరు అడిగితే, వారు క్లారిఫైచేస్తారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇప్పుడు ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. మాపార్టీని ఉద్దేశించి, కొన్ని రిమార్కులు చేసారు. చాలా విషయాలు చెప్పారు. హైదరాబాద్లో ఎన్నికలున్నాయి కాబట్టి రెచ్చగొట్టేవిధంగా కూడా మాట్లాడారు. డెలిబరేట్గా చేస్తున్నారు. మొన్న ఎన్నికల్లో ప్రజల మధ్యలో ఆయన చివరిగా ఒకటన్నారు. మీరు సహకరించండి, ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి చేద్దామన్నారు. మేము పూర్తిగా సహకరిస్తున్నామని, మేము నిన్న చెప్పాం, ఈరోజు కూడా చెబుతున్నాం. బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి, ఎన్నికల కోసం ఎక్కడికక్కడ బాధ్యతను మరిచి ప్రజల మధ్య చిచ్చుపెట్టే పరిస్థితి వస్తే, ముఖ్యమంత్రిగారు... ఇది మంచిదా అని మిమ్ములను అడుగుతున్నాను. నేను ఒకటే మిమ్ములను కోరుతున్నాను. మీరు ముఖ్యమంత్రిగా ఉండి ఒక మాటన్నారు. అధికారంలో ఉన్నారు కాబట్టే ఎక్కువ తప్పులు చేసే అవకాశం మీకుంటుంది. రెండవది, ఎక్కువ బాధ్యత తీసుకోవలసిన అవసరం కూడా మీపైనుంది. ఒకవేళ, నేనో,

ఇక్కడున్న మెంబర్లో కొంతమంది మాట్లాడితే, అది కరెక్ట్ కాదని, సరైన మార్గంలో మీరు చెప్పేవిధంగా, మాకు విషయాలు చెప్పాలి. మీకు నిగ్రహముండాలి. ఈరోజు మీ ప్రవర్ధన చూసిన తరువాత, చాలా ధారణంగా మీరు ప్రవర్ధించే పరిస్థితి వస్తావుంది. ఏ ఎండకాగొడుగు పట్టే పరిస్థితిలో ఉన్నారు తప్పా, ఈ రాష్ట్రాన్ని ఒక పద్ధతి ప్రకారం తీసుకుపోవాలనే ఆలోచన పూర్తిగా మర్చిపోతున్నారు. ఈరోజు నేను ఎమోషనల్‌గా మాట్లాడటం లేదు. మీకు బాధ్యతను గుర్తుచేయడానికే ఈ మాట మాట్లాడుతున్నాను. ఏమండీ మీకు తెలియదు, హైదరాబాద్‌లోనేకాదు, ఇండియాలోనే కాదు అమెరికాకి కూడా వెళ్లి మన తెలుగువాళ్లు వ్యాపారాలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. కాలేజీలను కూడా పెట్టి బ్రహ్మాండంగా సర్వైవ్ అవుతున్నారు. అలాంటిది, మీరు కావాలని రెచ్చగొడుతూ.. ఏదో జరిగిపోతుందని చెప్పడం, ఇక్కడుండే వారికి అభద్రతా భావాన్ని క్రియేట్ చేయడం, మీకు తగిన విషయం కాదని మీకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మీ పార్టీ ఆల్ ఇండియా పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రానికి పరిమితమైన పార్టీ కాదు. దేశం మొత్తం ఉండే పార్టీ. ఈరోజు తెలుగుదేశం పార్టీ తరుపున చాలా స్పష్టంగా చెప్పాం. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారి అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని చాలా స్పష్టంగా చెప్పాం. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడింది, ప్రపంచం మొత్తం చాటి చెప్పింది ఆనాడు ఎన్.టి.రామారావుగారు. అదే విధానాన్ని తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుంది. అలాంటి పరిస్థితులలో నేను అడిగాను. తెలుగు వారి మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మీరు చేస్తున్నారు. ఇది మంచిదా? అని మిమ్ములను అడుగుతున్నాను.

ఈరోజు మేము ఒక్కటే అడుగుతున్నాం. మీరంటున్నారు, వంశధార, పోలవరం రాదంటారు. పులిచింతల రాదంటారు. అంటే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఇంకొక ప్రక్క పోతిరెడ్డిపాడు... ఎవరు పెట్టారండి పోతిరెడ్డిపాడు? పోతిరెడ్డిపాడు ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ శ్రీ ఎన్.టి.రామారావుగారు ప్రారంభించారు. ముఖ్యమంత్రిగారు మీకు స్వార్థం పెరిగిపోయింది. ఇడుపులపాయపైన అదేమి ప్రేమో నాకైతే అర్థం కావడంలేదుగాని, అక్కడేముందో, నాకు తెలియదుగాని. ఏది మాట్లాడినా ఇడుపులపాయే మాట్లాడుతున్నారు. లంకెబిందెలున్నాయోమో నాకు తెలియదు. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా.. మీకు బాధ్యత పెరగాల్సిన అవసరముంది. నేను అందుకే చెబుతున్నాను. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టోదండీ... తెలుగువాళ్ల మధ్య చిచ్చుపెట్టోదండీ... హైదరాబాదులో ఉండే తెలుగువాళ్లకి, లేకపోతే ఆంధ్రా.. రాయలసీమ నుంచి వచ్చే తెలుగు వాళ్లలో అభద్రతా భావాన్ని కలిగించోద్దండీ... ఈరోజు ఎవరైనా వ్యక్తులు స్టేట్‌మెంట్స్ ఇస్తే, మనందరం కూడా ఏవిధంగా దానిని సరిచేయాలో సరిచేస్తాం. కాని, మీరేదైతే ఉన్నారో, ఒక్కప్రక్క తెలంగాణా విషయంలో మాట్లాడుతూనే, మళ్లా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఇంది మంచిది కాదని కూడా నేను ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇదేకాదు, రాష్ట్రంలో అభద్రతా భావం ఎందుకొచ్చిందంటే, ఎక్కడైతే గ్రావిటీతో నీళ్లొస్తాయో, వాళ్లకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లిస్తామంటారు. ఎక్కడైతే assured water ఉందో, వాళ్లకు surplus water

ఇస్తామంటున్నారు. ఈరోజు మీరు చెప్పే మాటలు విన్న తరువాత, క్రిష్ణాజిల్లాలో నీళ్లొస్తాయో రావో అని వారికి అనుమానముంది. గుంటూరులో అనుమానముంది. మొత్తం మీరు చెప్పింది, గోదావరి నీళ్లు తీసుకుపోయి, ఎక్కడ్నో క్రిష్ణాలో పడేసి, అక్కడి నుంచి నీళ్లిస్తామని, లేనిపోని స్టేట్‌మెంట్లిచ్చి కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. ఇవన్నీ చాలా విషయాలున్నాయి...

మిస్టర్ స్పీకర్: బడ్జెట్ సమావేశాలలో మాట్లాడుకుందాం..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కాని ఒక్క విషయం నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారూ...మీరు ఏ మాట మాట్లాడినా.. దానికి చాలా విధాలుగా రిపర్‌కషన్స్ ఉంటాయి. జాగ్రత్తగా మాట్లాడండి. సంయమనం పాటించండి. ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి, అదేమాదిరిగా అందరిమధ్య, ఏ మాత్రం విభేదాలు రాకుండా, అందరూ ఎక్కడికక్కడ, ఈ యొక్క అభివృద్ధి ఫలితాలు గాని, మీరు చేసే పనులుగాని, అందరికీ అందేవిధంగా, ఒక కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేయాల్సిన అవసరముంది. ఈరోజు మీ స్పీచ్ మాత్రం చూస్తే, నాకైతే చాలా బాధకలిగింది.
మ.3.20

ఈ రోజు మీరు సభలో మాట్లాడిన పద్ధతి మాత్రం మంచిది కాదు. ఇప్పటికైనా సరే మీరు మీ పద్ధతిని కరెక్టు చేసుకునే విధానం ఆలోచించాలి. Leader of the House గా ఈ రాష్ట్రంలో ఎవ్వరినీ ఎక్కడా రెచ్చగొట్టే పని లేకుండా అందరినీ క్యారీ చేయాల్సిన బాధ్యత మీపైన వున్నది. అది చేయడంలో మీరు విఫలం అయ్యారన్నది నా అభిప్రాయం. దయచేసి మీ విశ్వసనీయత పెంచుకుని రాత్రికి ఆలోచించుకోండి. మీరు చేసింది తప్పా, ఒప్పా అని ఒకసారి ఆలోచించుకుని, మీరు ఏ విధంగా ముందుకు పోతారో అలా పోవాలసిందిగా కోరుతున్నాను.

తెలుగు దేశం పార్టీ చాలా స్పష్టంగా చెప్పేది ఏమిటంటే తెలుగు వారు ఎక్కడున్నా సరే, తెలుగు వారి ప్రయోజనాలను కాపాడటం కోసం తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముందు వుంటుంది. తెలంగాణా విషయంలో మీరు ఎప్పటికప్పుడు మోసం చేయడం కరెక్టు కాదు. దానిపైన కూడా మీరు పద్ధతిగా మాట్లాడండి, ఆ విధంగా మాట్లాడటానికి నిర్ణయం తీసుకోవలసిందిగా తమరి ద్వారా నేను కోరుకుంటున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం):- Thanking you for giving this opportunity. ముఖ్యమంత్రి గారు వారి ప్రసంగంలో నల్గొండ జిల్లాలో త్రాగు నీటికి సంబంధించి మా ప్రజా రాజ్యం పార్టీ అధ్యక్షులు చిరంజీవి గారు లేవనెత్తిన అంశం మీద స్పందిస్తూ మరి ఇరవై శాతం మంది మాత్రమే నల్గొండ ప్రాంతంలో బాధితులు వున్నారని సమాధానం చెప్పారు. అయితే మాకు తెలిసిన సమాచారం ప్రకారం అక్కడ స్వచ్ఛంద సంస్థలు సేకరించిన సమాచారం ప్రకారం ఇంకా చాలా గ్రామాలలో ఎక్కువ శాతం మంది బాధ పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంత ప్రజల బాధలను అర్థం చేసుకున్నారు. మా లీడర్ చెప్పిన సమస్య మీద స్పందించారు. అయితే ఎంత టైం పడుతుందో గమనించి దానిని యుద్ధ ప్రాతిపదికన మానవతా హృదయంతో బాధ్యతతో వెంటనే తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాల్సిందిగా నా విజ్ఞప్తి.

ముఖ్యమంత్రి గారు గవర్నరు గారి ప్రసంగం పైన ఇంతసేపు తమ వివరణను ఇచ్చారు. కాని అందులో మద్యపాన నిషేధం మీద ఒక్క మాట కూడా లేవనెత్త లేదు. ముఖ్యమంత్రిగారూ, ఇక్కడ నేను ఒక అంశాన్ని గురించి ప్రస్తావిస్తున్నాను. మన రాష్ట్రంలో ఒక మహిళను హోం మినిస్టర్‌గా చేసి భారత దేశంలోనే మొట్ట మొదటి మహిళా హోం మినిస్టర్‌గా ఒక రికార్డు సృష్టించారు. దానికి నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

అదే విధంగా ముఖ్యమంత్రి గారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి మాటలను ఆదర్శంగా తీసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ గారు " జలాశయాలు ఆధునిక దేవాలయాలని" అన్నారు. అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి గారు ఎన్నో ప్రాజెక్టులను చేపట్టారు. నేను మరియు మా పార్టీ తరఫున అందరం కూడా హృదయపూర్వకంగా ఆ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూగారు ప్రసంగించిన సందర్భంలో మహాత్మాగాంధీ గారు కూడా మద్యపాన నిషేధం గురించి ఒక మాట చెప్పడం జరిగింది. మరి ముఖ్యమంత్రి గారు వారి మాటలను కూడా పాటించాలి. అందుకోసం ముందుగా బెల్టు షాపులన్నిటినీ ఎత్తివేయడానికి నిర్ణీత కాల వ్యవధిని పెట్టాలి. కాని తమరు అసలు బెల్టు షాపులే లేవని అంటున్నారు. మరి ఫీల్డులోకి వెళ్లి చూస్తే దేవాలయాల ప్రక్కన, బాలికల వసతి గృహాల ప్రక్కన, ఉమెన్స్ కాలేజీల ప్రక్కన, స్కూళ్ల ప్రక్కన ఎన్నో బెల్టు షాపులు కనిపిస్తున్నాయి. వాటి మూలంగా ఆడపిల్లలు ఆ ప్రాంతాలకలో నడవడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితులు ఫీల్డులో కనిపిస్తున్నాయనే విషయాన్ని మరోసారి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖకు కూడా ఒక మహిళా మంత్రిని నియమించి మీరు ఇంకొక రికార్డును కూడా సృష్టించ వలసిందిగా నేను కోరుతున్నాను. అప్పుడే వాస్తవాలు అందరికీ తెలుస్తాయి. అలాగే ఆ శాఖ దృష్టి కేవలం ఎక్సైజ్ మీదనే కాకుండా ప్రొహిబిషన్ మీద కూడా పెట్టడం జరుగుతుంది. కాబట్టి బెల్టు షాపుల బాధ లేకుండా మహిళలకు మంచి కూడా జరుగుతుంది. కాబట్టి, ఎక్సైజ్ శాఖకు కూడా ఒక మహిళా మంత్రిని నియమించవలసిందిగా కోరుతున్నాను.

మీరు ఎడ్యుకేషన్‌కు సంబంధించి చెప్పారు దీనికి సంబంధించి యస్.సి, యస్.టి, బి.సి అందరికి కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి చెప్పారు చాలా సంతోషం. చదువుకోవాలనుకుంటున్న విద్యార్థులందరూ ఆర్థికంగా ఇబ్బంది పడకుండా వారికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. కాబట్టి నేను హృదయపూర్వకంగా మా పార్టీ తరఫున కూడా ధన్య వాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా 16.08.2005 సంవత్సరంలో జి.ఓ.నెం .121 యివ్వడం జరిగింది. అందులో పదమూడు క్యాటగిరీలను ఒకటి చేశారు. అయ్యారక, కాశీ కావిడి, పత్ర, గాజుల బలిజ, నగరాలు, పాండర, ఖురేష అదే విధంగా కాపు, బలిజ, తెలగ, వంటరి వీరికి కూడా ఈ యొక్క ఫీజు రీయింబర్స్‌మెంటు వర్తింప చేయాలని చెప్పడం జరిగింది. కాని 2008-2009 సంవత్సరంలో కూడా ఆ జీవో అమలులోకి రాలేదు. రేపు మళ్లీ అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాబోతుంది. కాబట్టి, 2009-2010 సంవత్సరానికి గాను వీరందరికి కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు వర్తింపజేయాల్సిందిగా నేను కోరుతున్నాను. Thanking you for giving me this opportunity.

శ్రీ ఈటెల రాజేందర్:- అధ్యక్షా, ఈ రోజు మా హక్కులు కాపాడే విషయంలో మాకు అన్యాయం చేశారు. గౌరవ ముఖ్య మంత్రి గారు ఈ పద్ధతిలో మాట్లాడతారని నేనైతే ఆశించలేదు. వారు మాట్లాడిన తీరు, పద్ధతి కాంగ్రెసు నాయకులకు, కార్యకర్తలకు ఉత్సాహం కల్గించవచ్చు గాక బల్లలు చరచవచ్చు గాక. కాని, తెలంగాణా ప్రాంత ప్రజల హృదయాలను మాత్రం గాయపరుస్తున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి గారిని మరచిపోవద్దని నేను మనవి చేస్తున్నాను. దబాయింపులు చేయాలి, కాని ఆ దబాయింపులు ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేయాలి తప్ప ఇలాంటి ఒక ప్రాంత ప్రజల ఆత్మ గౌరవాన్ని కించ పరచే పద్ధతిలో మాత్రం చేయవద్దని నేను మనవి చేస్తున్నాను. ఇవ్వాళ మీ పార్టీకి పెద్ద సంఖ్య వుందని అనుకుంటున్నారు. మీకు సంఖ్యా బలం కాదు ముఖ్యం. 1994 సంవత్సరంలో మీ సంఖ్య కేవలం 26 సీట్లే అన్న సంగతి మరచిపోకండి. ఎప్పుడూ పదవులు శాశ్వతం కావు, మనిషికి నీతి శాశ్వతం.

కె.చంద్రశేఖర్‌రావు గారు ఆంధ్ర కళాశాలలను, కార్పొరేట్ కాలేజీలను తీసివేయిస్తామని చెప్పిన మాట వాస్తవం . అయితే, 2004 సంవత్సరం కంటే ముందునుంచి కూడా వారు అనేక సందర్భాలలో తెలంగాణాకు సంబంధించిన నిరుద్యోగ యువకులు పెట్టుకున్న కాలేజీలు survive కావడం లేదనీ, అందుకు కారణం ఆంధ్రులు ఒక్క కాలేజీకి పర్మిషన్ తీసుకుని ఇరవై బ్రాంచీలు పెట్టడమే. దానితో మేం వారి ధాటికి తట్టుకోలేకపోతున్నాం, కనుక మమ్మల్ని కాపాడే ప్రయత్నం చేయమని చెబుతున్నప్పుడు అలాంటి మాటలు మాట్లాడి వుండవచ్చు తప్ప మరొకటి కాదు. కాని సభ్యులు యిప్పుడు కావాలని చంద్రశేఖర్‌గారు వ్యతిరేకంగా మాటలు మాట్లాడినట్లు చెబుతున్నారు. అనేక సందర్భాలలో మా చంద్రశేఖర్‌రావు గారే ఆంధ్రా కాలనీలలో నివసించే ఆంధ్రులకు ఏమీ జరగకుండా కాపలా కుక్కలా ఇక్కడ వుంటామని చెప్పారు. మేము ఇండ్లు కట్టుకుని మీకు కాపలా కాస్తామని కూడా చెప్పడం జరిగింది. అంతేగాకుండా, రెడ్ కార్పెట్లు వేసి మిమ్మల్ని ఆహ్వానిస్తామని కూడా చెప్పిన సందర్భాలు వున్నాయి. నిజానికి మనుషులను రెచ్చగొట్టడం చాలా తేలికే కావచ్చు. కాని ఇలాంటి పద్ధతి, మాటలు మంచివి కావని ముఖ్యమంత్రి గారిని గుర్తించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ దేశంలో సమస్య ఒక్క తెలంగాణ సమస్య మాత్రమే కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పధ్నాలుగు రాష్ట్రాలకు ఏ విధి విధానాలను అవలంభిస్తున్నారో అదే పద్ధతిలో తెలంగాణాను ఇవ్వమంటున్నామే తప్ప రూల్సుకు భిన్నంగా ఇవ్వమని మేం ఎక్కడా అడగడం లేదు.

ముఖ్యమంత్రి గారు ఒక పబ్లిక్ మీటింగులో పులిచింతల ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు పనులు ఆగిపోతాయని అన్నారు. పులిచింతల ప్రాజెక్టు విషయంలో మీ మంత్రిగారు మోడల్‌ను తగలబెట్టారు. మీరు అధికారంలో వున్నప్పుడు ఒక ధర్మం, అధికారంలో లేనప్పుడు ఒక ధర్మం పాటిస్తున్నారు. ఇదేం విధానం? నిజానికి పద్ధతి లేనిది మీకు. ఖచ్చితంగా మీకు అధికారమే కావాలనుకుంటే పని చేసుకుని సంపాదించుకోండి. కాని ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారే స్వయంగా తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, తెలంగాణా ప్రాంతం ఎడారిగా మార్చబడిన ప్రాంతం అని చెప్పారు. తెలంగాణాకు అన్యాయం జరిగిన మాట వాస్తవం . అన్యాయం జరిగిన ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలా లేకపోతే కడుపు నిండా వున్న వారికి సహాయం చేయాలా అన్న విషయాన్ని వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

స్పష్టత లేదు మీకు. ఖచ్చితంగా అధికారమే కావాలనుకుంటే పనిచేసుకుని సంపాదించుకోండి గానీ ఈ పద్ధతి మంచిది కాదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇవాళ ముఖ్యమంత్రి గారు స్వయాన చెప్పాడు ఏమనంటే తెలంగాణ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, తెలంగాణ ప్రాంతం ఎడారిగా మార్చివేయబడ్డ ప్రాంతం. ఇప్పుడు కూడా వారు ఒక మాట అన్నారు. ఖచ్చితంగా తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిన మాట వాస్తవం. ఒకటే, అన్యాయం జరిగిన వెనుకబడిన ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలా లేకపోతే కడుపు నిండిన ప్రజలకు సాయం చేయాలా అనే విషయాన్ని వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. ఇవాళ ఒకటే ఏమిటంటే, నిజామాబాద్ జిల్లాలో తప్ప, ఇంతవరకు తెలంగాణ ప్రాంతంలోని మిగితా జిల్లాల్లో ఏ ఒక్క ఎకరానికైనా నీరు అందించిన చరిత్ర వుందా అని చెప్పి నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అంతే కాదు, ఇవాళ మంత్రి గారైన శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారిని అడుగుతున్నాను. పొన్నాల లక్ష్మయ్య గారు, మా యస్.ఆర్.యస్.పి. ప్రాజెక్టు వుంటే, ఈనాటికి కూడా, నలభై సంవత్సరాల తరువాత కూడా ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు ఇవ్వని చరిత్ర వాస్తవం కాదా అని చెప్పి నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు నల్లగొండ జిల్లాకు పోయి నీళ్లు ఓపెన్ చేసి వచ్చారు. మేము ఛాలెంజ్ వేసి చెబుతున్నాం ఏమనంటే, మీరు రండి ఫీల్డ్ మీదకు, ఈనాటికి కూడా వరంగల్ జిల్లా దాటి ఒక చుక్క నీరు బయటకు పోయిన చరిత్ర వుందా అని చెప్పి నేను అడుగుతున్నాను. మీరు చెప్పే మాటలు మోసం మాటలు, మీరు చెప్పే లెక్కలన్నీ తప్పుడు లెక్కలు తప్ప నిజాయితీ లేదనే విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇవాళ అనేక సందర్భాల్లో మేము అడిగాం.

MR. SPEAKER: Please conclude. You are giving speeches not asking clarifications.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ప్రభుత్వం ఏమని చెప్పిందంటే రూ. 38,500.00 కోట్లు ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో. ఆ విషయంలో నేను అడుగుతున్నదేమిటంటే ఆ ప్రాజెక్టుకు కేటాయించిన బడ్జెట్‌లో కేటాయించిన నిదుల మొత్తం రూ.200.00 కోట్లు మాత్రమే. మీరు ఆ ప్రాజెక్టును పూర్తి చేయా లంటే ఒక వంద సంవత్సరాల కాలం దాటినా కూడా పూర్తి కాని మాట వాస్తవం కాదా. ఇక్కడ నీళ్లు త్రవ్వు కుంటున్న పోతిరెడ్డిపాడు, మీరు కట్టుకుంటున్న పోలవరం ప్రాజెక్టు, మీరు కట్టుకున్న పులిచింతల ప్రాజెక్టులకు ఈ రాష్ట్ర ఖజానా అంతా ఖర్చు పెడతారు కానీ, మా తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రాజెక్టులకు మాత్రం మీరు కేంద్రానికి నివేదికలు సమర్పిస్తామని, కేంద్ర ప్రభుత్వాన్ని నిదులు అడుగుతామని సాకులు చెప్పడమనే పద్ధతి వివక్షత కాదా అని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇంకా ఎంత టైమ్ కావాలండి రాజేందర్ గారు. ఇంకో స్పీచ్ ఇస్తారా. This is not right. While seeking clarifications, you must be specific. Now, last clarification Rajender Garu.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి రిమ్స్ ఏర్పాటుకు మంజూరు చేయించుకున్న రోజున, తెలంగాణ ప్రాంతానికి కూడా నిమ్ విస్తరణ కొరకు మేము ప్రతిపాదించాం. రాయల సీమ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ను ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి కట్టుకున్నారో వాళ్లకు తెలుసు. కానీ

తెలంగాణకు నిదులు  ఇవ్వకపోతే, మాలాంటి వాళ్లం ధర్నాలకు పోయి, చేసినప్పటికి ఫలితం లేకపోగ నిమ్స్ డబ్బులు ఖర్చుపెట్టుకుని కట్టుకోమని చెబుతున్నారు.  యస్, ఇంకో విషయం ఈ రోజున యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని మీరు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టి కట్టుకున్నారు. ఇవాళ తెలంగాణ విశ్వవిద్యాలయానికి  మీరు ఇచ్చిన మొత్తం నిదులు ఎన్ని? ఇది వివక్షత కాదా అని నేను అడుగుతున్నాను.  మీరు ఖచ్చితంగా వివక్షతతో వున్నారు. మీరు దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకునేటటువంటి పద్ధతిలో ఈ రాష్ట్ర ఖజానాను వెదజల్లి మీ పనులను నెరవేర్చుకుంటున్నారు తప్ప తెలంగాణ ప్రజలకు చేసిన మేలు ఏమి లేదనే విషయాన్ని మీరు మరచిపోకూడదు. ''సొమ్మొకడిది సోకొకడిది'' అనే పద్ధతిలో మా తెలంగాణ ప్రాంతానికి చెందిన భూములను ప్రభుత్వం అమ్ముకుంటూ, వేరే ప్రాంతాల్లో ఆ మొత్తాలను అభివృద్ధి పేరుతో ఖర్చు పెడుతోంది.

(అంతరాయం)

(గౌరవ సభ్యుడు ఇంకా మాట్లాడుతుండగా మైక్ కట్ చేయబడినది)

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you, I would like to seek few clarifications from the Hon'ble the Chief Minister. Firstly, I would like to remind the Hon'ble Chief Minister that five years ago, there were many friends like TRS, CPI and CPI(M) and in the period of five years, the Government lost all the friends and it was MIM and only MIM which stood beside the Government and the Chief Minister. In reply not even a single word has been mentioned by the Hon'ble Chief Minister about the issues that have been raised by the MIM. I feel very saddened about it. I hope that at least in clarifications, the Hon'ble Chief Minister will address to the issues raised by me.

Firstly, the most important burning issue of the minorities is about the protection of wakf properties and the second is improvement of standards of urdu medium schools and junior colleges. Sir, for the last ten years, I have been requesting that due respect and place should be given to urdu language and also for the establishment of second Official Language Commission for Urdu. Also Sir, what about the recommendations of the Sachar Committee?

Speaker Sir, my party is also part of the UPA Government at the Centre. Sir, there is a very beautiful programme, viz., Prime Minister's 15 Point Programme. Sir, during the last five years, this programme is not being implemented in the State of Andhra Pradesh. I would like to know as to whether the Congress Government is going to implement the 15 Point Programme for the minorities.

Sir, the single largest muslim minority community is not getting its due share in the allotment of various welfare schemes. I have the statistics with me. But as I am running short of time, I would like to just mention the names of schemes. Sir, Under Indiramma Housing, in Hyderabad city, not a single house has been given. In urban housing, in the entire districts of Andhra Pradesh, only 1% houses have been given to muslims. This is really an injustice Sir. I hope that the Government would take a note of this. Under Indiramma pensions, again the percentage is very low. Sir, it is the same case if we take the schemes like Rajiv Arogyasree, Rajiv Udyogasree, Rajiv Yuvasakthi, Pavali Vaddi Scheme, Self help groups, Rs. 2 Kg rice, land distribution, house sites distribution and Deepam, etc. Nothing has been mentioned Sir. We are the lone friend stood with the Government and we will be standing with the Government. That is the reason why I just want some answers Sir because my position becomes very embarrassing in front of the Opposition.

Next, I would like to draw your attention to the fact that new academic year has just begun and in the admissions for all the professional courses, I request that the Government should make it that 4% seats are allotted to minorities and they should also be provided with scholarships in all the courses. Many courses have been left out in the scholarships and fee reimbursement Sir.

Sir, about construction of Haj Terminal, long back it was promised that Haj Terminal would be constructed. Still it is not yet constructed. Haj season is coming after three months. I hope the Government will note of this Sir. Also about the construction of Masjid-e-Farooque Azam at the International Airport, it was demolished when the International Airport was getting constructed. In this House it was promised that the mosque would be reconstructed at the same site. I hope that the Government would take a note and start construction of the mosque.

My next clarification is pertaining to Highways. In widening of Highways, in all the National Highways, in this House, the Hon'ble Chief Minister had given an assurance that no religious structure or mosque or temple would be removed or demolished. If they are coming in the way, the route of the Highway would be changed. But in Adilabad and Nirmal and in many parts of the State wherever the Highways are getting constructed, notices have been issued. Also, two or three graveyards have been finished. I request that the Government would make a note and give specific instructions that no religious structure would be demolished.

Then, coming to the racist attack on Indian students in Australia, I request the Government to take a note of this and please talk to the Government.

About the swine flu cases, out of the 11 cases detected in India, 7 cases have been detected in Hyderabad. I hope the Government will make a note of this.

Lastly, about the old city package, I request the Hon'ble Chief Minister to have a review at least once in a week or once in a month to see that old city package is implemented. It has been three years Sir and most of the works are in pending.

Sir, I thank you very much for giving me this opportunity and I request the Hon'ble Chief Minister to reply to the queries raised.

శ్రీ జి. మల్లేష్: సార్, మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I think we have an evening Session in the Council today. One Minute for CPI, శ్రీ జి. మల్లేష్ గారు మీ పార్టీ తరుఫున ఒక నిమిషం మాత్రమే మాట్లాడండి.

శ్రీ జి. మల్లేష్: సార్, మారిన పరిస్థితుల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఢిల్లీలో బాగా ఇన్‌ఫ్లూయన్స్ వుందని అనుకుంటున్నాను. కేంద్ర మంత్రి గారైన శ్రీ జైరాం రమేష్ గారు చక్కని మాట చెప్పినారు. ఏమిటంటే, మీరు ఇక్కడ ఏ పని చేసినా అవుతుందనేటటువంటి వాతావరణం వెల్లివిరుస్తోంది. మీ ద్వారా కొన్ని ముఖ్యమైన పనులు చేయవలసి వున్నది. నేను గౌరవ ముఖ్యమంత్రి గారితో చెప్పేదేమిటంటే, మీకు వున్నటువంటి పరిచ

యాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా తక్షణమే కొన్ని చర్యలు చేపట్టవలసి వున్నది. అందులో ముఖ్యమైన విషయమే మిటంటే, మనకు వున్నటువంటి అడవి హక్కుల చట్టానికి సంబంధించినటువంటి దానిలో గిరిజనులకే యాజమాన్యపు హక్కు ఇవ్వాలనేది వున్నది. మా యొక్క రిక్వెస్ట్ ఏమిటంటే, అనేక మంది సంవత్సరాల తరబడి దళితులు, చాకలి, మంగలి మరియు ఇతర దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రజానీకం అడవి భూములను ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు.

ము.3.40

ముఖ్యంగా ఈ అడవి హక్కుల చట్టంలో, గిరిజనుడు అనే వాడికే యాజమాన్యపు హక్కులు ఇవ్వాలనేది ఉన్నది. మా రిక్వెస్టు ఏమంటే, అనేక వందల సంవత్సరాలుగా దళితులు, చాకలి, మంగలి, ఇతర దారిద్ర్యరేఖకు దిగువ వుండే వారు ఆ భూములను కబ్జా చేసుకొని ఉన్నారు. వాళ్లని కూడ ఈ అమెండుమెంటులో ఇన్‌క్లూడ్ చేయవలసిన అవసరం వుంది. లాలుప్రసాదుయాదవ్, రైల్వే మంత్రిగా వున్నప్పుడు బీహార్ వాళ్లను ఇక్కడకు తీసుకొచ్చి రేణిగుంట కోచ్ ఫ్యాక్టరీలో డంపు చేశారు. కూలి పనిచేసుకోవడానికి కూడా మన వాళ్లను రాని ఇవ్వడంలేదు. ఐటిఐ చేసిన వాళ్లకు అప్రేంటిస్ కూడా లేదు. దయచేసి స్థానికులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మీరు చూడవలసిన అవసరం వుంది. ఇదివరకే ముఖ్యమంత్రిగారికి పలు సందర్భాలలో స్వయంగా చెప్పాము. 4 జిల్లాల్లో సింగరేణి కాలరీస్ మైన్స్‌లో ఓపెన్ కాస్టు మైనింగ్ జరుగుతోంది. బెల్లంపల్లితో సహా అనేక పట్టణాలలో ఓపెన్ కాస్టు పేరుతో తవ్వుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌసింగ్ విషయంలో శాచ్యురేషన్ అని అన్నారు. రాజీవ్ గృహకల్ప, ఇంటింటికి ఇందిరమ్మ వంటి కార్యాక్రమాల ద్వారా హైదరాబాద్ నగరంలో డబ్బులు తీసుకొని ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. హైద్రాబాదు నగరం కాబట్టి అవేమైనా ఇస్తారా? ఈ రోజు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, 'హైమా'లో కాని నిధుల కొరత వున్నది. హైద్రాబాదుకు ప్రత్యేకంగా ఏమైనా ప్యాకేజి ఇవ్వబోతున్నారా? సాగునీటి ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా గుర్తింపు తీసుకురావడం కోసం ప్రయత్నమేమైనా చేస్తున్నారా? కేంద్ర ప్రభుత్వం గుర్తింపు కోసం ఏ ఏ ప్రాజెక్టుల విషయంలో మీరు ప్రయత్నం చేస్తున్నారు? ప్రయివేటు విద్యాసంస్థల్లో పెద్దఎత్తున ఫీజులు వసూలు చేయడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపైన చెప్పవలసినదిగా కోరుతున్నాను. మత ఉగ్రవాదాన్ని అరికట్టడం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చెప్పి చాలా రోజులైనా ఇంతవరకు తేలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, తెలంగాణా విషయంలో సిపిఎం పార్టీ ఒప్పుకోనందు వల్లే ఒక నిర్ణయానికి రాలేకపోయామని చెప్పారు. జాతీయ స్థాయిలో చిన్న రాష్ట్రాలకు మేము వ్యతిరేకం అని సిపిఎం పార్టీ చెప్పడం జరిగింది. మేము వ్యతిరేకించినా మీరు చాలా నిర్ణయాలను తీసుకొన్నారు. ఎంఎన్‌సి, అణుఒప్పందం, ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తీసుకోవద్దని చెప్పినా మీరు ఆగారా? మీకు ఇష్టం ఉన్నవి తెచ్చుకున్నారు కదా, అందుకనే మా భుజాల మీద తుపాకి పెట్టి, మీరు కాల్చే ప్రయత్నం చేసి, మమ్ములను బద్‌నామ్ చేయవద్దు. ముఖ్యమంత్రిగారు సిపిఎం పార్టీ వాళ్లవల్ల తెలంగాణా సమస్య పెండింగ్‌లో వుందని చెప్పడం అనేది సరైంది కాదని చెబుతున్నాము. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో,

ఇప్పటికి రైతుల దగ్గర 20 శాతం ధాన్యం కళ్లాల్లో రాసులుగా పోసుకొని కాపలా పడుకుంటున్నారు. ఐకెపి కేంద్రాలు, మార్కెట్‌యార్డులు మూసివేశారు. రైస్ మిల్లర్లు ఖరీదు చేయడంలేదు. వాళ్ల మీద కేసులు పెడుతున్నారు. ధాన్యం రైతుల దగ్గర నుంచి సేకరించే ప్రయత్నం చేయండి. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు చంద్రబాబునాయుడుగారికి ఒక ప్రశ్న వేశారు. మీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఉచిత విద్యుత్ విషయమై మీరు ఉచితంగా రైతులకు విద్యుత్‌ని అందిస్తామన్నప్పుడు, తెలుగుదేశం పార్టీ వారు అధికార పక్షంలో ఉండి ఏ విధంగా ఇవ్వగల్గుతారా అని లెక్కలు వేసుకొన్నారు. అలాగే మీరు అధికారంలోకి వచ్చి ఉచిత విద్యుత్‌ని అందజేశారు. అదే మాదిరిగా నేడు నగదు బదిలీ విషయంలో తెలుగు దేశం పార్టీ వారి లెక్కలు వారికి ఉంటాయి. వారు అధికారంలోకి వస్తే వారు చేసేవారేమో అని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవిచేసినట్లుగా కౌన్సిల్‌కి వెళ్లాల్సి ఉన్నందున వివరంగా సమాధానం చెప్పలేను. ముందుగా రంగారెడ్డిగారు మాట్లాడుతూ, తెలంగాణా విషయంలో సిపిఎం పార్టీ అడ్డు చెప్పింది కాబట్టి చేయలేకపోతున్నామని చెప్పామని అన్నారు. మా భుజాలపైన తుపాకి పెట్టి కాల్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అదేమి కాదండి. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో అనుకున్నది కన్‌సెన్‌సెస్ అని, భారతదేశంలో ఉన్న దాదాపు 10,15 పార్టీలు ఒప్పుకోలేదు, 10,15 పార్టీలు ఒప్పుకున్నాయి. కాబట్టి అన్ని పార్టీలో ఏకగ్రీవమైన అభిప్రాయం రానంతవరకు చేయడానికి వీలు వుండదు. కాబట్టి కన్‌సెన్‌సెస్ కుదరలేదని నేను అన్నాను. ఆ ఒప్పుకోని పార్టీలు ఏవైతే ఉన్నాయో, అంటే మీ పార్టీ పేరు, ములాయంసింగ్ పార్టీ పేరు, ఇంకా కొన్ని చెప్పాము. వంగా గీతగారు బెల్టుషాపుల విషయంలో మాట్లాడారు, బెల్టుషాపుల విత్‌డ్రా విషయంలో గవర్నమెంటు సీరియస్‌గా వుంది. ఎక్కడెక్కడైతే మా దృష్టికి వస్తాయో తప్పనిసరిగా తీసేస్తాము. మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని మా దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం కూడా చేయండి. We are very keen about it. వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పారు. వక్ఫ్ ప్రాపర్టీస్ పరిరక్షణకు ప్రత్యేకమైన శ్రద్ధ తప్పకుండా తీసుకుంటాము. ఈ మధ్యనే మీ అందరి సమక్షంలోనే దాదాపు మూడు మాసాల క్రితం వక్ఫ్ ప్రాపర్టీ అవునా? కాదా? అనుమానం ఉన్నది కూడా గవర్నమెంటు క్లైమ్ కాదని చెప్పి అది మీకు ఇచ్చే ప్రయత్నాన్ని ఏర్పాటు చేసిన విషయం కూడా మీకు తెలుసు. ఇంకా కూడా ఇటువంటి ఏమైనా సమస్యలు వుంటే తప్పనిసరిగా అవి తొందరగా ఫైనలైజ్ చేస్తాము. ఓల్డుసిటీ విషయమై నేను ప్రత్యేకంగా రెవ్యూ తీసుకొని ఓల్డుసిటీకి సంబంధించిన కార్యక్రమాలు తొందరగా పూర్తి అయ్యేటట్లు చూస్తాము. సచార్ కమిటికి సంబంధించి I will have a review at my level and if need be, I will convene an All Party Meeting with regard to the implementation of the recommendations of the Sachar Committee. About 4% reservation, we will see to it that in every college and at every place, the reservation gets implemented హజ్ టెర్మినల్ విషయంలో కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి కొంత ఫండ్సు రిలీజ్ కావాల్సి వుంది. నేను మొన్న లెటరు కూడా రాశాను. త్వరలో ఇది పూర్తి చేసి హజ్ టెర్మినల్‌ని ఏర్పాటు చేస్తాము. మాస్క్, గ్రేవ్‌యార్డ్సు, వంటి సమస్యలు ఎక్కడైనా వస్తే కమ్యునిటి హెల్ప్ తీసుకుంటాము. ఎక్కడ బలవంతంగా కాని మరో విధంగా కాని తీసుకొనే ప్రయత్నాలు చేయడంలేదు. వీలువున్నంతవరకు పబ్లిక్ ఇంటరెస్టు వుంటుంది, ఇంకో చోట కమ్యునిటి ప్రాబ్లమ్స్ వుంటాయి. కాబట్టి రెండు చూసుకొని సామరస్యంగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము. చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లో మాట్లాడింది, మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపచేసే విధంగా మాట్లాడారు. అది కాదు. అది యు.పి. విషయంలో మాట్లాడారు. నేను రెచ్చగొట్టేటట్లు మాట్లాడినట్లు అన్నారు. నేను ఎక్కడ రెచ్చగొట్టలేదు. నేను టిఆర్ఎస్ ప్రెసిడెంట్‌కు సబంధించిన స్టేట్‌మెంట్సు చదివి వినిపించాను. నేను ఎక్కడ రెచ్చగొట్టలేదు. నా

అంతట నేను ఎక్కడ మాట్లాడలేదు. ఆయన ఆ విధంగా మాట్లాడడం తప్పు అని అన్నాను. నేను మాట్లాడింది అది తప్పుగా ప్రొజెక్టు చేసే ప్రయత్నాలు చేశారు అని అన్నాను. నేను ఏప్రియల్ 16 వ తేదీనే నంద్యాలలో దీని గురించి ఎందుకు మాట్లాడారు అంతకంటే ముందు ఎందుకు మాట్లాడలేదని చంద్రబాబునాయుడుగారు అడిగారు. అట్లా ఏమిలేదు. నేను షాద్‌నగర్ ఎలక్షన్సు మీటింగులోనే మాట్లాడాను. షాద్‌నగర్‌లో అంతకంటే వారం, 10 రోజుల ముందే మాట్లాడాడని అనుకుంటున్నాను. 16 తారీఖు కంటే కనీసం వారం, 10 రోజుల ముందే నేను షాద్‌నగర్ ఎన్నికల మీటింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ కూడా మాట్లాడాను ఇదే విషయం మీద. అంతకంటే ముందు కోస్తా ఆంధ్రలో పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా నేను మాట్లాడాను. **no, no,** పోతిరెడ్డిపాడుకు వెళ్లినప్పుడు పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడాను ఆ సందర్భంలో మరి కొన్ని విషయాలు మాట్లాడానంతే. నా క్రెడిబిల్టీ గురించి మాట్లాడారు. 1978 ఎన్నికల్లో నేను రెడ్డి కాంగ్రెస్‌లో నిలబడ్డానని అన్నారు. ఆ రోజుల్లో శ్రీమతి ఇందిరాగాంధీగారికి కనీసం గెస్టుహౌస్ కూడా ఇవ్వని వెంగళరావు ఆధ్వర్యంలో నిలబడ్డానని చెప్పారు. నిజమే చంద్రబాబూ, మనందరం కూడా యూత్ కాంగ్రెస్‌లో వున్నాము. ఆ రోజుల్లో ప్రస్తుత మా పార్టీ శాసన సభ్యుడు అహ్మదుల్లా మహమ్మద్ సయ్యద్ తండ్రి రహ్మతుల్లాగారు పిసిసి ప్రెసిడెంటుగా వున్నారు. ఆయన పిసిసి ప్రెసిడెంటుగా వున్నప్పుడు దాదాపు సంవత్సరం రోజుల క్రితం పులివెందుల సిటింగ్ ఎంఎల్ఏగా వున్న బసిరెడ్డిగారు చనిపోతే రహ్మతుల్లాగారు నన్ను వెంగళరావు దగ్గరకు తీసుకొని వెళ్లి పులివెందులలో మంచి క్యాండిడేట్ అవుతాడని చెప్పారు. వెంగళరావుగారు, పిసిసి ప్రెసిడెంట్, ఇద్దరు కలసి, ఇద్దరి సమక్షంలో నీవు 1978 సంవత్సరం బిగినింగ్‌లో వచ్చే ఎన్నికల్లో పనిచేసుకో పొండి,పొండి అని చెప్పి నాకు క్లియరెన్సు ఇవ్వడం జరిగింది. మ.3.50

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, **almost about 8-9 months back before elections** నా క్యాంపైన్ స్టార్ట్ చేసుకున్నాను. ఆవు దూడకు ఓటు వేయమని అడిగాను. తీరా మేము అంతా మొదలు పెట్టిన తర్వాత ఆరు నెలలకు కాంగ్రెస్ పార్టీ **split** అయింది. ఆవు దూడకు ఓట్లు వేయమని ఆరు మాసాల నుంచి ఓట్లు అడిగి ఆ **split** లో స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఏమో ఆవు దూడ సింబల్ రాలేదు. బ్రహ్మానంద రెడ్డి గారికి ఏమో ఆవు దూడ సింబల్ వచ్చింది. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఏమో హస్తం గుర్తు వచ్చింది. ఆ రోజు నేను మధ్యలో మారలేక ఆ విధంగా అంతకు ముందు ఆరు మాసాలు నేను క్యాంపైన్ చేశాను. కాబట్టి ఆ సమయంలో మార్చలేక నేను అట్లానే కంటిన్యూ అయినాను. కాని, 1978వ సంవత్సరం ఎలక్షన్స్‌లో ఓట్లు అయితే వున్నాయి. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఓట్లు వున్నాయి. లేకపోతే జనతాకు ఓట్లు వున్నాయి. కాంగ్రెస్ ఆర్‌కు ఓట్లు లేవు అనే విషయం కూడా నాకు తెలుసు. **In fact, just before the tickets were getting finalized** పులివెందులలో జనతాకు కాన్‌టెస్ట్ చేయాలనుకుంటున్న డా. ఎన్. రెడ్డి గారు, డి. నారాయణ రెడ్డి గారు ఇద్దరు వున్నారు. అయ్యప రెడ్డి గారి తరపు నుంచి నాకు ఒక మాట వచ్చింది. మీరు గాని జనతా పార్టీకి టికెట్ తీసుకున్నట్లైతే వీరు ఇద్దరు పోటీ చేయరు అనేటటువంటి మాట వచ్చింది. **Almost** నేను జనతా పార్టీ నుంచి యునానిమస్‌గా ఎన్నిక అయ్యే వాణ్ని. అప్పుడు కూడా నేను ఒకటే మాట చెప్పాను, నాకు తెలుసు కాంగ్రెస్ ఆర్‌కు ఓట్లు లేవని చెప్పి, కాంగ్రెస్ ఆర్ ఒకే సీటు గెలిచినా కూడా అది పులివెందులనే అవుతుంది. కాని, ఈ మధ్యలో నా పద్దతి మార్చలేనని చెప్పడం జరిగింది. దాని తర్వాత ఎన్నిక పూర్తి అయిన తర్వాత బ్రహ్మానంద రెడ్డి **lock, stock and barrel** మొత్తం కాంగ్రెస్ ఐ లో చేరింది కాబట్టి మేము అందరం వచ్చేసినాం. మీరు పార్టీ మార్చింది దానికి దీనికి నాకు కంపేర్ చేయవద్దండీ. దానికి దీనికి చాలా వ్యత్యాసం వుంది. ఇంతకు ముందు మీరు ఒకటి అన్నారు. 1999వ సంవత్సరంలో మేము అధికారంలోకి రాకపోతే నేను రాజకీయ సన్యాసం చేస్తానని అన్నారు. కదా, మళ్లీ చేయలేదు కదా అని చెప్పి

అన్నారు.   దయచేసి గుర్తుకు తెచ్చుకోండి, పాత పేపరులు కూడా చెక్ చేసుకోండి. 1999వ సంవత్సరంలో నేను అన్న విషయం వాస్తవమే. ఆ ఛాలెంజ్‌ను మీరు ఒప్పుకుంటే, 1999వ సంవత్సరంలో నేను ఎన్నికలలో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తాను. ఆయన ఓడిపోతే ఆయన రాజకీయ సన్యాసం చేస్తానని అంటే ముందుకు రమ్మని చెప్పండి. ఇద్దరం కూడా ఒప్పుకుందాం, ఇద్దరం కూడా చేస్తామని అన్నాను. కావాలంటే మీరు పాత పేపర్లను కూడా చెక్ చేసుకోండి. ఆ విధంగా నేను ఒప్పుకోకపోతేనే ఆ ఛాలెంజ్ మీద నిలబడలేదు. నేను ఒప్పుకోను అంటే ఆ రోజు నేను ఏదో ఏమ్మో అని అనుకునే వాణ్ని. సో, అధ్యక్షా, రాజేందర్ గారు కొంచెం ఆవేశంతో మాట్లాడినారు. మొన్న ఎలక్షన్స్‌లో కూడా చెప్పాను. కదా, గెలిచిన, ఓడిపోయిన నాదే బాధ్యత అని అన్నాను. I stand by it.. ఈ రోజు గెలిచాము కాబట్టి, నా గొప్పతనం ఓడిపోతే కార్యకర్తలది తప్పు, సోనియా గాంధీది తప్పు అని నేను హెచ్చరించలేదు. Thank you.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం (ఆమోదించబడినది)

MR. SPEAKER : There are 24 Amendments to the motion of thanks on Governor's Address.( అనుబంధము-1)

The question is :

" That an address be presented to the Governor as follows:

That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the 13th Andhra Pradesh Legislative Assembly on 8.06.2009."

(PAUSE)

The motion was adopted and an address was presented to the Governor.

## ప్రకటన

## ఆంధ్రప్రదేశ్ శాసనసభకు వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌గా ఎన్నికైన వారి పేర్లు తదితర వివరములు

I am to announce to the House that I have received the following communications from the respective Legislature Parties:

<u>TELUGU DESAM PARTY :</u>

Dy. Floor Leaders :

1. Sri P. Ashok Gajapathi Raju
2. Sri M.Narsimhulu

3. Sri L.Ramana
4. Sri G. Muddu Krishnama Naidu

Whip :

Sri D. Narendra Kumar

PRAJA RAJYAM PARTY :

Floor Leader :

Sri K.Chiranjeevi

Dy. Floor Leaders :

1. Smt B. Shoba Nagi Reddy
2. Sri B. Satyananda Rao
3. Sri Ganta Srinivas Rao

Whip :

Smt. Vanga Geeta

TELANGANA RASTRA SAMITHI PARTY :

Floor Leader :

Sri Etala Rajender

Dy.Floor leader:

Sri T. Harish Rao

Whip:

Sri Koppula Eshwar

ALL INDIA MAJLIS-E-ITTEHADUL MUSLIMEEN PARTY :

Floor Leader :

Sri Akbaruddin Owaisi

The Statistics for the First Session of the Andhra Pradesh Legislative Assembly from 3-6-2009 to 10-6-2009 :

## 13వ శాసనసభ  మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | -- 6 |
| 2. No. of hours for which the Assembly worked | -- 21 hours |
| 3.. No. of Speeches made by the Members | -- 41 |
| 4.. No. of Statements made by the Ministers | -- 1 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 3.06.2009

| | |
|---|---|
| 1. Indian National Congress | --155 |
| 2. Telugu Desam Party | -- 92 |
| 3. Praja Rajyam Party | -- 18 |
| 4. Telangana Rastra Samithi | -- 10 |
| 5. All India Majlis Ittehad-Ul-Muslimeen | -- 7 |
| 6. Communist Party of India | -- 4 |
| 7. Bharatiya Janatha Party | -- 2 |
| 8. Communist Party of India (Marxists) | -- 1 |
| 9. Loksatta | -- 1 |
| 10. Independents | -- 3 |

11. Vacant -- 1

| | |
|---|---|
| Total: | -- 294 |

MR. SPEAKER: With the consent of the House I adjourn the House *Sine Die*.

(The House then adjourned at 3.56 P.M *Sine Die*.)